So long as you do not achieve social liberty, whatever freedom is provided by the law is of no avail to you

*BR Ambedkar*



**State Council of Educational Research & Training**
**Andhra Pradesh**

SOCIAL STUDIES-7

Semester (సెమిస్టర్) - 2

# SOCIAL STUDIES

## సాంఘికశాస్త్రం

# 7

Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh

## Semester (సెమిస్టర్) - 2

J7I4Z8
















सत्यमेव जयते

# CONSTITUTION OF INDIA

## Preamble

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a SOVEREIGN, SOCIALIST, SECULAR, DEMOCRATIC, REPUBLIC and to secure to all its citizens:

JUSTICE
Social, economic and political;

LIBERTY
of thought, expression, belief, faith and worship;

EQUALITY
of status and of opportunity; and to promote among them all

FRATERNITY
assuring the dignity of the individual and the unity and integrity of the Nation;

IN OUR CONSTITUENT ASSEMBLY this twenty-sixth day of November, 1949, do HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION

## భారత రాజ్యాంగం - పౌర విధులు

1. రాజ్యాంగమునకు బద్ధుడై వుండుట, దాని ఆదర్శాలను, సంస్థలను, జాతీయ పతాకమును,జాతీయ గీతమును గౌరవించుట;
2. జాతీయ స్వాతంత్ర్య పోరాటమునకు స్ఫూర్తినిచ్చిన ఉన్నతాదర్శములను మనస్సుయందు ఉంచుకొని వాటిని అనుసరించుట;
3. భారత సార్వభౌమత్వం, ఐక్యత, అఖండతను సమర్థించుట మరియు సంరక్షించుట.
4. దేశమును రక్షించుట మరియు కోరినపుడు జాతికి సేవ చేయుట;
5. భారత ప్రజల మధ్య మత, భాష, ప్రాంతీయ, వర్గ వైవిధ్యములను అధిగమించి, సామరస్యమును, సోదర భావమును పెంపొందించుట, స్త్రీల గౌరవం తగ్గించు ఆచారములను విడనాడుట;
6. మన ఉమ్మడి సంస్కృతినీ, సుసంపన్న సంప్రదాయాలను గౌరవించి రక్షించుట;
7. అడవులు, సరస్సులు, నదులు, అడవి జంతువులతో సహా ప్రాకృతిక పరిసరాలను కాపాడి అభివృద్ధి చేయుట మరియు సమస్త జీవుల యెడల కరుణార్ద్రత కలిగి వుండుట.
8. శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, జిజ్ఞాసను, సంస్కరణ తత్వాన్ని పెంపొందించుకొనటం;
9. ప్రజల ఆస్తిని సంరక్షించుట, హింసను విడనాడుట;
10. ప్రయత్నాలు, సాధనల ఉన్నతస్థాయిలను నిరంతరం అందుకొనునట్లుగా వైయక్తిక, సమిష్టి కార్య రంగాలన్నింటిలో శ్రేష్ఠత కోసం, కృషి చేయుట ప్రాథమిక కర్తవ్యమై వుండవలెను.
11. ఆరు నుండి పద్నాలుగు సంవత్సరముల వయస్సు కలిగిన బాలునికి లేదా బాలికకు తల్లి తండ్రి లేదా సంరక్షకునిగావున్న వ్యక్తి తనబిడ్డ లేదా సందర్భానుసారము తన సంరక్షితునికి విద్యార్జనకు అవకాశములు కల్పించవలెను.

(అధికరణం 51 A)

## విద్యాహక్కు చట్టం

6 నుండి 14 సంవత్సరముల పిల్లలందరికి ఉచిత నిర్బంధ ఎలిమెంటరీ విద్యనందించడానికి ఉద్దేశించబడినవి. ఇది ఏప్రిల్ 1, 2010 నుండి అమల్లోకి వచ్చింది.

**చట్టంలోని ముఖ్యాంశాలు:**

- పిల్లలందరికి అందుబాటులో పాఠశాలలను ఏర్పాటుచేయాలి.
- పాఠశాలలకు మౌలిక వసతులను కల్పించాలి.
- పిల్లలందరిని వయస్సుకు తగిన తరగతిలో చేర్పించాలి.
- వయస్సుకు తగ్గ తరగతిలో చేర్చిన తర్వాత తోటి వారితో సమానంగా ఉండటానికి ప్రత్యేకశిక్షణ ఇప్పించాలి.
- ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు సాధారణ పిల్లలతోపాటు విద్యకొనసాగించడానికి తగువసతులు ఏర్పాట్లు చేయాలి.
- బడిలో చేర్చుకోడానికి ఎలాంటి పరీక్షలు నిర్వహించరాదు. ఎటువంటి రుసుము, చార్జీలు వసూలు చేయరాదు.
- బడిలో చేరిన పిల్లల పేరు తీసివేయడం, అదే తరగతిలో కొనసాగించడం చేయరాదు.
- పిల్లల్ని శారీరకంగా, మానసికంగా హింసించరాదు.
- వయస్సు నిర్ధారణ పత్రం, ఇతర ధృవీకరణ పత్రాలు లేవనే కారణం చేత పిల్లలకు బడిలో ప్రవేశాన్ని నిరాకరించరాదు.
- తగిన అర్హతలున్న వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించాలి.
- పిల్లలు నిర్దేశించిన సామర్థ్యాలు సాధించేలా బోధనాభ్యసనం, మూల్యాంకనం ఉండాలి.
- ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పిల్లలకు ఎలాంటి బోర్డు పరీక్షలు నిర్వహించరాదు.
- పద్నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికినీ, ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పాఠశాలలో పిల్లలు కొనసాగవచ్చును.
- బలహీన వర్గాలకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బృందాలకు చెందిన పిల్లలు ఏ విధమైన వివక్షతకు గురికాకుండా చూడాలి.
- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా, విద్యార్థులను భయం, ఆందోళనకు గురిచేయని రీతిలో వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పాఠ్యప్రణాళిక రూపొందించాలి.

# SOCIAL STUDIES

## Class - VII (Semester - II)


### Text Book Development Committee

Sri. **S. Suresh Kumar** IAS
Commissioner of School Education & State Project Director,
Samagra Shiksha AP, Amaravati.

Smt. **Vetriselvi. K** IAS
Special Officer, English Medium Project, O/o CSE, AP, Amaravati.

Dr. **B. Pratap Reddy** MA., B.Ed., Ph.D.
Director - SCERT, AP, Amaravati.

Sri. **K. Ravindranath Reddy** MA., B.Ed.
Director - Government Textbook Press, AP, Amaravati.

### Co - Ordinator

Dr. **Katabathina Subramanyam**
M.Sc., M.A., M.Ed., M.Phil., Ph.D.
Professor SCERT, AP.

### Editors

Dr. **P. Hariprakash** M.A., Ph.D. Professor
Dept. of Econimics, AU, Visakhapatnam

Dr. **P. Chenna Reddy,** M.A., Ph.D,
Dean, Dept.of History, Culture and Archaeology, P.S.Telugu University,
Srisailam, Kurnool Dt.

Sri. **K. Dasapathi Rao** Rtd. Lecturer,
IASE, SPSR Nellore Dt.

Sri. **K. Lakshminarayana,** Prinicipal
DIET, Dubacherla,West Godavari Dt.



### Acknowledgements to

Dr. **Raj Vedam**
Prof., Houston University, U.S.A.

Dr. **Vinod Sen**
Asst. Prof. Economics, IGNTU, Madhyapradesh

Dr. **K. Chandra Sekhar** RIE
Ajmer

**Published by Samagra Shiksha, Government of Andhra Pradesh, Amaravati.**

© Government of Andhra Pradesh, Amaravati

*First Published 2021*
*New Impression - 2022, 2023*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh**

Printed in India
at the A.P. Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

## Subject Co-ordinator

Sri. **Rakurthi Trimurthulu**
M.A.(Eco.), M.A.(Eng.), M.Ed.,
Faculty, SCERT, AP

## Authors

Dr. **S. Maheswara Rao,** S.A.
ZPHS, Ravikamatham, Visakhapatnam Dt.

Sri. **A.Abdul Rahim,** S.A.
ZPHS, Divamdinne, Kurnool Dt.

Dr. **B. Sankara Rao,** S.A.
ZPHS, Gangachollapenta, Vizianagaram Dt.

Sri. **G . Subrahmanyam,** S.A.
ZPHS, Machavaram, East Godavari Dt.

Smt. **M.Swarna Latha,** S.A.
ZPHS, Rachapalli, YSR Kadapa Dt.

Smt. **R. Raja Rajeswari,** S.A.
ZPHS (Girls), Muddanur, YSR Kadapa Dt.

Smt. **T. S. Malleswari,** Lecturer (P)
SIET, SCERT, AP.

Smt. **G.A.J. Deevenamma**
Programming Officer, SCERT, AP

Sri **A.V.V.N Suresh Babu,**S.A.
ZPHS, Jujjuru, Krishna District.

Smt. **Y. A. Mahalaxmi,** AGCDO
KGBV Wing, Samagra Siksha, AP.

Sri. **T. Venkataiah,** Gr-II HM
Z.P.H.S, T.K.M.Peta, Chittoor Dt.

Kum. **P.Aswini,** SGT
MPPS, Kondurupalem, SPSR Nellore Dt.

Sri. **R. Prasada Rao,** S.A.
Z.P.H.S, Thulluru, Guntur Dt.

Sri. **B. Pakkeerappa,** S.A.
ZPHS, Gugudu, Ananthapuram Dt.

Sri. **K. Goutham Babu,** S.A.
ZPHS, Gajjalakonda, Prakasam Dt.

Sri. **D. Murali Krishna,** S.A.
ZPHS, Veerammakunta, West Godavari Dt.

Sri. **S. Rambabu,** S.A.
ZPHS, Garudabilli ,Vizianagaram Dt.

Smt. **CH. Madhavi** S.A.
MBM ZPGHS, Mylavaram, Krishna Dt.

Dr. **Y. Raghu,**
Academic Consultant, Dept. of History and Archaeology,
Yogi Vemana University,YSR KadapaDt.

## Illustrators

Sri. **K.V. Sambasiva Rao,** Drawing Teacher
SNGH, Chebrolu, Guntur Dt.

Sri. **K.Srinivasa Rao,**
Drawing Teacher
ZPHS, Bondapalli, Vizianagaram Dt.

## Cover Page & Designing

**Stockassortment,** Bapatla

# FOREWORD

*The Government of Andhra Pradesh has unleashed a new era in school education by introducing extensive curricular reforms from the academic year 2020-21. The Government has taken up curricular reforms intending to enhance the learning outcomes of the children with focus on building solid foundational learning and to build up an environment conducive for an effective teaching-learning process. To achieve this objective, special care has been taken in designing the textbooks to achieve global standards.*

*There are twelve lessons in the textbook. These lessons are developed based on six themes i.e., Diversity on the earth, Production exchange and livelihood, Political systems and governance, social organisations and inequalities, religion and society, culture and communications. This book will help the students to study different aspects of our social life about diversity of land and people, how people get their livelihood, how people acquire for their common needs and manage them, why all people in our society are not equal, how people try to bring about equality, how people worship different Gods in different ways, and finally how they communicate with each other and build a culture which is shared by them.*

*We are grateful to Honourable Chief Minister Sri. Y.S. Jagan Mohan Reddy for being our source of inspiration to carry out this extensive reform in the education department. We extend our gratitude to Sri Botcha Satyanarayana, Honourable Minister of Education for striving towards qualitative education. Our special thanks to Sri. Budithi Rajsekhar, IAS, Special Chief Secretary, School Education, Sri. S. Suresh Kumar, IAS, Commissioner, School Education and State Project Director, Samagra Shiksha, Smt. Vetriselvi.K, IAS, Special Officer, English Medium Project, A.P, for their constant motivation and guidance.*

*We convey our thanks to the textbook writers who studied curriculum from Massachusets to Singapore and recommended best practices across the globe to reach global standards. Our heartfelt thanks to NCERT, SCERTs of Kerala, Tamilnadu, Maharashtra, Chhattisgarh and Gujarat in designing the textbooks. We also thankful to our textbook writers, editors, artists and layout designers for their contribution in the development of this textbook. We invite constructive feedback from the teachers and parents in further refinement of the textbook.*

**Dr. B. Pratap Reddy,**
*Director,*
*SCERT – Andhra Pradesh*

# ముందుమాట

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2020-21 విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యా ప్రణాళికలో విస్తృత సంస్కరణలను ప్రవేశపెట్టడం ద్వారా నవశకానికి నాంది పలికింది. పటిష్టమైన పునాది, అక్షరాస్యతను నిర్మించేందుకు వీలుగా అభ్యసన ఫలితాలు పెంపొందించే నాణ్యమైన బోధనాభ్యసన విధానాన్ని ప్రభావవంతంగా అమలు చేయడానికి విద్యా ప్రణాళిక సంస్కరణలతో కూడిన పాఠ్య పుస్తకాలు రూపొందించారు.

ఈ పాఠ్యపుస్తకంలో 12 పాఠ్యాంశాలు ఉన్నాయి. ఈ పాఠ్యాంశాలు ఆరు ఇతివృత్తాల ఆధారంగా అభివృద్ధి చేయబడ్డాయి. అవి భూవైవిధ్యాలు, ఉత్పత్తి మార్పిడి - జీవనోపాధి, రాజకీయ వ్యవస్థ - పరిపాలన, స్థానిక సంస్థలు, అసమానతలు, మతము - సమాజము, సంస్కృతి - సమాచార వ్యవస్థ. ఈ పాఠ్యపుస్తకం విద్యార్థులకు భూమి, ప్రజల వైవిధ్యం, ప్రజలు తమ జీవనోపాధిని ఎలా పొందుతారు, వారి అవసరాలను ఏ విధంగా తీర్చుకుంటారు, సమాజంలోని అసమానతలను అధిగమించి ఎలా సమానత్వం సాధించాలి, వివిధ మతాలను ఎలా ఆచరిస్తారు, ఒకరితోఒకరు సమాచారాన్ని ఎలా పంచుకుంటారు, సంస్కృతిని ఎలా నిర్మిస్తారు అనే విషయాలను అధ్యయనం చేయుటకు సహాయపడుతుంది.

పాఠశాల విద్యా సంస్కరణలు చేపట్టేందుకు నిరంతరం స్ఫూర్తినిస్తూ ముందుకు నడిపించిన గౌరవనీయ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. గుణాత్మక విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న మాన్య మంత్రివర్యులు శ్రీ బొత్స సత్యనారాయణ గారికి నమస్కృతులు. తమ అమూల్యమైన సూచనలు, సలహాలతో పాఠ్యపుస్తక రూపకల్పనలో దిశానిర్దేశం చేసిన శ్రీ బుడితి రాజశేఖర్, IAS పాఠశాల విద్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వారికి, శ్రీ ఎస్. సురేష్ కుమార్ IAS కమీషనర్, పాఠశాల విద్యా శాఖ మరియు రాష్ట్రపథక సంచాలకులు, సమగ్రశిక్ష వారికి, ఆంగ్లమాధ్యమ ప్రత్యేక అధికారిణి, ఆంధ్రప్రదేశ్ శ్రీమతి కె. వెట్రిసెల్వి, IAS, వారికి ధన్యవాదాలు.

అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠ్యాంశాలు రూపొందించేందుకు మెస్సాచుసెట్స్ నుండి సింగపూర్ వరకు విద్యా ప్రణాళికలను అధ్యయనం చేసిన పాఠ్యపుస్తక రచయితలకు ధన్యవాదాలు. ఎన్.సి.ఇ.ఆర్.టి., తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘర్ మరియు గుజరాత్ రాష్ట్రాల విద్యా పరిశోధన మరియు శిక్షణా కేంద్రాలకు ధన్యవాదాలు. పాఠ్యపుస్తక రూపకల్పనలో విశేష కృషి చేసిన రచయితలు, సంపాదకులు, చిత్రకారులు, డి.టి.పి. లే-అవుట్ డిజైనింగ్ వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పాఠ్యపుస్తకంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుండి నిర్మాణాత్మక సూచనలు, సలహాలు స్వాగతిస్తున్నాం.

**డా. బి. ప్రతాప్ రెడ్డి**
సంచాలకులు
రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ

# National Anthem | జాతీయ గీతం

Jana-gana-mana-adhinayaka jaya he
Bharata-bhagya-vidhata
Panjaba-Sindhu-Gujarata-Maratha
Dravida-Utkala-Vanga
Vindhya-Himachala-Yamuna-Ganga
uchchala-jaladhi-taranga
Tava Subha name jage,
tava subha ashisha mage,
gahe tava jaya-gatha.
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he, Jaya he, Jaya he,
jaya jaya jaya jaya he.

*- Rabindranath Tagore*

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాంగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

*– రవీంద్రనాథ్ ఠాగూర్*

# Pledge | ప్రతిజ్ఞ

India is my country. All Indians are my brothers and sisters.
I love my country and I am proud of its rich and varied heritage.
I shall always strive to be worthy of it.
I shall give my parents, teachers and all elders respect,
and treat everyone with courtesy. I shall be kind to animals.
To my country and my people, I pledge my devotion.
In their well-being and prosperity alone lies my happiness.

*- Pydimarri Venkata Subba Rao*

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

*– పైడిమర్రి వెంకట సుబ్బారావు*

# SOCIAL STUDIES

# సాంఘిక శాస్త్రం

## Class (తరగతి) - 7

## Semester (సెమిస్టర్) - 2


| Lesson No<br>పాఠం. సం. | Lesson Name<br>పాఠం పేరు | Month<br>నెల | Page<br>పేజీలు |
|---|---|---|---|
| 7. | *Mughal Empire*<br>మొఘల్ సామ్రాజ్యం | *November*<br>నవంబర్ | 2-31 |
| 8. | *Bhakti - Sufi*<br>భక్తి - సూఫీ | *November*<br>నవంబర్ | 32-53 |
| 9. | *Indian Constitution - an Introduction*<br>భారత రాజ్యాంగం - పరిచయం | *December*<br>డిశంబర్ | 54-83 |
| 10. | *State Government*<br>రాష్ట్ర ప్రభుత్వం | *January*<br>జనవరి | 84-109 |
| 11. | *Road Safety*<br>రహదారి భద్రత | *February*<br>ఫిబ్రవరి | 110 - 139 |
| 12. | *Markets Around Us*<br>మన పరిసరాలలో ఉన్న మార్కెట్లు | *March*<br>మార్చి | 140 - 167 |
| 13. | *Women Change the World*<br>ప్రపంచ పరివర్తనలో మహిళలు | *April*<br>ఏప్రిల్ | 168 - 191 |

# 7 Mughal Empire

## Learning Outcomes

*The learner is able to*

- know about various Mughal rulers.
- understand political, social and economic changes in the Mughal period.
- appreciate the Art, Heritage, Culture, Architectural Contributions of Mughals to the Indian History.
- know about administrative system of the Mughals.
- Identify the historical places during Mughal empire in the out line map of India.
- understand the life, adventures and achievements of Shivaji.

N8X5X2

## Key Concepts

7.1. Rulers of Mughal Empire

7.2. Political, Social and Economic life

7.3. Art and Architecture

7.4. Contemporary Kingdom to mughal empire

Have you ever seen this picture?

Can you say a few words about this picture?

Do you know the importance of this fort in history?



Fig. 7.1

# 7 మొఘల్ సామ్రాజ్యం

## అభ్యసన ఫలితాలు

**అభ్యాసకులు**

- వివిధ మొఘల్ పరిపాలకుల గురించి తెలుసుకుంటారు.
- మొఘలుల కాలంనాటి రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక పరిస్థితుల గురించి అవగాహన చేసుకుంటారు.
- భారతీయ చరిత్రకు మొఘలులు అందించిన కళ, వారసత్వం, సంస్కృతి మరియు నిర్మాణ శైలులను అభినందిస్తారు.
- మొఘలుల పరిపాలనా వ్యవస్థ గురించి తెలుసుకుంటారు.
- భారతదేశ పటంలో మొఘల్ సామ్రాజ్య కాలంనాటి చారిత్రక ప్రదేశాలను గుర్తించగలుగుతారు.
- శివాజీ జీవితం, సాహసాలు, విజయాలను అర్థం చేసుకుంటారు.

T3I3W6

## కీలక భావనలు

7.1 మొఘల్ సామ్రాజ్య పాలకులు

7.2 మొఘల్ కాలంలో రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక జీవనం

7.3 కళ మరియు వాస్తు శిల్పం

7.4 మొఘల్ సామ్రాజ్యానికి సమకాలీన రాజ్యం

మీరు ఎప్పుడైనా ఈ క్రింది చిత్రాన్ని చూశారా? ఈ చిత్రం గురించి కొన్ని విషయాలు చెప్పగలరా? చరిత్రలో ఈ కోట యొక్క ప్రాముఖ్యత మీకు తెలుసా?



చిత్రం 7.1

On independenceday, you will see the Prime Minister of India addressing the nation from here. This is called the Red Fort.

This fort was built by Shahjahan. He belongs to Mughal Empire. The rise of the Mughals has brought a great change in medieval Indian History. They imposed structures of administration and ideas of governance that outlasted their rule, leaving a political legacy that succeeding rulers of the sub continent could not ignore.

## Mughal Empire

- **Rulers of Mughal Empire**
  - Babur (1526-1530 C.E.)
  - Humayun (1530-1540 C.E.) & (1555- 1556C.E.)
  - Sher Shah (1540-1545 C.E.)
  - Akbar (1556-1605 C.E.)
  - Jahangir (1605-1627 C.E.)
  - Shahjahan (1628-1658 C.E.)
  - Aurangzeb (1658-1707 C.E.)
- **Political, Social & Economic Life**
  - ***Political Administration***
    (Monarchy Rule)
    *Subas*
    *Sarkars*
    *Paraganas*
  - ***Social System***
    Mansabdar
  - ***Economic System***
    Uniform Currency
    - *Rupee – Silver*
    - *Dam- Copper*

    New land revenue System 'Zabt'
- **Art & Architecture**
  - Red Fort – Delhi
  - Taj Mahal- Agra
  - Salim Chisti Tomb, Buland Darwaza – Fatehpur Sikri
- **Contemporary Kingdom**
  - Shivaji –Maratha Kingdom

స్వాతంత్ర్య దినోత్సవం రోజు భారత ప్రధానమంత్రి ఇక్కడ నుండే జాతినుద్దేశించి ప్రసంగించడాన్ని మీరు చూసే ఉంటారు. దీనిని ఎర్రకోట అంటారు.

ఈ కోటను షాజహాన్ నిర్మించాడు. ఇతడు మొఘల్ సామ్రాజ్యానికి చెందినవాడు. మధ్యయుగ భారతదేశ చరిత్రలో మొఘలుల అభ్యున్నతి గొప్ప మార్పులను తీసుకువచ్చింది. వీరు పరిపాలనా విధానంలో అవలంభించిన నూతన పోకడలు వారి పరిపాలనానంతరం భారత ఉపఖండాన్ని పాలించిన రాజులకు ఒక రాజకీయ వారసత్వాన్ని మిగిల్చాయి అనడాన్ని కాదనలేము.



## 7.1. Rulers of Mughal Empire :

The great Mughal Empire history in India spans from 1526 (Christian Era) to 1857 C.E. The mughals were established a firm foundation in administration, a solid economy and flourishing trade. Babur established Mughal empire after defeating Ibrahim Lodi the last ruler of Delhi sultanate at Panipat in 1526 C.E. It marked the beginning of Mughal Empire. The empire extended from Bengal in the East to Afghanistan in the West. From Himalayas in the North to Golkonda in the South.




*Map-7.1 Mughal Empire during Akbar's Period*

### Babur (1526-1530 C.E.) :

Babur was the founder of the Mughal empire. He was a great genius at devising war tactics. He also conquered Delhi and Agra after the first battle of Panipat. He was one of the greatest poet in Turkish literature, and nature lover. Babur died in 1530 C.E.



Fig-7.2 Babur

**Think & Respond**

Analyze the reasons why the Mughal Empire was first established in northern India.

## 7.1 మొఘల్ పాలకులు :

భారతదేశంలో మొఘల్ సామ్రాజ్య చరిత్ర క్రీ.శ. 1526 నుండి క్రీ.శ. 1857వరకు కొనసాగింది. వీరు పరిపాలన విషయంలో గట్టి పునాదులు వేశారు. మొఘలులు ఒక ఘనమైన ఆర్థిక వ్యవస్థను మరియు వాణిజ్యాన్ని ఏర్పాటు చేశారు. ఢిల్లీ సుల్తానుల్లో చివరి పాలకుడైన ఇబ్రహీంలోడిని క్రీ.శ.1526లో జరిగిన మొదటి పానిపట్టు యుద్ధంలో బాబర్ ఓడించి, మొఘల్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. మొఘల్ సామ్రాజ్యం తూర్పున బెంగాల్‌నుండి పశ్చిమాన ఆఫ్ఘనిస్తాన్‌వరకు, ఉత్తరాన హిమాలయాల నుండి దక్షిణాన గోల్కొండ వరకు విస్తరించబడింది.




పటము-7.1 అక్బర్ కాలంలో మొఘల్ సామ్రాజ్యం

## బాబర్ (క్రీ.శ. 1526-1530) :

మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్. అతను యుద్ధవ్యూహాలను రూపొందించడంలో గొప్ప మేధావి. మొదటి పానిపట్టు యుద్ధం తరువాత ఢిల్లీ, ఆగ్రాలను కూడా జయించాడు. ఇతడు టర్కీ సాహిత్యంలో గొప్ప కవి మరియు ప్రకృతి ప్రేమికుడు. క్రీ.శ.1530లో బాబర్ మరణించాడు.



చిత్రం 7.2 బాబర్

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

మొఘలు సామ్రాజ్యం ఉత్తర భారతదేశంలోనే మొదట స్థాపించబడటానికి కారణాలు విశ్లేషించండి.

**Do You Know?**

Babur was related to Timur from his father's side and to Genghis khan's dynasty from his mother side. The Mughals (descendants of Mongols) preferred to call themselves the Chaghatayids, after Genghis khan's second son, Chaghatay.

The Word "Mughal" comes from "Mongol".

## Humayun (1530-1540 & 1555-1556 C.E.) :



*Fig-7.3: Humayun*

Humayun was the second Mughal ruler. He was the son and successor of Babur. He was inexperienced at the time of ascending to the throne and faced bitter rivalry from his brothers. Sher Shah Suri was consolidating his power in Bihar and Bengal and was emerging as a powerful ruler. Sher shah defeated Humayun at Chausa in 1539 C.E. and Kanauj in 1540 C.E. and forced him to flee to Iran. In Iran, Humayun received help from Safavid Shah and recaptured Delhi in 1555 C.E and he died in 1556 C.E.

## Sher Shah (1540-1545 C.E.) :

- Sher Shah Sur was an Afghan leader who had progressed on his own. He defeated Humayun twice and therefore established the Sur Dynasty in Delhi.
- After gaining control over Delhi, he won many other important battles. He then extended his Empire from Kabul to Bengal and Malwa.
- He was not only a great warrior but also an administrator. During his five years reign he introduced many reforms i.e. created a land revenue system, introduced new currency, provided a postal service etc., He died in 1545 C.E. due to artillery explosion.
- Humayun captured Delhi in 1555 C.E. due to the inefficiencies of Sher Shah's successors.



*Fig-7.4: Sher Shah*

**Explore**

What were the circumstances that led to Sher Shah coming into power?

### మీకు తెలుసా?

బాబర్ తన తండ్రి వైపు తైమూర్ వంశానికి మరియు తల్లివైపు ఛంఘిజ్‌ఖాన్ వంశానికి సంబంధించినవాడు. మొఘలులు (మంగోలుల వారసులు) తమను ఛంఘిజ్ యొక్క రెండవ కుమారుడైన ఛగతాయ్ పేరు మీదుగా ఛగతాయిడ్లు అని పిలుచుకోవడానికి ఇష్టపడేవారు.
"మొఘల్" అనే పదం "మంగోల్" అనే పదం నుంచి వచ్చింది.

### హుమాయూన్ (క్రీ.శ.1530-1540 మరియు క్రీ.శ.1555-1556) :

హుమాయూన్ మొఘలు పాలకులలో రెండవ వాడు. ఇతను బాబర్ కుమారుడు మరియు వారసుడు. కానీ సింహాసనం అదిష్టించే నాటికి అనుభవం లేకపోవడంతో తన సోదరుల నుండి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కొన్నాడు. ఇదే సమయంలో షేర్‌షాసూర్ బీహార్ మరియు బెంగాల్‌లో తన అధికారాన్ని సుస్థిరం చేసుకుని శక్తివంతమైన పాలకుడిగా ఎదిగాడు. షేర్‌షా క్రీ.శ 1539లో చౌసా యుద్ధంలో మరియు క్రీ.శ 1540లో జరిగిన కనౌజ్ యుద్ధంలో హుమాయూన్‌ను ఓడించి, ఇరాన్‌కు తరిమివేశాడు. ఇరాన్‌లో హుమాయూన్ సఫావిద్‌షా సహాయం తీసుకున్నాడు. అతని సహకారంతో క్రీ.శ.1555లో తిరిగి ఢిల్లీని స్వాధీనం చేసుకున్నాడు. క్రీ.శ. 1556లో హుమాయూన్ మరణించాడు.



చిత్రం -7.3 హుమాయూన్

### షేర్‌షా (క్రీ.శ. 1540-1545) :

- షేర్‌షాసూర్ ఒక ఆఫ్ఘన్ నాయకుడు. అతను స్వశక్తితో అభివృద్ధి చెందాడు. హుమాయూన్‌ను రెండు సార్లు ఓడించి ఢిల్లీలో 'సూర్' రాజవంశాన్ని స్థాపించాడు.
- ఢిల్లీపై నియంత్రణ సాధించిన తర్వాత అతడు అనేక ఇతర ముఖ్యమైన యుద్ధాలలో విజయం సాధించాడు. తన సామ్రాజ్యాన్ని కాబూల్ నుండి బెంగాల్ మరియు మాళ్వా వరకు విస్తరించాడు.
- అతడు గొప్ప యుద్ధ వీరుడే కాక పరిపాలనాదక్షుడు కూడా. ఐదు సంవత్సరాల పరిపాలనలో అతడు భూమిశిస్తు పద్ధతి, నూతన ద్రవ్య విధానం, తపాలా సేవలు వంటి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టాడు. క్రీ.శ.1545లో ఫిరంగి ప్రేలుడు కారణంగా అతడు మరణించాడు.
- షేర్‌షా తరువాతి వారసుల అసమర్థత కారణంగా హుమాయూన్ క్రీ.శ. 1555లో ఢిల్లీని తిరిగి స్వాధీనం చేసుకున్నాడు.



చిత్రం-7.4 : షేర్‌షా

### అన్వేషించండి

షేర్‌షా అధికారంలోకి రావడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటి?

## Akbar (1556-1605 C.E.) :


*Fig-7.5: Akbar*

Akbar was just 13 years old when his father Humayun passed away. Since Akbar was very young, his guardian Bhairam Khan took care of the administration on behalf of Akbar. Hemu, the prime minister of Bengal wanted to capture Delhi. Hemu was defeated and killed at the second battle of Panipat by Akbar in 1556 C.E. Akbar consolidated his rule strongly in Delhi and Agra. He annexed Chunar and Malwa. Akbar annexed the Rajput state of Gondwana. Later, he conquered some territories like Bikaner, Jaisalmer and Jodhpur. Akbar followed cordial relations towards the Rajputs who were honest and brave. He married Jodhabai, the princess of Jaipur. Akbar appointed the Rajputs in higher positions. Raja Mansingh, Raja Todarmal, Raja Bhagavan Das were the notable ones. Mewad ruler Maha Rana Pratap fought with Akbar throughout his life.

**Think & Respond**

- What would have happened in the Mughal Empire if there was no Bhairam Khan in the life of Akbar?
- Many Rajput rulers joined Akbar's court. But Ranapratap did not. Why?

**Let's Do**

- Collect some tales about Akbar - Birbal.

**Do You Know?**

- Birbal: Raja Birbal was a close associate of emperor Akbar. Birbal was a great singer and poet in the court of Akbar. Akbar was highly influenced by him.
- Rani Chand Bibi of Ahmednagar was the woman who fought bravely and opposed Akbar.

## Jahangir (1605-1627 C.E.) :


*Fig-7.6: Jahangir*

Salim the successor of Akbar came to the throne with the title Jahangir (world conqueror). He continued his father's traditions. He expanded his kingdom by establishing good relations with the Rajputs. He imposed local, trade, and commercial taxes to strengthen his kingdom financially. He was able to take a close look at birds, plants, animals and tell them about their value. He mainly loves birds. He was also a great painter. His wife Nurjahan took over the administration when he was ill during the last period of his rule.

## అక్బర్ (క్రీ.శ.1556-1605) :


చిత్రం-7.5:అక్బర్

అక్బర్ తండ్రి హుమాయూన్ మరణించే నాటికి అతని వయస్సు 13 సంవత్సరాలు. అప్పటికి అతను చిన్నవాడు కావటం వలన అతని సంరక్షకుడైన భైరంఖాన్ అక్బర్ తరపున పరిపాలన వ్యవహారాలు చూడసాగాడు. బెంగాల్ ప్రధానమంత్రి అయిన హేము ఢిల్లీని స్వాధీనం చేసుకోవాలనుకున్నాడు. అయితే క్రీ.శ 1556లో జరిగిన రెండవ పానిపట్టు యుద్ధంలో అక్బర్ చేతిలో ఓడిపోయి వధింపబడ్డాడు. ఈ యుద్ధం ద్వారా అక్బర్ ఢిల్లీ మరియు ఆగ్రాలో తన అధికారాన్ని సుస్థిరపరచుకున్నాడు. అంతేకాకుండా రాజపుత్ర రాజ్యాలైన ఛునార్, మాళ్వా, గోండ్వానాలను తన రాజ్యానికి జోడించాడు. తర్వాత బికనీర్, జైసల్మీర్, జోధ్‌పూర్‌లను జయించాడు. నిజాయితీ మరియు ధైర్యసాహసాలు కలిగిన రాజపుత్ర రాజులతో మంచి సంబంధాలను కొనసాగించాడు. జైపూర్ యువరాణి అయిన జోదాబాయిని అక్బర్ వివాహం చేసుకున్నాడు. అక్బర్ రాజపుత్రులను ఉన్నత పదవులలో నియమించాడు. వారిలో రాజమాన్‌సింగ్, రాజతోడరమల్, రాజభగవాన్‌దాస్ వంటివారు చెప్పదగినవారు. మేవాడ్ పాలకుడు మహారాణా ప్రతాప్ తన జీవితకాలం అక్బర్ అధికారాన్ని అంగీకరించకుండా పోరాటం సాగించాడు.

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

- అక్బర్ జీవితంలో భైరాంఖాన్ లేకపోతే మొఘల్ సామ్రాజ్యంలో ఏమి జరిగి ఉండేది?
- చాలామంది రాజపుత్ర రాజులు అక్బర్ ఆస్థానంలో చేరారు. కాని రాణాప్రతాప్ చేరలేదు. ఎందువలన?

### మనం చేద్దాం

- అక్బర్ – బీర్బల్ గురించి కొన్ని కథలను సేకరించండి.

### మీకు తెలుసా?

- **బీర్బల్ :** రాజా బీర్బల్ అక్బర్ చక్రవర్తికి సన్నిహితుడు. అక్బర్ ఆస్థానంలో బీర్బల్ గొప్ప గాయకుడు మరియు కవి. అక్బర్ అతనివల్ల ఎక్కువగా ప్రభావితుడు అయ్యాడు.
- అహ్మద్‌నగర్ రాణి అయిన చాంద్‌బీబీ అక్బర్ అధికారాన్ని వ్యతిరేకించిన మహిళ.

## జహంగీర్ (క్రీ.శ.1605-1627) :


చిత్రం-7.6: జహంగీర్

అక్బర్ వారసుడు సలీం, జహంగీర్ (ప్రపంచ విజేత) అనే బిరుదుతో సింహాసనాన్ని అదిష్టించాడు. అతడు తన తండ్రి ప్రవేశపెట్టిన సంప్రదాయాలను కొనసాగించాడు. రాజపుత్రులతో మంచి సంబంధాలను కొనసాగించుట ద్వారా తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు. అతడు తన రాజ్య ఆర్థిక అభివృద్ధి కోసం స్థానిక, వ్యాపార మరియు వాణిజ్య పన్నులను ప్రవేశపెట్టాడు. ఈయనకు పక్షులు, మొక్కలు, జంతువులను గాఢంగా పరిశీలించి వాటి సంబంధిత విలువైన అంశాలను సాధికారికంగా చెప్పగలిగారు. ప్రధానంగా ఈయనకు పక్షులంటే అమితమైన ప్రేమ. ఇతను గొప్ప చిత్రకారుడు. తన పాలన చివరి కాలంలో అనారోగ్యానికి గురికావడం వలన అతని భార్య నూర్జహాన్ పరిపాలన వ్యవహారాలను చూసుకున్నది.

## Shahjahan (1628-1658 C.E.) :

Shahjahan was the son of Jahangir, also called khurram. Under his reign the Mughal Empire reached the peak of its cultural glory. Best remembered for the grand monuments constructed during his reign, especially the Tajmahal, the Moti Masjid (Pearl mosque) in Agra, the Jami Masid and Red Fort in Delhi. During his reign he also conquered the Deccan Kingdoms of Bijapur, Ahmadnagar and Golkonda. In 1658 C.E., there was a conflict over succession among Shah Jahan's sons. and finally Aurangzeb ascended the throne.



*Fig-7.7: Shah Jahan*

## Aurangzeb (1658 -1707 C.E.) :

He was the younger son of Shah Jahan. He was a dovote muslim and led his life as per the principles of Quran. It is said that even if he was the emperor of India, he would cover his own expenses (including food and clothing) with the money he earned by sewing hats. He did not show tolerance to other relgions. He faced a large number of revolts all over his kingdom i.e. Assam, Rajasthan, Punjab, Deccan, etc., Guru Tejh Bahadur, Guru Govind Singh, Shivaji revolted against him. Among them Shivaji succeeded in establishing an independent Maratha kingdom. After the death of Shivaji, Aurangzeb invaded Deccan. Aurangzeb conquered Bijapur in 1685 C.E. and Golkonda in 1687 C.E. His death was followed by inheritance struggle amongst his sons.



*Fig-7.8: Aurangzeb*

### Let's Do

Collect the letter from library / internet writen by Aurangzeb to his teacher, discuss in the class room.

Locate the following places in the outline map of India. Delhi, Agra, Fatehpur Sikri, Chithorgarh, Ahmadnagar.

## 7.2. Political, Social & Economic life :

### 7.2.1. Administration :

The Mughals had a centralized administration. All power vested with the emperor. A council of ministers assisted him in administration. Babur and Humayun had less impact on administration, as they did not rule for a long period.

Akbar introduced a number of administrative reforms. He divided his vast empire into several "**Subas**" and appointed a "subedar" for each suba. "Suba" was the term for a province in the Mughal Empire. Akbar divided his kingdom into 15 Subas. Subas were divided into **"Sarkars".** These Sarkars were divided into **"Paraganas".** The same pattern was followed by all other Mughal emperors.

Akbar surveyed the land and introduced the agrarian method of determining tax according to the crop. The land was divided into four types and one-third of the crop was collected as tax. Impressions of Sher Shah's administration could be noticed to some extent in Akbar's rule.

## షాజహాన్ (క్రీ.శ. 1628-1658) :



చిత్రం-7.7: షాజహాన్

షాజహాన్ జహంగీర్ కుమారుడు. ఇతనిని ఖుర్రం అనికూడా పిలుస్తారు. ఇతని పాలనలో మొఘల్‌సామ్రాజ్యం సాంస్కృతిక వైభవంలో ఉన్నత స్థాయికి చేరింది. ఇతని పాలనా కాలంలో నిర్మించిన గొప్ప స్మారక కట్టడాలు బాగా గుర్తుండిపోతాయి. ముఖ్యంగా ఆగ్రాలోని తాజ్‌మహల్, ఢిల్లీలోని జామి మసీద్ (ముత్యాల మసీద్) మరియు ఎర్రకోట. అతని పాలనాకాలంలో దక్కన్‌రాజ్యాలైన బీజాపూర్, గోల్కొండ, అహ్మద్‌నగర్ లను జయించాడు. క్రీ.శ.1658లో షాజహాన్ కుమారుల మధ్య వారసత్వంపై వివాదం ఏర్పడింది. చివరకు ఔరంగజేబు సింహాసనాన్ని అధిష్ఠించాడు.

## ఔరంగజేబు (క్రీ.శ. 1658 - 1707) :



చిత్రం-7.8:ఔరంగజేబు

ఇతను షాజహాన్ యొక్క చిన్న కుమారుడు. ముస్లిం మతాచారముల పట్ల శ్రద్ధా భక్తులు కలిగియుండి, ఖురాన్ బోధనలకు అనుగుణంగా తన జీవితాన్ని గడిపాడు. భారతదేశానికి చక్రవర్తి అయినప్పటికీ, టోపీలు కుట్టడం ద్వారా సంపాదించిన డబ్బుతో (ఆహారము మరియు దుస్తులతో సహా) తన స్వంత ఖర్చులను భరించేవాడు. పరమత సహనం పాటించకపోవడం వలన, అస్సాం, రాజస్థాన్, పంజాబ్, దెక్కన్ మొదలగు ప్రాంతాలలో పెద్దసంఖ్యలో తిరుగుబాట్లను ఎదుర్కొన్నాడు. గురుతేజ్ బహదూర్, గురు గోవింద్‌సింగ్ మరియు శివాజీ మొదలగువారు తిరుగుబాట్లు చేశారు. వీరిలో శివాజి స్వతంత్ర మరాఠా రాజ్యాన్ని స్థాపించుటలో విజయవంతం అయ్యాడు. శివాజీ మరణం తర్వాత ఔరంగజేబు దక్కన్‌పై దండెత్తాడు. ఔరంగజేబు క్రీ.శ. 1685లో బీజాపూర్, క్రీ.శ.1687లో గోల్కొండను జయించాడు. అతని మరణం తర్వాత అతని కొడుకుల మధ్య వారసత్వ పోరాటం జరిగింది.

**మనం చేద్దాం**

ఔరంగజేబు తన గురువుకి రాసిన లేఖను గ్రంథాలయం/ఇంటర్‌నెట్ నుండి సేకరించండి, తరగతి గదిలో చర్చించండి.

ప్రస్తుత భారతదేశ అవుట్ లైన్ మ్యాప్‌లో ఈ క్రింది ప్రదేశాలను గుర్తించండి.

ఢిల్లీ, ఆగ్రా, ఫతేపూర్ సిక్రి, చిత్తోర్‌ఘర్ అహ్మద్‌నగర్.

## 7.2 రాజకీయ, సాంఘిక & ఆర్థిక జీవనం :

### 7.2.1 పరిపాలన :

మొఘలులది కేంద్రీకృత పరిపాలన. చక్రవర్తికే అన్ని అధికారాలు ఉండేవి. అతనికి పరిపాలనలో మంత్రి మండలి సహాయపడేది. బాబర్ మరియు హుమాయూన్ పరిపాలనపై తక్కువ ప్రభావాన్ని చూపారు. ఎందుకంటే వారు ఎక్కువ కాలం పాలించలేదు.

అక్బర్ అనేక పరిపాలనా సంస్కరణలను ప్రవేశపెట్టాడు. అతను తన విస్తారమైన సామ్రాజ్యాన్ని అనేక సుభాలుగా విభజించాడు మరియు ప్రతి సుభాకు ఒక సుభేదార్‌ను నియమించాడు. సుభాలు అనేవి మొఘల్ సామ్రాజ్యంలోని రాష్ట్రాలు. అక్బర్ తన రాజ్యాన్ని 15 సుభాలుగా విభజించాడు. సుభాలను 'సర్కారులు'గా విభజించారు. సర్కారులను 'పరగణాలుగా' విభజించారు. ఈ విధానాన్ని ఆ తర్వాతి మొఘలు రాజులు కొనసాగించారు.

అక్బరు భూమిని సర్వే చేయించి, పండించిన పంట ప్రకారం పన్ను నిర్ణయించే వ్యవసాయ పద్ధతిని ప్రవేశపెట్టాడు. భూమిని నాలుగు రకాలుగా విభజించి 1/3వ వంతు పంటను పన్నుగా వసూలు చేశారు. అక్బర్ పాలనలో షేర్‌షా పరిపాలనా ముద్ర కొంతవరకు ప్రస్ఫుటమవుతుంది.

### Mansabdari System :

Akbar introduced the Mansabdari system in his military policy. The term mansabdar refers to an individual who holds a mansab, meaning a position or rank. It was a grading system used by the Mughals to fix Rank, Salary and Military responsibilities. Each mansabdar consist of 10 to 10,000 soldiers.



*Fig-7.9:*
*A Mansabdar on march with his sawars*

### Relations of Mughals with other rulers :

The Mughals campaigned and fought against rulers who did not obey them. As a part of their diplomacy, Mughals maintained relations with Rajputs by marrying their daughters, offering better position in their court. The Sisodiyas did not accept Mughal authority. The good relations with Rajputs, Sikhs and other rulers during Akbar's time began to deteriorate during Shajahan's time and became worse during the reign of Aurangzeb. There were revolts in all parts of the empire during his reign. The empire declined very quickly after the death of Aurangzeb.

## 7.2.2. Social Life :

### Religion :

Mughals are Sunni Muslims. Among them Akbar showed religious tolerance. He Abolished “Jizya tax” and “Pilgrim tax” levied on the Hindus. Akbar allowed religious ceremonies of people to be celebrated openly. The majority of the people in the society were Hindus. The society in those days consist of not only Hindus and Muslims but also of the Buddhists, the Jains, the Sikhs and the Parsis. Aurangzeb also appointed clergymen named Mutawasibs to observe the moral life of the people as per Sharia or Islamic principles.

**Do You Know?**

**Jizya Tax :**

The Jizya tax is a tax paid by non-Muslims to Muslim rulers for practicing their religion and obtaining exemptions from joining the Army. This tax was first introduced by Qutb-ud-din aibak, the founder of the slave dynasty.

**Pilgrim Tax :**

A tax imposed on hindus by the muslim emperors for under taking a journey to a religious are sacred place.

### మన్సబ్‌దారీ వ్యవస్థ :

సైనిక విధానంలో అక్బర్ మన్సబ్‌దారీ వ్యవస్థను ప్రవేశపెట్టాడు. మన్సబ్‌దార్ అనే పదం మన్సబ్ కలిగిన వ్యక్తిని సూచిస్తుంది. మన్సబ్ అంటే హోదా లేదా ర్యాంక్. ఇది ర్యాంక్, జీతాలు, సైనిక బాధ్యతలు నిర్ధారించడానికి మొఘలులు ఉపయోగించిన గ్రేడింగ్ పద్ధతి. 10 నుండి 10,000 మంది సైనికులు కలిగిన వివిధ స్థాయిల మన్సబ్‌దారులు ఉండేవారు.



చిత్రం-7.9: ఒక మన్సబ్‌దార్ తన సావార్లతో కవాతు

### ఇతర పాలకులతో మొఘలుల సంబంధాలు :

మొఘలులు తమకు విధేయత చూపని పాలకులపై దాడి చేసినారు. వీరు దౌత్యంలో భాగంగా, రాజపుత్ర స్త్రీలను వివాహం చేసుకున్నారు. వారి ఆస్థానంలో రాజపుత్రులకు ఉన్నత పదవులను ఇచ్చారు. రాజపుత్రులలోని శిశోడియా వంశస్థులు మొఘలుల అధికారాన్ని అంగీకరించలేదు. అక్బర్ కాలంలో రాజపుత్రులు, సిక్కులు, ఇతర పరిపాలకులతో ఉన్న సంబంధాలు షాజహాన్ కాలంలో క్షీణించడం ప్రారంభమయ్యాయి. ఔరంగజేబు కాలంలో ఈ సంబంధాలు అత్యంత క్షీణదశకు చేరాయి. ఇతని కాలంలో సామ్రాజ్యంలోని అన్ని భాగాలలో తిరుగుబాట్లు జరిగాయి. ఔరంగజేబు మరణానంతరము సామ్రాజ్యం విచ్ఛిన్నమైంది.

## 7.2.2 సాంఘిక జీవనం :

### మతం :

మొఘలులు సున్నీ మతస్తులు. అక్బర్ మత సహనాన్ని పాటించాడు. హిందువులపై విధించే జిజియా పన్ను మరియు యాత్రికుల పన్నులను రద్దు చేశాడు. అక్బర్ ప్రజలు మతపరమైన వేడుకలను బహిరంగంగా జరుపుకునేందుకు అనుమతించాడు. సమాజంలో ఎక్కువ మంది ప్రజలు హిందువులు. ఆనాటి సమాజంలో హిందువులు, ముస్లింలు మాత్రమే కాకుండా బౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శీలు కూడా ఉండేవారు. ఔరంగజేబు షరియత్ / ఇస్లాం సిద్ధాంతాలను అనుసరించి ప్రజల నైతిక జీవనాన్ని పరిశీలించడానికి 'ముతావాసిబ్' అనే మతాధికారులను నియమించాడు.

### మీకు తెలుసా?

**జిజియా పన్ను :**

ముస్లిమేతరులు వారి మతాచారాలను పాటించడానికి, సైన్యంలో చేరకుండా మినహాయింపు పొందడానికి ముస్లిం పాలకులకు చెల్లించే పన్నును జిజియా పన్ను అంటారు. బానిస వంశస్థాపకుడైన కుతుబుద్దీన్ ఐబక్ దీనిని మొదటగా ప్రవేశపెట్టాడు.

**యాత్రికుల పన్ను :**

ఈ పన్ను ముస్లిం చక్రవర్తులు మతపరమైన లేదా పవిత్రమైన ప్రదేశానికి ప్రయాణం చేయడానికి హిందువులపై విధించే పన్ను.

### Do You Know?

- Akbar, in 1575 C.E. Built a meeting house of worship called Ibadat Khana at Fatehpur Sikri. In 1582 C.E. He proclaimed a new religion called Din-I-Ilahi. Literally meaning "Peace with all", Universal Peace or absolute peace. As applied by Akbar, it described a peaceful and harmonious relationship among different religions. Only 18 people joined this religion. This remained a court religion.



*Fig-7.10: Ibadat Khana*

### Explore

"Din-I-Ilahi could not become a popular"-Why? Ask your teacher to know more about it.

## 7.2.3. Economic Life :

The Indian Economy prospered under the Mughal Empire. Agriculture and trade also progressed. Agriculture was the main occupation of the people.

The Mughals were responsible for building an extensive road system, creation of uniform currency, and the unification of the country. The Empire had an extensive road network built by a public works department set up by the Mughals. It designed, constructed and maintained roads, linking towns and cities across the empire. This was one of the reasons for the expansion of trade. The important source of income was the revenue from agricultural tax.

### Let's Do

Discuss with your teacher the method of levying agricultural tax during the Mughal period.

### Coinage :

The Mughals adopted and standardized the Rupee (silver) and **Dam** (copper) currencies introduced by the Sur emperor Sher shah Sur during his brief rule. The **Dam** was initially the most common coin in Akbar's time.



*Fig-7.11: Coins*

### మీకు తెలుసా?

- అక్బర్ క్రీ.శ.1575 లో ఫతేపూర్‌సిక్రీ వద్ద ఇబదత్‌ఖానా అనే ప్రార్థనా మందిరాన్ని నిర్మించాడు. క్రీ.శ. 1582లో 'దీన్-ఇ-ఇలాహి' అనే నూతన మతాన్ని ప్రకటించాడు. 'దీన్-ఇ-ఇలాహి' అంటే "అందరితో శాంతి" లేదా "విశ్వజనీనశాంతి" అని అర్థం. ఇది విభిన్న మతాల మధ్య శాంతియుత, సమన్వయ సంబంధాలను తెలియజేస్తుంది. దీన్-ఇ-ఇలాహి మతంలో 18 మంది మాత్రమే చేరారు. ఇది ఆస్థాన మతం గానే మిగిలిపోయింది.



చిత్రం-7.10: ఇబదత్ ఖానా

### అన్వేషించండి

"దీన్-ఇ-ఇలాహీ మతం ప్రజాదరణ పొందలేకపోయింది" - ఎందువలన? మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోండి.

## 7.2.3 ఆర్థిక జీవనం :

మొఘల్ సామ్రాజ్యంలో భారతీయ ఆర్థిక వ్యవస్థ సుసంపన్నమైనది. వాణిజ్యం, వ్యవసాయం కూడా అభివృద్ధి చెందినవి. వ్యవసాయం ప్రజల ముఖ్య వృత్తి.

విస్తృతమైన రహదారి వ్యవస్థను నిర్మించడం, దేశమంతా ఒకే రకమైన కరెన్సీని సృష్టించడం మరియు దేశం యొక్క సమగ్రతకు మొఘలులు బాధ్యత వహించారు. మొఘలులచే నియమింపబడిన ప్రజాపనుల విభాగం ఈ సామ్రాజ్యంలో విస్తృతమైన రహదారి వ్యవస్థను రూపొందించింది. ఇది సామ్రాజ్యం అంతట పట్టణాలను మరియు నగరాలను కలిపే రహదారులను రూపకల్పన చేసి, నిర్మించి, నిర్వహించింది. వాణిజ్యం విస్తరించడానికి ఇది కూడా ఒక కారణం. వ్యవసాయ పన్ను ద్వారా వచ్చే ఆదాయం ముఖ్యమైన ఆదాయ వనరుగా ఉండేది.

### మనం చేద్దాం

మొఘలుల కాలంలో వ్యవసాయ పన్ను విధించే విధానాన్ని గూర్చి మీ ఉపాధ్యాయునితో చర్చించండి.

### నాణేలు :

సూర్ వంశానికి చెందిన షేర్‌షా సూర్ తన స్వల్ప పాలనలో ప్రవేశపెట్టిన రూపాయి (వెండినాణెం) మరియు దామ్ (రాగినాణెం)లను మొఘలులు కొనసాగించారు. అక్బర్ కాలంలో దామ్ అనే నాణెం అత్యంత సాధారణ నాణెంగా చలామణిలో ఉంది.



చిత్రం-7.11: నాణేలు

## Agriculture :

Indian Agricultural production increased under the Mughal Empire. A variety of crops were grown, including food crops such as wheat, rice, and barley and cash crops such as cotton, opium and indigo. Indian cultivators began to grow extensively the commercial crops maize and Tobacco.

## Zabt :

A remarkable feature of the Mughal system under Akbar was his revenue administration, developed largely under the supervision of his famed Revenue Minister Raja Todar Mal. It took two decades for Akbar to develop and implement a revenue system that would benefit both the State and the Farmers. In 1580 C.E. he obtained the previous 10 years' local revenue statistics, detailed productivity and price fluctuations, and averaged the produce of different crops and their prices. It ranged from one-third to one-half of production value and was payable in "dams". This system was called zabt.

**Think & Respond**

Compare the present land revenue system to that of Mughal system.

# 7.3. Art & Architecture :

A new tradition of architecture was started during the Mughal era. The monuments were constructed on high plinths. Marble was mostly used as construction material and constructed water flowing fountains extensively. Besides marble, coloured (precious and semi-precious) stones were used to decorate the buildings.

## Fatehpur Sikri :

After his military victories over Chittor and Ranthambore, Akbar decided to shift his capital from Agra to a new location, on the Sikri ridge, to honor the Sufi saint Sheikh Salim Chishti. Here he commenced the construction of a planned walled city. He named the city, Fatehbad, with Fateh, meaning 'victorious.' Which was later called Fatehpur Sikri. Fatehpur Sikri is one of the best-preserved collections of Mughal architecture in India.

## Buland Darwaza :

Buland Darwaza or the lofty was built by the great Mughal emperor, Akbar at Fatehpur Sikri. Akbar built the Buland Darwaza, as a "victory arch" to commemorate his successful Gujarat campaign. Panch Mahal is another notable five storeyed building in Fatehpur Sikri with excellent architectural designs.



*Fig-7.12: Buland Darwaza*

### వ్యవసాయము :

మొఘలుల పాలనలో భారత వ్యవసాయ ఉత్పత్తి పెరిగింది. గోధుమ, వరి, బార్లీ వంటి ఆహార పంటలతో పాటుగా నగదు పంటలైన ప్రత్తి, గంజాయి, నీలిమందు కూడా పండించారు. వ్యాపార పంటలయిన మొక్కజొన్న, పొగాకు పంటలను భారతీయ రైతులు విస్తృతంగా పండించడం ప్రారంభించారు .

### జబ్త్ :

మొఘల్ వ్యవస్థలో చెప్పుకోదగినది అక్బర్ కాలంనాటి రెవెన్యూ పాలన. ఇది అతని ప్రముఖ రెవెన్యూ మంత్రి అయిన రాజా తోడర్ మల్ పర్యవేక్షణలో బాగా అభివృద్ధి చేయబడినది. రైతులకు అనుకూలంగా, రాజ్యానికి లాభదాయకంగా ఉండే రెవెన్యూ పద్ధతిని అభివృద్ధి చేసి అమలు చేయడానికి అక్బర్‌కు రెండు దశాబ్దాల కాలం పట్టింది. క్రీ.శ. 1580లో గడచిన 10 సంవత్సరాల ఉత్పత్తి, ధరల హెచ్చు తగ్గులు, స్థానిక రెవెన్యూ వివరాలను సేకరించాడు. వివిధ పంటలు, వాటి ధరల సగటును లెక్క కట్టి ఉత్పత్తిలో 1/3 వంతు నుండి సగం వరకు శిస్తుగా నిర్ణయించారు. ఈ శిస్తును దామ్‌లలో చెల్లించాలి. ఈ విధానాన్ని జబ్త్ పద్ధతి అంటారు.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

ప్రస్తుత భూమి శిస్తు పద్ధతిని మొఘలుల కాలంనాటి భూమి శిస్తు పద్ధతితో పోల్చండి.

## 7.3 కళ మరియు వాస్తు శిల్పం :

మొఘలుల కాలంలో వాస్తు శిల్పంలో కొత్త సాంప్రదాయం ప్రారంభమైంది. స్మారక చిహ్నాలు ఎత్తైన స్తంభాలపై నిర్మించబడ్డాయి. కట్టడాలలో పాలరాయిని ఎక్కువగా ఉపయోగించారు, నీరు ప్రవహించే ఫౌంటెన్లను విస్తృతంగా నిర్మించారు. పాలరాళ్ళతోపాటు భవనాలను అలంకరించడానికి అపురూపమైన రంగు రాళ్ళను ఉపయోగించారు.

### ఫతేపూర్ సిక్రీ :

చిత్తోర్ మరియు రణతంబోర్ మీద సైనిక విజయాల తరువాత అక్బర్ తన మత గురువు షేక్ సలీంచిస్తి గౌరవార్థం రాజధానిని ఆగ్రా నుండి సిక్రీకి మార్చాలనుకొన్నాడు. అందుకోసం ప్రణాళికా బద్ధమైన నగరాన్ని నిర్మించాడు. ఆ నగరానికి 'ఫతేబాద్' అని పేరు పెట్టాడు. ఫతే అనగా 'విజయం' అని అర్థం. తర్వాత కాలంలో ఇది ఫతేపూర్ సిక్రీగా పిలువబడింది. భారతదేశంలో మొఘలుల నిర్మాణాలలో ఇప్పటికీ మిగిలివున్న కట్టడాలలో ఫతేపూర్‌సిక్రీ ఒకటి.

### బులంద్ దర్వాజా :

గొప్ప కట్టడమైన బులంద్ దర్వాజాను మొఘల్ చక్రవర్తి అయిన అక్బర్ నిర్మించాడు. అక్బర్ గుజరాత్ విజయాలకు జ్ఞాపకార్థంగా బులంద్ దర్వాజాను ఎత్తైన వంపులతో నిర్మించాడు. ఇది ఫతేపూర్ సిక్రీలోని అత్యంత ప్రసిద్ధ ఇస్లామిక్ నిర్మాణాలలో ఒకటి. ఫతేపూర్ సిక్రీలోని పంచమహల్ అనే మరొక ఐదు అంతస్థుల భవనం అద్భుతమైన నిర్మాణశైలిని కలిగి ఉంది.



చిత్రం-7.12 : బులంద్ దర్వాజా

## Red Fort :

The Red Fort was built as the fortified family palace of Shahjahanabad, capital of the Mughal Emperor Shah Jahan. The Red Fort is considered to represent the zenith of Mughal creativity under Shah Jahan and consists of other important structures such as the Diwan-e-Aam, Diwan-e-Khas, Moti Masjid, Hayat Bakhsh Bagh and Rang Mahal.



*Fig-7.13: Red Fort*

## The Taj Mahal :

The Taj Mahal is a white marble mausoleum located in Agra, Uttar Pradesh, India. It was built by Mughal Emperor Shah Jahan in memory of his wife, Mumtaz. Taj Mahal is regarded as the finest example of the Mughal architecture and is considered as one of the Seven Wonders of the World. The Taj Mahal is widely recognized as 'The jewel of Mughal art in India and one of the universally admired masterpieces of the world's heritage'.



*Fig-7.14: Taj Mahal*

### Let's Do

Take your favorite story from Akbar - Birbal stories and role play the conversation between Akbar - Birbal in that story with the help of your teacher.

## Culture :

The Mughal Empire was definitive in the early-modern and modern period of Indian history, with its legacy in India seen in cultural contributions such as,

- The combination of Persian art and literature with Indian art.
- The development of Mughal clothing, jewellery and fashion, utilizing richly decorated fabrics such as muslin silk, brocade and velvet.
- The evolution and refinement of Mughal and Indian architecture.
- The construction of Maktab schools, where youth were taught the Quran and Islamic law such as the Fatwa-i-Alamgir in their indigenous languages.

## ఎర్రకోట :



చిత్రం-7.13 : ఎర్రకోట

మొఘల్ చక్రవర్తి షాజహాన్ రాజధాని అయిన షాజహానాబాద్‌లో రాజకుటుంబం నివసించే అంతఃపుర భవనంగా ఎర్రకోట నిర్మించబడింది. ఎర్రకోట షాజాహాన్ కాలంనాటి మొఘలుల సృజనాత్మక నిర్మాణశైలికి తార్కాణం. ఇది దివాన్-ఇ-ఆమ్, దివాన్-ఇ-ఖాస్, మోతీ మసీదు, హయత్ బక్ష్ బాగ్ మరియు రంగ్‌మహల్ వంటి ఇతర ముఖ్యమైన నిర్మాణాలను కలిగి ఉంది.

## తాజ్‌మహల్ :



చిత్రం-7.14 : తాజ్‌మహల్

తాజ్‌మహల్ తెల్ల పాలరాతితో కట్టబడిన సమాధి. ఇది భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నందు ఆగ్రాలో ఉంది. దీనిని షాజహాన్ తన భార్య అయిన ముంతాజ్ ప్రేమకు గుర్తుగా నిర్మించాడు. తాజ్‌మహాల్ మొఘలుల వాస్తు శిల్పానికి చక్కటి ఉదాహరణ. ఇది ప్రపంచ ఏడు వింతలలో ఒకటిగా పేరు పొందింది. తాజ్‌మహల్ మొఘలుల యొక్క ఆభరణంగా విస్తృతంగా గుర్తించబడింది మరియు ప్రపంచ వారసత్వ సంపదలో ఒకటిగా కీర్తించబడటమే కాకుండా మొఘలుల కళావైభవంలో కలికితురాయి వంటిదిగా గుర్తింపు పొందినది.

**మనం చేద్దాం**

అక్బర్-బీర్బల్ కథలనుండి మీకు నచ్చిన కథను తీసుకుని ఆ కథలో అక్బర్ - బీర్బల్ మధ్య జరిగిన సంభాషణను మీ ఉపాధ్యాయుని సహాయంతో పాత్రపోషణ చేయండి.

## సంస్కృతి :

భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ఆధునిక, తొలి ఆధునిక భారతదేశ చరిత్రలో మొఘల్ సామ్రాజ్య పాత్ర ప్రధానమైనది.

- పర్షియన్ కళ సాహిత్యాలు భారతీయ కళతో సమ్మిళితం కావడం.
- మొఘలుల దుస్తులు, ఆభరణాలు, వస్త్రధారణల అభివృద్ధి జరిగింది. మస్లిన్, సిల్క్, వెల్ వెట్ మొదలగు గొప్పగా అలంకరించబడిన వస్త్రాల వినియోగం జరిగింది.
- మొఘల్, భారతీయ కట్టడాల అభివృద్ధి మరియు ఉన్నతీకరణ.
- యువకులకు ఖురాన్, ఫత్వా-ఇ-ఆలంగిరీ మొదలైన ఇస్లామిక్ చట్టాలను స్వదేశీ భాషలలో భోధించడానికి మక్తాబ్ పాఠశాలల నిర్మాణము.

## Literature :



*Fig-7.15: Akbar receiving the Akbar Nama from Abul Fazal*

Persian language was the dominant and official language of the Empire. Babur nama was written by Babur. Abul Fazal was a great scholar during the period of Akbar's regime. He wrote Ain-I-Akbari and Akbar Nama, Tuzuk-I-Jahangiri or jahangir nama was an autobiography of Jahangir. It was writen by jahangir. Shajahan's son Dhara Shiko translated the Bhagavat Gita, Mahabharata into Persian language. The most influential Hindi poet Tulsidas wrote the Hindi version of the Ramayana, the Ramacharithmanas.

## Painting :



*Mughal Paint*

A new school of art known as miniature painting emerged during the Mughal period. The art of painting reached its peak under the patronage of Jahangir Mughal paintings. The colours peacock blue, Indian red were newly introduced in mughal paintings.

## Music :



*Fig-7.16: Tan Sen*

Though Babar and Humayun also encouraged music, but it reached their height during Akbar's era. According to Abul Fazal, there were 36 singers in Akbar's court. The most famous among them was Tansen and Bajbahadur. Akbar himself used to play Nakara (Nagara) well. Tansen was one of Akbar's navratnas. It is said that he could work miracles with his singing. Occasionally he could create rain by singing the Megh Malhar, fire by singing rag Dipak. The present Hindustani Music have the references of these styles.

**Let's Do**

- Collect the detailed names of the Navaratnas in the court of Akbar.

**Explore**

Browse internet or go through the library books to know more about the miniature paintings of Mughal period and identify its peculiar features.

## End of Mughal Rule :

The decline of Mughal empire started with Shah jahan and ended with Aurangzeb. The Mughal empire declined quickly after the death of Aurangzeb. The following are the reasons for the decline:

1. The suspicious nature and policies of Aurangzeb did not allow any of his sons or nobles to grow to be capable. His religious bigotry resulted in the revolts of Jats, Satnamis, and Sikhs. His rivalry with Rajputs and Marathas brought misfortune for his empire.

## సాహిత్యం :



చిత్రం-7.15: అబుల్ ఫజల్ నుండి అక్బర్ నామాను అందుకుంటున్న అక్బర్

పర్షియన్ భాష అత్యున్నతమైన మరియు అధికార భాషగా చలామణి అయినది. బాబర్ "బాబర్‌నామాను" రచించాడు. అబుల్ ఫజల్ అక్బర్ పాలనా కాలంలోని గొప్ప పండితుడు. ఇతను అయిన్-ఇ-అక్బరి, అక్బర్‌నామా అనే గ్రంథాలను రచించాడు. తుజుక్-ఇ-జహంగీర్ లేదా జహంగీర్‌నామా అనేది జహంగీర్ యొక్క ఆత్మకథ. దీనిని జహంగీర్ రాశారు. షాజహాన్ కొడుకు ధారాషికో భగవద్గీత, మహాభారత కథలను పర్షియన్ భాషలోకి అనువదించాడు. ప్రముఖ హిందీ కవి తులసీదాస్ రామాయణాన్ని 'రామచరితమానస్' అనే పేరుతో హిందీలో రచించినాడు.

## చిత్రకళ :

మొఘలుల కాలంలో మినియేచర్ (సూక్ష్మ) చిత్రకళగా పిలవబడే ఒక ఆధునిక కళాశైలి ప్రారంభమైంది. జహంగీర్ పోషణలో చిత్రకళ అత్యున్నతస్థాయికి చేరుకుంది. నెమలి నీలం, భారతీయులు ఉపయోగించే ఎరుపు రంగులు మొఘల్ చిత్రాలలో కొత్తగా చేర్చబడ్డాయి.



మొఘలుల కాలంనాటి చిత్రం

## సంగీతం :

బాబర్, హుమాయూన్‌లు సంగీతాన్ని ప్రోత్సహించారు. కాని ఇది అక్బర్ కాలంలో ఉన్నత స్థితిని పొందింది. ఔరంగజేబు అన్ని సంగీత కార్యక్రమాలను నిషేధించినాడు. అక్బర్ ఆస్థానంలో 36 మంది సంగీతకారులు ఉన్నట్లు అబుల్ ఫజల్ పేర్కొన్నాడు. వారిలో తాన్‌సేన్, బాజ్‌బహదూర్ ప్రసిద్ధులు. అక్బర్ తాను స్వయంగా 'నగారా' ని బాగా వాయించేవాడు. తాన్ సేన్ అక్బర్ నవరత్నాలలో ఒకడు. అతడు తన సంగీతంతో అద్భుతాలను సృష్టించేవాడు. మేఘ మల్హర్ రాగంతో వర్షాన్ని, దీపక్ రాగంతో అగ్నిని సృష్టించేవాడని ప్రతీతి. ప్రస్తుత హిందూస్తానీ సంగీతంలో ఈ శైలులు కనిపిస్తాయి .



చిత్రం-7.16: తాన్‌సేన్

**మనం చేద్దాం**

- అక్బర్ ఆస్థానంలోని 'నవరత్నాల' పేర్లు సేకరించండి.

**అన్వేషించండి**

అంతర్జాలం లేదా గ్రంథాలయ పుస్తకాలలో శోధించి, మొఘలుల కాలం నాటి మినియేచర్ చిత్రలేఖనం మరియు దాని ప్రత్యేక లక్షణాలను గూర్చి తెలుసుకోండి.

## మొఘల్ సామ్రాజ్య పతనం :

మొఘల్ సామ్రాజ్య పతనం షాజహాన్‌తో ప్రారంభమై ఔరంగజేబుతో ముగిసింది. ఔరంగజేబు మరణానంతరం చాలావేగంగా మొఘల్ సామ్రాజ్యం పతనమైంది. ఈ పతనానికి గల కొన్ని కారణాలు

1. ఔరంగజేబు యొక్క అనుమాన స్వభావము తన కుమారులను గాని, అధికారులను గాని సమర్థులుగా ఎదగడానికి అవకాశం ఇవ్వలేదు. అతని మతమౌఢ్యం కారణంగా జాట్‌లు, సత్నామీలు, సిక్కులు తిరుగుబాటు చేసారు. రాజపుత్రులు, మరాఠాలతో శతృత్వం అతని సామ్రాజ్యానికి శాపంగా మారింది.

2. The heirs of Aurangzeb proved incapable. Most of them have been addicted to luxurious life.
3. Most of the nobles had become corrupt.
4. The wars of succession for the empire among the sons weakened the administration.
5. The Deccan policy of Shah Jahan and Aurangzeb further weakened the empire.
6. Invasions of Ahmad Shah, Nadir Shah and the revolts of Mansabdars also caused the downfall.
7. The Mughal Empire, founded by Babur in 1526 C.E, collapsed in 1857 C.E, during the reign of Bahadur Shah-II.

## 7.4. Contemporary Kingdom :

The contemporary rulers during Mughals were Afghans, Rajputs, Marathas, and Bahaman kings. They opposed Mughal rulers and fought with them. In course of time most of these rulers could not completely succeed in defeating the Mughals. But the Maratha ruler Shivaji could resist the expansion of Mughals and established an independent kingdom.

### Shivaji - Maratha Kingdom (1674 - 1680 CE) :

Marathas were the ones who fought relentlessly against the Mughals in the Deccan region, when Mughals were at their height of power in North India. Shivaji was the founder of the Maratha kingdom.

Shivaji was born in Shivaneri fort near Pune. His father was Shaji Bhonsle. He held a high post in the office of the Sultan of Bijapur. Shivaji was brought up under the care of his mother Jijabai. He was inspired by the teachings of Samartha Ramadas and other Maratha saints. His tutor Dadaji Khondadev and Tanaji Malasure taught him the lessons of warfare. Shivaji assembled the Maratha leaders and Mavalis, the tribal people of Western Ghats and built a strong brigade.

### Extension of Kingdom :

At the age of 19, Shivaji captured Torana Durga, which was under the control of Mahammad Adilshah of Bijapur. After this, he won Raigarh, Simhagarh, Pratapgarh etc., one by one. Enraged by this the Sultan of Bijapur sent his general Afzal Khan to suppress Shivaji. Afzal Khan wanted to kill Shivaji deceitfully. So he invited Shivaji under the pretext of reconciliation. Expecting this, Shivaji killed Afzal Khan with 'Vyaghra Nakha' (Tiger's claw), a weapon that he had with him.

On learning these advancements of Shivaji, Aurangzeb sent his general Shaista Khan to Deccan province to curb him down. But clever Shivaji was able to defeat Shaista Khan.



*Fig-7.17: Shivaji*

2. ఔరంగజేబు వారసులు అసమర్ధులు. వారిలో చాలామంది విలాస జీవితానికి అలవాటు పడ్డారు.
3. చాలామంది అధికారులు అవినీతిపరులు అయ్యారు.
4. సింహాసనం కోసం కుమారుల మధ్య జరిగిన వారసత్వ యుద్ధాలు పరిపాలనను బలహీనపరిచాయి.
5. షాజహాన్, ఔరంగజేబుల దక్కన్ విధానము సామ్రాజ్యాన్ని మరింత బలహీనపరిచింది.
6. అహ్మద్‌షా, నాదిర్షాల దండయాత్రలు, మన్సబ్ దారుల తిరుగుబాట్లు కూడా పతనానికి కారణం అయ్యాయి.
7. క్రీ.శ 1526లో బాబర్ స్థాపించిన మొఘల్ సామ్రాజ్యం క్రీ.శ 1857లో బహదూర్‌షా-II కాలంలో పతనమైంది.

## 7.4. సమకాలీన రాజ్యంగా మరాఠా :

ఆఫ్ఘనులు, రాజపుత్రులు, మరాఠాలు, బహమనీ రాజులు మొఘలుల సమకాలీకులు. వారు మొఘలు పాలకులను వ్యతిరేకించి, వారితో పోరాడారు. కాలక్రమంలో ఈ పరిపాలకులు అందరూ మొఘలులతో పోరాడినప్పటికీ పూర్తిగా విజయాన్ని సాధించలేకపోయారు. కాని మరాఠా పాలకుడైన శివాజీ మొఘలుల విస్తరణను నిరోధించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు.

### శివాజీ-మహరాష్ట్ర రాజ్యం (క్రీ.శ. 1674 - 1680) :

ఉత్తర భారతదేశంలో మొఘలుల అధికారం ఉన్నత స్థితిలో ఉన్నప్పుడు దక్షిణ భారతదేశంలో మహరాష్ట్రులు మొఘలులకు వ్యతిరేకంగా ఎడతెగని పోరాటం చేశారు. మరాఠా రాజ్య స్థాపకుడు శివాజీ.

శివాజీ పూనే సమీపంలోని శివనేరి కోటలో జన్మించాడు. అతని తండ్రి షాజీ భోంస్లే. అతను బీజాపూర్ సుల్తాన్ ఆస్థానంలో ఉన్నత పదవిలో ఉండేవాడు. శివాజీ తన తల్లి జిజియా బాయి సంరక్షణలో పెరిగాడు. అతడు సమర్ధ రామదాస్ మరియు ఇతర మహారాష్ట్ర సాధువుల బోధనలచే ప్రభావితుడైనాడు. దాదాజీ కొండదేవ్, తానాజీ మాల్ సురే వద్ద యుద్ధ విద్యలను అభ్యసించాడు. మరాఠా వీరులతోను, మావళి అనే పశ్చిమ కనుమలలో నివసించే కొండజాతి తెగ ప్రజలతో సైన్యాన్ని తయారు చేశాడు.

### రాజ్య విస్తరణ :

శివాజీ తన 19 వ ఏట బీజాపూర్ సుల్తాన్ మహమ్మద్ ఆదిల్ షా ఆధీనంలోని తోరణ దుర్గంను జయించాడు. ఆ తరువాత రాయగఢ్, సింహగఢ్, ప్రతాప్‌గఢ్ లను ఒక్కొక్కటిగా జయించాడు. కోపగ్రస్తుడైన బీజాపూర్ సుల్తాన్ శివాజీని అణచివేయడానికి తన సేనాధిపతి అఫ్జల్‌ఖాన్‌ను పంపించాడు. అఫ్జల్‌ఖాన్ మోసంతో శివాజీని చంపాలనుకున్నాడు. సంధి చేసుకునే సాకుతో శివాజీని ఆహ్వానించాడు. ముందుగానే ఊహించిన శివాజీ తన వద్ద నున్న వ్యాఘ్రనఖ (పులి గోళ్ళ లాంటి) అనే ఆయుధంతో అఫ్జల్‌ఖాన్‌ను సంహరించాడు .



చిత్రం-7.17: శివాజీ

శివాజీ యొక్క ఈ విజయాలను గ్రహించిన ఔరంగజేబు అతనిని అణచడానికి తన సేనాధిపతి షయిస్తఖాన్‌ను దక్కన్ కు పంపించాడు. కాని శివాజీ షయిస్తఖాన్‌ను ఓడించాడు.



*Fig-7.18: Shivaji Fort in Raighad*

This maddened Aurangazeb. So he sent a huge army under the leadership of Raja Jayasimha. Jayashimha defeated Shivaji and captured a few Maratha forts. At the end Jayasimha invited Shivaji to come to have treaty with Aurangzeb. Aurangzeb arrested Shivaji on his arrival and kept him in the prison of Agra. But Shivaji cleverly escaped from jail and reached his capital.

After that, he won all the forts that he had lost to the Mughals. He attacked Surat and ransacked heavy wealth from there.

## Coronation of Shivaji :

In Raigarh Shivaji was conferred with the title 'Chatrapati' and was crowned king of Marathas in a grand ceremony. Soon after coronation Shivaji won Jinji, Velluru and large area of Mysore province and received a heavy tribute. But shivaji didnot live long as his health deteriorated. He could not see the glory of the marathas with it.

## Administration of Shivaji :

Though Shivaji devoted Hindu he respected other religions. He ordered his soldiers to respect women and other religious texts. Though he has less formal education his cleverness, administrative abilities and strategies were excellent. He trained his army in guerrilla warfare and made them great warriors. He developed naval force. He was very much loved by his people and remained a role model for them. He made friendship with the mavlies, the tribal people and imbibed a spirit of nationalism among them. His spirit of patriotism remained an inspiration to the national leaders like Tilak, Savarkar etc.




*Map-7.2: Shivaji's Empire*



చిత్రం -7.18: రాయ్‌గడ్‌లోని శివాజీ కోట

దీనితో ఔరంగజేబు కోపగ్రస్తుడైనాడు. రాజా జైసింగ్ నాయకత్వంలో ఒక పెద్ద సైన్యాన్ని శివాజీ పైకి పంపించాడు. జైసింగ్ శివాజీని ఓడించి కొన్ని కోటలను స్వాధీనపరచుకున్నాడు. చివరికి ఔరంగజేబుతో సంధి చేసుకోవడానికి శివాజీని ఆహ్వానించి ఆగ్రా జైలులో బంధించాడు. శివాజీ తెలివిగా జైలునుంచి తప్పించుకొని తన రాజధానికి చేరినాడు.

ఆ తరువాత తాను కోల్పోయిన కోటలన్నింటినీ మొఘలుల నుండి తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. అతడు సూరత్‌పై దండెత్తి దానిని కొల్లగొట్టాడు.

### శివాజీ పట్టాభిషేకం :

రాయ్‌గఢ్‌లో శివాజీకి 'ఛత్రపతి' బిరుదు ఇవ్వబడింది మరియు విలాసవంతమైన వేడుకలో మరాఠాల రాజుగా పట్టాభిషేకం చేశారు. పట్టాభిషేకం జరిగిన వెంటనే శివాజీ జింజి, వెల్లూరు మరియు మైసూర్ ప్రావిన్స్‌లో అధిక ప్రాంతాన్ని గెలుచుకున్నాడు మరియు భారీ కప్పము అందుకున్నాడు. అయితే శివాజీ ఆరోగ్యం క్షీణించడం వలన అతను ఎక్కువకాలం జీవించలేదు. దానితో మరాఠాల వైభవాన్ని చూడలేకపోయాడు.

### శివాజీ పరిపాలన :

శివాజీ హిందూమతస్థుడైనప్పటికీ ఇతర మతాలను కూడా గౌరవించాడు. అతను స్త్రీలను, ఇతర మత గ్రంథాలను, గౌరవించవలసిందిగా తన సైన్యాన్ని ఆదేశించాడు. అతడు ఎక్కువ విద్యావంతుడు కాకపోయినప్పటికీ ఎంతో తెలివితేటలు, పరిపాలనా సామర్థ్యాలు, యుద్ధ వ్యూహాలలో నేర్పరి. తన సైన్యానికి గెరిల్లా యుద్ధవిద్యలో శిక్షణనిచ్చి వారిని గొప్ప యోధులుగా తయారుచేశాడు. నావికా బలాన్ని కూడా అభివృద్ధి చేసాడు. ఎంతగానో ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు.ప్రజలకు ఒక ఆదర్శప్రాయుడుగా నిలిచాడు. కొండజాతి ప్రజలైన మావళీలతో స్నేహం చేసి వారిలో జాతీయభావనను నింపాడు. శివాజీ యొక్క దేశ భక్తి, జాతీయ భావన ఆ తరువాత కాలంలో జాతీయ నాయకులైన తిలక్, సావర్కర్ మొదలైన వారికి ఎంతో ప్రేరణగా నిలిచింది.




పటము-7.2: శివాజీ సామ్రాజ్యం

There were eight ministers called 'Ashta Pradhans' to assist him in administrative matters. The Prime Minister was called 'Peshwa'. The crisis arised after the death of Sivaji which was successfully resolved by Peshwas who ruled the Maratha Provinces later on. Balaji Vishwanath, Bajirao - I and Balaji Baji Rao are the important peshwas who ruled Maratha kingdom.

### Do You Know?

**Ashtapradhans :**

Ashtapradhan was a system of a ministerial delegation in Maratha empire. The council is credited with having implemented good governance practices in the Maratha heartland.

1. **Peshwa** :- Prime Minister - General administration of the empire.
2. **Amatya** :- Finance Minister - Managing accounts of the empire.
3. **Sacheev** :- Secretary - Preparing royal edicts.
4. **Waqia-i-Navis** :- Home Minster - managing internal affairs especially intelligence and espionage.
5. **Senapati** :- Commander - in - chief, managing the forces and defence of the empire.
6. **Sumant** :- Foreign Minister - to manage relationships with other sovereigns.
7. **Nyayadhish** :- Chief Justice - dispensing justice on civil and criminal matters.
8. **Panditrao** :- High priest - managing internal religious matters.

### Glossary

**Warrior** : a brave or experienced soldier or fighter.

**Regent** : a person appointed to administer a state because the monarch is a minor or is absent or incapacitated

**Heretic** : a person believing in or practicing religious heresy.

**Guerrilla warfare** : a surprise attack of hit and run tactic by a group of soldiers

**Agrarian** : relating to the ownership and use of farmland

### Improve Your Learning

**I. Answer the following questions.**

1. Analyze the reasons, why akbar rose to prominence among the mughal emperors
2. Appreciate the work of the mughals in architecture and sculpture.
3. Explain "why shivaji's personality is glorious".
4. Briefly tell about shersha sur.
5. Mark the following places in outline map of India.
   a) Agra b) Delhi c) Punjab d) Fatehpur Sikri
6. Prepare timeline chart of Mughal rulers.

శివాజీకి పరిపాలనలో అష్టప్రధానులు అనే మంత్రులు సహాయపడ్డారు. ప్రధానమంత్రిని 'పీష్వా' అని పిలిచేవారు. శివాజీ మరణానంతరం రాజకీయ సంక్షోభం ఏర్పడింది. కాని దానిని విజయవంతంగా పీష్వాలు పరిష్కరించగలిగారు. అప్పటి నుండి మరాఠా పరిపాలనా వ్యవహారాలను పీష్వాలే చూడసాగారు. బాలాజి విశ్వనాథ్, బాజీరావు-1 మరియు బాలాజీ బాజీరావులు మరాఠా రాజ్యాన్ని పరిపాలించారు.

### మీకు తెలుసా?

**అష్టప్రధానులు**

అష్టప్రధాన్ అనేది మరాఠా సామ్రాజ్యంలో మంత్రివర్గ ప్రతినిధి బృందం. సుపరిపాలన పద్ధతులను అమలు చేసిన ఘనత ఈ మండలికే ఉంది.

1. **పీష్వా** :- ప్రధానమంత్రి - సామ్రాజ్యం యొక్క సాధారణ పరిపాలనను చూస్తారు.
2. **అమాత్య** :- ఆర్థికమంత్రి - సామ్రాజ్యంలోని ఖాతాలను నిర్వహించడం.
3. **సచివ్** :- కార్యదర్శి - రాజశాసనాలు తయారుచేస్తారు.
4. **వాకియానవిస్** :- ఆంతరంగిక మంత్రి - గూఢచర్య వ్యవహారాలను చూసే మంత్రి.
5. **సేనాపతి** :- సర్వ సైన్యాధ్యక్షుడు - రాజ్యరక్షణ మరియు సైనిక వ్యవహారాల నిర్వాహణ.
6. **సుమంత్** :- విదేశీమంత్రి - ఇతర రాజ్యాలతో సంబంధాలను నిర్వహించే వ్యక్తి.
7. **న్యాయాధీష్** :- ప్రధాన న్యాయమూర్తి - పౌర మరియు నేర సంబంధమైన తీర్పులు చెప్పే వ్యక్తి.
8. **పండిత్‌రావ్** :- ప్రధాన పూజారి - మతపరమైన అంశాలను నిర్వహించే వ్యక్తి.

### పదకోశం

**పోరాట యోధుడు** : ధైర్యవంతుడైన లేదా అనుభవజ్ఞుడైన సైనికుడు లేదా యుద్ధ వీరుడు

**రీజెంట్** : ఒక చక్రవర్తి మైనర్ లేదా అసమర్థుడు అయినప్పుడు ఒక రాష్ట్రాన్ని పరిపాలించడానికి నియమించబడిన వ్యక్తి.

**మతవిశ్వాశి** : మతవిశ్వాసాన్ని విశ్వసించే లేదా ఆచరించే వ్యక్తి.

**గెరిల్లా యుద్ధం** : కొంత మంది సైనికుల ఆకస్మిక దాడి, ఒక యుద్ధవ్యూహం.

**వ్యవసాయిక** : వ్యవసాయ భూముల యాజమాన్యం మరియు వాడకానికి సంబంధించినది.

### మీ అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి

**I. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. మొఘల్ చక్రవర్తులలో అక్బర్ ప్రముఖ స్థానం పొందుటకు గల కారణాలను విశ్లేషించండి.
2. వాస్తు మరియు శిల్ప కళలకు మొఘలులు చేసిన కృషిని అభినందించండి.
3. "శివాజి" వ్యక్తిత్వం ఎందువలన కీర్తించదగినదో వివరించండి.
4. షేర్‌షా సూర్ గురించి క్లుప్తంగా తెల్పండి.
5. భారతదేశ పటంలో ఈ క్రింది ప్రదేశాలు గుర్తించండి.

   1) ఆగ్రా    2) ఢిల్లీ    3) పంజాబ్    4) ఫతేపూర్ సిక్రీ

6. మొఘల్ సామ్రాజ్యం యొక్క కాలక్రమ ఛార్టును తయారుచేయండి.

## II. Choose the correct answers.

1. The musician we found in Akbar's court---------- [ ]

   a) Tansen b) Abul Fazal c) Raja Birbal d) Raja Thodarmal

2. Find out the odd one. [ ]

   a) Akbar b) Humayun c) Shersha d) Jahangir

3. Ibadatkhana is situated in----------- [ ]

   a) Fathehpur sikri b) Delhi c) Jahangirabad d) Aurangabad

4. Identify the mismatched pair: [ ]

   a) Qutubminar – Humayun b) Tansen - Rag Dipak.

   c) Abul Fhajal - Akbar Nama d) Shivaji - Rayaghar

5. Contemporary Mughal ruler of Shivaji. [ ]

   a) Akbar b) Babar c) Jahangir d) Aurangzeb

## III. Match the following.

| Group - A | | Group - B |
|---|---|---|
| 1. Copper Coin | [ ] | a) Shah Jahan |
| 2. Mansabdar | [ ] | b) Autobiography |
| 3. Taj Mahal | [ ] | c) Minister |
| 4. Thodarmul | [ ] | d) Dam |
| 5. Tuzuk-I-Jahangiri | [ ] | e) Rank |

J5F2L2

### Project Work

- Briefly write about your favourite heritage structure of Mughal period along with its picture.
- Read Genghis khan Novel by Tenneti Suri and write importent points.

## II. సరియైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. అక్బర్ ఆస్థానంలోని గొప్ప సంగీత విద్వాంసుడు? ( )
   ఎ) తాన్‌సేన్ బి) అబుల్ ఫజల్ సి) రాజాబీర్‌బల్ డి) రాజా తోడర్‌మల్
2. భిన్నమైన దానిని గుర్తించండి. ( )
   ఎ) అక్బర్ బి) హుమాయూన్ సి) షేర్‌షా డి) జహంగీర్
3. ఇబదత్‌ఖానా ఎక్కడ ఉంది? ( )
   ఎ) ఫతేపూర్‌సిక్రి బి) ఢిల్లీ సి) జహంగీరాబాద్ డి) ఔరంగాబాద్
4. సరికాని జతను గుర్తించండి ( )
   ఎ) కుతుబ్‌మీనార్ – హుమాయూన్ బి) తాన్‌సేన్ – రాగ్‌దీపక్
   సి) అబుల్ ఫజల్ – అక్బర్‌నామా డి) శివాజీ – రాయగఢ్
5. శివాజీకి సమకాలీన మొఘల్ రాజు ఎవరు? ( )
   ఎ) అక్బర్ బి) బాబర్ సి) జహంగీర్ డి) ఔరంగజేబు

## III. క్రింది వాటిని జతపరచండి.

| గ్రూపు-ఎ | | గ్రూపు-బి |
|---|---|---|
| 1. రాగి నాణెం | ( ) | ఎ) షాజహాన్ |
| 2. మన్సబ్‌దార్ | ( ) | బి) స్వీయ చరిత్ర |
| 3. తాజ్‌మహల్ | ( ) | సి) మంత్రి |
| 4. తోడర్‌మల్ | ( ) | డి) దామ్ |
| 5. తుజుక్–ఇ–జహంగీరీ | ( ) | ఇ) ర్యాంక్ |

V1V5X9

### ప్రాజెక్ట్ పని

- మొఘల్ పరిపాలనా కాలానికి చెందిన నీకు నచ్చిన ఒక వారసత్వ కట్టడాన్ని గూర్చి సంక్షిప్తంగా వ్రాసి, దానికి సంబంధించిన చిత్రాన్ని సేకరించండి.
- తెన్నేటి సూరి రచించిన ఛంఘిజ్‌ఖాన్ నవలను చదవండి. ముఖ్యమైన అంశాలను రాయండి.

# 8 Bhakti - Sufi

I3U9B8

## Learning Outcomes

**The learner is able to**

- know the origin, nature and expansion of Bhakti movement.
- know the different types of Bhakti, appreciate the role of saints in Bhakti movement.
- understand the salient features and the effects of Bhakti movement.
- understand the origin and expansion of Sufi concepts.
- appreciate the role of Sufi saints and the impact of Sufi movement on society.
- apply knowledge of the principles of Bhakti movement in real life situations.

## Key Concepts

8.1. Bhakti Movement

8.2. Sufi Movement

8.3. Inferences from the Poetry of Bhakti and Sufi saints about the existing social order



**Fig. 8.1**

- What do you observe in the picture 8.1.
- What are they teaching?

# 8 భక్తి - సూఫీ

## అభ్యసన ఫలితాలు

### అభ్యాసకులు

- భక్తి ఉద్యమ ఆవిర్భావం, స్వభావం, విస్తరించిన విధానం తెలుసుకుంటారు.
- వివిధ రకాల భక్తిమార్గాలను తెలుసుకొని, భక్తి ఉద్యమ సాధకులను, వారి పాత్రను ప్రశంసిస్తారు.
- భక్తి ఉద్యమ విశిష్ట లక్షణాలను మరియు దాని ప్రభావాలను అవగాహన చేసుకుంటారు.
- సూఫీ ఉద్యమ ఆవిర్భావం, అందులోని భావనలు, విస్తరించిన విధానం అవగాహన చేసుకుంటారు.
- సూఫీ సన్యాసుల పాత్రను ప్రశంసించి, సమాజంపై సూఫీ ఉద్యమ ప్రభావాన్ని గురించి తెలుసుకుంటారు.
- భక్తి ఉద్యమ సూత్రాలను నిజజీవితంలో అన్వయించు కుంటారు.

Z7Q7P3

## కీలక భావనలు

8.1. భక్తి ఉద్యమం

8.2. సూఫీ ఉద్యమం

8.3 ప్రస్తుత సామాజిక క్రమంపై భక్తి, సూఫీ ఉద్యమ సాధువుల ప్రభావం



చిత్రం 8.1

- 8.1 చిత్రంలో మీరేమి గమనించారు?
- వారేమి బోధిస్తున్నారు?




## 8.1. Bhakti Movement :

If we look at the course of human history, man has been using air, water, soil and fire for his needs since the time of primitive man. He realized that he could live only through these. Behind these laws of nature, he believed that there was some mighty power He thought it was God. Each time they also had to deal with the dangers they posed. He thus developed a sense of respect, fear, and reverence for these forces of nature. Gradually this feeling was transformed into devotion. Over time came the concept of devotion along with human civilization.

Medieval period has undergone a lot of transformation because of the existing socio economic conditions in the society and also due to the foreign invasions. The society was fragmented into castes and there has been caste distinctions in the society. There has been constant threat from the foreign rulers.

There was a lot of despair and disunity in the society people were losing confidence among themselves. At that time saints from different parts of the country tried to bring about a reform in the society. They moved from across the country and preached society about equality, brotherhood, unity etc., They devoted their lives for bringing about harmony among different religions and sections of the society. This movement has spread over a period of many centuries and one such movement is Bhakti movement.




## 8.1. భక్తి ఉద్యమం:

మానవాళి చరిత్ర గతిని పరిశీలించినట్లైతే ఆది మానవుని కాలం నుండి మనిషి గాలిని, నీటిని, నేలని, నిప్పుని తన అవసరాలకు ఉపయోగించుకుంటున్నాడు. వీటి ద్వారానే తాను జీవించగలుగుతున్నానని గ్రహించాడు. ఈ ప్రకృతి నియమాల వెనుక, ఏదో శక్తి ఉందని నమ్మాడు. దానినే దైవం అని భావించాడు. ఒక్కొక్కసారి అవి కలిగించే ప్రమాదాలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చేది. అందువలన ఈ ప్రకృతి శక్తుల పట్ల గౌరవాన్ని, భయాన్ని, ఆరాధనా భావాన్ని పెంపొందించుకున్నాడు. క్రమంగా ఈ భావనే భక్తిగా రూపాంతరం చెందింది అని చెప్పవచ్చు. కాలక్రమంలో మానవ నాగరికతతో పాటు భక్తి భావన కూడా వచ్చింది.

సమాజంలోని అంతర్గత సామాజిక, ఆర్థిక పరిస్థితులు, విదేశీ దండయాత్రల కారణంగా మధ్యయుగకాలం చాలా సంస్కరణలకు గురైంది. సమాజం కులాలుగా చీలిపోయి, సమాజంలో కుల మత బేధాలు ఏర్పడ్డాయి. విదేశీ పాలకుల నుండి నిరంతర ముప్పు ఉండేది.

సమాజంలో చాలా నిరాశ మరియు అనైక్యత ఉండేది. ప్రజలు తమలో తాము విశ్వాసం కోల్పోయారు. ఆ సమయంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహాత్ములు (సాధువులు, సన్యాసులు) సమాజంలో సంస్కరణను తీసుకురావడానికి ప్రయత్నించారు. వారు దేశంలోని ఒక భాగంనుండి మరొక ప్రాంతానికి వెళ్ళి సమానత్వం, సోదరభావం, ఐక్యత, మొదలైనవాటి గురించి బోధించారు. వివిధ మతాలు మరియు సమాజంలోని వర్గాల మధ్య సామరస్యం కోసం వారు తమ జీవితాలను అంకితం చేశారు. ఈ ఉద్యమం అనేక శతాబ్దాల పాటు విస్తరించింది.

The Bhakti movement started in 8th century and continued up to 17th century. This movement spread all over India. Reformers in all religions said that evil practices and, blind faiths lead them to reform their religions. The reformers adopted singing hymns and praises to God in their own languages and made compositions. People from all walks of life became their disciples. They brought about a lot of reform in the society. They preached people irrespective of their caste, creed, religion etc.

### What is Bhakti?

Bhakti means devotion to God. It means attachment, a state of mind where the devotee surrenders himself or herself unquestioningly. It is building a strong relation between the devotee and God.

It has the characteristics like universal brotherhood and equality of all in the society in Hinduism there are different paths of attaining moksha or Godhood. They are karma, Gnana, Bhakti etc. During the medieval period the path of Bhakti became more popular in all religions.

### Do You Know?

The two types of bhakti are Saguna Bhakti and Nirguna Bhakti. Saguna Bhakti means worshiping God with form, Nirguna Bhakti means worshiping God without form.

### Journey of the Bhakti movement :

The movement was started by Adi Shankaracharya. He preached the Adwaitha philosophy and Madhwacharya had preached Dwaitha Philopsophy and Ramanujacharya preached visishtaadwaitha. Alwars were Vaishnava saints, Nayanars were Saiva saints. They came from all castes. They spread the Bhakti movement in south India, mainly in Tamilnadu.

Later the movement was taken forward by Basaveswara in Karnataka, Tukaram, Nam dev, Samardha Ramadas etc in Maharastra, Ramananda, Kabir, Ravidas, Surdas, Mirabai etc in North India; Chaitanya Mahaprabhu in Bengal; Guru Nanak dev in Punjab, and Shankaradev in Assam.

Dwaitha - Brahman and Atman are different entities

Vishishtaadwaitha - Individual soul is part of the entity

Adwaitha - Each soul is Divine

### Main features of the Bhakti Movement :

1. Oneness of God.
2. One of the ways to moksha is Bhakthi.
3. Bhakthi means surrender to God.
4. Emphasized equality of all humans.
5. No discrimination of caste, creed, section etc.,
6. The bhakti saints travelled to various places to speak about the path of Bhakti and preached in the local languages.

భక్తి ఉద్యమం 8వ శతాబ్దంలో మొదలై 17వ శతాబ్దం వరకు కొనసాగింది. ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించింది. ఆయా మతాలలోని మూఢనమ్మకాలు, దురాచారాలు ఆ మత సంస్కరణలకు కారణమయ్యాయని సంస్కరణవాదుల అభిప్రాయం. సంస్కరణ వాదులు కీర్తనలతో దేవుణ్ణి స్తుతిస్తూ తమ స్థానిక భాషలలో గీతాలు పాడడం వంటివాటిని అవలంభించారు. సమాజంలో వివిధ వర్గాల ప్రజలు వీరికి శిష్యులుగా మారారు. వీరు సమాజంలో చాలా సంస్కరణలు తీసుకువచ్చారు. వర్గ, మత, కుల, భేదాలు లేకుండా అందరికి తమ బోధనలు అందించారు.

**భక్తి అనగానేమి :**

భక్తి అనగా దేవుని యందు ప్రేమ. అనగా భక్తులు తనను తాను ఏవిధమైన సందేహం లేకుండా దేవునితో అనుబంధాన్ని కలిగియున్నటువంటి మనఃస్థితి. ఇది దేవునికి మరియు భక్తునికి మధ్య దృఢమైన బంధాన్ని ఏర్పరుస్తుంది.

విశ్వమానవ సోదరభావం మరియు సమాజంలో అందరూ సమానం అనేవి భక్తి ఉద్యమ ప్రధాన లక్షణాలు. హిందూమతం కర్మ, జ్ఞానం మరియు భక్తిని మోక్షసాధనకు మార్గాలుగా చెబుతుంది. మధ్యయుగకాలంలో భక్తి ఉద్యమం అన్ని మతాలలో ప్రసిద్ధి చెందింది.

**మీకు తెలుసా?**

భక్తి రెండు రకాలుగా ఉంటుంది అవి సగుణ భక్తి, నిర్గుణ భక్తి. సగుణ భక్తి అనగా భగవంతుని ఒక ఆకారంలో పూజించడం, నిర్గుణ భక్తి అనగా భగవంతుని నిరాకారంగా పూజించడం.

**భక్తి ఉద్యమ నేపథ్యం :**

భక్తి ఉద్యమాన్ని ఆదిశంకరాచార్యులు ప్రారంభించారు. వీరు అద్వైతాన్ని ప్రబోధించారు. మధ్వాచార్యుడు ద్వైత సిద్ధాంతాన్ని ప్రబోధించారు. రామానుజాచార్యులు విశిష్టాద్వైతాన్ని ప్రబోధించారు. ఆళ్వారులు వైష్ణవ సాధువులు, నాయనార్లు శైవ సాధువులు. వీరిలో అన్ని కులాలవారు ఉన్నారు. దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తమిళనాడులో వీరు భక్తి ఉద్యమాన్ని వ్యాప్తి చేశారు.

ఆ తరువాత బసవేశ్వరుడు కర్ణాటకలో, తుకారాం, నామ్ దేవ్, సమర్థ రామదాసు మొదలగువారు మహారాష్ట్రలో, రామానందుడు, కబీర్, రవిదాస్, సూరదాస్, మీరాబాయి మున్నగువారు ఉత్తర భారతదేశంలో భక్తి ఉద్యమాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు. అదే విధంగా చైతన్య మహాప్రభు బెంగాల్‌లో, గురునానక్‌దేవ్ పంజాబ్‌లో మరియు శంకరదేవుడు అస్సాంలో భక్తి ఉద్యమాన్ని కొనసాగించారు.

ద్వైతం: జీవుడు వేరు మరియు దేవుడు వేరు
విశిష్టాద్వైతం: జీవుడు దేవుడిలోని అంశ
అద్వైతం: జీవుడే దేవుడు

**భక్తి ఉద్యమ ప్రధాన లక్షణాలు :**

1. భగవంతుడు ఒక్కడే.
2. మోక్షాన్ని సాధించే మార్గాలలో భక్తి ప్రముఖమైనది.
3. భక్తి అనగా తనకు తాను దేవునికి సమర్పించుకోవడం.
4. మానవులందరిలో సమానత్వాన్ని నొక్కి చెపుతుంది.
5. కులం, తెగ, వర్గం మొదలగు వ్యత్యాసాలను తిరస్కరించింది.
6. భక్తి ఉద్యమకారులు వివిధ ప్రదేశాలకు ప్రయాణం చేస్తూ, అక్కడి స్థానిక భాషలలో భక్తి భావనలను ప్రచారం చేస్తూ బోధనలు చేసేవారు.

Let us know some of the religious reformers in Hindu, Islam and Sikh religions and their contributions to the movement.

### Adi Shankaracharya:

Sankaracharya was born in Kaladi of kerala. He became a saint at the age of five. He preached the Adwaitha Philosophy. He established four Shakthi Peethaas in all the four corners of India i.e Badri in the North, Srungeri in the South, Puri in the East and Dwaraka in the west. He Wrote Viveka chudamani, Soundaryalahari, Sivanandalahari, Atmabodha etc. He attained nirvana at the age of 32. He was considered the greatest reformer of Sanatana Dharma.



*Fig-8.2: Adi Shankaracharya*

**Let's Do**

With the help of your teacher / parents collect some preachings of Adi Sankaracharya from your school library and discuss in classroom.

### Ramanujacharya :

Ramanujacharya was a philosopher and social reformer. He was born at Sri Perumbudur in Southern India in the year 1017 C.E. Ramanuja gave a philosophical basis to the teachings of Vaishnavism. He preached the Visishtaadwaitha. He stated that everyone could attain salvation by completely surrendering to the will of the Almighty. He wrote a commentary on the Brahma Sutras popularly known as "Sri Bhasya".



*Fig-8.3: Ramanujacharya*

**Explore**

What are the contributions of Ramanujacharya to attain social equality?

### Madhwacharya :

Madhwacharya was born on the west coast of Karnataka state in 13th century. He preached the Dwaitha philosophy. Dwaitha - means duality, dualism. It considers Brahman and Atman as two different entities and Bhakti (devotion) is the route to eternal salvation. According to Dwaita philosophy the world is not an illusion but a reality. Brahman, Atman and matter are unique in nature.



*Fig-8.4: Madhwacharya*

ఇప్పుడు హిందూ, ఇస్లాం, సిక్కు మతాలకు చెందిన కొందరు సంస్కర్తలు మరియు వారు చేసిన బోధనల గురించి తెలుసుకుందాం.

### ఆది శంకరాచార్య :



చిత్రం-8.2: ఆది శంకరాచార్య

కేరళలోని కాలడి గ్రామంలో ఆదిశంకరాచార్యులు జన్మించారు. వీరు ఐదు సంవత్సరముల వయస్సులోనే సన్యాసం స్వీకరించారు. వీరు అద్వైత సిద్ధాంతాన్ని ప్రబోధించారు. ఆదిశంకరాచార్యులు భారతదేశ నలుదిక్కులా అనగా, ఉత్తరాన బదరీ, దక్షిణాన శృంగేరి, తూర్పున పూరీ, పడమర ద్వారకలలో నాలుగు శక్తిపీఠాలను ఏర్పాటు చేశారు. వివేక చూడామణి, సౌందర్యలహరి, శివానందలహరి, ఆత్మబోధ మున్నగునవి వీరి రచనలు. 32వ సంవత్సరములో వీరు నిర్యాణం చెందారు. భారత సనాతన ధర్మంలో వీరిని గొప్ప మత సంస్కర్తగా భావిస్తారు.

**మనం చేద్దాం**

మీ తల్లిదండ్రులు / టీచర్ సాయంతో ఆదిశంకరాచార్యుల బోధనలను పాఠశాల లైబ్రరీ నుండి సేకరించి తరగతి గదిలో చర్చించండి.

### రామానుజాచార్య :



చిత్రం-8.3 రామానుజాచార్య

రామానుజాచార్యులు ఒక తత్వవేత్త మరియు సంఘ సంస్కర్త. వీరు దక్షిణ భారతదేశంలోని శ్రీపెరంబుదూర్‌లో క్రీ.శ. 1017వ సంవత్సరంలో జన్మించారు. వీరు వైష్ణవ సిద్ధాంతానికి తాత్విక విచార పునాదులను అందించారు. వీరు విశిష్టాద్వైతాన్ని ప్రబోధించారు. భగవంతుని పట్ల సంపూర్ణ సమర్పణ భావంతో మోక్షాన్ని సాధించవచ్చునని ప్రతి ఒక్కరికి బోధించారు. రామానుజాచార్యులు "శ్రీ భాష్యం" అనే పేరుతో బ్రహ్మసూత్రాలను వ్యాఖ్యానించారు.

**అన్వేషించండి**

సామాజిక సమానత్వాన్ని సాధించడంలో రామానుజాచార్యులు చేసిన కృషి ఏమిటి?

### మధ్వాచార్యులు :



చిత్రం-8.4 : మధ్వాచార్యులు

13వ శతాబ్దంలో మధ్వాచార్యులు కర్ణాటక రాష్ట్రంలోని పశ్చిమ తీరంలో జన్మించారు. వీరు ద్వైత సిద్ధాంతాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు. ద్వైతమనగా రెండు అని అర్థం. దీని ప్రకారం బ్రహ్మ మరియు ఆత్మ రెండూ వేరు వేరు అంశాలు. మోక్షమార్గానికి భక్తి ప్రధాన ఆధారం. ద్వైత సిద్ధాంతం ప్రకారం ఈ ప్రపంచం అనేది భ్రమ కాదు, వాస్తవం. బ్రహ్మ, ఆత్మ మరియు పదార్థాలనేవి ప్రకృతిలో ప్రత్యేకమైనవి.

### Vallabhacharya :



Fig-8.5: Vallabhacharya

Vallabhacharya was another prominent Vaishnava saint from the South. He hailed from a Telugu family. He gained great popularity for his talent, scholarship and deep knowledge of philosophy. His idealogy is known as Suddhadvaita (pure Non-Dualism). According to it God is one. Vallabhas teachings are also known as Pushtimarga or the Path of Grace. He had intense love for the divine incarnation of Lord Shri Krishna. He wrote commentaries on the Brahma Sutra.

**Do You Know?**

The Brahma Suthras is a Sanskrit text, attributed to the sage Badarayana or Vyasa. It is also known as Vedanta Sutra.

### Basaveswara :



Fig-8.6: Basaveswara

Basaveswara was a statesman, philosopher, poet, and social reformer of Karnataka. He popularised Veerasaivism. His literary works are named Vachanas. He preached to all people irrespective of his birth or social status. His famous quote is "All men are equal. There is no caste or sub-caste".

### Ramananda :



Fig-8.7: Ramananda

The credit for the spread of Vaishnava religion in northern India goes to Ramananda. He was born at Prayag. He got his schooling in Banaras. He visited various religious places in northern India, and he preached Vaishnavism. He believed in Vishistadvaita philosophy of Ramanuja and carried his teachings much further. He strongly opposed sectarianism. He adopted Hindi to spread his teachings.

**Explore**

Why did Ramananda oppose sectarianism? Know from your teacher.
Collect the information about Basaveswara from internet, discuss with your teacher.

**వల్లభాచార్య :**



చిత్రం-8.5: వల్లభాచార్య

దక్షిణ భారతదేశంలో వల్లభాచార్యులు మరో ముఖ్యమైన వైష్ణవ సన్యాసి. వీరు తెలుగు ప్రాంతానికి సంబంధించినవారు. తత్వశాస్త్రంలో అపార జ్ఞానం, ప్రతిభా పాండిత్యం కలిగినవారు. వీరి ఆలోచనా విధానాన్ని శుద్ధ అద్వైతం అంటారు. ఈ సాంప్రదాయం ప్రకారం దేవుడు ఒక్కడే. వల్లభాచార్యుని బోధనలను పుష్టి మార్గం లేదా భగవదనుగ్రహ మార్గంగా చెప్పవచ్చు. వీరికి భగవాన్ శ్రీకృష్ణుని యందు అపార భక్తి, అద్వితీయ ప్రేమ ఉండేది. బ్రహ్మసూత్రాలకు వీరు భాష్యం రచించారు.

**మీకు తెలుసా?**

బ్రహ్మసూత్రాలనేది ఒక సంస్కృత గ్రంథం. వీటిని వ్యాసుడు లేదా బాదరాయణుడు రచించాడు. బ్రహ్మసూత్రాలనే వేదాంత సూత్రం అని కూడా అంటారు.

**బసవేశ్వరుడు :**



చిత్రం-8.6: బసవేశ్వరుడు

బసవేశ్వరుడు కర్ణాటక రాష్ట్రానికి చెందిన రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, కవి మరియు సామాజిక సంస్కర్త. అతను వీర శైవ సంప్రదాయాన్ని ప్రచారం చేశాడు. ఆయన రచనలను వచనములు అంటారు. అతను పుట్టుకతో లేదా సామాజిక స్థితితో సంబంధం లేకుండా ప్రజలందరికి బోధించాడు. అతని ప్రసిద్ధ సూక్తి "మానవులంతా సమానమే, కులం లేదా ఉప కులం లేదు".

**రామానందుడు :**



చిత్రం 8.7: రామానందుడు

ఉత్తర భారతదేశంలో వైష్ణవ మతాన్ని ప్రచారం చేసిన ఘనత రామానందునికి చెందుతుంది. వీరు ప్రయాగలో జన్మించారు. బనారస్‌లో వీరి విద్యాభ్యాసం కొనసాగింది. ఉత్తర భారతదేశంలోని అనేక ఆధ్యాత్మిక ప్రదేశాలలో సంచరిస్తూ వైష్ణవ సిద్ధాంతాన్ని బోధించారు. రామానుజాచార్యుల వారి విశిష్టాద్వైతం పట్ల వీరికి విశ్వాసం. అతని బోధనలను ఈయన బహుళ ప్రచారంలోకి తీసుకొచ్చాడు. సమాజం వివిధ వర్గాలుగా విభజించబడి ఉండడాన్ని ఈయన వ్యతిరేకించాడు. ఇతను హిందీ భాషలో బోధనలను చేశాడు.

**అన్వేషించండి**

రామానందుడు వర్గ వాదాన్ని ఎందుకు వ్యతిరేకించాడు? మీ ఉపాధ్యాయుని ద్వారా తెలుసుకోండి. బసవేశ్వరుని గూర్చి సమాచారాన్ని ఇంటర్‌నెట్ నుండి సేకరించండి. దానిని గూర్చి మీ ఉపాధ్యాయునితో చర్చించండి.

### Kabir :

Another prominent saint of the Bhakti movement in northern India was Kabir. He was brought up by a Muslim weaver named Niru. From his childhood itself Kabir was a meditative child. When he grew young, he became the disciple of Ramananda and stayed most of the time at Banaras. He learnt the Vedanta philosophy in a modified and more acceptable way from Ramananda. He preached a religion of love which aimed at promoting unity amongst all castes and creeds. He advocated "all are equal before God". In fact, he was the first saint who tried to reconcile Hinduism and Islam.



*Fig-8.8: Kabir*

**Think & Respond**

Kabir said that "All are equal before God"? Do you agree with this statement? Mention your reasons.

### Sant Ravidas :

Sant Ravidas lived at Banaras. He lived a life of simplicity and contentment. There is a spirit of harmony in his writings. He advocated complete surrender to God. His cardial quote was "Hari is in all and all in Hari".



*Fig-8.9: Ravidas*

### Mira Bai :

Mira Bai was another important woman saint of the medieval times. Mira became a devotee of Krishna right from her childhood. Even after marriage she continued her devotion towards Krishna and became popular as a Divine singer. Mira lived a very simple life though she was born in a royal family. She propagated Krishna Bhakthi among all sections of the society.

Hermits of various religions visited Chittod (Rajastan) to listen to her Singing in ecstasy. She was the disciple of Sant Ravidas. Her songs have become popular for centuries.



*Fig-8.10: Mira Bai*

## కబీర్ :


చిత్రం-8.8:కబీర్

ఉత్తర భారతదేశంలోని ప్రముఖ భక్తి ఉద్యమ సాధువులలో కబీర్ ఒకరు. "నీరు" అనే ఇస్లాం చేనేతకారుని ఆదరణలో పెరిగారు. బాల్యం నుంచి కబీర్‌కు దైవ భక్తి ఎక్కువ. యవ్వన ప్రాయానికి వచ్చాక రామానందుని శిష్యునిగా మారి ఎక్కువ కాలం బెనారస్‌లో గడిపాడు. రామానందుని ద్వారా ఆధునికీకరించబడిన మరియు బహుళ ప్రాచుర్యం పొందిన వేదాంత తత్వాన్ని కబీర్ సంగ్రహించాడు. అన్ని మతాలు, వర్గాలు, కులాల మధ్య ఐకమత్యాన్ని పెంపొందింపచేసేలా ప్రేమతత్వాన్ని ఒక మతంగా ప్రచారం చేశారు. "దేవుని ఎదుట అందరూ సమానమే" అని బోధించాడు. హిందూ ముస్లింల సమైక్యత కొరకు ప్రయత్నించిన మొదటి సాధువుగా కబీర్‌ని చెప్పవచ్చు.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

కబీర్ ప్రకారం "దేవుని ఎదుట అందరూ సమానమే" ఈ వాక్యాన్ని మీరు సమర్థిస్తారా? కారణాలు తెలపండి.

## సంత్ రవిదాస్ :


చిత్రం-8.9: సంత్ రవిదాస్

సంత్ రవిదాస్ బెనారస్‌లో నివసించారు. వీరు నిరాడంబర జీవితాన్ని గడుపుతూ సంతృప్తిగా జీవించేవారు. ఆయన రచనలలో ఎంతో సామరస్యం కనిపించేది. ప్రతివారు భగవంతునికి తనను పరిపూర్ణంగా సమర్పించుకోవాలని బోధించారు. "హరిలో అందరూ, అందరిలోనూ హరి" అనేది వీరి బోధనల సారాంశం.

## మీరాబాయి :


చిత్రం-8.10:మీరాబాయి

మధ్యయుగ కాలంలోని మరొక ముఖ్యమైన భక్తి ఉద్యమకారిణి మీరాబాయి. బాల్యం నుంచి ఆమె శ్రీకృష్ణుని భక్తురాలు. వివాహం తరువాత కూడా ఆమె శ్రీకృష్ణ భక్తిని కొనసాగిస్తూ గొప్ప గాయకురాలిగా పేరుపొందింది. రాజకుటుంబంలో జన్మించినప్పటికి చాలా నిరాడంబరంగా జీవించింది. సమాజంలోని అన్ని వర్గాలలో కృష్ణ భక్తితత్వాన్ని ప్రచారం చేసింది.

భక్తి పారవశ్యంతో ఆమె పాడే భజనలను వినడానికి అన్ని మతాలకు చెందిన సాధువులు రాజస్థాన్‌లోని చిత్తోడ్ ప్రాంతాన్ని సందర్శించేవారు. మీరాబాయి సంత్ రవిదాస్ శిష్యురాలు. శతాబ్దాలుగా మీరా భజనలు జనబాహుళ్యంలో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

### Chaitanya Mahaprabhu :

He is also known as Sri Gauranga. He was a popular Vaishnava saint and reformer from Bengal. He visited various religious places located in the southern and western parts of the country like Pandharpur, Somnath, Dwarka etc., and preached his teachings there. He also paid a pilgrimage to Brindavan, Mathura and other places in the north. However, he finally settled down at Puri and stayed there till his last breathe. Chaitanya believed in one Supreme being, whom he called Krishna or Hari. Chaitanya preached that the presence of the God could be realised through love, devotion, song and dance. He gave importance to the esoteric way of realisation, which he believed could be attained through a guru alone.



*Fig-8.11: Chaitanya Mahaprabhu*

### Shankara deva :

Shankara deva is the saint of Assam. He was a poet, play writer and social reformer. He founded many Satras or monasteries and Nam-Ghars in which people of all castes meet for religious and social purposes. Sankaradeva succeded in preaching Vaishnavism among all people including tribal people.



*Fig-8.12: Shankara deva*

### Guru Nanak :

Guru Nanak, the founder of the Sikh religion was another prominent saint. He greatly appreciated the teachings of Kabir. Guru Nanak was born at village Talwandi near Lahore in 1469. Right from his childhood he took delight in religious discussions with holy men. He believed in truth, fraternity of men, righteous living, the social virtues of dignity of labour and charity.



*Fig-8.13: Guru Nanak*

He believed in the oneness of God and the brotherhood of men. Nanak preached in the language of the people and his preachings became very popular during his lifetime itself. His disciples included both the Hindus and the Muslims. His followers were known as Sikhs.

The most famous teachings attributed to Guru Nanak are that there is only one god, and that all human beings can have direct access to God. His most progressive social teachings denounced the caste system and taught that everyone is equal, regardless of caste and gender.

**Explore**

Collect the names of all ten Sikh gurus with the help of your teacher.

**Let's Do**

Collect the information regarding the holy text Guru Grandh sahib.

## చైతన్య మహాప్రభు :



చిత్రం-8.11:చైతన్య మహాప్రభు

ఇతనిని శ్రీ గౌరంగ అని కూడా పిలుస్తారు. ఇతను బెంగాల్‌కి చెందిన ప్రముఖ వైష్ణవ సాధువు మరియు సంస్కర్త. భారతదేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలైన పండరీపురం, సోమనాథ్ మరియు ద్వారకలను సందర్శించి తన బోధనలను ప్రచారం చేశాడు. ఉత్తర దిక్కున ఉన్న బృందావన్, మధుర మరియు ఇతర తీర్థయాత్రా ప్రదేశాలను సందర్శించి చివరిగా పూరీలో స్థిరనివాసం ఏర్పరచుకొని తుదిశ్వాస వరకు అక్కడే నివసించాడు. చైతన్యుడు "దేవుడు ఒక్కడే" అని, ఆయన కృష్ణుడు లేదా హరి అని విశ్వసించాడు. ప్రేమ, భక్తి, గానం మరియు నృత్యం ద్వారా దేవుని సన్నిధి చేరుకోవచ్చు అని ప్రబోధించాడు మరియు ఆత్మ పరిశీలనకు ప్రాముఖ్యతను ఇచ్చాడు. ఇది గురువు ద్వారా మాత్రమే సాధించవచ్చునని అతను నమ్మాడు.

## శంకర దేవుడు :



చిత్రం-8.12.శంకరదేవుడు

శంకర దేవుడు అస్సాం ప్రాంత సాధువు. అతను కవి, నాటక కర్త మరియు సంఘ సంస్కర్త. సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సమావేశమవడానికి 'సత్రాలు' లేక 'మఠములు' మరియు 'నామ్‌ఘర్'లను ప్రారంభించాడు. శంకరదేవుడు గిరిజనులతో సహా అందరికి వైష్ణవ మతాన్ని ప్రబోధించడంలో విజయం సాధించాడు.

## గురునానక్ :



చిత్రం-8.13. గురునానక్

సిక్కుమత స్థాపకుడు అయిన గురునానక్ మరొక ముఖ్య సాధువు. కబీర్ బోధనలను ఈయన విశేషంగా అభిమానించాడు. లాహోర్ సమీపంలోని తల్వండి గ్రామంలో గురునానక్ క్రీ.శ.1469లో జన్మించాడు. చిన్నతనం నుండే మత గురువులతో, సాధువులతో మతపరమైన చర్చలు జరుపుతూ ఉండేవాడు. సత్యం, సోదరభావం, సరైన జీవన విధానం, సామాజిక విలువలైన పనిపట్ల గౌరవం మరియు దాతృత్వం పట్ల నమ్మకాన్ని కలిగి వుండేవాడు.

ఇతడు దేవుడు ఒక్కడే అని మరియు సోదర భావాన్ని కలిగి ఉండాలని విశ్వసించాడు. సాధారణ ప్రజల భాషలో తన బోధనలు చేశాడు. ఇతని బోధనలు విశేష ప్రాచుర్యాన్ని పొందాయి. ఇతని శిష్యులలో హిందూ, ఇస్లాం మతాలకు చెందిన వారు ఉన్నారు. గురునానక్ అనుచరులను సిక్కులుగా పిలుస్తారు.

దేవుడు ఒక్కడే, మానవులందరూ ప్రత్యక్షంగా దేవునితో అనుసంధానం కాగలరు అనేవి గురునానక్ బోధనలలో విశేష ప్రాచుర్యం పొందినవి. కుల వ్యవస్థను నిరసించడం, కులం మరియు లింగ భేదం లేకుండా అందరూ సమానమేనని బోధించడం గురునానక్ బోధనలలోని ప్రగతిశీల అంశాలు.

**అన్వేషించండి**

మీ ఉపాధ్యాయుల సహకారంతో సిక్కు మతంలో ఉండే పది మంది గురువుల పేర్లను సేకరించండి.

**మనం చేద్దాం**

గురునానక్ రాసిన గురుగ్రంథ సాహెబ్ గురించి సమాచారాన్ని సేకరించండి.

## Namdev :

He was a devotee of Vithoba of Pandharpur. He conducted Bhajan sessions with people of all sections of the society. According to Namdev there is no need to follow rituals and elaborate processes to worship God he suggested to concentrate mind on God to attain moksha.



*Fig-8.14: Namdev*

## Jnaneswar :

Jnaneswar wrote his commentary on the Bhagavadgita called Bhagavat Deepika, commonly known as Jnaneswari. Jnaneswar used Marathi to convey his thoughts. He advocated to allow all castes to read Bhagavadgita.



*Fig-8.15: Jnaneswar*

**Think & Respond**

Namdev preached no need to follow rituals and elaborated process to worship god.Why did he say?

## Telugu saints :

Let us know about some prominent Telugu poets & Scholars who are well known for their literature as well as social concern.

## Molla :

She is also called Mollamamba. She is a famous Telugu poet. She wrote Ramayana in telugu and she is said to be the contemporary of Krishna devaraya. Her style is simple and attractive.



*Fig-8.16: Molla*

## Annamayya :

Tallapaka Annamacharya is popularly known as Annamayya. He is from Tallapaka village of Kadapa district. He is known as Padakavitha Pithamaha. He wrote 32000 keerthanas in praise of lord Venkateswara. His sankeerthanas are very popular among telugu people. In his poems he resented social inequalities.



*Fig-8.17: Annamayya*

## Impact of the Bhakti Movement on the Medieval Indian Society :

The most important social impact of the Bhakti movement was that the followers of the Bhakti movement rejected caste discrimination.

This movement encouraged religious tolerance.

The bhakti saints preached religous tolerance and monotheism

A spirit of harmony developed among different sections of the society.

It tried to develop humanitarian attitude.

## నామ్‌దేవ్ :

ఈయన పండరీపురానికి చెందిన విఠోభా భక్తుడు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో భజనలను నిర్వహించేవాడు. నామ్‌దేవ్ ప్రకారం దేవుణ్ణి ప్రార్థించడానికి క్రతువులు, విస్తృతమైన పూజా విధానం అనుసరించాల్సిన అవసరం లేదు. ఏకాగ్రతతో మనస్సుని దైవానికి సమర్పించడం ద్వారా మోక్షాన్ని సాధించవచ్చు అని బోధించాడు.



చిత్రం-8.14 : నామదేవుడు

## జ్ఞానేశ్వర్ :

జ్ఞానేశ్వరుడు 'భగవత్ దీపిక' అనే పేరుతో 'భగవద్గీత'కు వ్యాఖ్యానాన్ని రాశారు. దీనినే 'జ్ఞానేశ్వరి' అని కూడా అంటారు. జ్ఞానేశ్వర్ మరాఠీ భాషలో బోధనలు చేశాడు. సమాజంలోని అన్ని కులాలను భగవద్గీత గ్రంథ పఠనానికి అనుమతించాలని బోధించాడు.



చిత్రం-8.15 జ్ఞానేశ్వర్

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

నామ్‌దేవ్ ప్రకారం దైవాన్ని పూజించడానికి విస్తృతమైన పూజా విధానం, క్రతువులను ఆచరించడం వంటివి అవసరం లేదు. ఆయన ఇలా అనడానికి కారణం ఏమై ఉండవచ్చు?

## తెలుగు భక్తి ఉద్యమకారులు :

సాహిత్యం ద్వారా భక్తి ఉద్యమాన్ని ప్రచారం చేసిన కొందరు తెలుగు కవులను, పండితులను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### మొల్ల :

ఈమెను మొల్లమాంబ అని కూడా పిలుస్తారు. మొల్ల ప్రసిద్ధ తెలుగు కవయిత్రి. రామాయణాన్ని తెలుగులో వ్రాసిన మొల్ల శ్రీకృష్ణదేవరాయలకి సమకాలీనురాలని పరిశీలకుల అభిప్రాయం. ఈమె శైలి సరళంగాను, ఆకర్షణీయంగాను ఉంటుంది.



చిత్రం-8.16: మొల్ల

### అన్నమయ్య :

తాళ్ళపాక అన్నమాచార్యగా ప్రసిద్ధిగాంచిన అన్నమయ్య కడప జిల్లాలోని తాళ్ళపాక గ్రామంలో జన్మించాడు. వీరిని పద కవితా పితామహుడు అంటారు. ఈయన శ్రీవేంకటేశ్వరుడిని కీర్తిస్తూ 32 వేల సంకీర్తనలు రాశారని ప్రతీతి. తెలుగు వారందరిలో అన్నమయ్య కీర్తనలు బాగా ప్రాచుర్యాన్ని పొందాయి. సమాజంలోని అసమానతలను తన పద్యాలలో నిరసించారు.



చిత్రం-8.17: అన్నమయ్య

## మధ్యయుగ భారతీయ సమాజంపై భక్తి ఉద్యమ ప్రభావం :

భక్తి ఉద్యమకారులు కుల వివక్షతను తిరస్కరించటం అనేది
భక్తి ఉద్యమం వలన కలిగిన అతి ముఖ్య సామాజిక ప్రభావం.
ఈ ఉద్యమం మత సహనాన్ని ప్రోత్సహించింది.
భక్తి ఉద్యమ సాధకులు సహనాన్ని, ఏకేశ్వరోపాసనను బోధించారు.
సమాజంలోని విభిన్న వర్గాల మధ్య సామరస్య భావాన్ని పెంపొందించింది.
భక్తి ఉద్యమం మానవతా దృక్పథాన్ని పెంపొందించే ప్రయత్నం చేసింది.

**Think & Respond**

- Bhakti inculcates honesty, kindness, love, service mindedness etc., Discuss.

## 8.2.Sufi Movement :

The Sufi movement was a socio-religious movement in Islam. The Sufis emphasised on an egalitarian society based on universal love. The word Sufi is derived from an Arabic word Saf. Saf means purity / clean. The Sufi saints were always in meditation and they led a simple life.

**The salient features of Sufiism :**

- There is only one God. All are children of God.
- To love a fellow human being is to love God.
- Devotional music is one of the ways to reach the presence of God.
- Sufi believes Wahdat-ul-Wujud which means worship for a single God.

### Khwaja Moinuddin Chisti :

Khwaja Mouinuddin Chishti was a great Sufi Saint of India. The Chishti order was established in India by him. He was born in 1143 A.D. in Seistan in Persia. He came to India around 1192 A.D. He spread the message of love and universal brotherhood.



*Fig-8.18: Moinuddin Chishti Darga*

**Do You Know?**

Moinuddin Chishti Dargah is located at Ajmer, Rajasthan in India. The shrine has the grave of the revered saint, Moinnuddin Chishti.

### Nizam-ud-din Auliya (1235-1325)

Nizam-ud-din Auliya was the most famous of the chisti Saints. He was the disciple of Baba Farid. He laid much emphasis on love which leads one to the realization of God. He also said that love of God means love of humanity. Thus he spread the message of universal love and brotherhood.

Farid-ud-din Ganj-i-Shakar, Shaik Nizamtullah and Khwaja-pir-mohammad are other prominent sufi saints in Islam.

### Impact of Sufi movement :

Sufis travelled all over the country to reach the poor and rural communities.
They preached in the local languages.
They lived a modest simple life.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

- “భక్తి అనేది నిజాయితీ, దయ, ప్రేమ మరియు సేవాతత్పరతలను పెంపొందిస్తుంది.” చర్చించుము.

## 8.2. సూఫీ ఉద్యమం :

ఇస్లాం మతంలోని సాంఘిక మత సంస్కరణ ఉద్యమాన్ని సూఫీ ఉద్యమం అని అంటారు. సూఫీతత్వం విశ్వ మానవ ప్రేమ మరియు సమతా వాదాన్ని ప్రచారం చేసింది. సూఫీ అనే పదం ‘సాఫ్’ అనే అరబిక్ పదం నుంచి గ్రహించబడింది. సాఫ్ అనగా స్వచ్ఛత లేదా శుభ్రత. సూఫీ సన్యాసులు నిరంతరం ధ్యానంలో గడుపుతూ సాధారణ జీవనం గడిపేవారు.

**సూఫీయిజం యొక్క విశిష్ట లక్షణాలు:**

- దేవుడు ఒక్కడే. అందరూ దేవుని సంతానమే.
- సాటి మానవుని ప్రేమించడం అంటే భగవంతుని ప్రేమించడమే.
- భక్తితో కూడిన సంగీతం దేవుని సన్నిధిని చేరడానికి ఉన్న మార్గాలలో ఒకటి.
- వహదాత్-ఉల్-ఉజూద్ అనగా ఏకేశ్వరోపాసనని సూఫీతత్వం విశ్వసిస్తుంది.

### ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ :

ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ భారతదేశానికి చెందిన గొప్ప సూఫీ సాధువు. భారతదేశంలో చిస్తీ పద్ధతి వీరి ద్వారా స్థాపించబడింది. ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ క్రీ.శ. 1143 లో పర్షియాలోని సీయిస్థాన్‌లో జన్మించారు. వీరు క్రీ.శ.1192లో భారతదేశాన్ని సందర్శించారు. ప్రేమ, విశ్వమానవ సౌభ్రాతృత్వం అనే అంశాలను ప్రచారం చేశారు.



చిత్రం-8.18: మొయినుద్దీన్ చిస్తీ దర్గా

**మీకు తెలుసా?**

మొయినుద్దీన్ చిస్తీ దర్గా భారతదేశంలో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఉన్నది. ఈ పవిత్ర స్థలంలో ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ పవిత్ర సమాధి ఉంది.

### నిజాముద్దీన్ ఔలియా (1235-1325) :

నిజాముద్దీన్ ఔలియా చిస్తీ సాధువులలో అత్యంత ప్రసిద్ధి గాంచినవాడు. ఇతను బాబా ఫరీద్ యొక్క శిష్యుడు. భగవంతుని సాక్షాత్కారానికి దారితీసే ప్రేమకు ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. భగవంతుని యెడల ప్రేమ అనగా మానవత్వంతో కూడిన ప్రేమ అని చెప్పాడు. ఆవిధంగా ఇతను విశ్వవ్యాప్త ప్రేమ మరియు సోదరభావం అనే సందేశాన్ని వ్యాప్తి చేసాడు.

ఫరీదుద్దీన్-గంజ్-ఇ-షకర్ : షేక్ నిజ్మతుల్లా మరియు ఖ్వాజా పీర్ మహమ్మద్ మొదలగువారు ఇస్లాంలోని ఇతర ప్రముఖ సూఫీసాధువులు

### సూఫీ ఉద్యమ ప్రభావం :

సూఫీలు దేశవ్యాప్తంగా పర్యటించి నిరుపేదలకి, గ్రామీణ ప్రాంతాలవారికి తమ బోధనలను చేర్చగలిగారు.

వారు స్థానిక భాషలలో తమ బోధనలను చేసేవారు.

వీరు అతి సాధారణ నిరాడంబర జీవనాన్ని గడిపేవారు.

**Let's Do**

- List out the similarities in the preachings of Hindu and Islamic reformers.

## 8.3. Inferences from the Poetry of Bhakti and Sufi saints about the existing social order:

1. Bhakti movement and Sufi movement influenced the life style, cultural practices and traditions of people.
2. The saints and their followers resented caste, religious inequalities that prevailed in society.
3. Dignity of labour enhanced the recognition of the people in Agriculture, Handloom, Art crafts etc.
4. Inspiration of Bhakti movement lead to the formation of new kingdoms.

   Ex:- Vijayanagara kingdom was established with the inspiration of Swami vidyaranya and the Maratha kingdom by Shivaji with the inspiration of Samardha Ramadas.
5. Bhakti movement enhanced the essence of local languages. The saints of Bhakti movement composed songs and poems to attract common man easily. This enhanced the literature in regional languages.

   Ex: Writings of Akkamahadevi, Meera bhajans, Tiruppavai of Godadevi.
6. The Sufi saints propagated the principles of monotheism (belief in one God) simple way of worship and protested superstitions. Sufi saints propagated their principles in poems and songs. Music has great prominence in praising God. Ex: Quwwali.
7. simplicity, disciplined life dedication towards Islam etc. attracted the society towards Sufism.

## Glossary

| | | |
|---|---|---|
| **Upanishads** | : | They are known as Vedanta. These are the last parts of Vedas. |
| **Esoteric** | : | The philosophical knowledge attained by few saints with dedicative effort. |
| **Egalitarian** | : | The concept of equalness. |
| **Ecstasy** | : | A trance or trance like state in which a person transcends. |
| **Salvation** | : | Deliverance of the soul from earthly matters and reach the abode of God. |

## Improve Your Learning

### I. Answer the following questions.

1. What are the salient features of Bhakthi movement?
2. Who is Mira Bhai? What was her contribution to the Bhakthi movement?
3. What can the present society learn from the bhakthi movement and the sufi movement.
4. Read the topic in page number 46 under the heading 'Impact of bhakti movement on the medieval Indian society' and comment in your own words.
5. Who was the founder of Sikhism and what were the main principles of Sikhism?
6. Write an essay appreciating the social services rendered by bhakti saints.

**మనం చేద్దాం** హిందూ మరియు ఇస్లాం మత సంస్కర్తల బోధనలలోని పోలికలతో జాబితా తయారు చేయండి.

## 8.3 ప్రస్తుత సామాజిక క్రమంపై భక్తి, సూఫీ ఉద్యమ సాధువుల ప్రభావం

1. భక్తి, సూఫీ ఉద్యమాలు ప్రజల జీవనవిధానం, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రభావితం చేశాయి.
2. అప్పటి సమాజంలో ఉన్న కుల, మత అసమానతలను భక్తి ఉద్యమ సాధువులు మరియు వారి అనుచరులు తీవ్రంగా వ్యతిరేకించారు.
3. వ్యవసాయం, చేనేత, హస్త కళలలో శ్రమ విలువకు గౌరవం పెంపొందింది.
4. భక్తి ఉద్యమ ప్రేరణతో కొత్త సామ్రాజ్యాలు స్థాపించబడ్డాయి. ఉదా:- విద్యారణ్య స్వామి ప్రేరణతో విజయనగర సామ్రాజ్యం, సమర్ధ రామదాస్ స్వామి ప్రేరణతో శివాజీచే మరాఠా సామ్రాజ్యం.
5. సాధారణ ప్రజలను ఆకట్టుకొనేలా పాటలని, పద్యాలని భక్తి ఉద్యమ సాధువులు రచించారు. ఇవి ప్రాంతీయ భాషలలో సాహిత్యాన్ని వికసింపజేసేలా చేశాయి.
   ఉదాహరణ: అక్కమహాదేవి రచనలు, మీరాబాయి భజనలు, గోదాదేవి రచించిన తిరుప్పావై.
6. సూఫీ సాధువులు ఏకేశ్వరోపాసనను, నిరాడంబర పూజా విధానాన్ని ప్రచారం చేశారు. మూఢనమ్మకాలను నిరసించారు. ఈ అంశాలను వారి పాటలు, పద్యాలలో ప్రముఖంగా ప్రస్తావించేవారు. దైవాన్ని స్తుతించడంలో సంగీతానికి విశేష ప్రాధాన్యత ఉండేది. ఉదా: ఖవ్వాలీ.
7. నిరాడంబరత, క్రమశిక్షణతో కూడిన జీవనం, ఇస్లాం మతం పట్ల నిబద్ధత మొదలగునవి సమాజాన్ని సూఫీయిజం పట్ల ఆకర్షితులయ్యేలా చేసింది.

**పదకోశం**

| | | |
|---|---|---|
| **ఉపనిషత్తులు** | : | వీటికి వేదాంతం అని పేరు. ఇవి వేదాలలో చివరి భాగాలుగా చెప్పబడినవి. |
| **నిగూఢార్థం** | : | ప్రత్యేక ఆసక్తి లేదా జ్ఞానంతో కొందరు సాధువులు తెలుసుకున్న తత్వజ్ఞానం |
| **సమతా వాదం** | : | అందరూ సమానమేనన్న ఆలోచనా విధానం |
| **పరవశం** | : | వ్యక్తి తనను తాను మరచిపోయే భావాతీత స్థితి. |
| **మోక్షం** | : | భౌతిక విషయాలకు అతీతమైన చైతన్యాన్ని పొంది ఆత్మ భగవత్ సాన్నిధ్యాన్ని చేరడం. |

**మీ అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి**

**I. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. భక్తి ఉద్యమం యొక్క ప్రధాన లక్షణాలేవి?
2. మీరాబాయి ఎవరు? భక్తి ఉద్యమానికి ఆమె చేసిన సేవలు ఏమిటి?
3. భక్తి ఉద్యమం మరియు సూఫీ ఉద్యమం నుండి ప్రస్తుత సమాజం ఏమి నేర్చుకోవచ్చు?
4. పేజీ సంఖ్య 46 లోని మధ్యయుగ భారతీయ సమాజంపై భక్తి ఉద్యమ ప్రభావం అనే అంశాన్ని చదివి మీ స్వంత మాటలలో వ్యాఖ్యానించండి.
5. సిక్కుమత స్థాపకులు ఎవరు? సిక్కుమతంలోని ప్రధాన సూత్రాలేవి?
6. భక్తి సాధువులు చేసిన సామాజిక సేవలను ప్రశంసిస్తూ ఒక వ్యాసం రాయండి.

7. Describe the prominent saints of South India.
8. Write about sufi saints and their teachings.

## II. Choose the correct answer

1. Who preached the Visishtaadvaitha philosophy ( )

   a) Ramanuja b) Shankaracharya
   c) Ramananda d) Kabir

2. Who of the following preached Saguna Bhakti ( )

   a) Mira bai b) Shankara Deva
   c) Basaveswara d) All the above

3. Who is the founder of Sikh religion? ( )

   a) Gurunanak b) Sankaracharya
   c) Ramananda d) Akbar

4. What does it mean "oneness of god". ( )

   a) Only one god b) Belief in one god
   c) Unity of god d) All the above

5. In which century did the Bhakti movement begin? ( )

   a) $6^{th}$ C.E b) $7^{th}$ C.E c) $8^{th}$C.E d) $9^{th}$ C.E.

## III. Matching.

| *Group- A* | | *Group- B* |
|---|---|---|
| 1. Alwars | ( ) | a) Worshipping god with form |
| 2. Hindu scripture | ( ) | b) Worshipping of Vishnu |
| 3. Saguna Bhakti | ( ) | c) Worship of the divine as formless |
| 4. Nirguna Bhakti | ( ) | d) Nayanars |
| 5. Shaiva | ( ) | e) Ramayana, Bhagavadgita |

### Project Work

Collect the pictures of various Bhakthi and Sufi saints.

M4K9S1

7. దక్షిణ భారతదేశంలోని ప్రముఖ భక్తి సాధువులను గూర్చి వ్రాయండి.
8. సూఫీ సాధువులు మరియు వారి బోధనల గురించి వ్రాయండి.

## II. బహుళైచ్ఛిక ప్రశ్నలు.

1. విశిష్టాద్వైతమును బోధించింది ఎవరు? ( )

ఎ) రామానుజ బి) శంకరాచార్య
సి) రామానందుడు డి) కబీర్

2. సగుణ భక్తిని వ్యాప్తి చేసిన వారు ( )

ఎ) మీరాబాయి బి) శంకరదేవుడు
సి) బసవేశ్వరుడు డి) పైవన్నీ

3. సిక్కు మత స్థాపకుడు ఎవరు? ( )

ఎ) గురునానక్ బి) శంకరాచార్య
సి) రామానందుడు డి) అక్బర్

4. "భగవంతుడు ఒక్కడే" అనే భావనకు అర్థం ఏమిటి? ( )

ఎ) దేవుడు ఒక్కడే బి) ఒకే దేవుని మీద నమ్మకం
సి) ఒకే దేవుని ప్రార్థించడం డి) పైవన్నీ

5. భక్తి ఉద్యమం ఏ శతాబ్దంలో ప్రారంభమైనది. ( )

ఎ) క్రీ.శ. 6వ బి) క్రీ.శ. 7వ సి) క్రీ.శ. 8వ డి) క్రీ.శ. 9వ

## III. జతపరుచుము.

| | గ్రూప్ - ఎ | | గ్రూప్ - బి |
|---|---|---|---|
| 1. | ఆళ్వారులు | ( ) | అ) భగవత్ స్వరూపాన్ని ఆకారంలో పూజించడం |
| 2. | హిందూ రచనలు | ( ) | ఆ) విష్ణువుని పూజించడం |
| 3 | సగుణ భక్తి | ( ) | ఇ) నిరాకారంగా దైవాన్ని పూజించడం |
| 4. | నిర్గుణ భక్తి | ( ) | ఈ) నాయనార్లు |
| 5. | శైవము | ( ) | ఉ) రామాయణం, భగవద్గీత |

### ప్రాజెక్ట్ పని

భక్తి మరియు సూఫీ ఉద్యమాలకు చెందిన వివిధ సాధువుల యొక్క చిత్రాలను సేకరించండి.

F8G2H8

# 9 Indian Constitution an Introduction

L3S4M5

## Learning Outcomes

***The learner is able to***

- understand the background of the Indian constitution.
- explain the role of the Constituent Assembly and Drafting committee.
- appreciate the role of Dr. B.R. Ambedkar in making of the Indian Constitution.
- understand the constitutional values.
- know the role of Fundamental Rights and Duties in the development of the individual and the society.

## Key Concepts

9.1. Brief background of the Indian Constitution.

9.2. The Preamble of the Indian Constitution.

9.3. Salient features of the Indian Constitution.

9.4. Values and Responsible Citizenship

Students,

Do we follow any rules to keep our school functioning properly?

Are such rules required? Why?

From the time of arrival at the school in the morning till the time of leaving the school in the evening, various activities of the school i.e. assembly, teaching of various subjects, sports etc., are all conducted in a systematic manner. All this is happening according to a timetable that our Head Master, teachers, have prepared. We know that it is difficult to run a school without any rules.

In the same way, in order to govern a country, a constitution must be drafted that includes the head of state, the government, the legislature, the judiciary, and so on. There is an opportunity to provide proper governance to the people based on its contents.

# 9 భారత రాజ్యాంగం పరిచయం

I7L9N7

## అభ్యసన ఫలితాలు

**అభ్యాసకులు**

భారత రాజ్యాంగం యొక్క నేపథ్యాన్ని అర్థం చేసుకుంటారు.

రాజ్యాంగ సభ మరియు ముసాయిదా కమిటీ పాత్రను వివరిస్తారు.

భారత రాజ్యాంగ నిర్మాణంలో డా॥ బి.ఆర్.అంబేద్కర్ పాత్రను అభినందిస్తారు.

రాజ్యాంగ విలువలను అర్థం చేసుకుంటారు.

వ్యక్తి మరియు సమాజ అభివృద్ధిలో ప్రాథమిక హక్కులు మరియు ప్రాధమిక విధుల పాత్రను తెలుసుకుంటారు.

## కీలక భావనలు

9.1. భారత రాజ్యాంగం యొక్క సంక్షిప్త నేపథ్యం

9.2. భారత రాజ్యాంగ పీఠిక

9.3. భారత రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షణాలు

9.4. విలువలు మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వం

విద్యార్థులారా,

మన పాఠశాల సక్రమంగా నడవటానికి ఏమైనా నియమ నిబంధనలు అనుసరిస్తున్నామా?

అటువంటి నియమ నిబంధనలు అవసరమా? ఎందుకు?

ఉదయం పాఠశాలకు వచ్చినప్పటి నుండి సాయంత్రం పాఠశాలను విడిచి వెళ్లేవరకు పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలు అనగా అసెంబ్లీ, వివిధ పాఠ్యంశాల బోధనాభ్యసన కార్యక్రమాలు, క్రీడలు మొదలైనవన్నీ కూడా ఒక క్రమ పద్ధతిలో నిర్వహించబడతాయి. ఇవన్నీ కూడా మన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి రూపొందించుకున్న ఒక కాలక్రమ పట్టిక ప్రకారం జరుగుతున్నాయి. ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా పాఠశాలను నిర్వహించడమనేది కష్టం అని మనందరికీ తెలుసు.

అదే విధంగా ఒక దేశాన్ని పరిపాలించాలంటే ఆ దేశాధినేత, ప్రభుత్వం, చట్టసభలు, న్యాయస్థానాలు మొదలగు అంశాలతో కూడిన ఒక రాజ్యాంగాన్ని రూపొందించుకోవాల్సి ఉంటుంది. అందులోని అంశాలు ఆధారంగా సక్రమ పరిపాలనను ప్రజలకు అందించడానికి అవకాశం కలుగుతుంది.

Like all the other countries in the world, our country, India has a well-prepared constitution to rule ourselves smoothly without any disturbance. In this lesson we are going to learn the brief introduction to the Indian constitution and its salient features like the Fundamental Rights, Fundamental Duties etc.




## 9.1. Brief background of the Indian Constitution :

**Students,** you know very well that before independence, our India was ruled by the British. Can you say there was any Constitution for India during the British rule? No, there was no constitution for India. They ruled India according to the acts made by the British Parliament. Among them, Government of India Act - 1935 was an important Act. It was provided for the establishment of an all-India federation consisting of Provinces and Princely states. The act divided the powers between the Centre and States in the terms of three lists. This act introduced diarchy at the Centre. It also introduced the autonomy of the states.

**Explore**

Browse the internet or go through the library books and prepare a chart about other acts made by the British parliament to rule India. (If necessary, take the help of your teacher).

**Think & Respond**

Our national leaders opposed the acts made by the British government. Why?

ప్రపంచంలోని అన్ని దేశాల మాదిరిగా, మన భారతదేశం కూడ మనల్ని మనం ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా పరిపాలన చేసుకోవడానికి ఒక రాజ్యాంగాన్ని కలిగి ఉంది. ఈ పాఠంలో, భారత రాజ్యాంగం యొక్క సంక్షిప్త పరిచయం మరియు ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మొదలైన విశిష్ట లక్షణాలను మనం నేర్చుకోబోతున్నాం.

**భారత రాజ్యాంగం - పరిచయం**

- **భారత రాజ్యాంగం నేపథ్యం**
  - బ్రిటిష్ పాలనలో రాజ్యాంగానికి సంబంధించిన కార్యక్రమాలు
  - రాజ్యాంగ సభ
  - ముసాయిదా కమిటి
- **భారత రాజ్యాంగ పీఠిక**
  - సార్వభౌమత్వం
  - సామ్యవాదం
  - లౌకిక వాదం
  - ప్రజాస్వామ్యం
  - గణతంత్రం
- **రాజ్యాంగ విశిష్ట లక్షణాలు**
  - ప్రాథమిక హక్కులు
  - ప్రాథమిక విధులు
- **విలువలు మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వం**

## 9.1. భారత రాజ్యాంగం యొక్క సంక్షిప్త నేపథ్యం :

**విద్యార్థులారా**, స్వాతంత్ర్యానికి ముందు మన భారతదేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించారని మీకు తెలుసు. బ్రిటిష్ పాలనలో భారతదేశానికి ఏదైనా రాజ్యాంగం ఉన్నదని మీరు చెప్పగలరా? బ్రిటిష్ పాలనలో భారతదేశానికి రాజ్యాంగం లేదు. బ్రిటిష్ పార్లమెంటు చేసిన చట్టాల ప్రకారం వారు భారతదేశాన్ని పాలించారు. వాటిలో, భారత ప్రభుత్వ చట్టం-1935 చాలా ముఖ్యమైన చట్టం. ఈ చట్టం ద్వారా ప్రావిన్సులు (రాష్ట్రాలు) మరియు స్వదేశీ సంస్థానాలతో కూడిన అఖిల భారత సమాఖ్య ఏర్పడింది. కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య అధికారాలనుమూడు జాబితాలుగా విభజించింది. కేంద్రంలో ద్వంద్వ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అదేవిదంగా రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తిని కల్పించింది.

**అన్వేషించండి**

అంతర్జాలన్ని లేదా లైబ్రరీని సందర్శించడం ద్వారా, భారత దేశాన్ని పాలించడం కోసం బ్రిటిష్ పార్లమెంట్ చేసిన ఇతర చట్టాల గూర్చి ఒక జాబితాను తయారు చేయండి.(అవసరమైతే మీ ఉపాధ్యాయుని సహాయం తీసుకోండి).

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

బ్రిటిష్ ప్రభుత్వం చేసిన చట్టాలను మన జాతీయ నాయకులు ఎందుకు వ్యతిరేకించారు?

### 9.1.1. Activities related to the Constitution during British rule :

In the year 1928, a committee was constituted by all the parties including Indian National Congress to draft the constitution for India. Motilal Nehru (father of Jawaharlal Nehru) acted as the chairman of this committee. This committee submitted its report in the year 1929. It was known as Nehru report. It was considered as the first Constitutional Document. But it could not come into force because the British did not accept it.

In 1931, the Indian National Congress (INC) at Karachi session passed a resolution on how Independent India's Constitution should look like. Both Nehru report and Karachi resolution were committed to the Universal Adult Franchise, Right to Freedom and Equality.




**The Constitution:**

The basic law with a set of rules of a country which show the nature of the country, form of the government, rights and duties of the citizens is called the Constitution.

It is either in written form or non-written form. Our Indian Constitution is in written form, whereas British constitution is in non-written form.

**Think & Respond**

Why did the Indian National Congress demanded for a separate Constitution for India. What were the reasons for it?

What is Universal Adult Franchise?

### 9.1.2. The Constituent Assembly :

The Constitution was drafted by an assembly of elected representatives called the Constituent Assembly.

First time in 1934, the Indian National Congress made a demand for a Constituent Assembly. According to the Cabinet Mission plan 1946, election to the Constituent Assembly was held in July 1946.

**Do You Know?**

The Cabinet Mission came to India in 1946 aiming to discuss the transfer of powers from the British government to the Indian leadership, with the aim of preserving India's unity and granting its independence. And also, recommended forming a constituent assembly. The mission had lord Pethick Lawrence, Sir Stafford Cripps, and A.V. Alexander as its members.

## 9.1.1. బ్రిటిష్ పాలనలో భారత రాజ్యాంగానికి సంబంధించిన కార్యక్రమాలు :

1928 సంవత్సరంలో, భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడానికి భారత జాతీయ కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు ఒక కమిటీని ఏర్పాటు చేశాయి. మోతీలాల్ నెహ్రూ (జవహర్‌లాల్ నెహ్రూ తండ్రి) ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఈ కమిటీ తన నివేదికను 1929వ సంవత్సరంలో సమర్పించింది. దీనిని నెహ్రూ నివేదిక అని పిలుస్తారు. ఇది మొదటి రాజ్యాంగపత్రంగా పరిగణించ బడింది. కానీ బ్రిటిష్ వారు అంగీకరించకపోవడం వలన ఇది అమలులోకి రాలేదు.

1931వ సంవత్సరంలో, కరాచీలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం స్వతంత్ర భారతదేశం యొక్క రాజ్యాంగం ఎలా ఉండాలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. నెహ్రూ నివేదిక మరియు కరాచీ తీర్మానం రెండూ సార్వత్రిక వయోజన ఓటు హక్కు, స్వేచ్ఛ మరియు సమానత్వపు హక్కుకు కట్టుబడి ఉన్నాయి.




**రాజ్యాంగం:**

దేశం యొక్క స్వభావం, ప్రభుత్వ రూపం, పౌరుల హక్కులు మరియు విధులను తెలియచేసే నియమ నిబంధనలతో కూడిన ప్రాథమిక చట్టమే రాజ్యాంగం.

ఇది లిఖిత లేదా అలిఖితరూపంలో ఉంటుంది. మన భారత రాజ్యాంగం లిఖిత రూపంలో ఉంది. కాని బ్రిటిష్ రాజ్యాంగం అలిఖితరూపంలో ఉంటుంది.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

భారతదేశానికి ప్రత్యేక రాజ్యాంగాన్ని భారత జాతీయ కాంగ్రెస్ ఎందుకు డిమాండ్ చేసింది? దీని వెనుక గల కారణాలు ఏమిటి?

'సార్వజనీన వయోజన ఓటు హక్కు' అనగానేమి?

## 9.1.2. రాజ్యాంగ సభ :

రాజ్యాంగాన్ని రూపొందించడానికి, ఎన్నుకోబడిన ప్రతినిధుల చేత ఏర్పడిన సభనే రాజ్యాంగ సభ అంటారు.

మొదటిసారిగా, 1934లో, భారత జాతీయ కాంగ్రెస్ ఒక రాజ్యాంగ సభ కోసం డిమాండ్ చేసింది. 1946 కేబినెట్ మిషన్ ప్లాన్ ప్రకారం, రాజ్యాంగ సభకు జులై 1946లో ఎన్నికలు జరిగాయి.

**మీకు తెలుసా?**

భారతదేశం యొక్క ఐక్యతను కాపాడటం మరియు దానికి స్వాతంత్ర్యం ప్రసాదించే లక్ష్యంతో బ్రిటీష్ ప్రభుత్వం నుండి భారత నాయకత్వానికి అధికారాలను బదిలీ చేయడం గురించి చర్చించడానికి ఉద్దేశించిన క్యాబినెట్ మిషన్ 1946లో భారతదేశానికి వచ్చింది. అదేవిధంగా రాజ్యాంగ అసెంబ్లీని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ఈ క్యాబినెట్ మిషన్‌లో లార్డ్ పెథిక్ లారెన్స్, సర్ స్టాఫోర్డ్ క్రిప్స్ మరియు A.V. అలెగ్జాండర్ ఇందులో సభ్యులు.

The members of the Constituent Assembly were elected indirectly by the members of the provincial assemblies. The Cabinet Mission plan allotted seats to each Province and each Princely State or a group of states.

Accordingly, Provinces or areas under the British rule elected 292 members and all Princely States together nominated 93 members. Four members were elected from Delhi, Ajmer-Mewad, Koorg and British Baluchistan. With this the total members of the Indian Constituent Assembly reached 389. Among the 389 members, 26 members were from Scheduled Castes and 9 members were from women. With the partition of the country in August 1947, the Constituent Assembly was also bifurcated into the Indian Constituent assembly and the Pakistan Constituent Assembly. The Indian Constituent Assembly had 299 members. It elected Dr. Babu Rajendra Prasad, as its President and the Pakistan Constituent Assembly elected Muhammad Ali Jinnah as its President.

**Dr. Babu Rajendra Prasad**



He was the President of the Indian Constituent Assembly. Later, he was elected as the first President of Independent India on 24th January 1950, in the last session of the Constituent Assembly. He is the only president to have been re-elected for a second term (1950 - 1962).



*Fig. 9.1: Members of Indian Constituent Assembly*

రాజ్యాంగ సభ సభ్యులను ప్రొవిన్షియల్ అసెంబ్లీల సభ్యులు పరోక్షంగా ఎన్నుకున్నారు. క్యాబినెట్ మిషన్ ప్రణాళిక ప్రతి బ్రిటిష్ పాలిత రాష్ట్రం నుండి మరియు ప్రతి స్వదేశీ సంస్థానం నుండి సీట్లు కేటాయించింది.

దీని ప్రకారం, బ్రిటిష్ పాలనలో ఉన్న రాష్ట్రాలు లేదా ప్రాంతాల నుండి 292 మంది సభ్యులను ఎన్నుకున్నారు. మరియు స్వదేశీ సంస్థానాలు అన్ని కలిసి 93 మంది సభ్యులను సిఫార్సు చేశాయి. ఢిల్లీ, అజ్మీర్-మేవాడ్, కూర్గ్ మరియు బ్రిటిష్ బెలూచిస్తాన్ నుండి నలుగురు సభ్యులను ఎన్నుకున్నారు. దీంతో భారత రాజ్యాంగ సభ మొత్తం సభ్యుల సంఖ్య 389కి చేరుకున్నది. ఈ 389 మంది సభ్యులలో 26 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారు మరియు 9 మంది మహిళా సభ్యులు. 1947 ఆగస్టులో దేశ విభజనతో, రాజ్యాంగ సభను, భారత రాజ్యాంగ సభ మరియు పాకిస్తాన్ రాజ్యాంగ సభగా, విభజించారు. భారత రాజ్యాంగ సభలో 299 మంది సభ్యులు ఉన్నారు. దీనికి డా॥ బాబు రాజేంద్ర ప్రసాద్‌ను అధ్యక్షునిగా ఎన్నుకొనగా, పాకిస్తాన్ రాజ్యాంగ సభ అధ్యక్షునిగా మహమ్మద్ ఆలీజిన్నాను ఎన్నుకున్నారు.

**డా. బాబు రాజేంద్ర ప్రసాద్**



వీరు రాజ్యాంగ సభ అధ్యక్షునిగా పనిచేశారు. ఆ తరువాత, 1950 జనవరి 24 న రాజ్యాంగ సభ చివరి సమావేశంలో స్వతంత్ర భారతదేశ మొదటి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. రెండోసారి రాష్ట్రపతిగా ఎన్నికైన ఏకైక వ్యక్తి డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ (1950-1962).



చిత్రం. 9.1: భారత రాజ్యాంగ సభ సభ్యులు

**Think & Respond**

There are only nine women members in the Constituent Assembly. Do you think it would have been better if there had been more female members? Why?

**Let's Do**

Identify any four prominent members of our Constituent Assembly and briefly write about them.

### 9.1.3. Drafting Committee :

The Drafting committee was entrusted with the responsibility to prepare the Draft constitution. It was set up on 29th August, 1947 under the chairmanship of Dr. B.R Ambedkar with seven members. Draft constitution was prepared and submitted to the Constituent Assembly in 1948. It contained 315 Articles and 8 Schedules.

The Draft Constitution was kept before the public for eight months. During this long-period critics and advisories had more than sufficient time to express their reaction to the provisions contained in it. After modifications, the Constitution with 395 Articles, 22 Parts and 8 Schedules was finally adopted by the Constituent Assembly on 26th November, 1949 and it came into force on 26th January 1950.

## Father of Indian Constitution



*Dr. B.R. Ambedkar*

Dr. Bhimrao Ramji Ambedkar, popularly known as Babasaheb Ambedkar, was a jurist, social activist and a politician. Bhimrao Ambedkar was born to Bhimabai and Ramji on 14th April 1891 in Mhow Army Cantonment in Central Provinces (Madhya Pradesh). Ambedkar's father was a Subedar in the British Indian Army and after his retirement in 1894, the family moved to Satara, of Central Provinces. He faced a number of challenges in his formative years, which shaped his writings and philosophies. He is regarded as "Father of the Indian Constitution." He was responsible for the preparation of the draft constitution for independent India. He was appointed as the First Law Minister of India in 1947. For most of his life, Ambedkar worked outside the mainstream of politics. He worked for the welfare of the depressed and poor.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

రాజ్యాంగ పరిషత్‌లో కేవలం 9 మంది మహిళా సభ్యులు మాత్రమే ఉన్నారు. ఎక్కువమంది మహిళా సభ్యులు ఉండి ఉంటే బాగుండేదని మీరు అనుకుంటున్నారా? ఎందుకు ?

**మనం చేద్దాం**

రాజ్యాంగ సభ సభ్యులలో ఎవరైన నలుగురు ప్రముఖులను గుర్తించండి మరియు వారి గురించి సంక్షిప్తంగా వ్రాయండి.

### 9.1.3. ముసాయిదా కమిటీ :

ముసాయిదా రాజ్యాంగాన్ని తయారు చేసే బాధ్యతను ముసాయిదా కమిటీకి అప్పగించారు. 1947 ఆగస్టు 29న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన, ఏడుగురు సభ్యులతో కూడిన ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు. వీరు ముసాయిదా రాజ్యాంగాన్ని తయారుచేసి 1948లో రాజ్యాంగ సభకు సమర్పించారు. ఇందులో 315 ప్రకరణలు మరియు 8 షెడ్యూళ్ళు ఉన్నాయి.

ముసాయిదా రాజ్యాంగాన్ని ఎనిమిది నెలలు పాటు ప్రజల ముందు ఉంచడం జరిగింది ఈ సుదీర్ఘ సమయంలో, విమర్శకులు మరియు సలహాదారులు, రాజ్యాంగంలోని ప్రకరణలపై తమ భావాలను వ్యక్తీకరించడానికి తగినంత సమయం ఇవ్వడం జరిగింది. సవరణల తరువాత, 395 ప్రకరణలు, 22 భాగాలు మరియు 8 షెడ్యూళ్ళతో కూడిన రాజ్యాంగం, రాజ్యాంగ సభ చేత 1949 నవంబర్ 26 న ఆమోదించబడి, 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది.

**భారత రాజ్యాంగ పిత**



డా॥ బి .ఆర్ .అంబేద్కర్

డా॥ భీమ్‌రావు రామ్ జీ అంబేద్కర్‌ను, బాబా సాహెబ్ అంబేద్కర్ అని కూడ పిలుస్తారు. వీరు న్యాయ శాస్త్రవేత్త, సామాజిక సంస్కర్త మరియు రాజకీయవేత్త. భీమ్‌రావు అంబేద్కర్ భీమా బాయి మరియు రాంజీ దంపతులకు 14 ఏప్రిల్ 1891న సెంట్రల్ ప్రావిన్సెస్ (మధ్యప్రదేశ్) లోని మౌ ఆర్మీ కంటోన్మెంట్లో జన్మించారు. అంబేద్కర్ తండ్రి బ్రిటీష్ వారి భారత సైన్యంలో సుబేదార్‌గా పనిచేసి 1894 లో పదవీ విరమణ చేసిన తరువాత, కుటుంబంతో సెంట్రల్ ప్రావిన్సెస్‌లోని సతారాకు వెళ్లారు. తన బాల్యంలో అంబేద్కర్ అనేక సవాళ్ళను ఎదుర్కొన్నారు. అవి తదుపరి జీవితంలో ఆయన రచనలను, సిద్ధాంతాలను ప్రభావితం చేశాయి. ఆయన "భారత రాజ్యాంగ పిత" గా పరిగణించబడ్డారు. స్వతంత్ర భారతదేశం కోసం ముసాయిదా రాజ్యాంగాన్ని సిద్ధం చేసే బాధ్యత ఆయనపై ఉండింది. ఆయన 1947లో భారతదేశపు న్యాయశాఖా మంత్రిగా నియమించబడ్డారు. అంబేద్కర్ తన జీవితంలో ఎక్కువ భాగం ప్రధాన రాజకీయ స్రవంతి వెలుపల పనిచేశారు. ముఖ్యంగా పేదలు మరియు అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేశారు.

**Think & Respond**

Our Constitution was adopted by the Constituent Assembly on 26th November, 1949. But it came into force on 26th January,1950. Why was it delayed? Find out the reason with the help of your teacher.

Why do we celebrate Republic day on 26th January?

**Do You Know?**

**The Constitution Day :**

Constitution Day (Samvidhan Divas) is celebrated in India on 26$^{th}$ November every year to commemorate the adoption of the Constitution of India on 26$^{th}$ November 1949 by the Constituent Assembly.

- The Constituent Assembly took 2 years, 11 months and 18 days for the preparation of our Constitution.

## 9.2. The Preamble of Indian Constitution :

Students, Observe your textbook. You can find Preface or Foreword or About this book at the beginning of the text. It tells us the goals and objectives of the textbook. In the same way the Constitution also consists of a Preamble which is known as an introduction to the Constitution. It sets out the goals, the values and the ideals to which our country stands. It is the basic structure of our Constitution.

**Explore**

Do you know that all your textbooks have preamble of the constitution, can you identify and read aloud?

**Do You Know?**



*Pandit Jawaharlal Nehru addressing the Inaugural session of the Constituent Assembly on 13.12.1946.*

*On that day he proposed "objective resolution" which is the base to the preamble of Indian Constitution.*

*Fig. 9.2:*

**Do You Know?**

***An Article*** refers to a specific rule or principle on a specific aspect in the constitution.

***A Part*** refers to a set (group) of articles relating to one concept.

***A Schedule*** refers to additional information or details not mentioned in the articles.

The words 'Socialist', 'Secular' were added to the Preamble in 1976 through the 42$^{nd}$ amendment.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

మన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న రాజ్యాంగ సభ ఆమోదించింది. కాని ఇది 1950 జనవరి 26న ఎందుకు ఆలస్యంగా అమల్లోకి వచ్చింది? మీ ఉపాధ్యాయుని సహాయంతో కారణం తెలుసుకోండి.

మనం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటాము?

**మీకు తెలుసా?**

**రాజ్యాంగ దినోత్సవం :**

భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించింది. దానికి గుర్తుగా భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్)ను ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకుంటున్నాము.

రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని తయారు చేయడానికి 2 సంవత్సరాల, 11 నెలల 18 రోజులు పట్టింది.

## 9.2. భారత రాజ్యాంగ పీఠిక :

విద్యార్థులారా, మీ పాఠ్యపుస్తకాన్ని గమనించండి. మీ పుస్తకం ప్రారంభంలో పీఠిక లేదా ముందుమాట, లేదా ఈ పుస్తకం గురించి అనుశీర్షికలలో ఏదో ఒకటి గమనిస్తారు. అది పాఠ్య పుస్తకం యొక్క ఉద్దేశ్యాలను మరియు లక్ష్యాలను తెలియజేస్తుంది. అదే విధంగా, రాజ్యాంగం కూడ ఒక ఉపోద్ఘాతాన్ని కలిగి ఉంటుంది, దీనినీ "రాజ్యాంగ పీఠిక" అంటారు. ఇది మన దేశం కలిగి ఉండాల్సిన లక్ష్యాలు, విలువలు మరియు ఆదర్శాలను నిర్దేశిస్తుంది. ఇది రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపం.

**అన్వేషించండి**

మీ పాఠ్యాంశంలో రాజ్యాంగ పీఠిక ఎందుకు ముద్రించబడి ఉందో మీకు తెలుసా? అది ఎక్కడ ఉందో గుర్తించి చదవండి.

**మీకు తెలుసా?**



13.12.1946 న, రాజ్యాంగ సభ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తున్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ.

ఆ రోజు అతడు "లక్ష్యాల తీర్మానం" ను ప్రతిపాదించాడు. ఇదే భారత రాజ్యాంగ పీఠికకు మూలాధారం.

చిత్రం 9.2:

**మీకు తెలుసా?**

**ప్రకరణ (అధికరణ)** అనేది రాజ్యాంగంలోని ఒక నిర్దిష్ట అంశంపై నిర్దిష్ట నియమం లేదా సూత్రాన్ని సూచిస్తుంది.

**భాగం** అనేది ఒక భావనకు సంబంధించిన ప్రకరణల సముదాయమును సూచిస్తుంది.

**షెడ్యూలు** అనేది ప్రకరణలలో పేర్కొనబడని అదనపు సమాచారం లేదా వివరాలను సూచిస్తుంది.

'సామ్యవాదం', 'లౌకిక' పదాలు 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో చేర్చబడ్డాయి.


THE CONSTITUTION OF INDIA

PREAMBLE

WE, THE PEOPLE OF INDIA,
having solemnly resolved to constitute India into a
SOVEREIGN,SOCIALIST,
SECULAR,DEMOCRATIC,REPUBLIC
and to secure to all its citizens:
JUSTICE, social, economic and political;
LIBERTY of thought, expression,
belief, faith and worship;
EQUALITY of status and of opportunity;
and to promote among them all
FRATERNITY assuring the dignity of the
individual and the unity and
integrity of the Nation;
IN OUR CONSTITUENT ASSEMBLY
this twenty-sixth day of November, 1949, do
HEREBY ADOPT, ENACT AND GIVE TO
OURSELVES THIS CONSTITUTION.

*Fig -9.3:Preamble of Our Indian Constitution*

**Think & Respond**

Read the Preamble of our Constitution very carefully and answer the following questions.

- The Preamble of our Constitution starts with 'We the people of India.' What does it mean?
- Identify the date which was given in the Preamble and write its importance.
- Is Preamble a part of the Constitution or not? Try to know that with the help of your teacher.

Have you read above the Preamble to the Indian Constitution? let's understand the meaning of each key word. As has been stated above, the constitutional values are reflected in the entire Constitution of India.The values expressed in the Preamble are expressed as objectives and ideals of the Constitution. They are.,

**SOVEREIGNTY**
***The Complete Power to take decisions on external and internal matters.***

**SOCIALISM**
***Social jutice is ensured by minimizing social, economic and political inequalities in society.***

**SECULARISM**
***The citizen's right to profess and propogate the religion of their preference. The state has no offical religion. All religions are equal.***

**DEMOCRACY**
***The government is run by the reperesentatives elected by the people.***

**REPUBLIC**
***The head of the state is decided through election.***

*Fig-9.4: Preamble of our Constitution*


ప్రజాసామ్య జయతే

**భారత రాజ్యాంగ పీఠిక**

భారతదేశ ప్రజలమైన మేము,
భారతదేశమును
సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య,
గణతంత్ర
రాజ్యంగా నిర్మించుకోవడానికి: ఈ
పౌరులందరికీ: సాంఘిక, ఆర్థిక, రాజకీయ
న్యాయాన్ని
ఆలోచన, భావప్రకటన, విశ్వాసం,
ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని:
అంతస్తుల్లోను, అవకాశాల్లోను
సమానత్వాన్ని చేకూర్చుటకు:
వారందరిలో వ్యక్తి గౌరవాన్ని,
జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ
సౌభ్రాతృత్వాన్ని
పెంపొందించడానికి:
1949 నవంబరు 26 న
మన రాజ్యాంగ పరిషత్ లో ఎంపికచేసుకొని
శాసనంగా రూపొందించుకున్న ఈ
రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకున్నాం.

**చిత్రం.9.3 భారత రాజ్యాంగ పీఠిక**

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

మన రాజ్యాంగ పీఠికను చాలా జాగ్రత్తగా చదవండి మరియు ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.

మన రాజ్యాంగ పీఠిక 'భారత దేశ ప్రజలమైన మేము'తో ప్రారంభ మవుతుంది. దీని అర్థం ఏమిటి?

పీఠికలో ఇవ్వబడిన తేదిని గుర్తించి దాని ప్రాముఖ్యతను రాయండి.

పీఠిక రాజ్యాంగంలో భాగమా? కాదా? మీ ఉపాధ్యాయుని సహాయంతో తెలుసుకోవటానికి ప్రయత్నించండి.

పైన ఇవ్వబడిన భారత రాజ్యాంగంలో పీఠికను మీరు చదివారా? ప్రవేశికలో పేర్కొన్నట్లుగా, రాజ్యాంగ విలువలు మొత్తం భారత రాజ్యాంగంలో ప్రతిబింబిస్తాయి. పీఠికలో వ్యక్తీకరించబడిన విలువలు రాజ్యాంగం యొక్క లక్ష్యాలు, ఆదర్శాలుగా వ్యక్తీకరించబడ్డాయి. అవి.,

**సర్వసత్తాక**

బాహ్య మరియు అంతర్గత విషయాలపై నిర్ణయాలు తీసుకునే పూర్తి అధికారం.

**సామ్యవాదం**

సమాజంలో సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ అసమానతలు తగ్గించడం ద్వారా సామాజిక న్యాయం అందించబడుతుంది.

**లౌకిక వాదం**

తమకు ఇష్టమైన మతాన్ని అనుసరించడానికి మరియు ప్రచారం చేసుకోవడానికి పౌరులకు హక్కు ఉంది. రాజ్యానికి అధికారిక మతం లేదు. అన్ని మతాలు సమానమే.

**ప్రజాస్వామ్యం**

ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులచే ప్రభుత్వం నడుపబడుతుంది.

**గణతంత్ర వ్యవస్థ**

రాజ్యాధినేత ఎన్నికల ద్వారా ఎన్నుకోబడతారు.

**చిత్రం 9.4: రాజ్యాంగ పీఠిక**

**Justice :** Indian constitution assured social, economic, and political justice to all citizens. Citizens cannot be discriminated against on the grounds of caste, religion, and gender. Government should work for the welfare of all.

**Liberty :** It means freedom to all. the Preamble to the constitution assures liberty to citizens for thinking, expressing, and worshipping according to one's own belief and faith.

**Equality :** All are equal before the law. All citizens get equal opportunities for development. The preamble of the Indian constitution assures opportunities to all citizens to achieve equal status.

**Fraternity :** It means brotherhood. It promotes unity, integrity and loyalty among the people of the nation.

**Unity and Integrity :** Unity and Integrity of the nation is another promise of the preamble stating that the development and progress of our country must be united. In spite of India's federal character, it has one judiciary, one citizenship, one constitution and one set of fundamental rights and a system of all India services.

**Think & Respond**

Why is India called a Republic?

How can you say that India is a Secular country?

## 9.3.Salient Features of the Indian Constitution :

The Constitution of India is a very dynamic creation of our constitution makers. It comprises of many salient features among them, now we shall discuss about the fundamental rights and fundamental duties. You will learn in detail about the remaining features in the higher classes.

### 9.3.1.Fundamental Rights :

Rights are reasonable claims of persons. Fundamental rights are a set of rights that are recognized under the Constitution of a country to protect their citizens. The fundamental rights are gauranteed by the Indian consititution for the success of democracy and the comprehensive development of citizens. They are directly protected by the Supreme court of India and High courts.

At present there are six Fundamental Rights that are mentioned from Article 14 to 32 in Part 3 of the Constitution of India. They are shown in the Fig. 9.5.

**న్యాయం :** భారత రాజ్యాంగం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయాన్ని హామీ ఇచ్చింది. కులం, మతం మరియు లింగం ఆధారంగా పౌరుల పట్ల వివక్ష చూపరాదు. ప్రభుత్వం అందరి సంక్షేమానికి కృషి చేయాలి.

**స్వేచ్ఛ :** అందరికీ స్వేచ్ఛ అని అర్థం. రాజ్యాంగ ప్రవేశిక పౌరులకు ఒకరి స్వంత నమ్మకం మరియు విశ్వాసం ప్రకారం ఆలోచించడం, వ్యక్తీకరించడం మరియు ఆరాధించడం కోసం స్వేచ్ఛను అందిస్తుంది.

**సమానత్వం** : చట్టం ముందు అందరూ సమానమే. పౌరులందరూ అభివృద్ధికి సమాన అవకాశాలు పొందుతారు. భారత రాజ్యాంగం యొక్క ఉపోద్ఘాతం పౌరులందరికీ సమాన హోదా సాధించడానికి అవకాశాలను కల్పిస్తుంది.

**సౌభ్రాతృత్వం** : అనగా సోదరభావం. ఇది ప్రజలందరి మధ్య ఐక్యత, సమగ్రత మరియు విధేయతను ప్రోత్సహిస్తుంది.

**ఐక్యత మరియు సమగ్రత :** దేశం యొక్క ఐక్యత మరియు సమగ్రత అనేది మన దేశం యొక్క అభివృద్ధి మరియు పురోగతి ఐక్యంగా ఉండాలని పేర్కొనడం పీఠికలోని మరొక వాగ్దానం. భారతదేశం సమాఖ్య స్వభావం కలిగి ఉన్నప్పటికీ, ఇది ఏకీకృత న్యాయవ్యవస్థ, ఏక పౌరసత్వం, ఒకే రాజ్యాంగం మరియు ప్రాథమిక హక్కులు మరియు అఖిల భారత సేవల వ్యవస్థను కలిగి ఉంది.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

భారతదేశాన్ని గణతంత్ర రాజ్యం అని ఎందుకు పిలుస్తారు?

భారతదేశాన్ని లౌకిక దేశం అని మీరు ఎలా చెప్పగలరు?

## 9.3. భారత రాజ్యాంగ విశిష్ఠ లక్షణాలు :

భారత రాజ్యాంగం, మన రాజ్యాంగ నిర్మాతల యొక్క క్రియాశీలక సృష్టి. ఇది అనేక విశిష్ఠ లక్షణాలను కలిగి ఉంది. వాటిలో ఇప్పుడు, మనము ప్రాథమిక హక్కులు మరియు ప్రాథమిక విధులను గూర్చి చర్చిద్దాం. మీరు రాబోయే పై తరగతులలో మిగిలిన విశిష్ట లక్షణాలను గురించి వివరంగా నేర్చుకుంటారు.

### 9.3.1. ప్రాథమిక హక్కులు :

హక్కులు అనేవి వ్యక్తుల సహేతుకమైన వాదనలు. ప్రాథమిక హక్కులనేవి ఒక దేశం తన పౌరులను రక్షించడానికి రాజ్యాంగం ప్రకారం గుర్తించబడినవి. ప్రజాస్వామ్య విజయం మరియు పౌరుల సమగ్ర అభివృద్ధి కొరకు ప్రాథమిక హక్కులు భారత రాజ్యాంగం ద్వారా హామీ ఇవ్వబడ్డాయి. వీటిని భారత సుప్రీంకోర్టు మరియు హైకోర్టులు నేరుగా పరిరక్షిస్తాయి.

ప్రస్తుతం భారత రాజ్యాంగంలోని 3వ భాగంలో, ఆర్టికల్ 14 నుండి 32 వరకు ఆరు ప్రాథమిక హక్కులు ఉన్నాయి. అవి చిత్రం 9.5 లో చూపించబడ్డాయి.




*Fig-9.5: Fundamental Rights*

At the time of our Indian constitution originates, we had seven Fundamental Rights. But, in the year 1978 the Right to Property was deleted from the list of the Fundamental Rights through 44th Constitutional amendment.

**Fundamental Rights**

| Fundamental Right | Explanation |
|---|---|
| 1. Right to Equality (Article 14 - 18) | The Indian Constitution guarantees the Right to Equality. It includes equal protection of law, social equality, equal opportunities in employment and education, abolition of untouchability and abolition of titles. |
| 2. Right to Freedom (Article 19 - 22) | The Right to Freedom guarantees the following six freedoms: Freedom of speech and expression, Freedom to assemble peacefully without arms, Freedom to form associations or unions, Freedom to move freely, Freedom to reside and settle in any part of India, Freedom to participate in any profession and right to life. |
| 3. Right against Exploitation (Article 23 - 24) | Under this Right, all forms of "forced labour are prohibited". It also prohibits child labour. The Constitution states, "No child below the age of 14 shall be employed to work in any factory or mines or engaged in any other hazardous work." |
| 4. Right to Freedom of Religion (Article 25 – 28) | All individuals are free to follow their conscience and practise any religion. Though our country has many religions like Hinduism, Islam, Christianity, Sikhism, Buddhism, Jainism etc. there is no official religion to the State. Government remains neutral in religious matters and so our country is known as a Secular State. |
| 5. Right to Education and Culture (Article 29 - 30) | The Constitution says, all minorities, either on religious basis or linguistic basis, shall have the right to establish and administer educational institutions of their choice and protect their culture. |
| 6. Right to Constitutional Remedies (Article 32) | This right protects all the Fundamental Rights through Supreme court and High courts. |




చిత్రం 9.5 : ప్రాథమిక హక్కులు

భారత రాజ్యాంగ ఆవిర్భావ సమయంలో, మనకు ఏడు ప్రాథమిక హక్కులు ఉండేవి. కాని, 1978 వ సంవత్సరంలో 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుండి ఆస్తి హక్కు తొలగించబడింది.

| ప్రాథమిక హక్కులు | |
|---|---|
| ప్రాథమిక హక్కు | వివరణ |
| 1. సమానత్వపు హక్కు (ప్రకరణ 14 -18) | భారత రాజ్యాంగం సమానత్వపు హక్కుకు హామీ ఇస్తుంది. ఇది చట్టం యొక్క సమాన రక్షణ, సామాజిక సమానత్వం, ఉపాధి మరియు విద్యలో సమాన అవకాశాలు, అంటరానితనం రద్దు మరియు బిరుదులు రద్దు అనే అంశాలను కలిగి ఉంది. |
| 2. స్వేచ్ఛా హక్కు (ప్రకరణ 19 - 22) | స్వేచ్ఛా హక్కు ఈ క్రింది ఆరు రకాలైన స్వేచ్ఛలకు హామీ ఇస్తుంది: వాక్ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛ, ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సమావేశమయ్యే స్వేచ్ఛ, సంఘాలు లేదా వ్యవస్థలుగా ఏర్పడటానికి స్వేచ్ఛ, సంచరించడానికి స్వేచ్ఛ, భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా నివసించడానికి మరియు స్థిరపడటానికి స్వేచ్ఛ, ఏదైనా వృత్తిలో చేపట్టడానికి స్వేచ్ఛ మరియు జీవించే హక్కు. |
| 3. పీడనాన్ని నిరోధించే హక్కు (ప్రకరణ 23-24) | ఈ హక్కు కింద, అన్ని రకాల "వెట్టిచాకిరి నిషేధించబడింది". ఇది బాల కార్మిక వ్యవస్థను కూడ నిషేధిస్తుంది., "14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ఏదేని కర్మాగారంలో లేదా గనులలో పనిచేయించరాదు.ఏ ఇతర ప్రమాదకర ఉపాధిలో నియమించరాదు". అని రాజ్యాంగం చెబుతోంది. |
| 4. మత స్వాతంత్ర్యపు హక్కు (ప్రకరణ 25-28) | వ్యక్తులు అందరూ తమ మనస్సాక్షిని అనుసరించడానికి మరియు ఏ మతాన్ని అయినా ఆచరించే స్వేచ్ఛను కలిగి ఉంటారు. మన దేశంలో హిందూ మతం, ఇస్లాం మతం, క్రైస్తవ మతం, సిక్కు మతం, బౌద్ధమతం, జైన మతం వంటి అనేక మతాలు ఉన్నప్పటికీ రాజ్యానికి అధికార మతం లేదు. మత వ్యవహారాలలో ప్రభుత్వం తటస్థంగా ఉంటుంది. కాబట్టి మన దేశాన్ని లౌకిక రాజ్యంగా పిలుస్తారు. |
| 5. విద్య సాంస్కృతికపు హక్కు (ప్రకరణ 29 - 30) | రాజ్యాంగం ప్రకారం, మైనారిటీలందరూ, మత ప్రాతిపదికన లేదా భాషా ప్రాతిపదికన, తమకు నచ్చిన విద్యా సంస్థలను స్థాపించడానికి, నిర్వహించుకోవడానికి హక్కు ఉంది. వారు తమ సంస్కృతిని పరిరక్షించుకునే హక్కు కలిగి ఉంటారు. |
| 6. రాజ్యాంగ పరిహారపు హక్కు - (ప్రకరణ - 32) | ఈ హక్కు సుప్రీంకోర్టు మరియు హైకోర్టుల ద్వారా అన్ని ప్రాథమిక హక్కులను పరిరక్షిస్తుంది. |

**Think & Respond**

Right to Property was deleted from the Fundamental Rights. Why?

Why do we need right to freedom?

How do the "Right against exploitation" contributes to the development of the children.

Some rights recently have been added to the Constitution of India to give more powers to the citizens. Let us know about them.

### *Right to Information:*

The Right to Information empowers every citizen to seek any information from the Government. It ensures transparency in administration. The Right to Information Act (RTI) was enacted by the Parliament of India in 2005 and came into force on 12th october 2005.

### *Right to Education:*

Our Parliament recognized education as a Fundamental Right as a part of The Right to Freedom. The 86th Amendment of the Constitution that was passed in 2002 added Article 21A which ensures education as a Fundamental Right. It says that “The state shall provide free and compulsory education to all children between the ages of 6 and 14 years through a law that it may determine”. The Right of Children to Free and Compulsory Education Act was enacted in 2009 by the Parliament of India and came into force on April 1st, 2010.

**Think & Respond**

- Try to know, how the Right to Information ensures transparency in government administration?
- Have you seen any violation of Fundamental Rights in your surroundings? If so mention some examples.

**Do You Know?**

Our country has also signed the resolutions passed at the UNO Conference to Protect the Rights of the Child. Thus, our country is also committed to the protection of the rights of the child. The major child rights are listed below.

1.The right to survival　　2.The right to protection

3.The right to development　　4.The right to participation

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

ఆస్తి హక్కు ప్రాథమిక హక్కుల నుండి తొలగించబడింది. ఎందుకు?

మనకు స్వేచ్ఛా హక్కు ఎందుకు అవసరం?

బాలల అభివృద్ధికి "పీడనాన్ని నిరోధించే హక్కు" ఏవిధంగా దోహదపడుతుంది?

పౌరులకు మరిన్ని అధికారాలను కల్పిస్తూ ఇటీవల భారత రాజ్యాంగంలో మరికొన్ని హక్కులు అదనంగా చేర్చబడ్డాయి. వాటిని గురించి తెలుసుకుందాం.

### సమాచారహక్కు చట్టం:

సమాచార హక్కు చట్టం ప్రతి పౌరునికి ప్రభుత్వం నుండి ఏదైనా సమాచారం తీసుకోవడానికి అధికారం కల్పిస్తుంది. ఇది పరిపాలనలో పారదర్శకతను కల్పిస్తుంది. సమాచార హక్కు చట్టాన్ని (ఆర్టీఐ) భారత పార్లమెంట్ 2005లో ఆమోదించింది. ఈ చట్టం అక్టోబర్ 12, 2005 నుండి అమలులోకి వచ్చింది.

### విద్యా హక్కు:

మన పార్లమెంటు స్వేచ్ఛా హక్కులో భాగంగా విద్యను కూడా ప్రాథమిక హక్కుగా గుర్తించింది. 2002వ సంవత్సరంలో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు ఆమోదంతో రాజ్యాంగంలో విద్యను ప్రాథమిక హక్కుగా 21ఎ ప్రకరణ ద్వారా చేర్చారు. "6 నుండి 14వ సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికి చట్టం ద్వారా ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించాలి" అని ఈ చట్టం పేర్కొంటుంది. బాలల ఉచిత మరియు నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని 2009 లో భారత పార్లమెంట్ ఆమోదించింది ఈ చట్టం ఏప్రిల్ 1, 2010న అమల్లోకి వచ్చింది.

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

- ప్రభుత్వ పరిపాలనలో సమాచార హక్కు ఎలా పారదర్శకతను కలిగిస్తుందో తెలుసుకోవడానికి ప్రయత్నించండి.
- మీ పరిసరాలలో ఏదైనా ప్రాథమిక హక్కుల ఉల్లంఘనను మీరు చూశారా? చూసి ఉంటే కొన్ని ఉదాహరణలు చెప్పండి.

### మీకు తెలుసా?

బాలల హక్కుల పరిరక్షణ సదస్సులో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాల పై మనదేశం కూడా సంతకం చేసింది. ఆవిధంగా మనదేశం కూడా బాలల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంది. ప్రధానమైన బాలల హక్కులు క్రింద ఇవ్వబడ్డాయి.

1. జీవించే హక్కు
2. రక్షణ పొందే హక్కు
3. అభివృద్ధి హక్కు
4. భాగస్వామ్య హక్కు

## 9.3.2. Fundamental Duties :

These are defined as the moral obligations of all citizens to help and promote a spirit of patriotism and to uphold the unity of India. These duties were set out in Article 51A, Part 4A in our constitution through 42nd Amendment in 1976. These were taken from Russian constitution. Rights and duties are complimentary to each other. Where there are rights, there are duties. One can't think of rights without duties.

*"Real rights are a result of the performance of duty"* –

*Mahatma Gandhiji*






*Fig 9.6: Fundamental Duties*

**Think & Respond**

What are the rights you enjoy and the duties done by you in your school?
"Rights and duties are the two sides of the same coin". Discuss.

## 9.3.2. ప్రాథమిక విధులు :

దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించడానికి మరియు భారతదేశ ఐక్యతను నిలబెట్టడానికి పౌరులందరి నైతిక బాధ్యతలుగా ఇవి నిర్వచించబడ్డాయి. ఈ విధులను 1976 లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ, భాగం-4ఎలో పొందుపరిచారు. ఇవి రష్యా రాజ్యాంగం నుండి స్వీకరించబడ్డాయి. హక్కులు మరియు విధులు ఒకదానికొకటి పరిపూరకమైనవి. హక్కులు ఉన్నచోట విధులు ఉంటాయి. విధులు లేకుండా హక్కుల గురించి ఆలోచించలేము.

> *"విధి నిర్వహణ వల్లనే అసలైన హక్కులు సంక్రమిస్తాయి"*
>
> -మహాత్మా గాంధీ






చిత్రం 9.6: ప్రాథమిక విధులు

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

మీ పాఠశాలలో మీరు అనుభవించిన హక్కులు మరియు ఆచరించిన విధులు ఏమిటి?

"హక్కులు మరియు విధులు ఒకే నాణేనికి రెండు వైపులలాంటివి"- చర్చించండి.

The Constitution of India guarantees some rights to its citizens and people who choose to live in the country. However, there are also some duties that we as citizens are expected to accomplish.

**Let's Do**

Identify the statements of fundamental rights and fundamental duties given below, and put a tick mark in the respective box.

| S.no | Statement | Fundamental right | Fundamental duty |
|---|---|---|---|
| 1. | Forced labour are prohibited. | ✔ | |
| 2. | In a school, students protect school property such as the library, computer lab, classrooms, and furniture(Safeguard public property). | | |
| 3. | Abolition of untouchability. | | |
| 4 | Develop scientific temper, humanism etc. | | |
| 5. | Abide by the constitution, National Flag, and National Anthem. | | |
| 6. | Reside and settle in any part of India | | |

## 9.4. Values and Responsible Citizenship :

Values are those inner standards that provide you the motivation to act as you do. Values signify what is important and worthwhile. They serve as the basis for moral codes and ethical reflection. Individuals have their own values, based on many factors, such as family, peers, social background etc.,

Values are the most essential for the development of an individual or a society. These are especially necessary for democracy to succeed. Society is all about progress when citizens have the values of justice, honesty, commitment, transparency, accountability, integrity and so on.

Enjoying the rights enshrined in the Constitution of India as responsible citizens and also performing civil duties properly for the welfare of the society while achieving personal progress. We must take the ideal of patriotism of the national leaders who have brought independence to our country and work with the same spirit in all cases. In addition to maintaining self-discipline, and also must be observed discipline when conducting extracurricular activities. When playing games on the field, be inspired by the spirit of the game, and win and lose should be considered a part of the game.

భారత రాజ్యాంగం దేశ పౌరులకు మరియు దేశంలో నివసించాలనుకునే ప్రజలకు కొన్ని హక్కులకు హామీ ఇస్తుంది. ఏది ఏమైనా, పౌరులుగా మనం నెరవేర్చాల్సిన కొన్ని విధులు కూడా ఉన్నాయి.

**మనం చేద్దాం**

క్రింద ఇవ్వబడిన ప్రకటనలలో ప్రాథమిక హక్కులేవో మరియు ప్రాథమిక విధులేవో గుర్తించి, సరియైన గడిలో టిక్ మార్క్ ఉంచండి.

| క్ర .స | ప్రకటనలు | ప్రాథమిక హక్కులు | ప్రాథమిక విధులు |
|---|---|---|---|
| 1. | వెట్టిచాకిరి నిషేధం | ✔ | |
| 2. | పాఠశాలలో విద్యార్థులు లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ ,తరగతి గదులు, మరియు ఫర్నీచర్ వంటి పాఠశాల ఆస్తిని కాపాడటం (ప్రజల ఆస్తిని సంరక్షించుట). | | |
| 3. | అంటరానితనం నిర్మూలన. | | |
| 4 | శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని పెంపొందించడం. | | |
| 5. | రాజ్యాంగం, జాతీయ జెండా మరియు జాతీయ గీతానికి కట్టుబడి ఉండుట. | | |
| 6. | భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా నివసించవచ్చు మరియు స్థిరపడవచ్చు. | | |

## 9.4. విలువలు మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వం :

విలువలు వ్యక్తుల ప్రవర్తనను నిర్ణయించే అంతర్గత ప్రమాణాలు ఇవి మన చర్యలను ప్రేరేపిస్తాయి. మన జీవితంలో ఇవి ముఖ్యమైనవి, పవిత్రమైనవి. విలువలు, వ్యక్తిలో ఉండే నైతికత అనేవి కుటుంబం, సమ వయస్కులు, సామాజిక నేపథ్యం మొదలైన కారకాలతో ప్రభావితమౌతాయి.

ఒక వ్యక్తిగాని, సమాజం గాని అభివృద్ధిని సాధించాలంటే విలువలు అనేవి అత్యంత ఆవశ్యకమైనవి. ముఖ్యంగా ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ఇవి మరింత అవసరం. నీతి,నిజాయితీ, నిబద్ధత, పారదర్శకత, జవాబుదారీ తనం, చిత్తశుద్ధి మొదలగు విలువలను పౌరులు కలిగి ఉన్నప్పుడు సమాజం అన్నివిధాలుగా ప్రగతిపథంలో పయనిస్తుంది.

బాధ్యతాయుతమైన పౌరులుగా భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను అనుభవిస్తూ, వ్యక్తిగత ప్రగతిని సాధిస్తూనే సమాజ శ్రేయస్సు కొరకు పౌర విధులను కూడ సక్రమంగా నిర్వర్తించాలి. మన దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిపెట్టిన జాతీయ నాయకుల యొక్క దేశ భక్తిని ఆదర్శంగా తీసుకొని అన్ని సందర్భాలలో అదే స్ఫూర్తితో పని చేయాలి. స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండటంతో పాటుగా, పాఠ్యేతర కార్యకలాపాలు నిర్వహించేటప్పుడు క్రమశిక్షణ పాటించాలి. క్రీడా మైదానంలో ఆటలు ఆడేటప్పుడు, క్రీడా స్ఫూర్తితో మెలిగి, గెలుపు ఓటములనేవి ఆటలో భాగంగా భావించాలి.

In our country with different customs and traditions, we have to be tolerant of others. respect their views, and be polite in what we expect from others, as well as in the affairs of others.

In the same way, the aspirations and goals of our constitution makers will be fulfilled when we show respect and allegiance to the Constitution, uphold the values and become better citizens.

As future generation citizens, embrace the above qualities in you and become a good and responsible citizen. These qualities help us to become better individual and to develop better society.




*Fig. 9.7: Responsible Citizen*

### Think & Respond

- What activities you can perform as a responsible citizen?

### Let's Do

- Make a role play on the practice of equality and brotherhood in our lives and perform it in the classroom.

## Glossary

| | | |
|---|---|---|
| ***Constitutional Amendment*** | : | A modification of the Constitution of a country. |
| ***Fraternity*** | : | Sense of brotherhood. |
| ***Province*** | : | It is an administrative division in India during British rule. |
| ***Princely State*** | : | These were states of native rulers (kings) during the British Period. |
| ***Citizen*** | : | A person who is a member of a state or country and has legal rights there. |
| ***Citizenship*** | : | The position or status of being a citizen of a particular country. |
| ***Federal*** | : | Power is distributed between a central governmnet and state government |
| ***Diarchy*** | : | A government in which power vested in two authorities. |

వివిధ ఆచార సాంప్రదాయాలుగల మన దేశంలో తోటి వారిపట్ల సహనం, సోదర భావం కలిగి ఉండి వారి అభిప్రాయాలను గౌరవిస్తూ, మనం ఇతరులనుండి ఏమి ఆశిస్తున్నామో, అలాగే ఇతరుల విషయాలలో కూడ మర్యాద పూర్వకంగా నడచుకోవాలి.

అదేవిధంగా రాజ్యాంగం పట్ల గౌరవాన్ని, విధేయతను కనబరుస్తూ, విలువలను పాటిస్తూ, ఉత్తమ పౌరులుగా మెలిగినప్పుడు మన రాజ్యాంగ నిర్మాతల యొక్క ఆశయాలు, లక్ష్యాలు నెరవేరుతాయి.

భావి భారత పౌరులారా... మీరు పై లక్షణాలను అలవరచుకోండి. మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగండి. ఇవి మనకు మరియు మన సమాజాభివృద్ధికి దోహదపడతాయి.




చిత్రం 9.7: బాధ్యతాయుతమైన పౌరుడు

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

- బాధ్యతాయుతమైన పౌరుడిగా మీరు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించగలరు?

### మనం చేద్దాం

- మన జీవితంలో సమానత్వం మరియు సౌభ్రాతృత్వం సాధన పై ఒక నాటికను తయారు చేసి తరగతి గదిలో ప్రదర్శించండి.

### పదకోశం

**రాజ్యాంగ సవరణ** : ఒక దేశ రాజ్యాంగాన్ని సవరించడం .

**సౌభ్రాతృత్వం** : సోదరభావంతో కలిసి ఉండటం .

**ప్రావిన్స్** : బ్రిటిష్ పాలనలో, భారతదేశంలోని పరిపాలనా విభాగం.

**స్వదేశీ సంస్థానం** : ఇవి బ్రిటీష్ కాలంలో స్వదేశీ రాజ్యాలు.

**పౌరుడు** : ఒక రాష్ట్రం లేదా దేశంలో సభ్యుడు మరియు అక్కడ చట్టపరమైన హక్కులు ఉన్న వ్యక్తి.

**పౌరసత్వం** : ఒక నిర్దిష్ట దేశంలో పౌరుడికి ఉన్న స్థానం లేదా స్థితి.

**సమాఖ్య** : కేంద్రప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం మధ్య అధికార పంపిణీ.

**ద్వంద్వ ప్రభుత్వం** : రెండు వ్యవస్థలకు పాలనాధికారం ఉన్న ప్రభుత్వ విధానం.

## Improve Your Learning

### I. Answer the following questions.

1. Why does a democratic country need a constitution?
2. How many fundamental rights are there in our Indian constitution? What are they?
3. Give examples for violation of Fundamental Rights.
4. The fundamental duties enhance patriotism. How?
5. Appreciate the role of Dr.B.R Ambedkar in the preparation of the Indian Constitution.
6. Write the Fundamental Duties of our Constitution.
7. "India is a sovereign country" comment.
8. Write the characteristics of a good citizen?

### II. Choose the correct answers.

1. The Chairman of Constituent Assembly is ___ [ ]

   a) Dr.B. R Ambedkar b) Jawahar Lal Nehru
   c) Mahatma Gandhiji d) Dr. Babu Rajendra Prasad

2. Find the odd one out. [ ]

   a) Liberty b) Inequality c) Justice d) Fraternity

3. Which article tells about right to education in our constitution. [ ]

   a) 19 b) 20A c) 21 d) 21A

4. Which of the following is a violation of Fundamental Rights? [ ]

   a) All are equal before law
   b) A child below 14 years, working in tea shop.
   c) A person has a right to follow any religion
   d) All

5. Which article tells about Fundamental Duties in our Constitution. [ ]

   a) 51 b) 51A c) 21 d) 21A

6. Who proposed the "objective resolution" of the Indian constitutaion. [ ]

   a) B.R. Ambedkar b) Sardhar Vallabhai patel c) Javaharlal Nehru
   d) H.C. Mukharjee

## మీ అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి

**I. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. ఒక ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం ఎందుకు అవసరం?
2. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఎన్ని? అవి ఏవి?
3. ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు ఉదాహరణలు ఇవ్వండి?
4. ప్రాథమిక విధులు దేశభక్తిని ఎలా పెంచుతాయి?
5. భారత రాజ్యాంగ తయారీలో డా.బి.ఆర్. అంబేద్కర్ పాత్రను అభినందించండి.
6. మన రాజ్యాంగంలోని ప్రాథమిక విధులను పేర్కొనండి?
7. "భారతదేశం సార్వభౌమాధికారం గల దేశం" వాఖ్యానించుము.
8. మంచి పౌరునికి ఉండవలసిన లక్షణాలు వ్రాయండి?

**II. బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు రాయుము.**

1. రాజ్యాంగ సభ ఛైర్మన్ [ ]

   ఎ) డా. బి. ఆర్ అంబేద్కర్ బి) జవహర్ లాల్ నెహ్రూ

   సి) మహాత్మా గాంధీ డి) డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్

2. క్రింది వాటిలో భిన్నమైనది ఏది? [ ]

   ఎ) స్వేచ్ఛ బి) అసమానత సి) న్యాయం డి) సౌభ్రాతృత్వం

3. మన రాజ్యాంగంలో విద్యాహక్కు గురించి ఏ నిబంధన చెబుతుంది. [ ]

   ఎ) 19 బి) 20-ఎ సి) 21 డి) 21-ఎ

4. క్రింది వాటిలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన ఏది? [ ]

   ఎ) చట్టం ముందు అందరూ సమానులే.

   బి) ఒక టీ షాపులో 14ఏళ్ల లోపు బాలుడు పనిచేయుట

   సి) ఒక వ్యక్తి ఏ మతాన్ని అయినా అనుసరించే హక్కు ఉంది.

   డి) అన్నీ

5. మన రాజ్యాంగంలోని ప్రాథమిక విధుల గురించి ఏ నిబంధన తెలియచేస్తుంది. [ ]

   ఎ) 51 బి) 51-ఎ సి) 21 డి) 21-ఎ

6. భారతరాజ్యాంగం యొక్క "లక్ష్యాల తీర్మానం" ను ఎవరు ప్రతిపాదించారు. [ ]

   ఎ) డా॥బి.ఆర్ అంబేద్కర్ బి) సర్దార్ వల్లభాయ్ పటేల్

   సి) జవహర్‌లాల్ నెహ్రూ డి) హెచ్.సి. ముఖర్జీ

## III. Match the following.

| Group - A | | Group - B |
|---|---|---|
| 1. $42^{nd}$ Amendment | (   ) | a) Fundamental Rights |
| 2. $44^{th}$ Amendment | (   ) | b) Fundamental Duties |
| 3. $86^{th}$ Amendment | (   ) | c) Deletion of Right to Property |
| 4. Part- III | (   ) | d) Right to Education |
| 5. Part- IVA | (   ) | e) Socialist, Secular added to Preamble |

## Puzzle

**Solve the puzzle with the words based on the given hints, taken from the preamble of the Indian constitution.**




A1Y3Y9

***Down:***

1. People should live like brothers and sisters.
4. Government will not favour any religion.
5. Head of the state is an elected person.

***Across:***

2. Government by the people
3. Moral obligations of all citizens.
6. Reasonable claims of a person
7. The complete power to take decisions.

**Puzzle Answers:**

**Down:** Fraternity, Secular, Republic. **Across:** Democracy, Fundamental duties, Rights, sovereign.

## Project Work

1. Collect pictures of prominent members of Indian constituent Asssembly and make an album.
2. Prepare a report on how you selebrated constitution day in your school.

## III. జతపరచుము

| గ్రూప్ - A | | | గ్రూప్ - B |
|---|---|---|---|
| 1. 42వ రాజ్యాంగ సవరణ | ( ) | a) | ప్రాథమిక హక్కులు |
| 2. 44వ రాజ్యాంగ సవరణ | ( ) | b) | ప్రాథమిక విధులు |
| 3. 86వ రాజ్యాంగ సవరణ | ( ) | c) | ఆస్తి హక్కు తొలగింపు |
| 4. 3 వ భాగం | ( ) | d) | విద్యా హక్కు |
| 5. భాగం - IVA | ( ) | e) | పీఠికలో సామ్యవాదం, లౌకిక పదాలు చేర్చడం. |

## పద బంధము

ఇచ్చిన సూచనల ఆధారంగా, రాజ్యాంగ పీఠక నుండి తీసుకోబడిన పదాలతో పదకోశం పూరించండి.



X2K6E6

**నిలువు :**

1. పౌరులందరి నైతిక బాధ్యతలు (3)
3. రాజ్యాంగ లక్ష్యాలను తెలియపరిచేది (4)
6. ప్రజల చేత ఏర్పడిన ప్రభుత్వం (4)

**అడ్డం :**

2. వ్యక్తుల సహేతుకమైన వాదనలు (3)
4. ప్రభుత్వం ఏ మతానికి అనుకూలం కాదు (4)
5. దేశాధినేత ప్రజలచే ఎన్నుకోబడతారు (4)
7. ప్రజలందరూ సోదరభావం తో కలిసిమెలిసి జీవించడం (5)

**జవాబులు:**

నిలువు: విధులు, ప్రవేశిక, ప్రజాస్వామ్యం అడ్డం:- హక్కులు, లౌకికతత్వము, గణతంత్ర, సౌభ్రాతృత్వము.

## ప్రాజెక్ట్ పని

1. రాజ్యాంగ సభలోని ప్రముఖుల యొక్క చిత్రాలను సేకరించి, ఒక ఆల్బమ్‌ను తయారు చేయండి.
2. మీ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఎలా జరుపుకున్నారో ఒక నివేదికను సిద్ధం చేయండి.

# 10 State Government

## Learning Outcomes

*The learner is able to*

- understand the formation of State Government.
- identify the names of Assembly Constituencies in AP Map.
- understand the law-making process.
- understand the functioning of State Government.
- differentiate between Local Government and State Government.
- explain the administration in district level.

Y6X2J7

## Key Concepts

10.1. Legislature

10.2. Executive

10.3. Judiciary

10.4. District level Adminitration



Fig 10.1. Public Amenities

# 10 రాష్ట్ర ప్రభుత్వం

### అభ్యసన ఫలితాలు

**అభ్యాసకులు**

- రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటును అవగాహన చేసుకుంటారు.
- ఆంధ్రప్రదేశ్ పటంలో రాష్ట్ర శాసనసభ నియోజక వర్గాలను గుర్తించగలుగుతారు.
- శాసన తయారీ విధానాన్ని తెలుసుకుంటారు.
- రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అవగాహన చేసుకుంటారు.
- రాష్ట్ర పభుత్వం మరియు స్థానిక ప్రభుత్వాల మధ్య బేధాల్ని తెలియజేయగలగుతారు.
- జిల్లాస్థాయిలో పరిపాలనను వివరించగలుగుతారు.

L7J4Z4

### కీలక భావనలు

10.1. శాసన శాఖ
10.2. కార్యనిర్వహణ శాఖ.
10.3. న్యాయ శాఖ
10.4. జిల్లా స్థాయిలో పరిపాలన



చిత్రం - 10.1: ప్రజా సౌకర్యాలు

What do you observe in the picture?

What are the public amenities observed in the picture?

Who provides these public amenities?

What is a Government?

In the earlier class, you have learnt about "what is Government?" Types of government and local self-government. In this lesson, we will learn how the state government is formed, how it works, law making process in state and about district level administration.




## How does the State government form and work?

In India we have the government at two levels. One is at the centre and the other is at the state. The power is divided between two sets of governments one at the central in Delhi and separate government for each state at state level this is called federal system. All the states and few union territories have separate governments to run their own administration and they work according to the Indian constitution. They make laws and implement them in their state. A government has three main functions - to make the laws, to execute the laws and to ensure justice for all the people.

**Explore**

Learn more about the federal system, with the help of your teacher.

చిత్రంలో నీవేమి గమనించావు?

చిత్రంలో ఏ ప్రజా సౌకర్యాలను గమనిస్తున్నావు?

ఈ ప్రజా సౌకర్యాలను ఎవరు కల్పిస్తారు?

ప్రభుత్వం అంటే ఏమిటి?

ప్రభుత్వం అంటే ఏమిటి? ప్రభుత్వ రకాలు మరియు స్థానిక ప్రభుత్వం గురించి ముందు తరగతిలో నేర్చుకున్నారు. ఈ పాఠంలో, రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఏర్పడుతుంది మరియు ఎలా పనిచేస్తుంది, శాసన తయారీ విధానం మరియు జిల్లాలో పరిపాలన గురించి తెలుసుకుందాం.




## రాష్ట్ర పభుత్వం ఎలా ఏర్పడుతుంది మరియు ఎలా పనిచేస్తుంది?

భారతదేశంలో మనకు రెండు స్థాయిలలో ప్రభుత్వం ఉంది. ఒకటి కేంద్రంలో, మరొకటి రాష్ట్రంలో ఉంది. రెండు విధాలైన ప్రభుత్వాల మధ్య అధికార విభజన ఉంటుంది. అది ఒకటి ఢిల్లీలో గల కేంద్రప్రభుత్వం మరియు ఆయా రాష్ట్రాలలో వేరువేరు రాష్ట్ర ప్రభుత్వాలు, దీనిని సమాఖ్యవ్యవస్థ అంటారు. మన భారత రాజ్యాంగం ప్రకారం అన్ని రాష్ట్రాలు మరియు కొన్ని కేంద్రపాలిత ప్రాంతాలు తమ పరిపాలనను స్వయంగా నిర్వహించడానికి ప్రత్యేక ప్రభుత్వాలను కలిగి ఉన్నాయి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, చట్టాలను తయారుచేసి వాటిని అమలు జరిగేటట్లు చూస్తాయి. ప్రభుత్వం మూడు రకాలైన విధులు కలిగి ఉంటుంది అవి, చట్టాలను తయారుచేయడం, చట్టాలను అమలు పరచడం మరియు ప్రజలందరికీ న్యాయం అందేలా చూడటం.

**అన్వేషించండి**

సమాఖ్యవ్యవస్థ గురించి మరింత సమాచారాన్ని మీ ఉపాధ్యాయుని ద్వారా తెలుసుకోండి.

The State Government is responsible for the administration of the State. The State Government carried out administration with the help of three organs, 1. Legislature, 2. Executive, 3. Judiciary. Now let us learn more about Legislature, the first one of the three organs.

## 10.1. Legislature:

The Governor, Legislative Assembly and Legislative Council are together called a state legislature. The primary function of the state legislature is to enact Laws.

### 10.1.1. Governor:

Every state in India have a Governor. The President of India nominates the Governor on the recommendation of the Prime Minister and his cabinet, for a term of five years. However sometimes two or three states can have a single Governor. According to article 158(3a) the same person can be appointed as a Governor for two or more States.

### Functions of the Governor:

- Invites the leader of the majority party to form the Government.
- Administers the oath of loyalty to the constitution and secrecy.
- Summons the sessions of legislative houses and also announces their prorogue.
- Appoints the Judges of all the courts that work under the High Court.
- Informs the President about the functioning of the State Government.

**Think & Respond**

- Who is the present Governor of our state?

**Let's Do**

- Make of a list of Governors of Andhra Pradesh, who has served so far.

### 10.1.2. Legislative Assembly:

The State Legislative Assembly is a legislative body. Legislative Assembly is the lower house where all the Members of Legislative Assembly (MLA) meet to discuss on various issues related to progress and the welfare of the State. Each state is divided into Assembly constituencies, based on the population of the State.

### Elections to the Legislative Assembly:

In general, elections to the state Legislative Assembly are held once in every five years. The Election Commission announces notification for election in all assembly constituencies. The individuals, candidates from political parties will contest in elections with their manifesto. A public declaration of policy and aims especially that announced before an election by a political party or candidate is called manifesto.

రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర పరిపాలనకు బాధ్యత వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మూడు విభాగాల ద్వారా పరిపాలన నిర్వహిస్తుంది. అవి 1.శాసన నిర్మాణ శాఖ 2. కార్యనిర్వాహక శాఖ 3.న్యాయ శాఖ. ఈ మూడింటిలో ఒకటైన శాసన నిర్మాణ శాఖ గురించి సవివరంగా ఇపుడు తెలుసుకుందాం.

## 10.1. శాసన నిర్మాణ శాఖ:

గవర్నరు, శాసన సభ మరియు శాసన మండలిలను కలిపి శాసన నిర్మాణ శాఖ అంటారు. చట్టాలను తయారు చేయడం శాసన నిర్మాణ శాఖ యొక్క ప్రాథమిక విధి.

### 10.1.1 గవర్నర్:

భారతదేశంలో ప్రతి రాష్ట్రానికి ఒక గవర్నర్ ఉంటారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి మండలి సిఫారసు మేరకు రాష్ట్రపతి అయిదు సంవత్సరాల పదవీ కాలానికి గవర్నర్‌ని నియమిస్తారు. ఒక్కోసారి రెండు లేక మూడు రాష్ట్రాలకు ఒకే గవర్నర్ ఉంటారు. ఆర్టికల్ 158 (3 a) ప్రకారం రెండు లేక ఎక్కువ రాష్ట్రాలకు ఒకే వ్యక్తిని గవర్నర్‌గా నియమించవచ్చు.

### గవర్నర్ విధులు:

- శాసన సభ మెజారిటీ పార్టీ నాయకుణ్ణి  ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని ఆహ్వానిస్తారు.
- రాజ్యాంగపట్ల విశ్వాసం కలిగి, దాని గోప్యతను కాపాడతామని వారి చేత ప్రమాణం చేయిస్తారు.
- శాసన సభ సమావేశాలు నిర్వహించమని మరియు నిరవధిక వాయిదా వేయమని ఆజ్ఞలు ఇస్తారు.
- హైకోర్టు పరిధిలో పనిచేసే అన్ని న్యాయస్థానాలలో న్యాయమూర్తులను నియమిస్తారు.
- రాష్ట్ర ప్రభుత్వ పనితీరును రాష్ట్రపతికి నివేదిస్తారు.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

- ప్రస్తుతం మన రాష్ట్ర గవర్నర్ ఎవరు?

**మనం చేద్దాం**

- ఇప్పటివరకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేసిన వారి జాబితా తయారుచేయండి.

### 10.1.2. శాసన సభ :

రాష్ట్ర శాసన సభ ఒక శాసన నిర్మాణ విభాగం. దిగువ సభగా భావించే ఈ సభలో ప్రజలచే ఎన్నుకోబడిన శాసన సభ్యులందరు సమావేశమై, రాష్ట్ర ప్రగతి మరియు సంక్షేమానికి సంబంధించిన వివిధ విషయాలను చర్చిస్తారు. ప్రతి రాష్ట్రాన్ని, ఆ రాష్ట్ర జనాభా ఆధారంగా శాసనసభ నియోజక వర్గాలుగా విభజించారు.

### శాసన సభకు ఎన్నికలు :

సాధారణంగా ప్రతి 5 సంవత్సరములకు ఒకసారి శాసన సభకు ఎన్నికలు జరుగుతాయి. అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రకటన చేస్తుంది. స్వతంత్ర అభ్యర్థులు, రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి మ్యానిఫెస్టోలతో ఎన్నికలలో పోటీ చేస్తారు. స్వతంత్ర అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చే హామీలను మ్యానిఫెస్టో అంటారు.




*Map-10.1. Assembly Constituencies of Erstwhile 13 districts of Andhra Pradesh*

**Think & Respond**

- If you contest in elections in your assembly constituency what would be your election manifesto?

## Election of Member of Legislative Assembly

Election Commission deputes mechanism to conduct elections in Assembly Constituencies. All voters over the age of 18 years and above will vote in that constituency on election day. The voter ID cards have to be shown to the concerned officer. As part of secret voting system the voters should not reveal to whom they cast their vote. After completion of polling, all votes are counted on a scheduled date. After counting votes, the candidate who get the majority of the votes is declared as MLA (Member of Legislative Assembly) of that constituency.

**Let's Do**

Take an interview with your constituency Member of Legislative Assembly




**పటం – 10.1 పూర్వపు ఆంధ్ర ప్రదేశ్‌లోని 13 జిల్లాల వారీగా శాసనసభ నియోజకవర్గాలు**

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

- మీ శాసనసభ నియోజకవర్గం నుండి మీరు పోటీ చేసినట్లయితే, మీ ఎన్నికల మ్యానిఫెస్టో ఏవిధంగా ఉంటుంది?

**శాసన సభ సభ్యుని ఎన్నిక:** శాసన సభ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని ఎన్నికల సంఘం నియమిస్తుంది. 18 సంవత్సరములు పైబడి ఓటు హక్కు కలిగిన ఓటర్లందరూ ఎన్నికల రోజున ఆ నియోజకవర్గంలో ఓటు వేస్తారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డును పోలింగ్ బూత్‌స్థాయి అధికారికి చూపించాలి. రహస్య ఓటింగు విధానం ప్రకారం, ఓటర్లు వారు ఎవరికి ఓటు వేసినది తెలియపరచరాదు. పోలింగు పూర్తి అయిన తరువాత, ప్రకటించిన తేది నాడు ఓట్లను లెక్కిస్తారు. ఓట్ల లెక్కింపు తరువాత ఎవరికైతే ఎక్కువ ఓట్లు (Majority) వస్తాయో వారిని ఆ నియోజకవర్గ యం.ఎల్.ఏ.(శాసన సభ సభ్యుడు) (Member of Legislative Assembly)గా ప్రకటిస్తారు.

### మనం చేద్దాం

- మీ స్థానిక నియోజకవర్గ శాసనసభ్యున్ని ఇంటర్వ్యూ చేయండి.




*Fig 10.2. Election Process*

## Explore

- Learn more about secret voting system.

## Let's Do

- List out Assembly Constituencies in your District.
- Examine the Voter ID Card of your parents and prepare an imaginary Voter ID Card for you with all the details.

After the General Elections, the political party or group of parties that have a majority of MLAs on their side will elect their leader. The leader of the majority party or coalition of parties, is invited by the Governor to form the government. The swearing ceremony of the Chief Minister will be taken up by the Governor. The Governor also administrates the oath of the other Ministers on the recommendation of the Chief Minister. In such a way the state Government is formed.

## Do You Know?

A coalition government is a form of govenment in which political parties co-operate to form a government. It is an alliance formed by two or more parties with common goals. The usual reason for such an arrangement is that no single party has achieved an absolute majority after an election.




చిత్రం 10.2.ఎన్నికల ప్రక్రియ

### అన్వేషించండి

రహస్య ఓటింగ్ విధానం గురించి తెలుసుకోండి.

### మనం చేద్దాం

మీ జిల్లాలోని నియోజక వర్గాల జాబితా తయారు చేయండి.

మీ తల్లిదండ్రుల ఓటరు గుర్తింపు కార్డులను పరిశీలించి, అన్ని వివరాలతో నమూనా ఓటరు కార్డును తయారు చేయండి.

సాధారణ ఎన్నికల తరువాత, ఆధిక్యం సాధించిన రాజకీయ పార్టీ లేక పార్టీల యం.యల్.ఏ.లు తమ నాయకుణ్ణి ఎన్నుకుంటారు. మెజారిటీ పార్టీ లేక సంకీర్ణ పార్టీల నాయకుడ్ని ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని గవర్నరు ఆహ్వానిస్తారు. గవర్నరు ముఖ్యమంత్రిచే ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అంతేకాక, ముఖ్యమంత్రి సలహా మేరకు ఇతర మంత్రులతో కూడా ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటవుతుంది.

### మీకు తెలుసా?

సంకీర్ణ ప్రభుత్వం అనేది ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి రాజకీయ పార్టీలు సహకరించే ప్రభుత్వ రూపం. రెండు లేదా అంతకంటే ఎక్కువ పార్టీలు ఉమ్మడి లక్ష్యాలతో ఏర్పాటు చేసుకున్న కూటమి. ఎన్నికల తరువాత ఏ ఒక్క పార్టీ కూడా సంపూర్ణ మెజారిటీ సాధించకపోవడమే అటువంటి ఏర్పాటుకు సాధారణ కారణం.

**Think & Respond**

- What is the name of your Assembly Constituency?
- Who is the present MLA of your Assembly constituency?

### 10.1.3. Legislative Council :

The upper House of the state legislature is called the Legislative council. In a bicameral system, (Legislature divided into two houses) the legislative council functions with the members elected in an indirect election. For every 2 years, 1/3 rd of its members who have completed 6 years of term retire and new members are elected. So it is a permanent house because it cannot be dissolved. Every Member of the Legislative Council (MLC) is elected for a six-year term.

**Do You Know?**

- Article 171(1) provides that the total number of members in the Legislative Council of a state shall not exceed one-fourth of the total number of members in the Legislative Assembly of that State.

**The composition of this house is as follows :**

- 1/3 of the members are elected by the Legislative Assembly,
- 1/3 of the members are elected by the Local Authorities,
- 1/12 of the members are elected by the Graduates Constituency,
- 1/12 of the members are elected by the Teachers Constituency,
- 1/6 of the members are nominated by Governor of the State.

The Legislative Council has Legislative, Financial, Administrative, and discretionary powers etc., like the Legislative Assembly. But Legislative Assembly has more economic or financial powers.

**Explore**

- Know about the number of members of Andhra Pradesh Legislative Council.

### 10.1.4. Law making Process (Enact Laws) :

Who makes Laws? We need laws for the smooth functioning of the systems in the state. Laws help the state and country to develop and achieve progress. Laws are enacted by the Legislature. The state government is responsible for the administration of a particular state. The functions and powers of the state and central Government are divided into three lists: 1.The Union list, 2.The State list 3.The Concurrent List. The State Government can makes laws on the items from state list and concurrent list. Let us discuss how the bill becomes an Act.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

- మీ అసెంబ్లీ నియోజకవర్గం ఏది?
- మీ నియోజక వర్గ ప్రస్తుత శాసన సభ సభ్యుని పేరేమిటి?

### 10.1.3. శాసన మండలి :

శాసన నిర్మాణ శాఖలోని ఎగువసభను శాసన మండలి అంటారు. ద్విసభా విధానములో (శాసన శాఖ రెండు సభలుగా ఉండటం) శాసన మండలి పరోక్షంగా ఎన్నుకోబడిన వారితో పనిచేస్తుంది. ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి, 6 సంవత్సరాల పదవీకాలం ముగిసిన 1/3 వ వంతు సభ్యులు పదవీ విరమణ చేయగా కొత్త సభ్యులు ఎన్నిక అవుతారు. ఇది శాశ్వతసభ ఎందుకంటే ఈ సభ రద్దు కాదు. ప్రతి శాసన మండలి సభ్యుడు (MLC) ఆరు సంవత్సరములు పదవిలో కొనసాగుతాడు.

**మీకు తెలుసా?**

- ఆర్టికల్171(I) ప్రకారం ఒక రాష్ట్ర శాసన మండలి సభ్యుల సంఖ్య, ఆ రాష్ట్ర శాసనసభ సభ్యుల సంఖ్యలో 1/4వ వంతుకు మించరాదు.

**శాసన మండలి నిర్మాణం ఈక్రింది విధంగా ఉంటుంది.**

- 1/3 వంతు మందిసభ్యులు శాసన సభ సభ్యులచే ఎన్నుకోబడతారు.
- 1/3 వంతు మంది సభ్యులు స్థానిక ప్రభుత్వ సంస్థల సభ్యులచే ఎన్నుకోబడతారు.
- 1/12 వంతు మంది సభ్యులు పట్టభద్రులచే ఎన్నుకోబడతారు.
- 1/12 వంతు మంది సభ్యులు ఉపాధ్యాయులచే ఎన్నుకోబడతారు.
- 1/6 వంతు మంది సభ్యులు రాష్ట్ర గవర్నర్‌చే నామినేట్ చేయబడతారు.

శాసన సభ వలే శాసన మండలికి కూడ, శాసన అధికారాలు, ఆర్థిక, పరిపాలన, మరియు విచక్షణ అధికారాలు ఉన్నాయి. కానీ శాసన సభకు ఆర్థిక పర అంశాలలో ఎక్కువ అధికారాలు కలవు.

**అన్వేషించండి**

- ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యుల సంఖ్య గురించి తెలుసుకోండి.

### 10.1.4. శాసన నిర్మాణ ప్రక్రియ :

చట్టాలను ఎవరు తయారు చేస్తారు? రాష్ట్రంలో పాలనా వ్యవస్థలు సక్రమంగా పని చేయడానికి మనకు చట్టాలు అవసరం. రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి చెందడానికి మరియు ప్రగతి పథంలో పయనించడానికి చట్టాలు సహాయపడతాయి. రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ ఆ రాష్ట్రానికి చట్టాలను తయారు చేస్తుంది. ఒక రాష్ట్ర పరిధిలోని పరిపాలన బాధ్యత ఆ రాష్ట్ర ప్రభుత్వానిదే. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ విధులు మరియు అధికారాలు మూడు జాబితాలుగా విభజించబడ్డాయి. అవి 1. కేంద్ర జాబితా 2. రాష్ట్ర జాబితా 3. ఉమ్మడి జాబితా. రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలలో ఉన్న అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను తయారు చేస్తుంది. బిల్లు చట్టంగా ఎలా రూపొందించబడుతుందో ఇప్పుడు చూద్దాం.

Generally, a member from the ruling party introduces the bill in the State Assembly or the State Council. Financial bills should be introduced in the Legislative Assembly with prior approval of the Governor. Copies of a bill will be distributed to the members of the House.

After the detailed discussions and debate, if required, after some modifications, voting will be taken up. After the approval of the house by the majority of the members, the bill will be sent to the next house. The same procedure will continue to approve the bill in the next house. After that, once it is approved in both the houses, the bill will be sent to the Governor for his assent. It becomes an Act only when the Governor accords his approval. Now the Act will be notified in the Gazette. The Gazette will be sent to the Executive for its enforcement.




*Fig.10.3. Law making Process*



*Fig 10.4. Discussion in a lagislative house on a bill*

**Think & Respond**

What happens if any one of the houses do not approve a bill?

**Let's Do**

Make a list of the Acts on Women safety.

సాధారణంగా అధికార పక్షానికి చెందిన సభ్యుడు రాష్ట్ర శాసన సభ లేక శాసన మండలిలో బిల్లును ప్రవేశపెడతారు. ఆర్థిక బిల్లును గవర్నర్ ముందస్తు అనుమతి పొందిన తరువాత మాత్రమే శాసన సభలో ప్రవేశపెడతారు. సభలోని ప్రతి సభ్యునికి బిల్లు ప్రతులను పంచుతారు.

బిల్లు పై సవివరమైన చర్చలు జరిపి అవసరమైతే కొన్ని మార్పులు చేర్పులు చేసిన తరువాత ఓటింగ్ జరుపుతారు. మెజారిటీ సభ్యుల ఆమోదం పొందిన తరువాత, ఆ బిల్లును రెండవ సభకు పంపుతారు. మొదటి సభలో జరిగిన విధంగానే రెండవ సభలో కూడా అదే విధానం కొనసాగుతుంది. రెండు సభల ఆమోదం పొందిన తరువాత బిల్లు గవర్నర్ ఆమోదం కోసం పంపబడుతుంది. గవర్నర్ ఆమోదం తెలిపి సంతకం చేసిన తరువాతనే బిల్లు చట్టంగా మారుతుంది. చట్టాన్ని గెజిట్‌లో ప్రచురిస్తారు. చట్టాన్ని అమలు చేయడానికి, గెజిట్ ప్రతులను కార్యనిర్వాహకశాఖకు పంపడం జరుగుతుంది.




చిత్రం 10.3. శాసన నిర్మాణ ప్రక్రియ



చిత్రం 10.4. చట్టసభలో బిల్లుపై చర్చ

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

ఏదైనా ఒక సభ బిల్లును ఆమోదించకపోతే ఏం జరుగుతుంది.

**మనం చేద్దాం**

మహిళల భద్రతకు సంబంధించిన చట్టాల యొక్క జాబితాను తయారు చేయండి.

## 10.2. Executive:

Who enforces the laws? The state Executive comprises of the Governor, the Chief Minister and the Council of Ministers (the Cabinet) and Bureaucracy.

### 10.2.1 Governor :

The head of the state is the Governor. She/He is appointed by the central government to ensure that the state government works within the rules and regulations of the constitution. Find out the name of governor of your state?

### 10.2.2. Chief Minister:

After the elections, the MLA's belonging to the ruling party will elect their leader who will become the Chief Minister. The Chief Minister then selects ministers from MLA's. The governor of the state appoints the Chief Minister and other ministers.

**Fuctions and powers of the chief ministers.**

1. He prepares the list of the ministers and send it to the governor.
2. He allocates portfolios to the ministers.
3. He calls for the cabinet meetings and precedes over them.
4. He has the power to co-ordinate and supervise the working of all the departments.

**Let's Do**

Why the Chief Minister is called real head of the Government? Discuss in class and list out reasons.

**Do You Know?**

According to Article 163(1), there shall be Council of Ministers with the CM as the head to aid and advise the Governor in the exercise of his functions.

### 10.2.3 Council of Ministers :

The Chief Minister allocates various ministries to the members of the Cabinet. The Minister directs the policy of the departments under his/her charge. These policies are implemented according to the rules by officials of the departments. The Ministry is responsible for preparing policies and plans which are submitted to the Assembly, for approval. After the approval by the Assembly, those will be implemented by the executive body. The cabinet control the financial policy and decides the tax structure for the public welfare of the state.

**Think & Respond**

If you get a chance to get into a Ministry, which portfolio do you like most? What are the policies you will implement.

## 10.2. కార్యనిర్వాహక శాఖ:

చట్టాలను ఎవరు అమలు చేస్తారు? రాష్ట్ర కార్యనిర్వాహక శాఖలో గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రిమండలి, మరియు ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారు.

### 10.2.1. గవర్నర్ :

రాష్ట్రానికి అధిపతిగా గవర్నర్ ఉంటారు. ఇతను కేంద్ర ప్రభుత్వంచే నియమించబడతారు. రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పరిపాలనను రాజ్యాంగబద్ధ నియమ నిబంధనలు ప్రకారం జరిగే విధంగా చూచెదరు. ప్రస్తుతం మీ యొక్క రాష్ట్ర గవర్నర్ ఎవరు?

### 10.2.2. ముఖ్యమంత్రి :

ఎన్నికల అనంతరం, ఎక్కువ ఎమ్.ఎల్.ఏ సీట్లు గెలుచుకున్న పార్టీ ఎమ్.ఎల్.ఏ ల నుండి ఒక వ్యక్తిని నాయకుడుగా ఎన్నుకోవటం జరుగుతుంది. ఆ వ్యక్తి ముఖ్యమంత్రిగా నియమించబడతారు. ఎన్నుకోవడిన ముఖ్యమంత్రి ఎమ్.ఎల్.ఏ అభ్యర్థుల నుండి మంత్రులను ఎంచుకోవడం జరుగును. రాష్ట్ర గవర్నర్ చేత నూతనంగా ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి మరియు మంత్రులు నియమించబడుదురు.

**ముఖ్యమంత్రి అధికారాలు :**

1. మంత్రిమండలి జాబితాను తయారుచేసి గవర్నర్‌కు పంపిస్తారు.
2. మంత్రులకు శాఖలను కేటాయిస్తారు.
3. మంత్రిమండలి సమావేశాలు ఏర్పాటు చేసి అధ్యక్షత వహిస్తారు.
4. ముఖ్యమంత్రి అన్ని శాఖలను సమన్వయం చేస్తారు మరియు పర్యవేక్షిస్తారు.

**మనం చేద్దాం**

ముఖ్యమంత్రిని వాస్తవ, రాష్ట్ర ప్రభుత్వాధినేత అని ఎందుకు అంటారు? తరగతిలో చర్చించండి మరియు కారణాల జాబితా తయారుచేయండి.

**మీకు తెలుసా?**

ఆర్టికల్163(1) ప్రకారం గవర్నర్ తన విధులను నిర్వర్తించడంలో సహాయ పడడానికి మరియు సలహా ఇవ్వడానికి ముఖ్యమంత్రి న్యాయకత్వంలోని మంత్రి మండలి ఉండాలి.

### 10.2.3. మంత్రిమండలి :

ముఖ్యమంత్రి క్యాబినెట్ సభ్యులకు వివిధ మంత్రిత్వ శాఖలను కేటాయిస్తారు. ఆ మంత్రులు తమ పరిధిలో ఉన్న విభాగాలకు ప్రభుత్వ విధానాలను నిర్దేశిస్తారు. ఈ విధానాలను ఆయా విభాగాల అధికారులు నిబంధనల ప్రకారం అమలు చేస్తారు. సభ ఆమోదం కోసం సమర్పించవలసిన విధానాలు మరియు ప్రణాళికలను సిద్ధం చేయాల్సిన బాధ్యత మంత్రిత్వశాఖపై ఉంది. సభ ఆమోదం పొందిన విధానాలను కార్యనిర్వాహక శాఖ అమలుచేస్తుంది. మంత్రిమండలి రాష్ట్ర సంక్షేమం కోసం, ఆర్థిక విధానాన్ని మరియు పన్నుల స్వభావాన్ని నిర్ణయిస్తుంది.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

మీకు మంత్రి పదవి పొందే అవకాశం వస్తే, మీకు ఏ శాఖ ఎక్కువ ఇష్టం? మీరు ఏ ఏ విధానాలను అమలుచేస్తారు?

### 10.3. Judiciary - High Court:

Judiciary is one of the three organs of the state government. It is the system of courts that interprets, defends the law in the name of the state.

The High court is the highest Judicial organ at the State level. As a part of the independent Judiciary, it functions under the Apex court of the country, the Supreme Court. The State High court consists of a Chief Justice and other Judges. The number of judges in the High Court is not the same in all states.

**Do You Know?**

**Court of record**

All the decisions and decrees issued by the High Court are printed and are kept as a record for future references by the court as well as by the lawers, if such a need arises




**Fig.10.5. High Court**

The President of India appoints the Chief Justice and he can hold the office until he/she completes the age of 62 years. Apart from the High Court at state level, there are tribunals, and District Courts at lower levels. The Judiciary ensure Justice to the people without any bias. Lok Adalats (People's Court) are also established by the Government of India to settle dispute through conciliation and compromise.

You have learned in this lesson that the bill is introduced in the house and after being approved by the house it is sent to the governor and after the governor assent the bill becomes law and is published in the gazette. This state government gazette is sent to officials. To enforce laws the cabinet enlists the help of government officials such as the district collector. Let us now learn about district level administration.

### 10.4. District level Administration :

What we need to know in the district administration is about the district collector and the department of justice in the district. Each district in India has an officer-in-charge who represents the state government in that area in the capacity as district Collector, or District Magistrate.

#### 10.4.1. The District Collector :

The District Collector is the head of the district administration and is recruited through Union Public Service Commisssion and allotted to states, by the Central Government. He has to take responsibility of various departments like Revenue (all matters connected to land records and Revenue Administration.), law & order (to maintain Law and Order to maintain Social harmony), local self-government, agriculture, disaster management (to take immediate actions at the time of disasters and prevent or minimize the damage) and Election duties (to ensure the conduct of elections) etc. Let us discuss about the officials who help the district collector in looking after administration in district.

## 10.3. న్యాయ శాఖ – రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం :

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన అంగాలలో ఇది ఒకటి. ఇది చట్టాలను వ్యాఖ్యానించటంతో పాటు వాటిని పరిరక్షించడం మరియు రాష్ట్రంలోని చట్టాల అమలుకు బాధ్యత వహిస్తుంది.

హైకోర్టు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత న్యాయ విభాగం. స్వతంత్ర న్యాయవ్యవస్థలో భాగంగా, దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు క్రింద పనిచేస్తుంది. రాష్ట్ర హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తులు ఉంటారు. హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య అన్ని రాష్ట్రాలలో ఒకే రకంగా ఉండదు.

**మీకు తెలుసా?**

**కోర్ట్ ఆఫ్ రికార్డు**

హైకోర్టు జారీ చేసిన అన్ని నిర్ణయాలు మరియు డిక్రీలు ముద్రించబడతాయి. ఇవి కోర్టులు మరియు న్యాయవాదులకు భవిష్యత్ సూచనల కోసం ఒక రికార్డుగా ఉంచబడతాయి.



చిత్రం 10.5. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

భారత రాష్ట్రపతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమిస్తారు. ప్రధాన న్యాయమూర్తి ఈ పదవిలో అతనికి/ఆమెకి 62 సంవత్సరముల వయస్సు వచ్చే వరకు కొనసాగుతారు. రాష్ట్రస్థాయిలో హైకోర్టే కాకుండా ట్రిబ్యునల్స్ మరియు దిగువస్థాయిలో జిల్లా కోర్టులు ఉన్నాయి. న్యాయవ్యవస్థ ఎటువంటి పక్షపాతం లేకుండా ప్రజలకు న్యాయం చేస్తుంది. సయోధ్య మరియు రాజీ ద్వారా వివాదాలను పరిష్కరించడానికి లోక్ అదాలత్ (ప్రజా న్యాయస్థానం)ను భారత ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

సభలో బిల్లు ప్రవేశపెట్టబడి, సభ ఆమోదం పొందిన తరువాత గవర్నర్ గారికి పంపబడుతుందని, గవర్నరు సంతకం అయిన తరువాత బిల్లు చట్టంగా మారి గెజిట్‌లో ప్రచురింపబడుతుందని మీరు ఈ పాఠంలో తెలుసుకున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వ గెజిట్ రాష్ట్రంలోని జిల్లా అధికారులందరికీ పంపబడుతుంది. చట్టాలను అమలుపరచడానికి మంత్రివర్గం జిల్లా కలెక్టర్ సహాయం తీసుకుంటుంది. మనం ఇప్పుడు జిల్లాస్థాయి పరిపాలన గురించి తెలుసుకుందాం.

## 10.4 జిల్లాలో పరిపాలన :

జిల్లా పరిపాలనలో మనం తెలుసుకోవలసినది జిల్లా కలెక్టర్ మరియు జిల్లా న్యాయశాఖ గురించి. భారతదేశంలోని ప్రతి జిల్లాకు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ హోదాలో ఒక అధికారి ఉంటారు. అతను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తూ, జిల్లాలో పరిపాలనా పరమైన విధులను నిర్వహిస్తారు.

### 10.4.1 జిల్లా కలెక్టర్ :

జిల్లా కలెక్టర్, జిల్లా పరిపాలనకు అధిపతి. కేంద్ర ప్రభుత్వం వీరిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఎంపిక చేసి, రాష్ట్రాలకు కేటాయిస్తుంది. రెవెన్యూ (భూ రికార్డులు, మరియు రెవెన్యూ పరిపాలనకు సంబంధించిన అన్ని విషయాలను జిల్లా కలెక్టర్ నిర్వహిస్తారు), శాంతిభద్రతల నిర్వహణ మరియు సామాజిక సామరస్యాన్ని కొనసాగించడం, స్థానిక ప్రభుత్వాలు, వ్యవసాయం, విపత్తు నిర్వహణ (విపత్తుల సమయంలో తక్షణ చర్యలు తీసుకోవడం మరియు నష్టాన్ని నివారించడం లేక తగ్గించడం), మరియు ఎన్నికల విధులు (జిల్లాలో ఎన్నికలు నిర్వహించడం) మొదలగు వాటిని, జిల్లాలో వివిధ విభాగాల బాధ్యతను ఆయన తీసుకోవాలి. జిల్లా పరిపాలనలో, జిల్లా కలెక్టర్‌కు సహాయపడే అధికారుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.




**Fig.10.6. Duties of Collector**

**Explore**

- Know more about the magisterial powers of District Collector.

**Let's Do**

Visit the District Collector's office and interact with the authorities there.

**Superintendent of Police :** There will be a Superintendent of Police in every district headquarter. He is the chief Police officer of the district. He helps the District Collector in maintaining law and order in the District.

**Revenue Divisional Officer :** The responsibility of the Revenue Divisional officer, is to maintain law and order in Sub-Division, to collect land revenue, to conduct free and fair elections at Division level. Land acquisition and rehabilitation and other duties entrusted by the District Collector.

**Tahsildar :** He is the Chief administrative and executive head of the department at Mandal Level. He is responsible for the proper assessment and prompt collection of revenues and maintenance of land records.

**Village Revenue Officer :** Maintenance of village revenue records and revenue accounts promptly and accurately. Collection of land revenue, Taxes and other sums (a particular amout of money) pertaining to revenue department in village level administration, which includes inspection of survey stones, issue of certificates like nativity and residence certificates etc.,

### 10.4.2. District level Judiciary :

The district Judiciary Department consists of district and divisional courts. Division courts administer justice at the divisional level and district court at the district level.




చిత్రం 10.6. జిల్లా కలెక్టర్ విధులు

**అన్వేషించండి**

జిల్లా కలెక్టర్ మేజిస్టీరియల్ అధికారాల గురించి తెలుసుకోండి.

**మనం చేద్దాం**

జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి అధికారులతో సంభాషించండి.

**పోలీసు సూపరింటెండెంట్ :** ప్రతి జిల్లా ప్రధాన కార్యాలయంలో పోలీసు సూపరింటెండెంట్ ఉంటారు. అతను జిల్లా ముఖ్య పోలీసు అధికారి. జిల్లాలోశాంతి భద్రతల నిర్వహణలో జిల్లా కలెక్టర్‌కు సహాయం చేస్తారు.

**రెవెన్యూ డివిజనల్ అధికారి :** సబ్ డివిజన్‌లో శాంతిభద్రతల నిర్వహణ, భూ రికార్డులు, ఎన్నికల నిర్వహణ మొదలగునవి రెవెన్యూ డివిజనల్ అధికారి బాధ్యతలు. భూసేకరణ మరియు పునరావాస పనులను మరియు జిల్లాకలెక్టర్ సూచించిన ఇతర పనులను నిర్వహిస్తారు.

**తహసీల్దార్ :** మండల స్థాయిలో ఇతను ముఖ్య పరిపాలనా కార్యనిర్వహణాధికారి. మండల స్థాయిలో రెవెన్యూ వ్యవహారాల సక్రమ అంచనా, లెక్కింపు, వసూలు మరియు భూరికార్డుల నిర్వహణకు బాధ్యత వహిస్తారు.

**గ్రామ రెవెన్యూ అధికారి :** గ్రామ రెవెన్యూ రికార్డులు మరియు అకౌంట్లను కచ్చితంగా నిర్వహించడం. గ్రామ స్థాయి పరిపాలనలో రెవెన్యూ విభాగానికి సంబంధించిన భూమిశిస్తు, పన్నులు మరియు ఇతర మొత్తాల వసూళ్ళతో పాటు సర్వే రాళ్లను తనిఖీ చేయడం, స్థానికత, నివాస ధృవీకరణ పత్రాలు జారీచేయడం మొదలగు విధులు నిర్వహిస్తారు.

### 10.4.2. జిల్లాలో న్యాయశాఖ :

జిల్లా న్యాయ శాఖలో జిల్లా కోర్టులు, డివిజన్ కోర్టులు, ఉంటాయి. డివిజన్ కోర్టులు డివిజన్ స్థాయిలోను, జిల్లా కోర్టు జిల్లా స్థాయిలోను న్యాయ పరిపాలన చేస్తాయి.

**District Court:** The Court at the district level is known as the District Court. The district court has a Chief District Judge and some other Judges. The main function is prosecute and finalise various cases in the district level. The judgement of Divisional Court may be appealed in the District Court.

**Subordinate Courts :** Subordinate courts at district level and lower level have almost similar structure all over the country. They deal with civil and criminal cases and administer the code of CPC (Civil Procedure Code) and the code of CrPC (Criminal Procedure Code).



**Fig.10.7. Session in a Court**

**Lok Adalat :** It is one of the alternative dispute redressal mechanisms. It is a forum where disputes/cases pending in the court of law or at pre-litigation stage are settled/compromised amicably. Lok Adalats have been given statutory status under the Legal Service Authorities Act 1987. Civil cases, matrimonial cases, and petty offence cases are mainly referred to Lok Adalat.

Every state in India comprises its own governing body to administer on its own. The state government administer through three bodies namely 1. Legislature 2. Executive 3. Judiciary. Department of legislature an enact laws. Executive body enforce the laws. Judiciary body interpret the laws. Thus the state government administers the state and contributes to the development of the state and the welfare of the people of the state.

## Glossary

| | | |
|---|---|---|
| ***Constituency*** | : | A particular area from which all the voters living there choose their representatives |
| ***Bicameral*** | : | Government with two legislative houses. |
| ***Gazette*** | : | An official publication for the purpose of notifying the actions and decisions of the Government. |
| ***Summons*** | : | The process of calling all members of the house |
| ***Prorogue*** | : | Termination of a session of the house. |
| ***Bureaucracy*** | : | A Government that is administered primarily by authorities that are staffed with non elective officials. |
| ***Conciliation*** | : | An alternative out-of-court dispute resolution instrument like mediation. |

**జిల్లాకోర్టు:** జిల్లా స్థాయిలో ఉన్న కోర్టును జిల్లా కోర్టు అంటారు. జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మరికొందరు న్యాయమూర్తులు ఉంటారు. జిల్లాలోని వివిధ కేసులను విచారించి తుది తీర్పు ఇవ్వడం జిల్లా కోర్టు ప్రధాన విధి. డివిజనల్ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా జిల్లా కోర్టులో అప్పీల్ చేయవచ్చు.

**సబార్డినేట్ కోర్టు :** జిల్లా మరియు దిగువ స్థాయిలో సబార్డినేట్ కోర్టులు దేశవ్యాప్తంగా దాదాపు ఒకే విధమైన నిర్మాణాన్ని కలిగి ఉంటాయి. ఈ కోర్టులు తమ అధికార పరిధిలో పౌర (సివిల్) మరియు నేర (క్రిమినల్) వివాదాలలో CPC (సివిల్ ప్రొసీజర్ కోడ్) మరియు CrPC కోడ్ (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్), లకు అనుగుణంగా వ్యవహరిస్తాయి.



చిత్రం 10.7. కోర్టులోని సన్నివేశం

**ప్రజా న్యాయస్థానం (లోక్ అదాలత్) :** ఇది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి. ఇది న్యాయస్థానంలో లేదా ప్రీ–లిటిగేషన్ స్థితిలో పెండింగ్‌లో ఉన్న వివాదాలు/ కేసులు స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే/ రాజీపడే వేదిక. లోక్ అదాలత్‌కు, లీగల్ సర్వీస్ అథారిటీస్ యాక్ట్ – 1987 ప్రకారం చట్టబద్ధమైన హోదా ఇవ్వబడింది. సివిల్ కేసులు, వివాహసంబంధ కేసులు మరియు చిన్న నేరాలకు సంబంధించిన కేసులను ప్రధానంగా లోక్అదాలత్‌కు సూచిస్తారు.

భారతదేశంలోని రాష్ట్రాలు తమ పరిపాలనను స్వయంగా నిర్వహించడానికి, తమ స్వంత ప్రభుత్వాలను కలిగి ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మూడు విభాగాలైన శాసన నిర్మాణ శాఖ, కార్య నిర్వాహక శాఖ, న్యాయ శాఖల ద్వారా పరిపాలన నిర్వహిస్తుంది. శాసన నిర్మాణ శాఖ శాసనాలను తయారుచేస్తుంది. కార్యనిర్వహక శాఖ శాసనాలను అమలు పరుస్తుంది. న్యాయ శాఖ శాసనాలను పరిరక్షిస్తుంది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పరిపాలన నిర్వహిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పాటుపడుతుంది.

## పదకోశం

| | | |
|---|---|---|
| **నియోజకవర్గం** | : | ఒక ప్రాంత పరిధిలో నివసిస్తున్న ఓటర్లందరూ తమ ప్రతినిధులను ఎన్నుకునే ఒక నిర్దిష్ట ప్రాంతం |
| **ద్విసభా వ్యవస్థ** | : | రెండు శాసనసభలతో కూడిన ప్రభుత్వాన్ని ద్విసభా వ్యవస్థ అంటారు. |
| **గెజిట్** | : | ప్రభుత్వ చర్యలు మరియు నిర్ణయాలను తెలియజేసే అధికారిక ప్రచురణ. |
| **సమన్స్** | : | సభ సభ్యులందరినీ సమావేశపరచడం. |
| **ప్రోరోగ్** | : | సభను నిరవధికంగా వాయిదా వేయడం. |
| **బ్యూరోక్రసి** | : | ప్రభుత్వ ఉద్యోగులు కీలక విధాన నిర్ణేతలుగా ఉన్న ప్రభుత్వ వ్యవస్థ. |
| **సయోధ్య / రాజీకుదుర్చుకోవడం** | : | న్యాయస్థానాల ప్రమేయం లేకుండా మధ్యవర్తుల ద్వారా వివాదాలు పరిష్కరించుకోవడం. |

| | | |
|---|---|---|
| *Survey Stones* | : | A boundary stone is a robust physical marker that identifies the start of land boundary. |

## Improve Your Learning

### I. Answer the following questions.

1. Differentiate between Local Government and State Government.
2. What is a Constituency?
3. How can an MLA become Chief Minister? Explain.
4. Who appoints the Chief Minister and other Ministers?
5. If you were elected as a Member of Legislative Assembly (MLA), what would you do for your Constituency?
6. What will happen if the Governor does not approve the bill?
7. Name some Departments of the State Government.
8. Write a note on Lok Adalat.
9. Make a list of functions of the District Collector.
10. Locate the Assembly constituencies on the outline map of AP.
11. Appreciate the role of the District collector in the development of a district.
12. Why is it necessary to elect a representative? Discuss.

### II. Choose the correct answer.

1. The word State Government refers to ( )

   A) Government Departments in the States

   B) Legislative Assembly

   C)Legislative Council D) All of the above

2. How many states are there in India? ( )

   A) 29 B) 28 C) 27 D) 30

3. The real powers in administration in the state government are exercised by ( )

   A) Speaker B) Governor

   C) Chief Minister D) All of the above

4. Who becomes the Chief Minister? ( )

   A) Leader of the Opposition Party

   B) Leader of the Majority Party

   C) Member of Legislative Assembly D) Speaker

| | | |
|---|---|---|
| సర్వేరాళ్ళు | : | భూ సరిహద్దులను నిర్ణయించడం కొరకు ఏర్పాటు చేయబడిన గుర్తులు. |

## మీ అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి

### I. క్రింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

1. స్థానిక ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య భేదాలనువ్రాయండి.
2. నియోజకవర్గం అంటే ఏమిటి?
3. ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి, ముఖ్యమంత్రి ఎలా అవుతారు? వివరించండి.
4. ముఖ్యమంత్రి మరియు ఇతర మంత్రులను ఎవరు నియమిస్తారు?
5. మీరు శాసనసభ సభ్యుడిగా (MLA) ఎన్నికైనట్లయితే, మీ నియోజకవర్గం కోసం మీరు ఏమి చేస్తారు?
6. బిల్లును గవర్నర్ ఆమోదించకపోతే ఏమి జరుగుతుంది?
7. రాష్ట్ర ప్రభుత్వంలోని విభాగాల పేర్లు రాయండి?
8. లోక్ అదాలత్ గురించి రాయండి?
9. జిల్లా కలెక్టర్ విధులను ఒక పట్టిక రూపంలో వ్రాయండి?
10. శాసన సభ నియోజకవర్గాలను ఆంధ్రప్రదేశ్ పటంలో గుర్తించండి.
11. జిల్లా అభివృద్ధిలో, జిల్లా కలెక్టర్ పాత్రను ప్రశంసించండి.
12. ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవలసిన అవసరం ఏమిటి? చర్చించండి.

### II. సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. రాష్ట్ర ప్రభుత్వం అనగా ( )
   ఎ) రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలు  బి) శాసన సభ
   సి) శాసన మండలి  డి) పైవన్నీ
2. భారతదేశంలో రాష్ట్రాలు ఎన్ని? ( )
   ఎ) 29  బి) 28
   సి) 27  డి) 30
3. రాష్ట్ర ప్రభుత్వంలో వాస్తవ అధికారాలు ఎవరి చేతులలో ఉంటాయి? ( )
   ఎ) స్పీకర్  బి) గవర్నర్
   సి) ముఖ్యమంత్రి  డి) పై వారందరూ
4. క్రింది వారిలో ముఖ్యమంత్రి ఎవరు? ( )
   ఎ) ప్రతిపక్ష పార్టీ నాయకుడు  బి) మెజారిటీ పార్టీ నాయకుడు
   సి) విధానసభ సభ్యుడు  డి) స్పీకర్

### III. Match the following.

| | | | |
|---|---|---|---|
| 1. Chief Minister | ( ) | (i) | Legislative Assembly |
| 2. Governor | ( ) | (ii) | Legislative Council |
| 3. M.L.A | ( ) | (iii) | Head of the state |
| 4. M.L.C | ( ) | (iv) | Head of the Govt. |
| 5. Collector | ( ) | (v) | District Magistrate |

### IV.1. Segregate the following in suitable heading.

**Speaker, Judge, Minister, Member of Legislative Assembly, Lawyer, chief justice.**

| Judiciary | Legislature |
|---|---|
| | |
| | |
| | |

### IV.2. Fill the table with correct words given. (AS - 3)

**(175 members, MLA, Speaker, 58 members, 5 years, MLC, 6 years,Chairman)**

| Item | Legislative Assembly | Legislative Council |
|---|---|---|
| Term | | |
| No. of Members | | |
| Presides the House | | |
| People representative | | |

### Project Work

Conduct a Mock Assembly in your school with the help of your teacher and participate in it.

E2P4F2

III. జతపరచండి

| | | |
|---|---|---|
| 1. ముఖ్యమంత్రి | (   ) | i) శాసనసభ |
| 2. గవర్నర్ | (   ) | ii) శాసనమండలి |
| 3. ఎమ్.ఎల్.ఏ | (   ) | iii) రాష్ట్రాధినేత |
| 4. ఎమ్.ఎల్.సి | (   ) | iv) ప్రభుత్వాధినేత |
| 5. కలెక్టర్ | (   ) | v) జిల్లా మేజిస్ట్రేట్ |

**IV.1.** దిగువనీయబడిన అంశాలను ఆయా శాఖల వారీగా వేరు చేసి తగిన శీర్షిక క్రింద వ్రాయండి.

స్పీకర్, న్యాయమూర్తి, మంత్రి, శాసనసభ సభ్యుడు, న్యాయవాది, ప్రధాన న్యాయమూర్తి.

| న్యాయశాఖ | శాసన నిర్మాణ శాఖ |
|---|---|
| | |
| | |
| | |

**IV.2.** దిగువనీయబడిన అంశాలను ఆయా అంశాల వారీగా వేరు చేసి తగిన శీర్షిక క్రింద వ్రాయండి.

175 మంది సభ్యులు, శాసన సభ సభ్యులు, స్పీకర్, 58 మంది సభ్యులు, 5 సంవత్సరాలు, శాసన మండలి సభ్యులు, 6 సంవత్సరాలు, ఛైర్మన్

| అంశం | శాసన సభ | శాసన మండలి |
|---|---|---|
| పదవీకాలం | | |
| సభ్యుల సంఖ్య | | |
| అధ్యక్షత వహిస్తారు | | |
| ప్రజా ప్రతినిధి | | |

## ప్రాజెక్ట్ పని

మీ పాఠశాలలో మీ ఉపాధ్యాయుని సహాయంతో, మాదిరి శాసన సభ నిర్వహించి, అందులో మీరు కూడా పాల్గొనండి.

V9C5N4

# 11 Road Safety

## Learning Outcomes

***The learner is able to***

- understand the concept of road safety.
- Identify the need and significance of road safety
- draws various traffic signs.
- understand the meaning of road marking signs.
- appreciate the role of traffic police in regulating traffic.
- apply the knowledge of road safety education in daily life.

A4B2E3

## Key Concepts

11.1. Road Safety

11.2 Traffic Police

11.3. Traffic Signs

11.4. Road Marking Signs

11.5. Road safety measures

**Road Safety**

- **Road Safety**
  - Need and Significance of Road Safety Education
- **Traffic Police**
- **Traffic Signs**
  - Mandatory Signs
  - Information Signs
  - Cautionary Signs
- **Road Marking signs**
  - Foot path
  - Road Divider
  - Zebra Crossing
- **Road safety measures**

# 11 రహదారి భద్రత

J2E3P7

## అభ్యసన ఫలితాలు

**అభ్యాసకులు**

- రహదారి భద్రత యొక్క భావనను అర్థం చేసుకుంటారు.
- రహదారి భద్రతావిద్య ఆవశ్యకత మరియు ప్రాముఖ్యతను గుర్తిస్తారు.
- వివిధ ట్రాఫిక్ సంకేతాలను గీస్తారు.
- రహదారి మార్కింగ్ గుర్తులను అవగాహన చేసుకుంటారు.
- ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ట్రాఫిక్ పోలీస్ యొక్క పాత్రను ప్రశంసిస్తారు.
- రహదారి భద్రతా విద్య యొక్క పరిజ్ఞానాన్ని అర్థం చేసుకొని రోజు వారీ జీవితానికి అన్వయిస్తారు.

## కీలక భావనలు

11.1. రహదారి భద్రత

11.2. ట్రాఫిక్ పోలీస్

11.3. ట్రాఫిక్ చిహ్నాలు

11.4. రహదారి మార్కింగ్ గుర్తులు

11.5. రహదారి భద్రతా చర్యలు

**రహదారి భద్రత**

- రహదారి భద్రత
  - రహదారి భద్రతా విద్య ఆవశ్యకత, ప్రాధాన్యత
- ట్రాఫిక్ పోలీస్
- ట్రాఫిక్ చిహ్నాలు
  - తప్పని సరి గుర్తులు
  - సమాచార గుర్తులు
  - హెచ్చరిక గుర్తులు
- రహదారి మార్కింగ్ గుర్తులు
  - కాలిబాట
  - రహదారి డివైడర్
  - జీబ్రా క్రాసింగ్
- రహదారి భద్రతా చర్యలు

Satwik and his grand father went to a nearby town to buy some flower pots for their garden. There the boy saw some white lines across the road and asked his grand father about those lines.

A conversation took place between Satwik and his grand father as given below.




After they walked some distance, the boy saw a pole with three lights in the middle of the road and asked his grand father about those lights.

Then, grand father explained about those lights.






సాత్విక్ మరియు అతని తాతయ్య కొన్ని పూల కుండీలు కొనడానికి సమీప పట్టణానికి వెళ్ళారు. అక్కడ బాలుడు రహదారిపై అడ్డంగా ఉన్న కొన్ని తెల్లని గీతలు చూసి తన తాతయ్యను ఆ గీతలను గురించి అడిగాడు.

సాత్విక్‌కు అతని తాతయ్యకు మధ్య క్రింది విధంగా సంభాషణ జరిగింది.




వారు కొంత దూరం నడిచారు. బాలుడు రోడ్డు మధ్యలో మూడు లైట్లతో ఒక స్థంభాన్ని చూశాడు. ఆ లైట్ల గురించి తన తాతయ్యను అడిగాడు.

అప్పుడు తాతయ్య ఆ లైట్ల గురించి వివరించారు.






## Let's Do

Observe the pictures given below and put a tick mark (✓) against pictures that are dangerous.



Fig. 11.1 Do's and Don'ts

## 11.1. Road Safety:

In today's world, road and transport have become an integral part of every human being life. Everybody is a road user in one shape or other to meet their daily needs. The present transport system has minimized the distances but it has on the other hand increased the life risk. Every year road crashes result in the loss of lakhs of lives and serious injuries to crores of people.

**Think & Respond**

How can you say that traffic problem has increased due to urbanization?

In India itself, about thousands of people are died in road crashes every year. In most cases, crashes occur either due to carelessness or due to a lack of road safety awareness of the road user. Hence, road safety education is as essential as any other basic skill of survival.

### మనం చేద్దాం

క్రింద ఇచ్చిన చిత్రాలను పరిశీలించి, వాటిలో ప్రమాదాలకు దారితీసే చిత్రాలను టిక్ (✓) మార్క్‌తో గుర్తించండి.



చిత్రం-11.1 చేయదగినవి మరియు చేయకూడనివి

## 11.1.రహదారి భద్రత :

నేటి ప్రపంచంలో, రోడ్డు మరియు రవాణా ప్రతి మనిషి జీవితంలో అంతర్భాగంగా మారాయి. ప్రతిఒక్కరూ ఏదోఒక రూపంలో రహదారిని వినియోగించేవారే. ప్రస్తుత రవాణా వ్యవస్థ, దూరాలను తగ్గించింది కానీ మరోవైపు అది జీవితాలను ప్రమాదంలో పడవేసింది. ప్రతి సంవత్సరం రోడ్డుప్రమాదాలు లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవడం మరియు కోట్లాది మంది తీవ్రమైన గాయాలపాలవడానికి కారణమవుతున్నాయి.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

పట్టణీకరణ వలన ట్రాఫిక్ సమస్య పెరిగిందని నీవు ఎలా చెప్పగలవు?

భారతదేశంలో, ప్రతి సంవత్సరం వేలాది మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారు. చాలా సందర్భాలలో, ప్రమాదాలు అజాగ్రత్త కారణంగాను లేదా రహదారి వినియోగదారులకు రహదారి భద్రతపై అవగాహన లేకపోవడం వల్లను సంభవిస్తున్నాయి. అందువల్ల, జీవనానికి కావలసిన ఇతర ప్రాథమిక నైపుణ్యాలవలె రహదారి భద్రతా విద్య కూడా చాలా అవసరం.

Effective road safety education will give students opportunities to develop the knowledge, skills and attitudes to help themselves make informed safer decisions in traffic and traffic environment. It involves rules such as speed limits and those about drunk and driving, and control systems, such as traffic signs and road marking signs.

### 11.1.2.Need and significance of Road Safety Education:

Due to the lack of awareness and careless attitude, the people are exposed to increased risks of road crashes. So it is necessary to teach the road safety measures clearly not only to avoid crashes but also for safe and comfortable road use.

**Road safety education explained about important safety measures should followed by the vehicle drivers**



సమర్థవంతమైన రహదారి భద్రతా విద్య, విద్యార్థులకు, ట్రాఫిక్‌కు సంబంధించిన జ్ఞానాన్ని, నైపుణ్యాలను, వైఖరులను, పెంపొందించుకోవడానికి కావలసిన అవకాశాలను, ఏర్పరుస్తుంది. దీని వల్ల వారికి ట్రాఫిక్ గురించిన అవగాహన, సురక్షితమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఏర్పడుతుంది, మంచి ట్రాఫిక్ వాతావరణం ఏర్పడుతుంది. ఇవి వేగ పరిమితులు, మద్యపానం మరియు డ్రైవింగ్ నియమాలు, ట్రాఫిక్ సంకేతాలు మరియు రోడ్ మార్కింగ్ సంకేతాలు వంటి నియంత్రణ వ్యవస్థలకు సంబంధించినవి.

## 11.1.2 రహదారి భద్రతా విద్య యొక్క అవసరం మరియు ప్రాముఖ్యత :

అవగాహన రాహిత్యం మరియు అజాగ్రత్త మున్నగు ఇతర కారణాల వల్ల ప్రజలు ఎక్కువ ప్రమాదాలకు గురియగుచున్నారు. రహదారి భద్రతా చర్యలను స్పష్టంగా బోధించడం అవసరం. ప్రమాదాలను నివారించడానికి మాత్రమే కాకుండా సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన రహదారి వినియోగానికి కూడ ఇది అవసరమే.

**రహదారి భద్రతా విద్య వాహనం నడిపే వ్యక్తులు ముఖ్యంగా ఏయే విషయాల గురించి అవగాహన కలిగిఉండాలో తెలియజేస్తుంది.**



## Road crashes - reasons - consequences

**Road crashes :** A road crash is defined as a crash involving at least one vehicle on a road open to public traffic in which at least one person is injured or died and caused damage to physical properties. Most of the road accidents occured only due to the mistakes done by human beings. however they are avoidable.

### 11.1.3 Causes for road accidents in rural areas

- Leaving animals like buffaloes, goats, sheeps etc., on roads.
- Using tractors with cage wheels.
- Heavy vehicles like proclainer cause potholes on roads.
- Piling up of grass, dumping of garbage on road sides and corners.
- Traffic caused by village fairs and markets.
- Drying piles of grain in the roads.



*Fig:11.2 Animals crosing the road*




*Fig:11.3 Heavy vehicles with cage wheels on the road*

### 11.1.4 Causes for road accidents in urban areas

- Over speed and reckless driving.
- Drunk and drive.
- Using mobile phone while driving.
- Distraction of the driver.
- Signal Jumping.
- Avoiding Safety measures like wearing seat belts and helmets.
- Non-adherence to lane driving and overtaking in a wrong manner.



*Fig:11.4 Shops on footpaths*



*Fig:11.5 Using Mobile phone while driving*

## రహదారి ప్రమాదాలు - కారణాలు - పర్యవసానాలు

**రహదారి ప్రమాదాలు:** రహదారులపై ప్రమాదాలు అనగా ఏదైనా ఆకస్మిక సంఘటన వలన వాహనం, లేదా ప్రయాణీకులు ప్రమాదవశాత్తు గాయపడటం లేదా మరణించడం మరియు భౌతిక ఆస్తులకు నష్టం కలగడం వంటివి. అధికశాతం రహదారి ప్రమాదాలు మానవ తప్పిదం వల్లనే జరుగుతాయి. ఏదేమైనా ఇవి పూర్తిగా అరికట్టదగినవి.

### 11.1.3 గ్రామీణ ప్రాంతాలలో రహదారి ప్రమాదాలకు కారణాలు :

రహదారులపై గేదెలు, మేకలు, గొర్రెలు వంటి జంతువులను యథేచ్ఛగా వదిలివేయుట.
దమ్ము చక్రాలతో ట్రాక్టర్లను నడుపుట
ప్రొక్లైనర్ వంటి భారీ వాహనాల వినియోగం వలన ఏర్పడే గుంటలు.
రహదారులకు ఇరువైపుల, మూలల్లో గడ్డివాములను, చెత్తా చెదారాలను పోగుగా వేయుట.
గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసే సంతలు మార్కెట్ల వల్ల ఏర్పడే రద్దీ.
రోడ్ల మీద ధాన్యపు కుప్పలు ఎండబెట్టుట.



చిత్రం -11.2 జంతువులు రోడ్డును దాటుట





చిత్రం-11.3 బురద చక్రాలతో భారీ వాహనాలు రోడ్డుపై నడుపుట

### 11.1.4. పట్టణ ప్రాంతాలలో రహదారి ప్రమాదాలకు కారణాలు :

- అతి వేగం మరియు నిర్లక్ష్యంగా వాహనం నడపడం
- మద్యం సేవించి వాహనం నడపడం.
- డ్రైవింగ్ చేస్తూ చరవాణిని ఉపయోగించుట.
- డ్రైవర్ పరధ్యానంగా ఉండటం.
- రహదారి సంకేతాలను అతిక్రమించటం.
- సీట్ బెల్టులు మరియు హెల్మెట్లు ధరించడం వంటి భద్రతా చర్యలను పాటించకపోవడం.
- సరైన విధంగా డ్రైవింగ్ చేయకపోవడం మరియు తప్పుడు పద్ధతిలో వాహనాలను అధిగమించడం.



చిత్రం-11.4 కాలిబాట ప్రదేశంలో అమ్మకాలు



చిత్రం-11.5 డ్రైవింగ్ చేస్తూ చరవాణిని ఉపయోగించుట

## Some other reasons for road accidents

- Thick fog during winter season causes road accidents.
- During rainy season potholes and the accumulation of mud cause to skid.
- High temperatures during summer cause melting tar on roads. It causes accidents due to sudden out burst of tyres.

**Think & Respond**

Identify other reasons for road crashes?

If a person met with a road crash, how will it effect his/ her family?

How do you react when somebody met with a crash on the road?

## Consequences of road accidents

- May cause temporary or permanent injury to body.
- It may lead to death.
- The family members of the road accident victims suffers.
- It may lead to damage or loss of property.
- It may lead to orphanage or desertion of the family members.

| Age | Percentage of people effected by accidents |
|---|---|
| 18-25 | 22% |
| 25-35 | 26% |
| 35-45 | 22% |
| Others | 30% |

Source : Report on road accidents in India - 2019
(Ministry of road and highway authority of India)

**Think & Respond**

How a country's economy effects, if majority of the youth lost their lives in accidents.

**Do You Know?**

**Trauma care** : The immediate medical care at a medical establishment to road crash victims with major and minor injuries.

**First Aid :** The intial medical support given to the victims of accidents before reaching the hospital for better medical care.

## రహదారి ప్రమాదాలకు ఇతర కారణాలు

శీతాకాలంలో పట్టే దట్టమైన పొగమంచు కారణంగా వేకువజాములో వాహన ప్రమాదాలు జరుగుతాయి.

వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో బురద ఎక్కువగా పోగుపడటం వల్ల వాహనాలు జారిపడటం, అదుపు తప్పడం గమనిస్తూనే ఉంటాం.

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా రహదారులపై గల తారు కరుగుట వలన వాహనాల టైర్లు కూడా వ్యాకోచించడం, టైర్లు అకస్మాత్తుగా పేలి ప్రమాదాలకు గురి అవడం జరుగుతుంది.

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

రహదారి ప్రమాదాలకు ఇతర కారణాలను గుర్తించండి.

ఒక వ్యక్తి రహదారి ప్రమాదానికి గురైతే, అతని / ఆమె కుటుంబం ఎలా ఇబ్బంది పడుతుంది?

ఎవరైనా ప్రమాదానికి గురైతే నీవు ఎలా స్పందిస్తావు?

## రహదారి ప్రమాదాలు – పర్యవసానాలు

తాత్కాలిక లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించవచ్చు.

ప్రాణాపాయ స్థితి రావొచ్చు.

ప్రాణాలు కోల్పోయినచో, వారిపై ఆధారపడిన కుటుంబం చిన్నా భిన్నమవుతుంది.

అవయవాలు కోల్పోయినచో, వారి జీవనాధారం పై అధిక ప్రభావం పడుతుంది.

కుటుంబ సభ్యులు అనాధలుగా మారతారు లేదా కుటుంబాలు విచ్ఛినం అవుతాయి.

| వయస్సు | ప్రమదాలకు గురవుతున్న శాతం |
|---|---|
| 18-25 | 22% |
| 25-35 | 26% |
| 35-45 | 22% |
| ఇతరులు | 30% |

మూలం : 2019లో భారతదేశంలో రోడ్డు ప్రమాదాల నివేదిక
(భారత రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ)

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

ఎక్కువశాతం యువత ప్రమాదాలలో చనిపోతే ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ఎటువంటి ప్రభావం పడుతుందో చర్చించండి.

### మీకు తెలుసా?

**ట్రామా కేర్** : స్వల్ప లేక తీవ్ర గాయలపాలైన క్షతగాత్రులకు హాస్పిటల్‌కి తీసుకువెళ్ళిన వెంటనే ఇచ్చే తక్షణ చికిత్స.

**ప్రథమ చికిత్స** : ప్రమాదానికి గురైన వ్యక్తికి పూర్తి వైద్యసహాయం అందేలోగా ఇచ్చే ప్రాథమిక వైద్యం

## 11.2 Traffic Police :

The increasing tendency of rushing hours in daily life makes the travel compulsory in every one's life. With this, road accidents also increased. In these conditions, awareness of road safety education is needed to inculcate among the people.

Traffic police is a person who regulates traffic and guides the people for safe travel on road.

### 11.2.1 Duties of traffic police :

- Inculcate awareness on road usage among public.
- Regulate the flow of traffic.
- Alert the people regularly to avoid road accidents.
- Make arrangements for emergency medical help to the victim of road accidents.
- Accord penalties to the road users who violate road safety rules.

**Do You Know?**

**Breath analyser :** A device used to identify the alcoholic drivers.

**Speed gun camera :** A device that measure the speed of the vehicle during the violation of road safety rules.



Breath analyser



Speed gun camera



*Fig-11.6: Traffic Police at road signals*




*Fig-11.7: Drunk and drive*

## 11.2. ట్రాఫిక్ పోలీస్ :

సమయంతో పాటు ఉరుకులు, పరుగులు పెడుతూ సాగిస్తున్న జీవనంలో రోజువారీ ప్రయాణాలు సర్వసాధారణమైపోయాయి. అలాగే వీటితోపాటే రహదారి ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో రహదారి భద్రత విద్య పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రహదారి భద్రత, రద్దీ క్రమబద్దీకరణ, రహదారి ప్రమాదాల నివారణ వంటి బాధ్యతలను నిర్వహించువారు ట్రాఫిక్ పోలీస్.

### 11.2.1. ట్రాఫిక్ పోలీస్ విధులు

రహదారి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.

రహదారి రద్దీని క్రమబద్ధీకరిస్తారు.

ప్రమాదాలు జరగకుండా నిరంతరం ప్రజలను అప్రమత్తం చేస్తారు.

క్షతగాత్రులకు అత్యవసర సహాయాన్ని అందిస్తారు.

రహదారి నియమాలను ఉల్లంఘించిన వారికి జరిమానా విధిస్తారు.

**మీకు తెలుసా?**

**బ్రీత్ ఎనలైజర్ :** మద్యం తాగి వాహనాలు నడిపే వ్యక్తులను గుర్తించడానికి ఉపయోగించే పరికరం

**స్పీడ్ గన్ కెమేరా :** రహదారి నియమాలను ఉల్లంఘించి అతివేగంగా ప్రయాణించే వాహనాల వేగాన్ని కొలిచే పరికరం.



బ్రీత్ ఎనలైజర్



స్పీడ్ గన్ కెమేరా




చిత్రం : 11.6. రోడ్డు గుర్తుల వద్ద ట్రాఫిక్ పోలీస్




చిత్రం : 11.7. మద్యం సేవిస్తూ వాహనం నడుపుట

## 11.3.Traffic Signs:

Traffic signs can be divided into three types. They are: 1. Mandatory signs 2. Information signs 3. Cautionary signs.

Activity : Match the following traffic signs with their meanings

| Mandatory signs | | Information signs | | Cautionary signs | |
|---|---|---|---|---|---|
|  | ☐ A. STOP |  | ☐ A. PEDESTRIAN SUBWAY |  | ☐ A.PEDESTRIAN CROSSING |
|  | ☐ B. GIVE WAY |  | ☐ B. FIRST AID POST |  | ☐ B. SCHOOL ZONE |
|   | ☐ C. HORN PROHIBITED |  | ☐ C. HOSPITAL |  | ☐ C. RAILWAY CROSSING |
|  | ☐ D. PEDESTRIANS PROHIBITED |   | ☐ D. BUS STOP |  | ☐ D. TRAFFIC SIGNAL |
|  | ☐ E. OVER TAKING PROHIBITED |  | ☐ E. PUBLIC TELEPHONE |  | ☐ E. NARROW BRIDGE |

### Explore

With the help of your teacher collect the remaining signs from RTA office/ Traffic Police. Discuss about them in the class room. Or Visit: https://morth.nic.in/

### Do You Know?

**Road Safety Week:**

Road safety week is organized every year in the month of **January** by the Ministry of Road Transport and Highways in India. A variety of programmes related to road safety are organized to educate people on road safety, driving rules, cautions and to reduce road accidents casualties.

## 11.3. ట్రాఫిక్ గుర్తులు :

ట్రాఫిక్ సంకేతాలను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి 1. తప్పనిసరిగా పాటించవలసిన గుర్తులు 2. సమాచార గుర్తులు 3. హెచ్చరిక గుర్తులు

**కృత్యము :** క్రింద ఇచ్చిన చిహ్నాలను వాటి అర్థాలతో జతపరచండి.

| తప్పనిసరిగా పాటించాల్సిన గుర్తులు | | సమాచార గుర్తులు | | హెచ్చరిక గుర్తులు | |
|---|---|---|---|---|---|
|  | ☐ A. ఆగుము |  | ☐ A. పాదచారుల సబ్‌వే |  | ☐ A. పాదచారుల దారి |
|  | ☐ B. దారి ఇవ్వుము |  | ☐ B. ప్రథమ చికిత్స కేంద్రం |  | ☐ B. పాఠశాల ప్రాంతం |
|   | ☐ C.హారన్ నిషేధం |  | ☐ C. ఆసుపత్రి |  | ☐ C. రైల్వే క్రాసింగ్ |
|  | ☐ D.పాదచారుల నిషేధం |   | ☐ D. బస్సులు నిలుపు స్థలం |  | ☐ D. ట్రాఫిక్ సంకేతాలు |
|  | ☐ E. ఓవర్ టేకింగ్ నిషేధం |  | ☐ E. ప్రజా టెలిఫోన్ |  | ☐ E. ఇరుకైన వంతెన |

### అన్వేషించండి

మీ ఉపాధ్యాయుని సహాయంతో మిగిలిన సంకేతాలను ఆర్టీఏ కార్యాలయం / ట్రాఫిక్ పోలీసుల నుండి సేకరించండి. తరగతి గదిలో వాటి గురించి చర్చించండి. లేదా సందర్శించండి : https://morth.nic.in/

### మీకు తెలుసా?

**రహదారి భద్రతా వారోత్సవాలు:**

భారతదేశంలోని రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ ప్రతి సంవత్సరం **జనవరి** నెలలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తుంది. రహదారి భద్రత, డ్రైవింగ్ నియమాలు హెచ్చరికలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు మరణాలకు కారణమయ్యే రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి రహదారి భద్రతకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## 11.4. Road marking Signs-using methods

Footpath, road divider, and zebra crossing are considered as road marking signs. These are set of lines and designs painted or constructed with cement block road surface to facilitate a smooth moment of traffic.



*Fig:11.8: Footpath*

**1. Footpath:** It is meant for the pedestrian to walk. It is one of the parts of the road separated with the painted lines or cement blocks. It is laid on both sides of the road.

**2. Road Divider :** It is constructed with a cement block or drawn with paint to separate the road into two or more parts. The main purpose of road divider is to prevent traffic chaos and road crashes.



*Fig:11.9: Road divider*

**3. Zebra crossing :** These are alternate black and white stripes painted parallel to the road generally known as zebra crossing it is meant for pedestrians to cross the road from one side to another side.



*Fig:11.10: Zebra Crossing*

### Let's Do

Interact with traffic police about traffic rules.

## 11.5. Road Safety measures:

### Pedestrian Safety

Who is a pedestrian? A person who uses the road/footpath is called a pedestrian. Then how can accidents be caused by a person on foot ? Directly or indirectly, he could be a factor in an accident. Hence, he has to,

- Always use the footpath while walking. Ensure that one keeps away from the edge of the road to avoid getting knocked down by a vehicle.
- What should the pedestrian do if there is no footpath?
  One has to walk in a single file on the extreme edge of the road facing on coming vehicles and thus avoid getting hurt.
- Watch out for pot holes, open drains, fruit/vegetable peels.

## 11.4. రహదారి మార్కింగ్ గుర్తులు - వినియోగించే విధానం :

ఫుట్ పాత్, రోడ్ డివైడర్ మరియు జీబ్రా క్రాసింగ్ రోడ్ మార్కింగ్ గుర్తులుగా పరిగణించబడతాయి. ఇవి పెయింట్ చేయబడిన కొన్ని గీతలు మరియు డిజైన్‌లు లేదా సిమెంట్ బ్లాక్‌తో రహదారి ఉపరితలంపై నిర్మించబడతాయి. ఇవి ట్రాఫిక్‌ను సులభతరం చేస్తాయి.



చిత్రం :11.8. ఫుట్ పాత్

**1. ఫుట్ పాత్:** ఇది పాదచారులు నడవడానికి ఉద్దేశించబడింది. సిమెంట్ బ్లాక్స్‌తో లేదా పెయింట్ చేయబడిన లైన్‌లతో వేరు చేయబడిన రహదారి భాగాలలో ఇది ఒకటి. ఇది రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేయబడుతుంది.

**2.రోడ్డు డివైడర్:** ఇది సిమెంట్ దిమ్మలతో లేదా పెయింట్‌తో రోడ్డును రెండు లేదా అంతకంటే ఎక్కువ భాగాలుగా విభజించడానికి ఏర్పాటు చేయబడుతుంది. రోడ్డు డివైడర్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ట్రాఫిక్ గందరగోళం మరియు రోడ్డు ప్రమాదాలను నివారించడం.



చిత్రం :.11.9. ఇరువైపుల రోడ్ (రోడ్ డివైడర్)



చిత్రం :11.10. జీబ్రా క్రాసింగ్

**3. జీబ్రా క్రాసింగ్:** ఇవి రోడ్డుకు సమాంతరంగా చిత్రించిన ప్రత్యామ్నాయ నలుపు మరియు తెలుపు చారలు. సాధారణంగా వీటిని జీబ్రా క్రాసింగ్ అని పిలుస్తారు, ఇది పాదచారులు రోడ్డును ఒక వైపు నుండి మరొక వైపుకు దాటడానికి ఉద్దేశించబడింది.

**మనం చేద్దాం**

ట్రాఫిక్ పోలీసులను కలిసి రోడ్డు నియమాలు గురించి చర్చించండి.

## 11.5. రహదారి భద్రతా చర్యలు :

### పాదచారుల భద్రత

పాదచారుడు అంటే ఎవరు? రహదారులు లేదా కాలిబాటలను (ఫుట్‌పాత్)లను వినియోగించే వ్యక్తిని పాదచారుడు అంటారు. అయితే పాదచారుల వలన ప్రమాదాలు ఎలా జరుగుతాయి? ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ప్రమాదం జరగడానికి పాదచారులు కారణం కావచ్చు కాబట్టి పాదచారులు,

- రహదారులపై నడిచేటపుడు ఎల్లప్పుడు ఫుట్‌పాత్‌లను వినియోగించడం వలన పాదచారులు రోడ్డు అంచుల నుండి దూరంగా ఉండటం తద్వారా ఏదైనా వాహనం ఢీకొట్టి వెళ్ళే ప్రమాదాన్ని నివారించవచ్చు.
- కాలిబాటలేని చోట పాదచారుడు ఏమి చేయాలి?

  ఎదురుగా వాహనాలు వచ్చే విధంగా ఉన్న రోడ్డువైపున పూర్తిగా చివరి అంచున నడవడం వలన పొరపాటున జరగబోయే ప్రమాదాల నుండి తప్పించుకునే అవకాశం ఉంటుంది.
- తెరిచివున్న డ్రైనేజీ కాలువలు, గుంతలు, పండ్లు మరియు కూరగాయల తొక్కల వంటి వాటిని గమనించాలి.

- Never play on the road as you could be hit by a fast-moving vehicle. It could cause inconvenience to others. So don't play on the foot paths.
- Never accept rides from strangers; it could be dangerous for you, you might be kidnapped or harmed at times.
- Always use zebra crossing while crossing the road. If zebra crossing is not available, choose a safe place where traffic is visible from both sides. Avoid crossing at a blind curve.
- Never walk on railway tracks. Always use over-bridge. If there is no such over-bridge, wait for the gate or barrier to open to cross it.

## KERB DRILL

- **Kerb Drill** : The method to be followed by children while crossing the road

1. Stop at the kerb.
2. Look to your right.
3. Look to your left.
4. Look to your right again.
5. If the road is clear, walk straight across. Don't run.

- Watch out for any approaching vehicle. Always make sure that the driver sees you. Use sub-way or over-bridge for crossing the road, wherever available.




*Fig:11.11: Kerb drill*

- వేగంగా వెళ్లే వాహనాల వలన ప్రమాదం ఉంటుంది. కాబట్టి, రహదారులపై ఆడుకోకూడదు. ఇతరులకు అసౌకర్యం కలగవచ్చు కాబట్టి ఫుట్‌పాత్‌లపై ఆడుకోరాదు.
- అపరిచితుల వాహనాలు ఎక్కకూడదు. కిడ్నాప్‌కు గురికావడం, గాయపరచబడడం వంటి రూపాల్లో ఇది మీకు ప్రమాదకరం కావచ్చు.
- జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలి. జీబ్రా క్రాసింగ్ లేని సమయాల్లో రెండు వైపుల రోడ్డు కనిపించే విధంగా ఉన్న సురక్షిత ప్రదేశం వద్ద రోడ్డు దాటాలి. ప్రమాదకర మలుపువద్ద రోడ్డు దాటకూడదు.
- రైల్వే ట్రాక్‌లపై ఎప్పుడూ నడవరాదు. ఎలప్పుడూ ఓవర్‌బ్రిడ్జిలను ఉపయోగించాలి. ఒకవేళ ఓవర్‌బ్రిడ్జి లేకపోయినట్లయితే గేటు తెరుచుకునేవరకు ఎదురుచూసి గేటు దాటాలి.

## కెర్బ్‌డ్రిల్ (రోడ్డు దాటడంలో శిక్షణ)

- **కెర్బ్‌డ్రిల్ :** చిన్నపిల్లలు రహదారిని దాటుటకు ఆచరించాల్సిన పద్ధతి

1. కాలిబాట అంచు వద్ద ఆగాలి.
2. మీ కుడి చేతివైపు చూడాలి.
3. మీ ఎడమ చేతి వైపు చూడాలి.
4. మళ్లీ మీ కుడి చేతి వైపు గమనించాలి.
5. రహదారులపై వాహనాలు లేనప్పుడు రోడ్డు వెంబడి నేరుగా నడవాలి. పరిగెత్తకూడదు.

- ఎదురుగా ఏవైన వాహనాలు వస్తున్నాయోమో గమనించాలి. డ్రైవర్ మిమ్మల్ని గమనించేట్లుగా రోడ్డు దాటండి. అవకాశం ఉన్నచోట రోడ్డు దాటడానికి సబ్‌వేలను మరియు ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించండి.




చిత్రం : 11.11: కాలిబాట దగ్గర రోడ్డు దాటడం

Sunitha's uncle presented her a new bicycle on her birthday. She went to her friend's home on her bicycle.

Her grand mother adviced her to ride slowly and observe the traffic on the road. Her uncle explained the precautions to be followed while riding a bicycles as follows ;

## Safe Cycling

- Ride close to the road in single file. If there is a cycle track, use it.
- A cyclist should ride close to the kerb on the left and be careful about drainage pits that may in some case be without a cover.
- Try to avoid a road with heavy traffic.
- Always keep safe lateral distance from heavy vehicles as the wind turbulence created by them may throw a cyclist out of balance.
- Do not ride at high speed especially on wet roads.
- Before you start, stop or turn, use hand signals to indicate your intentions. And only if safe, move on.
- Follow traffic signals at all junctions. Don't cross when the signal is red, slow down at intersections.
- Look out for vehicles at intersections. Look behind and cross only when there is enough gap.
- Have a reflector or light while riding at night.
- Most importantly, learn perfectly all signs and signals and obey them faithfully when you use your cycle.



*Fig:11.12: Safe cycling*

సునీతకు వాళ్ళ మావయ్య పుట్టినరోజు కానుకగా కొత్త సైకిల్ కొన్నాడు. సునీత ఆనందంతో స్నేహితురాలి ఇంటికి సైకిల్ మీద వెళ్ళింది.

సునీతా, నెమ్మదిగా వెళ్ళు. రోడ్డు మీద ముందు వెనుక చూసుకుంటూ జాగ్రత్తగా నడుపు అంది నానమ్మ. అవును సునీతా, నీవు సైకిల్ మీద వెళ్ళేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసా? చెబుతాను విను అంటూ మావయ్య ఇలా చెప్పసాగాడు ;

## సురక్షితంగా సైకిల్ నడపడం

- రోడ్డుకు ఒకవైపున అంచువెంబడి సైకిల్ నడపండి. సైకిల్ ట్రాక్ ఉంటే తప్పనిసరిగా ఉపయోగించండి.
- సైకిల్ నడిపేవారు రోడ్డుకు ఎడమవైపున ఫుట్‌పాత్‌కు దగ్గరగా ఉండేట్టు చూడటంతో పాటు కాలువలు, మూసివుంచని డ్రైనేజి గుంతలను గమనించుకుంటూ జాగ్రత్తగా ప్రయాణం చేయాలి.
- ఎక్కువగా రద్దీఉన్న మార్గాలను వదిలేయాలి.
- రహదారులపై భారీ వాహనాలకు తగిన దూరంలో ప్రయాణించాలి. లేనిచో ఆ వాహనాల వేగం వలన కలిగే పీడనం వలన సైకిల్ నడిపేవారు సమతుల్యతను కోల్పోయే ప్రమాదం ఉంటుంది.
- వేగంగా సైకిల్ నడపరాదు. ప్రత్యేకించి రహదారులు తడిగా ఉన్నపుడు అస్సలు వేగం ఉండరాదు.
- ప్రయాణం మొదలుపెట్టేముందు, ఆగడం, మలుపు తీసుకోవడం వంటి సమయాల్లో చేతి సంజ్ఞలు ఇవ్వడం ద్వారా మీ కదలికలు ఇతరులకు తెలియజేయాలి. సురక్షితంగా ఉన్నపుడు మాత్రమే ముందుకు కదలాలి.
- రహదారి కూడళ్ళలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్‌ని తప్పనిసరిగా పాటించాలి. ఎరుపు రంగు సిగ్నల్‌ని దాటి వెళ్ళరాదు. రహదారులు కలిసేచోట సైకిల్‌ను నిదానంగా నడపాలి.
- కూడళ్ళు, రహదారులు కలిసేచోట వాహనాల కదలికలను గమనిస్తూ తగిన అవకాశం ఉన్నపుడు మాత్రమే రోడ్డును దాటాలి.
- రాత్రిపూట ప్రయాణంలో లైట్ లేదా రిఫ్లెక్టర్ ఉండేట్లు చూసుకోవాలి.
- అన్ని రహదారుల సంజ్ఞల గురించి అవగాహన కలిగిఉండటం, రోడ్డుపై ప్రయాణించే సమయంలో నియమాలను తప్పనిసరిగా ఆచరించడం వంటివి అత్యంత ముఖ్యమైన అంశాలు.





చిత్రం : 11.12. సురక్షితంగా సైకిల్ నడుపుట

## Safety travelling

- Don’t try to get in or out of a moving auto, car, bus.
- Always get down from the left side onto the footpath.
- Never disturb the driver.
- Don’t travel in an overcrowded auto, bus etc.,
- See that the doors of a vehicle are properly locked.
- Never put your head or hand out of the window.
- Put on your seat belt while travelling in a car.
- Always stand in a queue while waiting for the bus stand on footpath and not on the road. We should not push each other to get a place on the bus.
- After getting down from the bus, wait till the bus leaves.
- Walk across from a safe point. Remember not to miss the kerb drill.
- Never board or get down from a moving bus.



*No over crowded auto travelling*



*Wear helmet while driving motor cycle*



*Follow 'Q' line*

*Fig:11.13*

### సురక్షిత ప్రయాణం

- కదులుతున్న ఆటో, కారు, బస్సు నుండి ఎక్కడం / దిగడం చేయకూడదు.
- ఎల్లప్పుడు ఎడమవైపున ఫుట్‌పాత్‌పైకి దిగేలా చూసుకోవాలి.
- వాహన చోదకుని ఏకాగ్రతకు ఆటంకం కలిగించకూడదు.
- పరిమితికి మించి ఎక్కువమంది ఉన్న ఆటో, బస్సులలో ప్రయాణం చేయరాదు
- వాహనానికి ఉన్న అన్ని డోర్‌లు సరిగా వేసి ఉన్నది లేనిది గమనించాలి.
- చేతులు / తల కిటికి నుండి బయట పెట్టరాదు.
- ప్రయాణ సమయంలో తప్పనిసరిగా సీటుబెల్టు ధరించాలి.
- బస్సు కోసం వేచివున్న సమయంలో ఎల్లపుడు క్యూలో నిలబడాలి. రోడ్డుపై కాకుండా ఫుట్‌పాత్‌లపై మాత్రమే నిలబడాలి. బస్సులో సీటు పొందడం కొరకు ఒకరినొకరు తోసుకోకూడదు.
- బస్సు దిగిన వెంటనే అది దాటుకుని వెళ్ళే వరకు వేచి వుండి తరువాత కదలాలి.
- సురక్షిత ప్రదేశం వద్దనే రోడ్డు దాటాలి. కెర్బ్‌డ్రిల్ (సురక్షితంగా రహదారి దాటడానికి చిన్నారులకు ఇచ్చే శిక్షణ) ను తప్పనిసరిగా తీసుకోవడం మర్చిపోవద్దు.
- కదులుతున్న బస్సును ఎక్కడం లేదా దిగడం వంటివి చేయరాదు.




పరిమితికి మించని ఆటో ప్రయాణం



హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడం



'క్యూ' పద్ధతిని అనుసరించుట

చిత్రం : 11.13

### Do You Know?

**Road Safety Club:**

Road Safety Club was formally launched in January 2010 at first in Delhi. The motto behind formation of Road Safety Club is to actively engage schools and to ensure their participation in various road safety activities.

Establish a road safety club in your school. Discuss what events are organized by this club.

### Do You Know?

Minimum age limit for driving of motor vehicle is 18 years.
Minimum age limit to drive transport vehicles is 25 years.

### Think & Respond

Now a days traffic is increasing rapidly. Find out the possible solutions for this.
What will happen if some one doesn't follow traffic signals?
What sign boards are required at your school premises?

### Let's Do

Let's pick up the placards and make a rally in your village/ town to create awarness on road safety.



### మీకు తెలుసా?

**రహదారి భద్రతా క్లబ్ :**

రహదారి భద్రతా క్లబ్ లాంఛనంగా జనవరి 2010లో మొదట ఢిల్లీలో ప్రారంభించబడింది. ఈ క్లబ్ ఏర్పాటు వెనుక లక్ష్యం ఏమనగా రహదారి భద్రతా కార్యకలాపాలలో పాఠశాలలను చురుకుగా భాగస్వామ్యం చేయడం మరియు వారిని భద్రతా కార్యకలాపాలలో పాల్గొనేలా చూడటం.

మీ పాఠశాలలో రహదారి భద్రతా క్లబ్‌ను ఏర్పాటు చేయండి. ఈ క్లబ్ ద్వారా ఏమేమి కార్యక్రమాలు నిర్వహించాలో చర్చించండి.

### మీకు తెలుసా?

మోటారు వాహనాలు నడపడానికి కనీస వయోపరిమితి 18 సంవత్సరాలు.

రవాణా వాహనాలు నడపడానికి కనీస వయో పరిమితి 25 సంవత్సరాలు.

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

ఈ రోజుల్లో ట్రాఫిక్ వేగంగా పెరుగుతోంది. దీనికి పరిష్కారాలు తెలపండి.

ఎవరైనా ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోతే ఏమి జరుగుతుంది?

మీ పాఠశాల పరిసరాలలో ఎటువంటి రహదారి చిహ్నాలు ఉండాలి?

### మనం చేద్దాం

రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్లకార్డులను పట్టుకొని మీ గ్రామంలో / పట్టణంలో ర్యాలీ చేయండి.



## Let's Do

**Fill up the following with Do's and Don'ts while using the road.**

| Do's | Don'ts |
|---|---|
| | |

## Glossary

*Traffic* : Movement of persons, objects from one place to another is called traffic. It includes vehicles, pedestrians etc.

*Pedestrian* : A pedestrian is a person who travels on foot.

*Road crash* : A vehicle collide violantly with an object or another vehicle.

*Kerb* : Method to be followed by children to cross a road

## Improve Your Learning

**I. Answer the following questions.**

1. Prepare slogans to create awareness on the prevention of road accidents.
2. If you are a traffic officer, what steps would you like to suggest to the students to reach school safely?
3. What are the traffic rules you need to follow while using road?
4. What are the duties of a traffic police?
5. Give suggestions to prevent road accidents.

## మనం చేద్దాం

రహదారి ఉపయోగిస్తున్నప్పుడు చేయదగినవి మరియు చేయకూడని వాటితో నింపండి.

| చేయదగినవి | చేయకూడనివి |
|---|---|
| | |

## పదకోశం

**ట్రాఫిక్** : వ్యక్తులు, వస్తువులు, వాహనాలు మరియు పాదచారులు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి పయనించేటప్పుడు ఏర్పడు రద్దీ.

**పాదచారి** : కాలినడకన ప్రయాణించే వ్యక్తి.

**రోడ్డు ప్రమాదం** : ఒక వాహనం మరొక వాహనాన్ని లేదా వస్తువును ఢీ కొట్టడం.

**కెర్బ్‌డ్రిల్** : చిన్నపిల్లలు రహదారిని దాటుటకు ఆచరించాల్సిన పద్ధతి.

## మీ అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి

**I. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు రాయండి.**

1. రహదారి ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే నినాదాలు తయారుచేయండి.
2. మీరు ఒక ట్రాఫిక్ ఆఫీసర్ అయితే,స్కూల్ విద్యార్థులు సురక్షితంగా పాఠశాలకు చేరుకోవడానికి మీరు ఏమి చర్యలు సూచిస్తారు?
3. రహదార్లను ఉపయోగిస్తున్నప్పుడు మీరు ఏ ట్రాఫిక్ నియమాలను పాటించాలి?
4. ట్రాఫిక్ పోలీస్ యొక్క విధులు ఏవి?
5. రహదారి ప్రమాదాలను నివారించడానికి సూచనలు ఇవ్వండి.

## II. Choose the correct answers.

1. Which of the following colour lights indicate stop before line? [ ]
   a) Orange b) Green c) Red d) Yellow

2. Find out the odd one. [ ]
   a) Footpath b) Bridge c) Divider d) Zebra crossing

3. Which is a road safety hurdle? [ ]
   a) Using footpaths by pedestrians
   b) Following traffic signals
   c) Pedestrians crossing the road at zebra crossing
   d) None

## III. Match the following.

| | Group - A | | | Group- B |
|---|---|---|---|---|
| 1. | Footpath | [ ] | a) | Road marking signs |
| 2. | Red colour light | [ ] | b) | Get ready to go |
| 3. | Green colour light | [ ] | c) | Pedestrians |
| 4. | Orange colour light | [ ] | d) | Move the vehicle |
| 5. | Road divider | [ ] | e) | Stop before the line |

## Project Work

Prepare a model electronic traffic signals with all road marking signs.

Visit traffic police office and learn about road safety.

Write a letter to your friend about what precautions to take on the road when going from home to school and when coming home from school.

D3G9K2

## II. సరైన సమాధానాలను ఎంచుకోండి.

1. ఈ క్రింది వాటిలో వాహనాలు ఆగడానికి సూచించే రంగు ఏది? [ ]

   ఎ) ఆరెంజ్ బి) ఆకుపచ్చ సి) ఎరుపు డి) పసుపు

2. భిన్నమైనది ఏది? [ ]

   ఎ) ఫుట్ పాత్ బి) వంతెన సి) డివైడర్ డి) జీబ్రా క్రాసింగ్

3. రహదారి భద్రతకు అడ్డంకి ఏది? [ ]

   ఎ) పాదచారులు ఫుట్‌పాత్‌ను ఉపయోగించడం

   బి) ట్రాఫిక్ సంకేతాలు అనుసరించడం

   సి) పాదచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటడం

   డి) ఏదీ కాదు

## III. జతపరుచుము

| గ్రూప్ - ఎ | | గ్రూప్ - బి |
|---|---|---|
| 1. ఫుట్‌పాత్ | [ ] | a) రహదారిపై గల సంకేతాలు |
| 2. ఎరుపు రంగు లైట్ | [ ] | b) ముందుకు వెళ్ళుటకు సిద్ధం |
| 3. ఆకుపచ్చ రంగు లైట్ | [ ] | c) పాదచారులు |
| 4. ఆరెంజ్ రంగు లైట్ | [ ] | d) వాహనం ముందుకు వెళ్ళడం |
| 5. రహదారి డివైడర్ | [ ] | e) గీత ముందు ఆగటం |

## ప్రాజెక్ట్ పని

అన్ని రోడ్ మార్కింగ్ సంకేతాలతో ఒక మోడల్ ఎలక్ట్రానిక్ ట్రాఫిక్ సిగ్నల్స్ సిద్ధం చేయండి.

ట్రాఫిక్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి రహదారి భద్రత గురించి తెలుసుకోండి.

ఇంటి నుండి పాఠశాలకు వెళ్ళేటప్పుడు, పాఠశాల నుండి ఇంటికి వచ్చేటప్పుడు రోడ్డు మీద ఏమేమి జాగ్రత్తలు పాటించాలో తెలుపుతూ మీ మిత్రునికి ఒక లేఖ రాయండి.

R5U2C4

# 12 Markets Around Us

E7T5Q3

## Learning Outcomes

***The learner is able to***

- understand and identify what a market is.
- compare and contrast various types of markets.
- understand the relation between producers, traders and consumers.
- Collect and compare the prices from various e-commerce sites.
- know about various sources of income.
- explain consumer rights

## Key Concepts

12.1. Different Types of Markets

12.1.1. Physical Markets

12.1.2. E-Markets

12.2. Chain of Markets

12.3. Consumer Rights



*Fig-12.1 Introductory Pictures*

1. What do the above pictures convey?
2. Why do people gather there?
3. What kind of things are sold there?

# 12 మన పరిసరాలలో ఉన్న మార్కెట్లు

## అభ్యసన ఫలితాలు

**అభ్యాసకులు**

మార్కెట్ అంటే ఏమిటో అర్థం చేసుకుని వివిధ మార్కెట్లను గుర్తిస్తారు.

వివిధ రకాల మార్కెట్ల మధ్య పోలికలు బేధాలు తెలియజేయగలుగుతారు.

ఉత్పత్తిదారులు, వ్యాపారులు మరియు వినియోగదారుల మధ్య సంబంధాన్ని అర్థం చేసుకుంటారు.

వివిధ ఈ-కామర్స్ సైటుల నుండి వస్తువుల ధరలు సేకరించి వాటిని సరిపోల్చుతారు .

వివిధ రకాల ఆదాయ వనరుల గురించి తెలుసుకుంటారు

వినియోగదారుల హక్కులను వివరిస్తారు.

U4Z9I3

## కీలక భావనలు

12.1. వివిధ రకాల మార్కెట్లు

12.1.1. భౌతిక మార్కెట్లు

12.1.2. ఈ- మార్కెట్లు

12.2. మార్కెట్ల గొలుసు

12.3. వినియోగదారుని హక్కులు



చిత్రం-12.1: పరిచయ చిత్రాలు

పై చిత్రాలు ఏమి తెలియజేస్తున్నాయి?
అక్కడ ప్రజలు ఎందుకు గుమిగూడారు?
అక్కడ ఎలాంటి వస్తువులు విక్రయించబడుతున్నాయి?

# Markets Around Us




A market is a place that has crowds of people, shops that sell a variety of goods, fruits, vegetables, and many other goods and consumers who buy those goods. But all the shops in the markets do not sell the same goods. Some shops sell clothing while some shops sell electronic goods, while others sell only grocery. But nowadays we have a wide variety of markets. They are shopping malls, mobile markets, and online markets. We can buy anything we want from anywhere in the world without moving from home. In this chapter, we will learn about such markets.

Kamala and her son Balu went to the market on Sunday morning. Balu noticed a variety of fruits and vegetables there. He also noticed fruit and vegetable shops, as well as grocery and fancy shops, Balu's mother, bought some fruits and vegetables from the market. Meanwhile, Balu asked the fruit seller for mangoes, but he replied that the mangoes were only available during the summer and now they are not available because of the winter. The boy then asked his mother for a cricket bat. So she bought it. Finally, they left the market with the goods they had bought.




రద్దీగా ఉండే వ్యక్తులు, వివిధ రకాల వస్తువులు, పండ్లు, కూరగాయలు మరియు ఆ వస్తువులను కొనుగోలు చేసే వినియోగదారులు మరియు వాటిని విక్రయించే దుకాణాలు ఉండే ప్రాంతాన్ని మార్కెట్ అంటారు. అయితే మార్కెట్‌లోని అన్ని దుకాణాలు ఒకేరకమైన వస్తువులను విక్రయించవు. కొన్ని దుకాణాలు దుస్తులను విక్రయిస్తుండగా మరికొన్ని దుకాణాలు ఎలక్ట్రానిక్ వస్తువులను విక్రయిస్తాయి, ఇంకొన్ని దుకాణాలు కిరాణా వస్తువులను మాత్రమే విక్రయిస్తాయి. కానీ ఈ రోజులలో మనకు అనేకరకాల మార్కెట్లు ఉన్నాయి. అవి. షాపింగ్ మాల్స్, మొబైల్ మార్కెట్లు మరియు ఆన్‌లైన్ మార్కెట్లు. మనం ఇంటి నుండి కదలకుండా ప్రపంచంలో ఎక్కడినుండైనా మనకు కావలసిన వస్తువు ఏదైనా కొనుగోలు చేయవచ్చు. ఈ అధ్యాయంలో అటువంటి మార్కెట్ల గురించి మనం తెలుసుకుందాం.

కమల ఆమె కుమారుడు బాలు ఆదివారం ఉదయం మార్కెట్‌కు వెళ్లారు. బాలు అక్కడ రకరకాల పండ్లు, కూరగాయలు గమనించాడు. అతను పండ్లు మరియు కూరగాయల దుకాణాలతో పాటు కిరాణా మరియు ఫ్యాన్సీ దుకాణాలను కూడా గమనించాడు, బాలు వాళ్ళ అమ్మగారు, మార్కెట్ నుండి కొన్ని పండ్లు మరియు కూరగాయలు కొనుగోలు చేసింది. ఇంతలో బాలు మామిడికాయలు కావాలని పండ్ల అమ్మకందారుడిని అడగ్గా మామిడిపండ్లు వేసవిలో మాత్రమే దొరుకుతాయని, ఇప్పుడు చలికాలం కావడంతో అవి దొరకవని సమాధానమిచ్చాడు. బాలు తన తల్లిని క్రికెట్ బ్యాట్ కావాలని అడిగాడు, దానితో ఆమె బ్యాట్ కొనుగోలు చేసింది. చివరకు తాము కొనుగోలు చేసిన వస్తువులతో మార్కెట్‌ను వదిలి వెళ్లారు.

**Think & Respond**

Read the above paragraph and answer the questions.

- What did Balu observed in the Market?
- What did Balu and his mother bought in the Market?
- Write about the market of your home town / village.

Markets have played a key role in India since ancient times. During the Middle ages, spices, handloom textiles, handicrafts, copper and brass utensils, gold and silver jewellery found in Indian markets were exported through land route and sea route to Persia, the Italy and other European countries, China and Japan. According to the Portuguese traveller Domingo-Paes, there were markets in the Vijayanagara Empire called bazaars and in these bazaars one could purchase everything from common goods to the most valuable jewelery and diamonds.

**Market :**

A market is a place where buyers (People who buy something) and sellers (People who sell something) interact with each other.

**Types of Markets :**

Depending upon how they work, broadly markets can be classified into two types. They are: 1. Physical Markets, 2. E-Markets.

## 12.1. Different Types of Markets :



*Fig-12.2: A Cloth Shop*



*Fig-12.3: General Stores*

**Think & Respond**

Observe the above pictures and answer the following questions:

Which shop is in the first picture?

What are the persons doing in the first picture?

What do you observe in the second picture?

Name some items kept in the shelves of the general store.

**12.1.1.Physical Markets :** Physical market is a place where buyers can physically meet the sellers and purchase the desired items from them. Shopping malls, departmental stores, retail stores are some examples for physical markets.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

పై పేరా చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

- మార్కెట్లో బాలు ఏమి గమనించాడు?
- బాలు వాళ్ల అమ్మ మరియు బాలు మార్కెట్లో ఏమి కొనుగోలు చేశారు?
- మీ పట్టణం / గ్రామంలోని మార్కెట్ గురించి వ్రాయండి.

భారతదేశంలో పురాతన కాలం నుండి వర్తకం కీలక పాత్ర పోషిస్తోంది. మధ్య యుగాలలో, సుగంధ ద్రవ్యాలు, చేనేత వస్త్రాలు, హస్తకళలు, రాగి మరియు ఇత్తడి పాత్రలు, భారతీయ మార్కెట్లలో లభించే బంగారు మరియు వెండి ఆభరణాలు భూమార్గం మరియు సముద్రమార్గాల ద్వారా పర్షియా, ఇటలీ మరియు ఇతర యూరోపియన్ దేశాలకు, చైనా మరియు జపాన్‌లకు ఎగుమతి చేయబడ్డాయి. పోర్చుగీస్ యాత్రికుడు డొమింగో-పేస్ ప్రకారం, విజయనగర సామ్రాజ్యంలో బజార్లు అని పిలువబడే మార్కెట్లు ఉండేవి మరియు ఈ బజార్లలో సాధారణ వస్తువుల నుండి అత్యంత విలువైన ఆభరణాలు వజ్రాల వ్యాపారం జరిగేది.

**మార్కెట్ :**

కొనుగోలుదారుల (ఏవైనా వస్తువులు కొనుగోలు చేసేవారు), అమ్మకందారుల (ఏవైనా వస్తువులు అమ్మేవారు) పరస్పర అంగీకారంతో అమ్మకాలు మరియు కొనుగోళ్ళు జరిగే ప్రాంతము.

**మార్కెట్లు-రకాలు :**

పనిచేసే విధానం ఆధారంగా మార్కెట్లను స్థూలంగా క్రింది విధముగా వర్గీకరించవచ్చు. అవి 1. భౌతిక మార్కెట్లు, 2. ఈ-మార్కెట్లు.

## 12.1. వివిధ రకాల మార్కెట్లు :



చిత్రం-12.2: ఒక దుస్తుల దుకాణం



చిత్రం-12.3: జనరల్ స్టోర్స్

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

పై చిత్రాలను గమనించి క్రింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి :

- మొదటి చిత్రంలో ఏ దుకాణం ఉంది?
- మొదటి చిత్రంలోని వ్యక్తులు ఏమి చేస్తున్నారు?
- రెండవ చిత్రంలో మీరు ఏమి గమనించారు?
- జనరల్ స్టోర్ అల్మారాలలోని వస్తువులను పేర్కొనండి?

**12.1 .1. భౌతిక మార్కెట్లు :** భౌతిక మార్కెట్ అనేది కొనుగోలుదారులు అమ్మకందారులను భౌతికంగా కలిసి వారికి అవసరమైన వస్తువులను కొనుగోలు చేసే ప్రాంతం. భౌతిక మార్కెట్లకు ఉదాహరణలుగా షాపింగ్ మాల్స్, డిపార్ట్ మెంటల్ స్టోర్స్, రిటైల్ స్టోర్స్ మొదలగు వాటిని చెప్పుకోవచ్చు.

**Markets Based on the Geographical Location :** On The basis of geographical location physical markets are classified as:

**Local Markets :** A market where the buyers and sellers are limited to the local area where they are produced. They usually sell goods of daily use.
Eg: Vegetables, fruits etc.,

What are the goods available in your local market?

**Regional Markets :** These markets cover a wider area than local markets depending upon the availability of the goods in a particular region or even a group of states.

List out the goods which are available in your region.

**National Markets :** This is a market in which the trade for goods and services take place in all parts of the country. For example selling of fish all over the country transported from coastal regions.
Name some goods which have a national market.

**International Market :** Trading of goods and services among different countries is known as international market. For example export of crude oil from Gulf countries to all other nation of the world.
Name some goods which have an international market.

**Think & Respond**

Differentiate between National and International Markets.

What is the importance of local markets?

Name some spices which are available in your local market

**Markets Based on the Nature :** On the basis of nature physical markets are classified as follows.

**Neighbourhood Markets :**

Most shops are located next to our house or at the end of the street. These are called neighborhood shops. Some of these stores are located in permanent buildings, while others are housed in temporary sheds or movable carts. From these stores, we buy groceries for our home i.e. rice, pulses, sugar, spices, etc. We buy books and paper from some stores and medicines from other stores.





*Fig-12.4: Mobile Shops*

**భౌగోళిక ఉనికి ఆధారంగా మార్కెట్లు :**
భౌగోళిక ఉనికి ఆధారంగా భౌతిక మార్కెట్లను క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

**స్థానిక మార్కెట్లు :** కొనుగోలుదారులు మరియు అమ్మకందారులు స్థానికంగా వస్తువులు ఉత్పత్తి అయ్యే ఒక నిర్ణీత ప్రాంతానికి పరిమితమైతే వానిని స్థానిక మార్కెట్లు అంటారు. ఈ మార్కెట్లలో అమ్మకందారులు సాధారణంగా నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువులను విక్రయిస్తారు. ఉదాహరణకి కూరగాయలు, పండ్లు మొదలగునవి.

మీ స్థానిక మార్కెట్లో ఏయే వస్తువులు లభిస్తాయి?

**ప్రాంతీయ మార్కెట్లు :** స్థానిక మార్కెట్ల కంటే ఎక్కువ విస్తృతిని కలిగి వుండి ఆయా ప్రాంతాలలో లేదా రాష్ట్రాల సముదాయంలో మాత్రమే లభించే వస్తువులను కలిగివుండే మార్కెట్లు.

మీ ప్రాంతములో దొరికే వస్తువుల జాబితాను తయారు చేయండి.

**జాతీయ మార్కెట్లు :** జాతీయ మార్కెట్ అనునది దేశంలోని అన్ని ప్రాంతాలలో వస్తువులు మరియు సేవల కోసం వర్తకం జరిగే మార్కెట్. ఉదాహరణకు తీరప్రాంత రాష్ట్రాలలో లభించే చేపలను దేశవ్యాప్తంగా అమ్మడం.

జాతీయ స్థాయిలో మార్కెట్ కలిగిన కొన్ని వస్తువులను పేర్కొనండి.

**అంతర్జాతీయ మార్కెట్లు :** వివిధ దేశాల మధ్య జరిగే వస్తువులు మరియు సేవల వ్యాపారాన్ని అంతర్జాతీయమార్కెట్ అంటారు. ఉదాహరణకు గల్ఫ్ దేశాలనుండి ప్రపంచంలోని అన్ని ఇతర దేశాలకు ముడి చమురు ఎగమతి చేయడం.

అంతర్జాతీయ మార్కెట్ ఉన్న కొన్ని వస్తువులను పేర్కొనండి.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

- జాతీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ల మధ్య వ్యత్యాసాలు పేర్కొనండి.
- స్థానిక మార్కెట్ల యొక్క ప్రాధాన్యత ఏమిటి?
- మీ స్థానిక మార్కెట్‌లో లభించే కొన్ని సుగంధ ద్రవ్యాలను పేర్కొనండి.

**స్వభావం ఆధారంగా మార్కెట్లు :** స్వభావం ఆధారంగా భౌతిక మార్కెట్లను దిగువ విధంగా వర్గీకరించవచ్చు.

**పొరుగు మార్కెట్లు :**

మన ఇంటి పక్కన లేదా వీధి చివరలోచాలా దుకాణాలుఉంటాయి. వీటిని పొరుగు దుకాణాలు అంటారు. ఈ దుకాణాలలో కొన్ని శాశ్వత భవనాలలో ఉంటే, మరికొన్ని తాత్కాలిక షెడ్‌లు లేదా కదిలే బండ్లపై ఉంటాయి. ఈ దుకాణాల నుండి, మనం మన ఇంటికికావాల్సిన కిరాణా సామాగ్రిని అనగా బియ్యం, పప్పులు, చక్కెర, సుగంధ ద్రవ్యాలు, మొదలైనవి కొనుగోలు చేస్తాము. అలాగే కొన్ని దుకాణాల నుంచి పుస్తకాలు మరియు కాగితాలు, మరికొన్ని దుకాణాల నుంచి ఔషధాలు కొనుగోలు చేస్తాము.





చిత్రం-12.4: సంచార దుకాణాలు

We have many benefits from these neighbourhood stores which means we can go to these stores at any time of the day and buy goods. If we can't find the items we want in one store, we can go to another store next door and buy them. Since we make frequent purchases in these stores, we can also buy items on credit when we do not have the money and pay that money later.

**Mode of Payments :**

Money can be paid in two ways, 1. Physical payments 2. Digital or Electronic payments.

**Physical Payments :**

These kind of payments are carried in the form of Cash, Check or Drafts.

**Digital or Electronic Payments :**

These kind of payments are carried through a debit card, a credit card, U.P.I, with Q.R codes, mobile wallets or Internet Banking.

**Think & Respond**

1. What kind of shops do you observe in your neighbourhood? What do you purchase from them?
2. What is a digital payment?

**Do You Know?**

CREDIT CARD: A card issued by financial institutions which lets you borrow funds from a pre-approved limit to pay for your purchases.

**Explore**

Ask your teacher about different e-payments.

## Weekly Market (Santha) :

Weekly markets are traditional markets. Generally, these markets are found in the rural areas. Every week on a particular day these markets are set up early in the morning and closed by evening. In a weekly market, one can purchase a variety of goods. Because of the low maintenance costs, these weekly markets can sell the goods at lower prices than the regular markets. People who live around the weekly market buy all the goods they need from these markets. As a result, these markets provide direct or indirect employment opportunities to many people.

- Read the song "In the Bazaars of Hyderabad" written by Mrs. Sarojini Naidu.



*Fig-12.5: Weekly Market*

పొరుగు దుకాణాల వలన మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి, అనగా మనం రోజులోని ఏ సమయంలోనైనా ఈ దుకాణాలకు వెళ్ళి వస్తువులను కొనుగోలు చేయవచ్చు. ఒక దుకాణంలో మనకు కావాల్సిన వస్తువులు దొరకనట్లయితే పక్కనే ఉన్న మరో దుకాణానికి వెళ్ళి కొనుగోలు చేయవచ్చు. మనం ఈ దుకాణాలలో తరచుగా కొనుగోళ్లు చేస్తుంటాము కాబట్టి, మన దగ్గర డబ్బు లేనప్పుడు అప్పుగా కూడా వస్తువులను కొనుగోలు చేయవచ్చు మరియు ఆ డబ్బును తర్వాత చెల్లించవచ్చు.

**చెల్లింపుల విధానం:**

నగదుని రెండు విధాలుగా చెల్లించవచ్చు, అవి 1. భౌతిక చెల్లింపులు 2. డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ చెల్లింపులు

**భౌతిక చెల్లింపులు :**

నగదు, చెక్ లేదా డ్రాఫ్ట్ ద్వారా చేసే చెల్లింపులను భౌతిక చెల్లింపులు అంటారు.

**డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ చెల్లింపులు :**

నగదు రహిత చెల్లింపులను డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ చెల్లింపులు అంటారు. వీటిని డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్, మరియు క్యూ.ఆర్ కోడ్‌తో కూడిన యు.పి.ఐ లు, మొబైల్ వాలెట్స్ లేదా ఇంటర్నెట్ ద్వారా చెల్లిస్తాము.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

1. మీ పరిసరాలలో మీరు ఏ రకమైన దుకాణాలను గమనించారు? ఆ దుకాణాల నుండి మీరు ఏయే వస్తువులు కొనుగోలు చేస్తారు?
2. డిజిటల్ చెల్లింపు అనగానేమి?

**మీకు తెలుసా?**

క్రెడిట్ కార్డ్: ముందుగా అనుమతించిన ఋణ పరిమితి మేరకు మీరు చేసిన కొనుగోళ్ళకు చెల్లింపులు జరిపేందుకు ఆర్థిక సంస్థల ద్వారా జారీచేయబడే కార్డ్

**అన్వేషించండి**

వివిధ రకాల ఎలక్ట్రానిక్ చెల్లింపుల గురించి మీ ఉపాధ్యాయుని అడగండి.

**వారాంతపు మార్కెట్ (సంత) :**

వారాంతపు మార్కెట్లు సంప్రదాయ మార్కెట్లు. సాధారణంగా, ఈ మార్కెట్లు గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తాయి. ప్రతి వారం ఒక నిర్దిష్ట రోజున ఈ మార్కెట్లు ఉదయాన్నే ఏర్పాటు చేయబడి సాయంత్రం మూసివేయబడతాయి. వారాంతపు మార్కెట్‌లో వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేయవచ్చు. నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉన్నందున, ఈ వారాంతపు మార్కెట్‌లు సాధారణ మార్కెట్ ధరలకంటే తక్కువ ధరలకు వస్తువులను విక్రయించగలుగుతాయి. వారాంతపు మార్కెట్ చుట్టూ నివసించే ప్రజలు ఈ మార్కెట్ల నుండి తమకు అవసరమైన అన్ని వస్తువులను కొనుగోలు చేస్తారు. ఫలితంగా, ఈ మార్కెట్లు చాలామందికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపాధి అవకాశాలను అందిస్తున్నాయి.



చిత్రం-12.5: వారాంతపు సంత

- శ్రీమతి సరోజిని నాయుడు గారు రచించిన 'ఇన్ ద బజార్స్ ఆఫ్ హైదరాబాద్' అనే గేయాన్ని చదవండి.

But the weekly markets are facing a lot of problems. The main problem is that these markets are far away from urban areas and there is no proper transportation facility to reach them, yet those who trade in these markets face investments problem. Lack of proper protection for their temporary shops and lack of infrastructures like drinking water and toilet facilities are some other important problems. In weekly markets, traders may not be able to sell the same goods throughout the year, because the demand for the goods may vary from one season to another. So traders have to move from one business to another business in different seasons.

Weekly markets have been an integral part of the lives of rural people since ancient times and provide a livelihood as well as a demand for local products. So there is a need to support these markets in all possible ways.

Rajamma is a physically chanllenged person. So she applied for government help to set up a small vegetable shop. The government immediately sanctioned permission to operate a vegetable shop at the local 'Rythu Bazar'. She started selling vegetables in the shop and with that income, she is living a dignified life with her family.

Rythu Bazar:This is a farmer's market in our state and it was started in January 1999. This market is being run by Government of Andhra Pradesh, for the benefit of farmers and to avoid middle men between the farmers and consumers. Marginal and small scale farmers can directly sell the vegetables to the consumers and can get a good price for their products. These markets are beneficial for both farmers and consumers and ensure quality products.

**Think & Respond**

- What are the advantages of Rythu Bazar?
- "The prices of goods are cheaper at weekly markets than the neighbourhood markets or shopping malls". Why?

## Shopping Malls:

So far we have seen two kinds of marketplaces–weekly markets and markets in our neighbourhood. Nowadays in many urban areas, we also have large multi–storied air–conditioned buildings with shops on different floors, known as malls. In these urban markets, we get both branded and non–branded goods. These malls include Restaurants, Banks, multiplexes and service stations etc.

Sanju and Manu made a visit to a shopping mall, the most exciting and fascinating places they have ever visited. They both wondered at the wandering people here and there. They got on to the battery-operated cars and bikes. They made an exciting trip all around the mall on payment. Later, their eyes fell on the delicious flavours and different cuisines. They enjoyed the taste of cotton candies, milk shakes and ice creams.

They bought new clothes, shoes, caps and belts. They bought so many soft toys too. They felt very well satisfied in the mall.

కానీ వారాంతపు మార్కెట్లు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ప్రధాన సమస్య ఏమిటంటే, ఈ మార్కెట్లుపట్టణ ప్రాంతాలకు చాలా దూరంగా ఉన్నాయి మరియు వాటిని చేరుకోవడానికి సరైన రవాణా సౌకర్యం లేదు, ఇంకా ఈ మార్కెట్లలో వ్యాపారం చేసే వారు పెట్టుబడుల సమస్యను ఎదుర్కొంటున్నారు. తాత్కాలిక దుకాణాలకు సరైన రక్షణ లేకపోవడం, తాగునీరు మరియు మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం అనేవి వీరు ఎదుర్కొంటున్న మరికొన్ని ముఖ్యమైన సమస్యలు.వారాంతపు మార్కెట్లలో, వర్తకులు ఏడాది పొడవునా ఒకే రకమైన వస్తువులను విక్రయించలేరు, ఎందుకనగా వస్తువులయొక్క డిమాండ్ కాలానుగుణంగా మారుతుంటుంది. కాబట్టి వ్యాపారులు ఆయా సందర్భాలలో ఒక రకమైన వ్యాపారం నుండి మరొక రకానికి మారవలసి ఉంటుంది.

వారాంతపు మార్కెట్లు ప్రాచీన కాలం నుండి గ్రామీణ ప్రజల జీవితాలలో అంతర్భాగంగా ఉండటమేగాక జీవనోపాధిని అందించడంతోపాటు స్థానిక ఉత్పత్తులకు గిరాకిని కల్పిస్తున్నాయి. కాబట్టి ఈ మార్కెట్లను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

రాజమ్మ ఒక వికలాంగురాలు కాబట్టి చిన్న కూరగాయల దుకాణం పెట్టుకునేందుకు ప్రభుత్వ సాయం కోసం దరఖాస్తు చేసుకుంది. ప్రభుత్వం వెంటనే స్థానిక 'రైతు బజారు'లో కూరగాయల దుకాణాన్ని నిర్వహించుకోవడానికి అనుమతి మంజూరు చేసింది. దుకాణంలో కూరగాయలు అమ్మడం ప్రారంభించిన ఆమె ఆ ఆదాయంతో గౌరవప్రదమైన కుటుంబ జీవితాన్ని గడుపుతోంది.

రైతు బజార్: మన రాష్ట్రంలో రైతు బజార్లు జనవరి 1999లో ప్రారంభించబడినవి. రైతుల ప్రయోజనాల కోసం మరియు రైతులు మరియు వినియోగదారుల మధ్య మధ్యవర్తులను నివారించడం కోసం ఈ మార్కెట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోంది. సన్నకారు మరియు చిన్న సన్నకారు రైతులు నేరుగా వినియోగదారులకు కూరగాయలను విక్రయించవచ్చు మరియు వారి ఉత్పత్తులకు మంచి ధర పొందవచ్చు. ఈ మార్కెట్లు రైతులకు మరియు వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటాయి మరియు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తాయి

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

- రైతు బజారు వల్ల ప్రయోజనాలు ఏమిటి ?
- 'వస్తువుల ధరలు పొరుగు మార్కెట్లు మరియు షాపింగ్ మాల్స్ కంటే వారాంతపు సంతలలో చౌకగా వుంటాయి'. ఎందుకు?

## షాపింగ్ మాల్స్:

ఇంతవరకు మనం వారాంతపు మార్కెట్లు మరియు పొరుగు మార్కెట్లు అనే రెండు రకాలైన మార్కెట్లను చూశాము. పట్టణ ప్రాంతాలలో మాల్స్‌గా పిలువబడే వివిధ అంతస్థులలోని దుకాణాలతో కూడిన పెద్ద బహుళ అంతస్తుల ఎయిర్ కండిషన్డ్ భవనాలు కూడా ఉన్నాయి. ఈ పట్టణ మార్కెట్లలో మనం బ్రాండెడ్ మరియు నాన్ బ్రాండెడ్ వస్తువులను పొందవచ్చు. ఈ మాల్స్ రెస్టారెంట్లు, బ్యాంకులు, మల్టీ ప్లెక్స్‌లు మరియు సేవాకేంద్రాలను కలిగి ఉంటాయి.

సంజు మరియు మను ఒక షాపింగ్ మాల్‌ను సందర్శించారు, అది వారు ఇప్పటివరకు సందర్శించిన అత్యంత ఉత్తేజకరమైన మరియు మనోహరమైన ప్రదేశం. అక్కడ తిరుగుతున్న ప్రజలను చూసి వారిద్దరూ ఆశ్చర్యపోయారు. వారు బ్యాటరీతో పనిచేసే కార్లు మరియు బైక్‌ల పై తిరుగుతూ ఆడుకున్నారు. వారు కొంత నగదు చెల్లించి మాల్ అంతటా ఉత్సాహంగా తిరిగారు తరువాత వారి చూపులు రుచికరమైన మరియు విభిన్నమైన వంటకాలపై పడ్డాయి. వారు కాటన్ క్యాండీలు, మిల్క్ షేక్స్ మరియు ఐస్‌క్రీంల రుచిని ఆస్వాదించారు. వీటన్నిటికీ వారు డబ్బు చెల్లించారు.

వారు కొత్త బట్టలు, బూట్లు, టోపీలు మరియు బెల్టులను కొన్నారు. వారు చాలా సాఫ్ట్ టాయ్స్ కూడా కొన్నారు. వారు మాల్‌లో చాలా సంతృప్తిగా గడిపారు.

**Think & Respond**

Answer the following questions based on the above Information.

- Why did Sanju and Manu pay for their enjoyment in the mall?
- Why did all the shopping malls make such attractive arrangements as mentioned in the above situation of Sanju and Manu.
- Prepare a list of goods bought by Sanju and Manu.




*Fig-12.6: Inside of a Shopping Mall*

**Think & Respond**

- What impact do you think shopping malls run by multinational companies will have on retail business?

**Let's Do**

- Collect images of various shopping malls and display in your classroom.

**Shopping Complex :**

There are shops selling almost all kinds of goods on the same premises in different parts of towns and cities. These stores have all the shops from groceries and clothing to all kinds of household items, tools, machinery, electrical and electronic items etc,. in one place. So buyers have the opportunity to buy all the items they want in one place.



*Fig-12.7: Shopping Complex*

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

పై సన్నివేశం ఆదారంగా క్రింది ప్రశ్నలకు జవాబు ఇవ్వండి.

- సంజు మరియు మను మాల్ లో సంతోషంగా గడపడానికి డబ్బు చెల్లించారు. ఎందుకు?
- సంజు మరియు మను సందర్శించిన మాల్‌లో లాగా, అన్ని షాపింగ్ మాల్స్ ఆకర్షణీయమైన ఏర్పాట్లు ఎందుకు చేస్తాయి?
- సంజు మరియు మనులు కొనుగోలు చేసిన వస్తువుల జాబితాను తయారు చేయండి.



చిత్రం-12.6: షాపింగ్ మాల్ యొక్క లోపలి భాగం

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

- బహుళజాతి కంపెనీలు నిర్వహించే షాపింగ్‌మాల్స్ రిటైల్ వ్యాపారంపై ఎలాంటి ప్రభావం చూపుతాయని మీరు అనుకుంటున్నారు?

**మనం చేద్దాం**

- వివిధ షాపింగ్ మాల్స్ యొక్క చిత్రాలు సేకరించి మీ తరగతి గదిలో ప్రదర్శించండి.

## షాపింగ్ కాంప్లెక్స్ :

పట్టణాలు మరియు నగరాలలోని వివిధ ప్రాంతాలలో ఒకే ప్రాంగణంలో దాదాపు అన్నీ రకాల వస్తువులను విక్రయించే దుకాణాలు ఉంటాయి. ఈ దుకాణాలలో కిరాణా మరియు దుస్తులు మొదలగువాటి నుండి అన్నీ రకాల గృహోపకరణాలు, పనిముట్లు, యంత్రాలు, విద్యుత్తు మరియు ఎలక్ట్రానిక్ వస్తువులు మొదలైన అన్ని దుకాణాలు ఉంటాయి. ఒకేచోట అన్ని ఉంటాయి కాబట్టి కొనుగోలు దారులు తమకు కావలసిన వస్తువులన్నీ ఒకేచోట కొనుగోలు చేయవచ్చు.



చిత్రం-12.7: షాపింగ్ కాంప్లెక్స్

### Let's Do

- Distinguish between shopping malls and shopping complexes?

### Do You Know?

Floating Market in Srinagar, Jammu and Kashmir. In the most picturesque Dal Lake of Srinagar every day from 5 am to 7 am vegetable trade takes place through boats. These boats are called 'Shikara' in local language. Besides vegetables, wood carvings, saffron and other local goods also available on these Shikaras. Tourists of various nations enjoy shopping here in this Dal Lake.



*Fig-12.8: Floating Market*

### Explore

Collect more information about floating markets and discuss in your class room.

### 12.1.2 e- Markets (Online Market) :

So far, we have discussed physical markets where people directly buy and sell goods. These markets are confined to a particular place or region and work during day time or at a particular time of the day.

However, nowadays we are very busy, sometimes we are unable to go to the market, in such situations we can place orders through our mobile phone or a computer device with internet and can buy a variety of things which we like without stepping out from our home. This kind of market is known as e-commerce or online market.

Electronic commerce or e-commerce is a business platform that allows buyers and sellers to buy or sell things over internet.




*Fig-12.9: e-Commerce*

### Explore

During the Covid 19 pandemic, many people bought goods online. Discuss the reasons for this with your friend.

**మనం చేద్దాం**

- షాపింగ్ మాల్స్ మరియు షాపింగ్ కాంప్లెక్సుల మధ్య బేధాలు గుర్తించండి ?

**మీకు తెలుసా?**

శ్రీనగర్, జమ్మూ కాశ్మీర్‌లో తేలియాడే మార్కెట్.

శ్రీనగర్‌లోని అత్యంత సుందరమైన దాల్ సరస్సులో ప్రతి రోజు ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు కూరగాయల వ్యాపారం పడవల ద్వారా జరుగుతుంది. ఈ పడవలను స్థానిక భాషలో 'షికారా' అంటారు. కూరగాయలతో పాటు చెక్క బొమ్మలు, కుంకుమ పువ్వు మరియు ఇతర స్థానిక వస్తువులు కూడా ఈ షికారాల్లో లభిస్తాయి. వివిధ దేశాల పర్యాటకులు ఈ దాల్ సరస్సులో షాపింగ్ చేయడాన్ని ఆనందిస్తారు.



చిత్రం-12.8: తేలియాడే మార్కెట్

**అన్వేషించండి**

తేలియాడే మార్కెట్లను గురించి మరింత సమాచారాన్ని సేకరించి మీ తరగతి గదిలో చర్చించండి?

### 12.1.2. ఈ - మార్కెట్లు (ఆన్‌లైన్ మార్కెట్) :

ఇంత వరకు మనం నేరుగా వస్తువుల అమ్మకాలు మరియు కొనుగోళ్ళు జరిగే భౌతిక మార్కెట్లను గురించి చర్చించాం. ఈ మార్కెట్లు ఏదో ఒక నిర్ణీత స్థలం లేదా ప్రాంతానికి పరిమితమై వుండి పగటిపూట లేదా ఏదో ఒక నిర్ణిత సమయంలో మాత్రమే తెరిచి వుంటాయి.

ఏదేమైనా నేడు మనం చాలా తీరిక లేకుండా గడుపుతున్నాం. కొన్ని సందర్భాలలో మనం మార్కెట్ కి వెళ్ళలేకపోతున్నాం. అలాంటి సందర్భాలలో మనం మన వద్ద వున్న చరవాణి ద్వారా లేదా అంతర్జాలంతో అనుసంధానమైన కంప్యూటర్ ద్వారా ఆదేశాలు ఇచ్చి మనకు నచ్చిన అనేక రకాలైన వస్తువులను ఇంటినుండి బయటకు వెళ్ళకుండానే కొనుగోలుచేయవచ్చు. ఈ రకమైన మార్కెట్‌ను ఈ - కామర్స్ లేదా ఆన్‌లైన్ మార్కెట్ అంటారు.

ఎలక్ట్రానిక్ కామర్స్ లేదా ఈ - కామర్స్ అనునది ఒక వ్యాపార వేదిక. ఇది కొనుగోలుదారులు మరియు అమ్మకందారులను అంతర్జాలం ద్వారా వస్తువులను కొనడానికి లేదా అమ్మడానికి అనుమతిస్తుంది




చిత్రం-12.9: ఇ-కామర్స్

**అన్వేషించండి**

కోవిడ్ 19 మహమ్మారి సమయంలో, చాలా మంది ప్రజలు ఆన్‌లైన్‌లో వస్తువులను కొనుగోలు చేశారు. దీనికి గల కారణాలను మీ స్నేహితునితో చర్చించండి.

**Think & Respond**

How can you buy goods through online markets?

What are the advantages and disadvantages of online shopping?

How do you pay for online shopping?

"Buying goods through online market affects the local traders". Do you agree or disagree with this statement? Give your reasons.

## 12.2 Chain of Markets :

So far so you have read about different markets from where we buy goods, from where do you think shop -owners procure their goods? Goods are produced in factories, on farms and in homes. However, we don't buy directly from the factory or from the farm. Nor would the producers be interested in selling us small quantities such as one kilo of pulses or one kg of rice. The goods thus produced first reach a distribution point or stock point from there they reach wholesale shops. The wholesalers sell these goods to retailers. From the retailers, these goods are purchased by the consumers.







- Observe the above flow chart and with the help of your teacher, find out in which channel does the customer get goods at cheaper price and the reason for it.
- The price of the products hike if there is an agent between the producers and consumers. Discuss.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

ఆన్‌లైన్ మార్కెట్ ద్వారా వస్తువులను ఎలా కొనుగోలు చేస్తావు?
ఆన్‌లైన్ షాపింగ్ యొక్క ప్రయోజనాలు మరియు ప్రతికూలతలు వ్రాయండి.
ఆన్‌లైన్ షాపింగ్‌కి చెల్లింపులు ఎలా చేస్తావు?
"ఆన్లైన్ కొనుగోళ్లు స్థానిక వ్యాపారులపై ప్రభావం చూపుతాయి". ఈ ప్రకటనను అంగీకరిస్తారా? / వ్యతిరేకిస్తారా? కారణాలు రాయండి.

## 12.2. మార్కెట్ల గొలుసు :

ఇంతవరకు మీరు వస్తువులను కొనుగోలు చేసే వివిధ మార్కెట్ల గురించి చదివారు. దుకాణ యజమానులు తమ వస్తువులను ఎక్కడినుండి సేకరిస్తారని మీరు అనుకుంటున్నారు? వస్తువులు కర్మాగారాలలో, పొలాలలో మరియు గృహాలలో ఉత్పత్తి చేయబడతాయి. అయితే మనం నేరుగా కర్మాగారం నుండి లేదా పొలం నుండి కొనుగోలు చేయము. అలాగే ఒక కిలో పప్పులు లేదా ఒక కిలో బియ్యం వంటి స్వల్ప పరిమాణంలో మనకు విక్రయించడానికి ఉత్పత్తిదారులు ఆసక్తి చూపరు. ఈ విధంగా ఉత్పత్తి చేయబడిన వస్తువులు ముందుగా పంపిణీ కేంద్రం లేదా స్టాక్ పాయింట్‌కి చేరుతాయి, అవి అక్కడినుండి హోల్‌సేల్ షాపులకు చేరతాయి. హోల్‌సేల్ వ్యాపారులు ఈ వస్తువులను చిల్లర వ్యాపారులకు విక్రయిస్తారు. చిల్లర వ్యాపారుల నుండి ఈ వస్తువులు వినియోగదారులచే కొనుగోలు చేయబడతాయి.




**వినియోగ వస్తువుల మార్కెటింగ్ మార్గాలు**




- పై ప్రవాహ పటాన్ని గమనించండి. వినియోగదారుడు ఏ మార్గంలో తక్కువ ధరకు వస్తువులను పొందుతాడో మరియు దానికిగల కారణం ఏమిటో మీ ఉపాధ్యాయుని సహాయంతో తెలుసుకోండి.
- ఉత్పత్తి దారులు మరియు వినియోగదారుల మధ్య మధ్యవర్తి ఉంటే ఉత్పత్తుల ధర పెరుగుతుంది. చర్చించండి.

Anwar is a wholesale trader of fruits. He purchases different kinds of fruits in bulk from different areas i.e., Mangoes from Nujiveedu and Ulavapadu, Grapes from Ananthapur and Bangalore, Pomegranate from Sholapur, bananas from Mahanandi and Nandhed and store them in his warehouse. All the retail fruit merchants and hawkers of the town purchase these fruits from Anwar and then they sell the same to the consumers in the town and surrounding villages.

**Let's Do**

- Visit a wholesale shop and collect the prices of different goods and compare the same with the prices of a retail shop.
- Collect the products that come from farms and prepare a list. Categorise them into perishable and non-perishable goods.

**Think & Respond**

Answer the following questions based on the information given in the above box.

- How does a retailer get goods for his shop?
- Why do you think a wholesaler is important in the distribution of goods?

**Do You Know?**

Cottage industry is a production system that relies on producing goods or parts of goods, by craftsmen at home or small workshops, by individuals, small teams or family units instead of large factories.



*Fig-12.10: Basket making*

**Think & Respond**

- "Cottage industries are a boon to the rural unemployed". Discuss.
- Do you have any cottage industries in your area?

**Let's Do**

- List the goods that are locally cultivated or manufactured in your area.

Markets can be considered as sources of income. Products or Goods sold in a market come from industries or farms. Industrialists and farmers earn income by selling these goods to wholesale dealers. Wholesalers who buy goods from the above people earn income by selling them to retailers. Finally, these retailers make money by selling the goods to consumers. While doing this transaction, there will be manpower required for cleaning the premise, lifting the stocks, vehicle drivers etc. By providing their services to the above mentioned producers and traders at different levels, individuals are earning income in various forms i.e. salaries, wages and rents. Thus markets are considered as sources of income.

అన్వర్ ఒక టోకు పండ్ల వ్యాపారి అతను వివిధ ప్రాంతాల నుండి వివిధ రకాల పండ్లను పెద్దమొత్తంలో కొనుగోలుచేస్తాడు. అనగా నూజివీడు మరియు ఉలవపాడు నుండి మామిడి, అనంతపురం మరియు బెంగళూరు నుండి ద్రాక్ష, షోలాపూర్ నుండి దానిమ్మ, మహానంది మరియు నాన్దేడ్ నుండి అరటి కొనుగోలు చేసి వాటిని తన గిడ్డంగిలో నిల్వ చేస్తాడు. పట్టణంలోని చిల్లర పండ్ల వ్యాపారులు మరియు సంచార వ్యాపారులందరు అన్వర్ నుండి ఈ పండ్లను కొనుగోలుచేసి, వారు పట్టణంలోని మరియు చుట్టుపక్కల గ్రామాల్లోని వినియోగదారులకు విక్రయిస్తారు.

**మనం చేద్దాం**

- ఏదైనా హోల్‌సేల్ దుకాణాన్ని సందర్శించి, వివిధ వస్తువుల ధరలను సేకరించి, వాటిని ఏదైనా ఒక రిటైల్ దుకాణం ధరలతో పోల్చండి.
- వ్యవసాయ క్షేత్రాల నుండి లభించే ఉత్పత్తుల జాబితాను తయారు చేయండి. వాటిని నిల్వ వుండేవి మరియు త్వరగా పాడైపోయేవి గా వర్గీకరించి వ్రాయండి.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

పై బాక్స్ లో ఇచ్చిన సమాచారం ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

- ఒక చిల్లర వర్తకుడు తన దుకాణానికి కావాల్సిన వస్తువులు ఏవిధంగా పొందుతాడు?
- వస్తువుల పంపిణీలో టోకు వర్తకుడు ఎందుకు ముఖ్యమని మీరు అనుకుంటున్నారు?

**మీకు తెలుసా?**

కుటీర పరిశ్రమ అనేది ఒక ఉత్పత్తి వ్యవస్థ. ఈ వ్యవస్థలో, వస్తువులను లేదా వాటి విడి భాగాలను,పెద్ద ఫ్యాక్టరీలకు బదులుగా, ఇంటి వద్ద లేదా చిన్న చిన్న ఖార్ఖానాలలో హస్త కళాకారులు లేదా వ్యక్తులు, చిన్న బృందాలు లేదా కుటుంబ యూనిట్ల ద్వారా తయారు చేస్తారు.



చిత్రం-12.10: బుట్టల తయారీ

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

- "కుటీర పరిశ్రమలు గ్రామీణ నిరుద్యోగులకు ఒక వరం లాంటివి", చర్చించండి.
- మీ ప్రాంతంలో ఏవైనా కుటీర పరిశ్రమలు ఉన్నాయా?

**మనం చేద్దాం**

- మీ ప్రాంతంలో స్థానికంగా సాగుచేయబడిన లేదా తయారు చేయబడిన వస్తువుల జాబితాను తయారు చేయండి.

మార్కెట్లను ఆదాయ వనరుగా పరిగణించవచ్చు. మార్కెట్‌లో విక్రయించే ఉత్పత్తులు లేదా వస్తువులు పరిశ్రమలు లేదా పొలాల నుండి వస్తాయి. పారిశ్రామికవేత్తలు మరియు రైతులు ఈ వస్తువులను హోల్‌సేల్ డీలర్‌లకు విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందుతారు. పై వ్యక్తుల నుండి వస్తువులను కొనుగోలు చేసే టోకు వ్యాపారులు వాటిని చిల్లర వ్యాపారులకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందుతారు. చివరగా, ఈ రిటైలర్లు వినియోగదారులకు వస్తువులను విక్రయించడం ద్వారా డబ్బు సంపాదిస్తారు. ఈ క్రమంలో పరిసరాలను శుభ్రపరచడానికి ఉత్పత్తులను మోయడానికి వాహన డ్రైవర్లుగా మానవ వనరుల అవసరం ఏర్పడుతుంది. పైన పేర్కొన్న ఉత్పత్తిదారులు మరియు వ్యాపారులకు వివిధ స్థాయిలలో తమ సేవలను అందించడం ద్వారా వ్యక్తులు వివిధ రూపాలలో అనగా జీతాలు, వేతనాలు మరియు అద్దెల ద్వారా ఆదాయాలు పొందుతున్నారు. ఆవిధంగా మార్కెట్లు ఆదాయ వనరులుగా పరిగణించబడుతున్నాయి.

**Think & Respond**

- What is the source of income for your family?
- How does a farmer earn money for his family needs?

**Let's Do**

- Prepare a list of goods and categorize them into paid goods and free goods.
- Collect the information about occupations of different sectors.

## 12.3 Consumer Rights :

Suguna bought a new mobile phone worth about ₹25000 from a local shop. Weekdays later, the phone suddenly turned off while Suguna was on a phone call and didn't work again. Suguna went to the store where she bought the phone and asked the owner about its replacement with a new phone. But the owner refused to replace the new one. The next day Suguna complained to the D.C.D.R.F (District Consumer Dispute Resolution Forum) about the issue with complete details along with the Bill given by the shop owner. Following a series of inquiries, D.C.D.R.F ordered the shop owner to replace the damaged phone with a new one and also imposed a fine of ₹1000 to the shop owner for the inconvenience caused by him to Suguna.

### Consumer :

A Consumer is a person who purchases a product or avails a service for a consideration, either for his personal use or to earn his livelihood by means of self-employment.

### Consumer Protection :

Protecting consumer rights is a very important aspect of the market. Consumer protection is a group of laws enacted to protect rights of consumer, fair trade, competition and accurate information in the market place.

### Consumer protection Act 2019 :

On 9th August 2019 consumer protection act was approved. It aims to provide timely and effective administration and settelement of consumer dispute in the digital age.

This Act has broadened the concept of consumerism. It defines consumer as any person who buys any goods, whether through offline or online transactions, electronic means, teleshopping, direct selling or multi-level marketing.

### Consumer Rights :

1. The right to be protected against the marketing of goods, products or services which are hazardous to life and property.
2. The right to be informed about the quality, quantity, potency, purity, standard and

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

- మీ కుటుంబం యొక్క ఆదాయ వనరు ఏది?
- ఒక రైతు తన కుటుంబ అవసరాల కోసం డబ్బు ఎలా సంపాదిస్తాడు.

**మనం చేద్దాం**

- ఒక వస్తువుల జాబితాను తయారు చేసి, వాటిని ఆర్థిక వస్తువులు మరియు ఉచిత వస్తువులుగా వర్గీకరించండి.
- వివిధ రంగాలలోని వృత్తుల గురించి సమాచారాన్ని సేకరించండి.

## 12.3 వినియోగదారుని హక్కులు :

సుగుణ స్థానిక దుకాణం నుండి ₹ 25000 విలువైన కొత్త మొబైల్‌ఫోన్‌ను కొనుగోలు చేసింది. వారం రోజుల తర్వాత సుగుణ ఫోన్ చేస్తుండగా హఠాత్తుగా ఫోన్ ఆగిపోయి తిరిగి పనిచేయలేదు. సుగుణ ఫోన్ కొనుగోలు చేసిన దుకాణానికి వెళ్ళి, పాడైపోన ఫోన్‌కి బదులుగా కొత్త ఫోన్ ఇవ్వమని దుకాణ యజమానిని అడిగింది. కానీ యజమాని కొత్తఫోన్ ఇవ్వడానికి నిరాకరించాడు. మరుసటి రోజు సుగుణ డి.సి.డి.ఆర్.ఎఫ్ (జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార వేదిక)కి షాప్ యజమాని ఇచ్చిన బిల్లుతో పాటు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేసింది. వరుస విచారణల తరువాత, డి.సి.డి.ఆర్.ఎఫ్ పాడైన ఫోన్‌కి బదులుగా కొత్త ఫోన్ ఇవ్వమని షాపు యజమానిని ఆదేశించింది మరియు సుగుణకు కలిగిన అసౌకర్యానికి షాప్ యజమానికి ₹1000 జరిమానా కూడా విధించింది.

### వినియోగదారుడు :

వినియోగదారుడు అనగా తన వ్యక్తిగత ఉపయోగం కోసం లేదా స్వయం ఉపాధి ద్వారా తన జీవనోపాధిని సంపాదించుకోవడం కోసం, ఒక ఉత్పత్తిని కొనుగోలు చేసే లేదా ఒక సేవను వినియోగించుకొనే వ్యక్తి.

### వినియోగదారుల రక్షణ :

వినియోగదారుల హక్కులను పరిరక్షించడం మార్కెట్లో చాలా ముఖ్యమైన అంశం. వినియోగదారుల రక్షణ అనేది మార్కెట్ స్థలంలో వినియోగదారుల హక్కులు, సరసమైన వాణిజ్యం, పోటీ, మరియు ఖచ్చితమైన సమాచారాన్ని రక్షించడానికి అమలు చేయబడే చట్టాల సమూహం.

### వినియోగదారుల రక్షణ చట్టం 2019 :

2019వ సంవత్సరం ఆగస్టు 9న వినియోగదారుల రక్షణ చట్టం ఆమోదించబడింది. ఇది డిజిటల్ యుగం లో వినియోగదారుల వివాదాలను సకాలంలో మరియు సమర్థవంతంగా నిర్వహించడం మరియు పరిష్కారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ చట్టం 'వినియోగదారుల' భావనను విస్తృతం చేసింది. ఇది ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ లావాదేవీలు, ఎలక్ట్రానిక్ మార్గాలు, టెలీ షాపింగ్, ప్రత్యక్ష అమ్మకం లేదా బహుళ స్థాయి మార్కెటింగ్ ద్వారా ఏవైనా వస్తువులను కొనుగోలు చేసే వ్యక్తిగా వినియోగదారుని నిర్వచిస్తుంది.

### వినియోగదారుల హక్కులు :

1. వినియోగదారుల ప్రాణ మరియు ఆస్తులకు నష్టాన్ని కలిగించే ప్రమాద కరమైన వస్తువులు, ఉత్పత్తులు లేదా సేవల మార్కెటింగ్‌కి వ్యతిరేకంగా రక్షణ పొందే హక్కు.
2. అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నుండి వినియోగదారుని రక్షించడానికి, వస్తువుల, ఉత్పత్తుల లేదా సేవల

price of goods, products or services, as the case may be, so as to protect the consumer against unfair trade practices.

3. The right to be assured, wherever possible, access to a variety of goods, products or services at competitive prices.
4. The right to be heard and to be assured that consumers interests will receive due consideration at appropriate fora.
5. The right to seek redressal against unfair trade practices or restrictive trade practices or unscrupulous exploitation of consumers.
6. The right to consumer awareness.

### Think & Respond

- What is the use of consumer protection Acts?

### Do You Know?

- National consumer dispute redressal commission (NCDRC) was set up in 1988 under the consumer protection act 1986. Its head office is in New Delhi.
- Consumer help line number: National Toll-Free Number 1800-114000 or 14404.
- Every year $24^{th}$ December is observed as National Consumers Day in India.

Markets play a key role in human development. These markets serve as bridges to cultural change between different parts of the world and different countries. Thus leading to the formation of relationships between different parts of the world. They make the world a small village and create a sense of 'cosmopolitanism'. At the same time we must recognize the needs of global humanity and provide market opportunities to meet those needs. Only then will countries develop economically. Such an idea will greatly contribute to the economic development of our country.

## Glossary

- **Producer:** A person, a company or a country that grows or makes food, goods or materials.
- **Buyer:** A person whose job is to choose goods that will be sold in a large shop.
- **Trader:** A person who buys and sells
- **Wholesaler:** A person or company that sells goods in large quantities to other companies or people.
- **Retailer:** A person or business that sells goods to the public.
- **Consumer:** A person who buys goods or uses services.

యొక్క నాణ్యత, పరిమాణం, శక్తి, స్వచ్ఛత, ప్రామాణికత మరియు ధరల గురించి తెలియజేసే హక్కు.

3. వివిధ రకాల వస్తువులు, ఉత్పత్తులు మరియు సేవలను సాధ్యమైనంతవరకు పోటీ ధరలకు పొందగలం అనే భరోసా కల్పించే హక్కు.
4. వినియోగదారుల ప్రయోజనాలకు తగిన వేదిక వద్ద తగిన పరిశీలన లభిస్తుందని హామీ ఇచ్చే హక్కు.
5. అన్యాయమైన వాణిజ్య పద్ధతులు లేదా నిర్బంధిత వాణిజ్య పద్ధతులు లేదా వినియోగదారులు అసాంఘిక దోపిడీకి గురికావడానికి వ్యతిరేకంగా పరిష్కారం కోరుకునే హక్కు
6. "వినియోగదారుల అవగాహన" పొందే హక్కు.

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

- వినియోగదారుల రక్షణ చట్టాల ఉపయోగం ఏమిటి ?

### మీకు తెలుసా?

- వినియోగదారుల రక్షణ చట్టం 1986 ప్రకారం జాతీయ వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ (ఎన్.సి.డి.ఆర్.సి) 1988లో స్థాపించబడినది. దీని ప్రధాన కార్యాలయం కొత్త ఢిల్లీలో ఉంది.
- వినియోగదారుల హెల్ప్ లైన్ నెంబర్: నేషనల్ టోల్ ఫ్రీ నెంబర్ 1800-114000 లేదా 14404.
- ప్రతి సంవత్సరం డిసెంబర్ 24 ను భారతదేశం లో 'జాతీయ వినియోగదారుల దినోత్సవం' గా జరుపుకుంటారు.

మానవాభివృద్ధిలో మార్కెట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ మార్కెట్లు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలు మరియు వివిధ దేశాల మధ్య సాంస్కృతిక మార్పులకు వారధులుగా పనిచేస్తాయి. ఆవిదంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల మధ్య సంబంధాలు ఏర్పడటానికి ఇవి దారితీస్తాయి. ఇవి ప్రపంచాన్ని ఒక చిన్న గ్రామంగా మార్చి 'విశ్వమానవాళి' అనే భావనను కలిగిస్తాయి. అదే సమయంలో మనం ప్రపంచ మానవాళి అవసరాలను గుర్తించి, ఆ అవసరాలను తీర్చడానికి మార్కెట్ అవకాశాలను అందించాలి. అప్పుడే దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయి. అలాంటి ఆలోచన మనదేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది.

### పదకోశం

- **ఉత్పత్తిదారుడు:** ఆహారం,వస్తువులు లేదా సామాగ్రిని తయారు చేసే ఒక వ్యక్తి, ఒక కంపెనీ లేదా ఒక దేశం.
- **కొనుగోలుదారు:** వ్యాపార రీత్యా వస్తువులను పెద్దమొత్తం లో కొనుగోలు చేయువారు.
- **వ్యాపారి:** కొనుగోలు మరియు విక్రయించే వ్యక్తి.
- **టోకు వర్తకుడు:** వ్యక్తులకు లేదా సంస్థలకు పెద్దమొత్తంలో వస్తువులు విక్రయించు వ్యక్తి లేదా సంస్థ.
- **చిల్లర వర్తకుడు:** చిన్న మొత్తములో ప్రజలకు వస్తువులు విక్రయించే వ్యక్తి లేదా వ్యాపారం
- **వినియోగదారుడు:** వస్తువులను కొనుగోలు చేసే లేదా సేవలను వినియోగించుకొనే వ్యక్తి.

- **Credit:** An arrangement that you make, with a shop for example, to pay later for.
- **Occupation:** A job or profession.
- **Firm**: A business or company.
- **Fora:** Courts or tribunals that listen to the complaints of the public, and suggest actions to be taken.
- **Unscruputiouse:** Unethical or immoral

## Improve Your Learning

I. Answer the following questions.

1. What is a market? Briefly explain different types of markets.
2. "Weekly markets are gradually disappearing". Do you agree with this statement? If so, mention the reasons.
3. "Festival days increase sales", do you agree, support your answer.
4. Prepare a list of goods available in a weekly market and compare them with the goods available in neighbourhood markets.
5. What is the aim of Consumer protection act 2019?
6. Write any three consumer rights.
7. Prasad makes a living by selling his two buffalo milk. Can it be called business? If so, what advice would you give to expand his business on a large scale?

II. Choose the correct answer.

1. A person fixed a sum of amount in a national bank and is getting monthly income on it. This income return is known as, ( )
   A) Salary B) Rent C) Interest D) Commission

2. In which of the following markets, goods are available at cheaper rates. ( )
   A) Shopping Mall B) Weekly Markets C) E-Market D) Neighbour Markets

3. Which of the following goods has a demand in the international market? ( )
   A) Gold B) Jewellery C) Petroleum D) All the above

- క్రెడిట్ : కొనుగోలు చేసిన వస్తువులకు తరువాత చెల్లించే ఏర్పాటు.
- వృత్తి : జీవనోపాధికై చేసే పని లేదా ఉద్యోగం.
- సంస్థ: వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే యంత్రాంగం.
- వేదిక : ప్రజల ఫిర్యాదులను విని తీసుకోవాల్సిన చర్యలను సూచించే న్యాయస్థానాలు.
- అయోగ్యత : అనైతిక లేదా అన్యాయమైన

## మీ అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి

### 1. క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

1. మార్కెట్ అనగానేమి? వివిధ రకాల మార్కెట్ల గురించి సంక్షిప్తంగా వివరించండి.
2. "వారాంతపు సంతలు క్రమంగా అంతరిస్తున్నాయి", ఈ వ్యాఖ్య ను అంగీకరిస్తారా? అలా అయితే కారణాలు చెప్పండి.
3. "పండుగ రోజులలో అమ్మకాలు పెరుగుతాయి". మీరు అంగీకరిస్తారా? మీ సమాధానాన్ని సమర్థించండి.
4. వారాంతపు మార్కెట్లో లభించే వస్తువుల జాబితా తయారుచేసి పొరుగు మార్కెట్లలో లభించే వస్తువులతో పోల్చండి ?
5. వినియోగదారుల రక్షణ చట్టం 2019 యొక్క లక్ష్యం ఏమిటి?
6. ఏవైనా మూడు వినియోగదారుల హక్కులు రాయండి.
7. ప్రసాద్ తన రెండు గేదెల పాలను అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. దానిని వ్యాపారం అనవచ్చా? అలా అయితే, అతని వ్యాపారాన్ని పెద్ద ఎత్తున విస్తరించడానికి మీరు ఏమి సలహా ఇస్తారు?

### 2. సరి అయిన సమాధానాన్ని ఎన్నుకోండి.

1. ఒక వ్యక్తి ఒక జాతీయ బ్యాంక్ లో కొంత మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాడు. దానిపై అతనికి ప్రతి నెల కొంత ఆదాయం వస్తుంది, ఈ ఆదాయాన్ని ఏమంటారు. ( )

   అ) జీతం ఆ) అద్దె ఇ ) వడ్డీ డి) కమీషన్

2. క్రింద ఇవ్వబడిన మార్కెట్లలో, దేనిలో వస్తువులు చౌకగా లభిస్తాయి. ( )

   అ) షాపింగ్ మాల్ ఆ) వారాంతపు సంత ఇ) ఈ - మార్కెట్ డి) పరిసరాలలోని మార్కెట్

3. క్రిందివానిలో అంతర్జాతీయ మార్కెట్ కలిగి ఉన్న వస్తువులు ఏవి? ( )

   అ) బంగారం ఆ) ఆభరణాలు ఇ) పెట్రోలియం డి) పైవన్నీ

4. People who buy goods on large scale are known as, ( )

A) Wholesaler B) Retailer C) Trader D) None

5. For online shopping we can pay through the following method ( )

A) Net banking B) Credit Card C) Debit card D) All of these

## III. Match the following:

| ***Group -A*** | | ***Group- B*** |
|---|---|---|
| 1. Internet Banking | ( ) | A. Shopping Malls |
| 2. International Market | ( ) | B. Producer |
| 3. Farmer | ( ) | C. Petrolium |
| 4. Multinational Companies | ( ) | D. Digital Payments |
| | ( ) | E. Retaler |

A5Q4B8

## IV. Fill in the blanks with suitable words.

1. ________________ is the return for Land.
2. A person who buys goods and services is known as______________.
3. The persons who finally sell goods to consumers are known as__________ .
4. On which day we observe National consumers day_____________.

## Project Work

- Visit different e-commerce sites and collect the prices of the following goods and then compare them with one another.

  A. Laptop B. Cellular Phone C. Jeans Pants D. Pens E. Toys

- Visit a weekly market and collect information and then prepare a list of goods available in that market.
- Visit a shopping mall or rythu bazar and write your experience in brief.

4. పెద్దమొత్తంలో వస్తువులను కొనుగోలు చేసేవారిని క్రింది విధంగా పిలుస్తారు. ( )
అ) టోకువర్తకుడు ఆ) చిల్లర వర్తకుడు ఇ ) వ్యాపారి ఈ ) ఎవరూ కాదు

5. ఆన్‌లైన్ షాపింగ్‌కి మనం చెల్లింపులు క్రింది ఏ పద్ధతిలో చేయవచ్చు. ( )
అ) నెట్ బ్యాంకింగ్ ఆ) క్రెడిట్ కార్డ్ ఇ) డెబిట్ కార్డ్ ఈ) ఇవన్నీ

### 3. జతపరుచుము :

| గ్రూప్ ఎ | | గ్రూప్ బి |
|---|---|---|
| 1. ఇంటర్నెట్ బ్యాంకింగ్ | ( ) | ఏ. షాపింగ్ మాల్స్ |
| 2. అంతర్జాతీయ మార్కెట్ | ( ) | బి. నిర్మాత |
| 3. రైతు | ( ) | సి. పెట్రోలియం |
| 4. బహుళజాతి కంపెనీలు | ( ) | డి. డిజిటల్ చెల్లింపులు |
| | ( ) | ఈ. చిల్లరవర్తకుడు |

### 4. ఖాళీలను పూరించండి.

1. ____________________భూమికి లభించే ప్రతిఫలం.
2. వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేసే వ్యక్తిని ____________________ అంటారు
3. అంతిమంగా వినియోగదారులకి వస్తువులను అమ్మే వ్యక్తిని ____________________అంటారు.
4. జాతీయ వినియోగదారుల దినోత్సవం ను ____________________ రోజున జరుపుకుంటాం.

### ప్రాజెక్ట్ పని

- వివిధ ఈ-కామర్స్ సైట్‌లను సందర్శించి, కింది వస్తువుల ధరలను సేకరించి, వాటిని ఒకదానితో ఒకటి పోల్చండి.
  అ) ల్యాప్‌టాప్ ఆ) సెల్యులార్ ఫోన్ ఇ) జీన్స్ ప్యాంట్స్ ఈ) పెన్నులు ఉ) బొమ్మలు
- వారాంతపు మార్కెట్‌ని సందర్శించి, సమాచారాన్ని సేకరించి అక్కడ లభించే వస్తువుల జాబితాను తయారుచేయండి.
- ఏదైనా షాపింగ్ మాల్‌ని సందర్శించి, మీ అనుభవాన్ని క్లుప్తంగా వ్రాయండి.

A5Q4B8

# 13 Women change the world

## Learning Outcomes

*The learners*

- understand the role of women in global progress
- condemn discrimination against women
- appreciate the women who have succeeded in adverse circumstances.
- analyse the reasons why girls from different communities drop out of school in the middle.
- comment on how women fight for equality.

U9V4S4

## Key Concepts

Women change the world

1. Women
2. Discrimination
3. Breaking Stereotypes
4. Learning for change
5. School education
6. Raising awareness
7. Women's movement
8. Inspirational women



*Fig-13.1*

- What do you observe in the above picture? Have you ever seen this?
- Do you support the notion that women have the same abilities as men? Explain?

# 13 ప్రపంచ పరివర్తనలో మహిళలు

N9F1C6

**అభ్యసన ఫలితాలు**

**అభ్యాసకులు**

- ప్రపంచప్రగతిలో మహిళల పాత్రను అర్థం చేసుకుంటారు.
- మహిళలపట్ల గల వివక్షతను ఖండిస్తారు
- ప్రతికూల పరిస్థితులలోను విజయం సాధించిన మహిళలను ప్రశంసిస్తారు.
- వివిధవర్గాల బాలికలు పాఠశాలను మధ్యలోనే మానివేయడానికి గల కారణాలను విశ్లేషిస్తారు.
- సమానత్వం కోసం మహిళలు పోరాడే విధానాన్ని వ్యాఖ్యానిస్తారు.

**కీలక భావనలు**

1. మహిళలు
2. వివక్ష
3. మూసపద్ధతులను విచ్ఛిన్నం చేయడం
4. మార్పుకోసం అభ్యసనం
5. పాఠశాల విద్య
6. అవగాహన పెంచడం
7. మహిళా ఉద్యమం
8. స్ఫూర్తిదాయకమైన మహిళలు



చిత్రం - 13.1

- పై చిత్రంలో మీరు ఏమి గమనించారు? మీరు ఎప్పుడైనా ఇటువంటి దృశ్యాన్ని చూశారా?
- పురుషులతో సమానమైన సామర్థ్యాలు మహిళలకు ఉన్నాయనే భావనను మీరు సమర్థిస్తారా? వివరించండి?




Women have a high place in Indian culture. They excel in various fields. They play a vital role in the development of the country. The constitution of India gives equal rights without gender discrimination but in some areas discrimination against women still persists. It is unfortunate that even in the 21$^{st}$ century there are discriminatory conditions.

**Think & Respond**

Are the women in your area able to exercise their rights equally with men?

**Let's Do**

**Who perform what?**

In your area who is doing the below mentioned professions.

| Professions | Women | Men |
|---|---|---|
| Police | | |
| Doctor | | |
| Shop keeper | | |
| Farmer | | |
| Scientist | | |
| Driver | | |

From the above table, what is your observation?




భారతీయ సంస్కృతిలో మహిళలకు ఉన్నత స్థానం ఉంది. వారు అనేక రంగాల్లో రాణిస్తున్నారు. దేశాభివృద్ధిలో వీరిది కీలక పాత్ర. భారత రాజ్యాంగం లింగ వివక్ష లేకుండా అందరికీ సమాన హక్కులను ఇచ్చింది, కాని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మహిళలపై వివక్ష కొనసాగుతోంది. 21వశతాబ్దంలో కూడా వివక్షాపూరిత పరిస్థితులు ఉండడం విచారకరం.

**ఆలోచించండి & ప్రతిస్పందించండి**

మీ పరిసరాలలోని మహిళలు పురుషులతో సమానంగా తమ హక్కులను వినియోగించుకోగలుగుతున్నారా?

**మనం చేద్దాం**

**ఎవరు ఏ పనులు చేస్తారు?**

మీ ప్రాంతంలో క్రింద ఇవ్వబడిన పనులను ఎవరు నిర్వహిస్తారు.

| వృత్తులు | మహిళలు | పురుషులు |
|---|---|---|
| పోలీసు | | |
| వైద్యం | | |
| అంగడి నిర్వహకుడు | | |
| వ్యవసాయం | | |
| శాస్త్రవేత్త | | |
| డ్రైవర్ | | |

పై పట్టిక నుండి మీరు ఏమి గమనించారు.

## Think & Respond

- Which of the above tasks do you think men can only do?
- Which of the above tasks do you think women can only do?
- Is it fair to assume that women cannot do what men do? Why?

## Do You Know?

83.6 percent of working women in India are engaged in agricultural work. Their work includes planting, weeding, harvesting and threshing. Yet, when we think of a farmer we only think of a man Source: NSS 61st Round (2004-05)



*Fig-13.2*

We have made remarkable progress in the fields of science and technology. We are travelling to space. We are able to prevent infectious diseases and natural disasters and live comfortably. But discrimination against women continuous and they face many obstacles in getting equal opportunities.

**Observe the below situations:**

**Situation - 1**

Dussehra holidays were given. Dharani asked her mother to go to Grandmother's village "I don't know, ask dad" said mother. Dharani asked her father. "The girl should not go alone. Go with your younger brother" said father.

- **What does the above scene convey?**
- **Is the notion that girls cannot travel alone justifiable?**



**Situation - 2**

Rangayya and Rajamma work as construction workers. Rangayya is given Rs.500 per day but Rajamma is given only Rs.300.

- **Is it fair for women to be paid less than men for equal work? Why?**



### ఆలోచించండి & ప్రతిస్పందించండి

- పైన పేర్కొన్న పనులలో ఏవి పురుషులు మాత్రమే చేయగలరని మీరు అనుకుంటున్నారు?
- పైన పేర్కొన్న పనులలో ఏవి మహిళలు మాత్రమే చేయగలరని మీరు అనుకుంటున్నారు?
- పురుషులు చేసే పనులు మహిళలు చేయలేరని అనుకోవడం సమంజసమా? ఎందుకు?

### మీకు తెలుసా?

భారతదేశంలో 83.6 శాతం మంది శ్రామిక మహిళలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. వారు నాట్లు వేయడం, కలుపుతీయడం, పంటకోయడం మరియు నూర్పిడి చేయడం వంటి పనులు చేస్తారు. అయితే, వ్యవసాయం గురించి ఆలోచించినప్పుడు మనం మగవారిని మాత్రమే గుర్తుకు తెచ్చుకుంటాం.

మూలం : NSS 61వ రౌండ్ (2004-05)



చిత్రం - 13.2

మనం శాస్త్ర సాంకేతిక రంగాలలో విశేషమైన ప్రగతి సాధించాము. అంతరిక్ష యాత్రలు చేస్తున్నాము. అంటువ్యాధులను, ప్రకృతి విపత్తులను నిలువరించి సౌకర్యవంతంగా జీవించగలుగుతున్నాము. అయినప్పటికీ స్త్రీల పట్ల వివక్ష కొనసాగుతూనేఉంది. వారు సమానావకాశాలు పొందడంలో అనేక ఆటంకాలు ఎదురవుతూనే ఉన్నాయి. **క్రింది సన్నివేశాలను పరిశీలించండి.**

**సన్నివేశం 1**

దసరాసెలవులువచ్చాయి. ధరణి వాళ్ళ అమ్మమ్మ గారి ఊరు వెళ్తానని వాళ్ళ అమ్మని అడిగింది "నాకు తెలియదు, నాన్నని అడగు" అంది అమ్మ. ధరణి వాళ్ళ నాన్నని అడిగింది. "అమ్మాయి ఒంటరిగా వెళ్ళకూడదు. తమ్ముడితో వెళ్ళు" అన్నాడు నాన్న.

- **పై సన్నివేశం ఏమి తెలియజేస్తుంది?**
- **బాలికలు ఒంటరిగా ప్రయాణించలేరనే భావన సమర్థనీయమేనా?**



**సన్నివేశం 2**

రంగయ్య, రాజమ్మ భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. రంగయ్యకు రోజుకు రూ.500 ఇస్తున్నారు. రాజమ్మకు రూ. 300 మాత్రమే ఇస్తున్నారు.

- **సమాన పనికి పురుషులకంటే స్త్రీలకు తక్కువవేతనం ఇవ్వడం సమంజసమేనా? ఎందుకు?**



**Situation - 3**



Vinay passed with good marks in tenth class. He told his father that he would join Hotel management course. "That is a course for girls. Why do you choose it? Join course that can be useful to become Engineer or Doctor" Father said.

- **Is it fair to divide the courses taken by female and the courses taken by male? Is there a difference in education on the basis of gender?**

**Situation - 4**



Bhavana and Sailaja passed 10th class Bhavana told her parents that she would study well to become a collector. They admitted Bhavana in a reputed college. Sailaja also said the same to her parents. But her parents said that the higher education for women was unnecessary and they would marry her.

- **What do you think is the reason for the differences in the way parents think?**
- **Why the girl was not supported to continue her studies?**

There are certain views in our society and families towards female. The family does not value their ideas and opinions. Discrimination is even more severe in illiterate families. In some cases even educated people do not agree to give equal priority to women. It is considered good to follow rituals that come from the past. These stereotypes tend to hinder the development of women.

**Think & Respond**

- What can be done to overcome these challenges in the family and the community?

## Breaking stereo types

Let's learn about women who have stood up against the stereo type thinking and succeeded in overcoming adversity with their confidence.

## సన్నివేశం 3

వినయ్ పదవతరగతిలో మంచి మార్కులతో పాసయ్యాడు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులో చేరతానని తండ్రికి చెప్పాడు. "అది అమ్మాయిల చదువు. దానిని నువ్వు చదవడం ఏమిటి? ఇంజనీరు లేదా డాక్టర్ కావడానికి ఉపయోగపడే కోర్సులో చేరు" అని తండ్రి చెప్పాడు.



- **ఆడవారు చదివే కోర్సులు, మగవారు చదివే కోర్సులు అని విభజించడం సమంజసమేనా? చదువుల్లో వ్యత్యాసం ఉంటుందా?**

## సన్నివేశం 4

భావన, శైలజ 10వ తరగతి ఉత్తీర్ణులైనారు. బాగా చదివి కలెక్టర్ అవుతానని భావన తన తల్లిదండ్రులకు చెప్పింది. వారు భావనను ఓ ప్రముఖ కళాశాలలో చేర్చారు. శైలజ కూడా అలాగే తల్లిదండ్రులతో చెప్పింది. అయితే ఆడపిల్లలకు ఉన్నతచదువులు అనవసరమని, ఆమెకు పెళ్లిచేస్తామని ఆమె తల్లిదండ్రులు చెప్పారు.





- **తల్లిదండ్రులు ఆలోచించే విధానాలలో గల వ్యత్యాసమునకు కారణమేమిటని మీరు అనుకుంటున్నారు?**
- **బాలిక చదువును కొనసాగించడానికి ఎందుకు మద్దతు లభించలేదు ?**

ఆడపిల్లల పట్ల మన సమాజంలో, కుటుంబాలలో కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. మగ పిల్లలకు ఇచ్చినంత ప్రాధాన్యత ఆడపిల్లలకు ఉండదు. వారి ఆశలకు, ఆలోచనలకు, అభిప్రాయాలకు కుటుంబం విలువ ఇవ్వదు. నిరక్షరాస్యులైన కుటుంబాలలో ఈ వివక్ష మరింత కఠినంగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో చదువుకున్నవారు కూడా మహిళలకు సమాన ప్రాధాన్యతను ఇవ్వడానికి అంగీకరించరు. గతకాలం నుండి వస్తున్న ఆచారాలను పాటించడం మంచిది అని భావిస్తారు. ఈ మూస ధోరణులు మహిళల అభివృద్ధికి ఆటంకంగా పరిణమిస్తున్నాయి.

### ఆలోచించండి & ప్రతిస్పందించండి

- కుటుంబంలో, సమాజంలో ఎదురవుతున్న ఈ సవాళ్లను అధిగమించడానికి ఏమి చేయాలి?

## మూస పద్ధతులను విచ్ఛిన్నం చేయడం.

మూసపద్ధతి ఆలోచనకు వ్యతిరేకంగా నిలబడి, తమ ఆత్మవిశ్వాసంతో కష్టాలను అధిగమించి విజయం సాధించిన మహిళల గురించి తెలుసుకుందాం.

Ramya likes technical education. So she joined in polytechnic and selected Mechanical Engineering course. Many people discouraged her that the girls would not succeed in that course. But she read with perseverance and passed. She got a higher post in the railways. Proved that girls can achieve anything.





Madhuri lost her husband at an early age. She has two children. she drives an auto to support the family. Some were making fun of her and criticised that she cannot manage. She faced them with boundless courage and made her children highly educated. She was a hero for many women.

Gita was seriously injured in a road accident and confined to a wheel chair. Every one discouraged her. But Gita did not get demotivated instead she started her own business with the financial help of the government. She successfully managed the business and received praise from everyone. She proved that it is possible to reach higher positions despite all odds.



Education plays a major role in getting rid of stereo types. Government provides many facilities for Girls education. However, girls from Dalit, tribal, poor families are still deprived of education because of various socio economic reasons.

**Let's Do**

- Gather information about the women in your area who have broken the stereo types and achieved success. Discuss in your class room.
- Read the poem 'Anadha' written by sri Gurram Jashuva

### Learning for change

In the past, younger ones in a family learnt the work that their families or elders did. For girls the situation was worse. Sons were taught to read and write and daughters were sent away in marriage. Role of women in the past was mere caretaker.



రమ్యకు సాంకేతిక విద్య అంటే ఇష్టం. అందుకని పాలిటెక్నిక్ కోర్సులో చేరింది. మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సును ఎంపికచేసుకుంది. అయితే ఇలాంటి కోర్సులో అమ్మాయిలు రాణించరని చాలామంది ఆమెను నిరుత్సాహపరిచారు. కానీ పట్టుదలతో చదివి ఉత్తీర్ణురాలైంది.ఆమెకు రైల్వేలో ఉన్నత ఉద్యోగం లభించింది. ఆడపిల్లలు ఏదైనా సాధించగలరని నిరూపించింది.



మాధురి చిన్నతనంలోనే భర్తను కోల్పోయింది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె కుటుంబ పోషణ కోసం ఆటో నడుపుతుంది. కొందరు ఆమెను ఎగతాళి చేస్తూ హేళనగా మాట్లాడేవారు. వాటిని ఎనలేని ధైర్యంతో ఎదుర్కొని తన పిల్లలను ఉన్నత చదువులు చదివించింది. ఆమె ఎంతో మంది మహిళలకు ఆదర్శమైనది.

గీత రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చక్రాల కుర్చీకే పరిమితమైంది. ఆమెను అందరూ నిరుత్సాహపరిచేవారు. కానీ గీత నిరాశ చెందకుండా ప్రభుత్వ ఆర్థిక సహకారంతో సొంతంగా వ్యాపారం ప్రారంభించింది. విజయవంతంగా వ్యాపారాన్ని నిర్వహించి అందరి ప్రశంసలు పొందింది.ఎన్ని శారీరక వైకల్యాలు ఉన్నా మానసికంగా దృఢంగా ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకోవడం సాధ్యమని నిరూపించింది.



మూసధోరణులనుండి విముక్తిపొందడంలో విద్య ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వాలు బాలికలవిద్యకోసం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నాయి. అయినప్పటికీ దళిత, గిరిజన, నిరుపేద కుటుంబాలకి చెందిన బాలికలు విద్యకు దూరంగానే ఉన్నారు. దీనికి వివిధ సాంఘిక ఆర్థిక పరిస్థితులే కారణం.

### మనం చేద్దాం

- మీ ప్రాంతంలో మూస పద్ధతులను విచ్ఛిన్నం చేసి విజయం సాధించిన మహిళల గురించి సమాచారాన్ని సేకరించండి. మీ తరగతి గదిలో చర్చించండి.
- శ్రీ గుఱ్ఱం జాషువా రచించిన 'అనాథ' పద్యంను చదవండి.

### పరివర్తన కోసం నేర్చుకోవడం:

గతంలో చాలాకొద్దిమంది పిల్లలు పాఠశాలకు వెళ్లేవారు. చాలామంది పిల్లలు తమ కుటుంబాలు లేదా పెద్దలు చేసిన పనిని నేర్చుకునేవారు. బాలికల పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. బాలికలకు వివాహం చేసి పంపేసేవారు. కుమ్మరి, బట్టలు నేయడం మరియు చేతిపనులవంటి నైపుణ్యాలు నేర్పించిన కుటుంబాలలో కూడా, కుమార్తెలు మరియు మహిళలను కేవలం సహాయకారులుగా మాత్రమే చూసేవారు

In the nineteenth century, many new ideas about education and learning emerged. Schools were established and modern education was taught. But there was a lot of opposition to educating girls even then. Yet many women and men made efforts to open schools for girls. Now as more and more children enter school every year. We began to think that it is normal for all children to go to school. Going to school become a fundametal right to children no matter boy or a girl.

**Do You Know?**

Jyothiba Phule and Savithribai Phule

**Let's Do**

Discuss the reasons why girls drop out of school in your village.

**Explore**

Find out about the 'Beti Bachao Beti Padhao' campaign.

**Women's movement;**

Women and girls now have the right to study and go to school. There are other spheres like legal reform, violence and health – where the situation of women and girls has improved. These changes have not happened overnight. Women individually and collectively have struggled to bring about these changes. This struggle is known as the women's movement.

For example the women in Andhra Pradesh started anti-arrack movement, because of their struggle government banned arrack in 1993.

As a result of the movement for girl self-esteem, toilets have been setup exclusively for girls in schools and toilets have been built in every house.

**Do You Know?**

On 8th March, International women's day is celebrated.



**Think & Respond**

How women's rights movements have contributed to the realization of women's rights?

పంతొమ్మిదవ శతాబ్దంలో విద్య మరియు అభ్యాసం గురించి అనేక కొత్త ఆలోచనలు ఆవిర్భవించాయి. పాఠశాలలు ప్రారంభించి అధునాతన విద్యను బోధించారు. కానీ అప్పటికి కూడా ఆడపిల్లలు చదువుకోవడం పట్ల చాలా వ్యతిరేకత ఉండేది. అప్పటికీ చాలామంది మహిళలు మరియు పురుషులు, బాలికల కోసం పాఠశాలలు తెరవడానికి ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు ప్రతి సంవత్సరం ఎక్కువమంది పిల్లలు పాఠశాలలో ప్రవేశిస్తున్నందున పిల్లలందరూ పాఠశాలకు వెళ్లడం మామూలే అని మనం అనుకోవడం ప్రారంభించాము. పాఠశాలకు వెళ్లడం అనేది బాల బాలికల యొక్క ప్రాథమిక హక్కు.

**మీకు తెలుసా?**

జ్యోతిభాపూలే మరియు సావిత్రీభాయి పూలే

**మనం చేద్దాం**

మీ గ్రామంలో బాలికలు బడి మానేయడానికి గల కారణాలను చర్చించండి.

**అన్వేషించండి**

2015 లో ప్రారంభించిన 'బేటీ బచావో బేటీ పఢావో' ప్రచారం గురించి తెలుసుకోండి.

**మహిళాఉద్యమం**

మహిళలు మరియు బాలికలకు చదువుకునే మరియు పాఠశాలకు వెళ్లే హక్కు ఉంది. ఇతర అంశాలు ఐన హింస మరియు ఆరోగ్యం వంటి రంగాలలో న్యాయపరమైన సంస్కరణలు జరిగి, మహిళలు మరియు బాలికల పరిస్థితి మెరుగుపడింది. ఈ మార్పులు అనుకోకుండా జరిగినవి కావు. ఈ మార్పులను తీసుకురావడానికి మహిళలు వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా పోరాటం చేశారు. ఈ పోరాటాన్నే మహిళా ఉద్యమం అంటారు.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు చేసిన సారా వ్యతిరేక ఉద్యమ ఫలితంగా 1993వ సంవత్సరంలో ప్రభుత్వం సారాను నిషేదించింది.

ఆడపిల్లల ఆత్మగౌరవం కోసం జరిగిన ఉద్యమాల ఫలితంగా పాఠశాలలో ఆడపిల్లలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి ఇంటా మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది.

**మీకు తెలుసా?**

మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటాము.



**Think & Respond**

మహిళా హక్కుల ఉద్యమాలు మహిళా హక్కుల సాధనకు ఎలా దోహదపడ్డాయి?

Some women around us are achieving goals by over comming obstacles. Let us read about those inspiring women personalities

## Inspirational Women

### Kadambari Ganguly, ChandramukhiBasu

Kadambari Ganguly (1861 to 1923) and Chandramukhi Basu (1860-1944) were the first two female graduates in India. They also took part in the Bengal Cultural Revolution during the British colonial period. Kadambari Ganguly was the first South Asian woman physician to graduate in Western medicine in India. Chandramukhi Basu served as a lecturer and principal at Betune College. Both have been a great inspiration to women's education in India.



Chandramukhi Basu, Kadambari Ganguly

### Janaki Ammal Edavalath Kakkar

Janaki Ammal Edavalath kakkar is best known as the Director General of the Botanical Survey of India. She received an Honors degree in Botany from the Presidency College in 1921 and continued her scientific research in cytogenetics, a branch of genetics related to chromosomes. She was awarded Padma Shri in 1977. Janaki Ammal Edavalat Kakkar is the first Indian woman scientist to receive the Padma Shri award.



### Kalpana Chawla

Kalpana Chawla, an Indian-American astronaut, was born on July 1, 1961, into a middle-class family in Karnal, Haryana. After graduating, she became the Vice President of Overseas Methods at NASA Ames Research Center. She was the first Indian woman to enter space. She died due to the failure of the STS-107 mission in the atmosphere on February 1, 2003. In recognition of her talent, the US government awarded her the Congressional Space Medal of Honor and the NASA Distinguished Service Medal.



మన చుట్టూ వున్న కొంతమంది మహిళలు అడ్డంకులను అధిగమించి తమ లక్ష్యాలను సాధిస్తున్నారు. ఆ స్ఫూర్తిదాయక మహిళల వ్యక్తిత్వాల గురించి మనం తెలుసుకుందాం.

## స్ఫూర్తిదాయక మహిళలు :

### కాదంబరి గంగూలి - చంద్రముఖి బసు


చంద్రముఖి బసు - కాదంబరి గంగూలి

కాదంబరి గంగూలి (1861 నుండి 1923) మరియు చంద్రముఖి బసు (1860-1944) భారతదేశంలోని మొదటి ఇద్దరు మహిళా గ్రాడ్యుయేట్లు. బ్రిటిష్ వలస కాలంలో జరిగిన బెంగాల్ సాంస్కృతిక విప్లవంలో కూడా వారు పాల్గొన్నారు. భారతదేశంలో పాశ్చాత్య వైద్యంలో పట్టా పొందిన మొదటి దక్షిణాసియా మహిళా వైద్యురాలు కాదంబరి గంగూలీ. చంద్రముఖి బసు బెతున్ కళాశాలలో లెక్చరర్గా మరియు ప్రిన్సిపాల్గా పనిచేశారు. భారతదేశంలో మహిళల విద్యకు వీరిద్దరూ ఎంతో స్ఫూర్తినిచ్చారు.

### జానకి అమ్మాళ్ ఎడవళత్ కక్కర్



జానకి అమ్మాళ్ ఎడవళత్ కక్కర్ బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్గాపదవిని చేపట్టి ప్రసిద్ధి చెందారు. ఆమె 1921లో ప్రెసిడెన్సీ కళాశాల నుండి వృక్షశాస్త్రంలో ఆనర్స్ డిగ్రీని పొంది క్రోమోజోమ్‌లు కణ ప్రవర్తన మరియు ఫైటోజియోగ్రఫీకి ఎలా సంబంధం కలిగి ఉంటాయనే దానితో సంబంధం ఉన్న జన్యుశాస్త్రం యొక్క విభాగం అయిన సైటోజెనెటిక్స్‌లో శాస్త్రీయ పరిశోధనను కొనసాగించి చెరకు మరియు వంకాయపై విస్తృతంగా పరిశోధనలు చేశారు. ఆమె 1977వ సంవత్సరంలో పద్మశ్రీ అవార్డును పొందారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న మొదటి భారతీయ మహిళా శాస్త్రవేత్త జానకి అమ్మాళ్ ఎడవళత్ కక్కర్.

### కల్పనా చావ్లా



కల్పనా చావ్లా, ఒక భారతీయ-అమెరికన్ వ్యోమగామి, జూలై 1, 1961న హర్యానాలోని కర్నాల్‌లో మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. గ్రాడ్యుయేషన్ తర్వాత, ఆమె నాసా యొక్క అమెస్ రీసెర్చ్ సెంటర్‌లో ఓవర్సీస్ మెథడ్స్‌కు వైస్ ప్రెసిడెంట్ అయ్యారు. ఈమె అంతరిక్షంలోకి అడుగుపెట్టిన తొలి భారతీయ మహిళ. ఫిబ్రవరి 1, 2003న వాతావరణంలో STS-107 మిషన్ వైఫల్యం కారణంగా ఆమె మరణించింది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా అమెరికాప్రభుత్వం ఆమెకు కాంగ్రెషనల్ స్పేస్ మెడల్ ఆఫ్ ఆనర్ మరియు నాసా విశిష్ట సేవా పతకాన్ని ప్రదానం చేసింది.

## Mithali Raj



Mithali Raj is India's greatest female batswoman who has reached many milestones in her two-decade international career. Mithali is the highest run-scorer in women's international cricket. She is the only woman cricketer to cross the 7,000-run mark in women's ODIs. She was born in Jodhpur, Rajasthan on December 3, 1982, she started training in cricket during her school days. Mithali was selected for the Indian team at the age of seventeen. Her admirable performances earned her the tagline "Lady Sachin". Mithali Raj is currently the highest run-scorer in women's international cricket. She was awarded Khelratna.

## Pranjal Patil



Pranjal Patil from Ulhasnagar, Maharashtra is the first visually challenged IAS officer in India. In October 2019, she took over as Sub Collector in Thiruvananthapuram, Kerala. Pranjal Patil pursued her dreams despite her blindness from a very young age. She was not afraid of her miserable condition. Weakness has her desire to serve the country resulted in clearing civil services exams conducted by UPSC in 2017. She was ranked 124th and proved that she can overcome all obstacles through willpower and hardwork.

## Seema Rao



Seema Rao has achieved what no other Indian woman has done so far. She is the country's first woman commando trainer. In partnership with her husband, Major Deepak Rao, she has trained over 15,000 soldiers in close-quarter battles. Also qualified as a professional medical doctor, she possesses an MBA in crisis management. To top it all, she is one of only 10 women in the world who are trained in Jeet Kune Do - a form of martial arts developed by Bruce Lee.

## మిథాలీ రాజ్



మిథాలీ రాజ్ తన రెండు దశాబ్దాల అంతర్జాతీయ కెరీర్‌లో అనేక మైలు రాళ్లను చేరుకున్న భారతదేశపు గొప్ప మహిళా బ్యాట్స్‌ఉమెన్. మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణి మిథాలీ. మహిళల వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో 7,000 పరుగుల మార్కును అధిగమించిన మహిళా క్రికెటర్ ఆమె మాత్రమే. 1982వ సంవత్సరంలో డిసెంబర్3 వ తేదిన రాజస్థాన్‌లోని జోద్ పూర్లో జన్మించిన ఆమె చదువుకునే రోజుల్లోనే క్రికెట్‌లో శిక్షణ తీసుకోవడం ప్రారంభించింది. మిథాలీ పదిహేడేళ్ల వయసులో భారత జట్టుకు ఎంపికైంది.ఆమె ప్రశంసనీయమైన ప్రదర్శనలు ఆమెకు "లేడీ సచిన్" అనే ట్యాగ్‌ని సంపాదించిపెట్టాయి. ప్రస్తుతం మిథాలీ రాజ్ మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా ప్రసిద్ధి పొందింది. ఆమెకు ఖేల్‌రత్న పురస్కారం లభించింది.

## ప్రాంజల్ పాటిల్



మహారాష్ట్రలోని ఉల్హాస్ నగర్‌కు చెందిన ప్రాంజల్ పాటిల్ భారతదేశంలో మొదటి దృష్టి లోపం ఉన్న IAS అధికారిణి. 2019 అక్టోబర్‌లో కేరళలోని తిరువనంతపురంలో సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. చాలా చిన్న వయస్సు నుండి అంధత్వం ఆటంకంగా ఉన్నప్పటికీ ప్రాంజల్ పాటిల్ తన కలలను కొనసాగించింది. ఆమె తన దయనీయ పరిస్థితికి భయపడలేదు. దేశానికి సేవ చేయాలనే ఆమె కోరికను ఆమె బలహీనత నిరోధించలేకపోయినది. 2017లో UPSC నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షలలో ఆమె కఠోర దీక్షతో 124వ ర్యాంక్‌ను సాధించి, సంకల్ప బలం ఉంటే అన్ని అవరోధాలను అధిగమించవచ్చని నిరూపించింది.

## సీమా రావు



ఇప్పటి వరకు ఏ భారతీయ మహిళ సాధించనిది సీమా రావు సాధించింది. సీమా రావు దేశంలోనే తొలి మహిళా కమాండో ట్రైనర్. ఆమె భర్త మేజర్ దీపక్ రావు భాగస్వామ్యంతో, ఆమె 15,000 మంది సైనికులకు క్లోజ్-క్వార్టర్ యుద్ధాల్లో శిక్షణ ఇచ్చింది. ప్రొఫెషనల్ మెడికల్ డాక్టర్‌గా కూడా అర్హత పొందింది, ఆమె సంక్షోభ నిర్వహణలో MBA కలిగి ఉంది. బ్రూస్ లీ అభివృద్ధి చేసిన మార్షల్ ఆర్ట్స్‌లో జీత్ కునే డోలో శిక్షణ పొందిన ప్రపంచంలోని 10 మంది మహిళలలో ఆమె ఒకరు.

## Rajkumari Devi



Rajkumari Devi, a farmer from Bihar, rode a bicycle in many villages and shared her experiences on kitchen farming with a rural woman who instilled a sense of entrepreneurship. Her goal is to show how women can become financially independent through agriculture and small businesses. To this end, Rajkumari has started a non-profit center called Anandpur Jyothi, which collects fresh produce from various SHG-driven farms and takes it to a group of women who use it to make processed products such as jellies, jams and pickles. She was honored with the Padma Shri award in 2019 for her services.

## Vandana Shiva



Vandana Shiva is an environmentalist and environmental rights activist, and founder of the Research Foundation for Science, Technology and Ecology. It's an independent research organization that conducts research on environmental and social issues. Vandana's efforts led to the formation of a national movement called Navadhanya to protect the diversity and integrity of living resources, especially indigenous seeds. She received the Right Livelihood Award in 1993 and the Sydney Peace Prize in 2010.

## Laxmi Agarwal



Laxmi Agarwal is an acid attack survivor. She fights for the rights of acid attack victims. She was attacked with acid in 2005, at age 15, by a 32-year-old man. Her petition led the Supreme Court to order the central and state governments to regulate the sale of acid, and the Parliament to make prosecutions of acid attacks easier to pursue. She is the director of Chhanv Foundation, an NGO dedicated to helping the survivors of acid attacks in India. Laxmi received a 2014 International Women of Courage award by US First Lady Michelle Obama. She was also chosen as the NDTV Indian of the Year.

## రాజ్‌కుమారి దేవి



బీహార్‌కు చెందిన రాజ్‌కుమారి దేవి అనే రైతు అనేక గ్రామాలలో సైకిల్‌పై తిరుగుతూ వంటగది వ్యవసాయంపై తన అనుభవాలను గ్రామీణ మహిళలతో పంచుకొని వారిలో వ్యవస్థాపకత స్ఫూర్తిని నింపింది. వ్యవసాయం మరియు చిన్న తరహా వ్యాపారాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎలా స్వతంత్రంగా మారగలరో చూపించడమే ఆమె లక్ష్యం. దీనికోసం రాజ్‌కుమారి ఒక లాభాపేక్షలేని ఆనంద్‌పూర్ జ్యోతి అనే సెంటర్‌ను ప్రారంభించింది, ఇది వివిధ SHG–నడపబడుతున్న వ్యవసాయ క్షేత్రాల నుండి తాజా ఉత్పత్తులను సేకరించి, జెల్లీలు, జామ్‌లు మరియు ఊరగాయలు వంటి ప్రాసెస్ చేయబడిన ఉత్పత్తులను తయారుచేసే మహిళల సమూహం దగ్గరకు తీసుకువెళ్లింది. ఆమె సేవలకు గాను 2019లో పద్మశ్రీ అవార్డుతో సత్కరించారు.

## వందనా శివ



వందనా శివ ఒక పర్యావరణ వేత్త మరియుపర్యావరణ హక్కుల కార్యకర్త, మరియు రీసెర్చ్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఎకాలజీ వ్యవస్థాపకురాలు. ఇది పర్యావరణ మరియు సామాజిక సమస్యలపై పరిశోధన చేసే స్వతంత్ర పరిశోధనా సంస్థ.వందన ప్రయత్నాలుజీవన వనరుల వైవిధ్యం మరియు సమగ్రతను, ముఖ్యంగా స్థానిక విత్తనాలను రక్షించడానికి నవధాన్య అనే జాతీయ ఉద్యమం ఏర్పడటానికి దారితీశాయి. ఆమె 1993లో రైట్ లైవ్లీహుడ్ అవార్డును మరియు 2010 సిడ్నీ శాంతి బహుమతిని అందుకుంది.

## లక్ష్మీ అగర్వాల్



లక్ష్మీ అగర్వాల్ యాసిడ్ దాడి బాధితురాలు. ఆమె యాసిడ్ దాడి బాధితుల హక్కుల కోసం పోరాడుతుంది. 2005వ సంవత్సరంలో, 15 ఏళ్ల వయస్సులో ఉన్న ఆమెపై 32 ఏళ్ల వ్యక్తి యాసిడ్‌తో దాడి చేశాడు. యాసిడ్ విక్రయాలను నియంత్రించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని, యాసిడ్ దాడులపై విచారణను సులభతరం చేసేలా పార్లమెంటును ఆదేశించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆమె భారతదేశంలో యాసిడ్ దాడుల నుండి బయటపడిన వారికి సహాయం చేయడానికి అంకితమైన NGO ఛన్వ్ ఫౌండేషన్‌కు డైరెక్టర్. లక్ష్మి US ప్రథమ మహిళ మిచెల్ ఒబామాచే 2014 ఇంటర్నేషనల్ ఉమెన్ ఆఫ్ కరేజ్ అవార్డును అందుకుంది. ఆమె NDTV ఇండియన్ ఆఫ్ ది ఇయర్‌గా కూడా ఎంపికైంది.

## Addala Suryakala



Addala Suryakala is from Srikakulam district. Her husband fell ill and it was difficult to manage home. Even the rent of the house could not be paid. With the help of NABARD she learned modern techniques in the manufacture of bronze and brassware, and became proficient in engraving on lightweight modern utensils. It has been able to expand its business nationally and internationally, providing employment to many. She was an ideal for many women with her perseverance, hard work, and philosophy of changing over time.

## Nandini Harinath



Nandini Harinath is a rocket scientist at the ISRO (Indian Space Research Organization) Satellite Center in Bangalore. Nandini has been with ISRO for the last 20 years. She has served on the Mars Orbiter Mission Mangalayan, Project Manager, Mission Designer and Deputy Director of Operations. She has served in 14 missions at ISRO for 20 years.

## Archana Soreng



Archana Soreng, a tribal girl from Odisha. She holds a degree in Political Science from Patna Women's College and a Master's Degree from the Tata Institute of Social Sciences, Mumbai. She later joined an NGO called 'Vasundhara' in Odisha and organized awareness programs on forests and environmental protection. Her articles on tribal traditions, the measures they take to protect the environment, and the difficulties involved have been published on national and international websites. As a result, she has been selected by as one of the seven members of the Youth Advisory group on climate change to provide solutions to the climate crisis and rendering her services internationally.

**For teachers**

**Read the book "ENCHUKONE DAARILO" written by Mahanaz Aufkhami.**

### అద్దాల సూర్యకళ



అద్దాల సూర్యకళ శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు. ఈమెభర్త అనారోగ్యం బారిన పడటంతో ఇంటి నిర్వహణ కష్టమైంది. ఇంటి అద్దె కూడా చెల్లించలేని పరిస్థితి. దీనితో సూర్యకళ, నాబార్డ్ సహాయంతో కంచు, ఇత్తడి వస్తువుల తయారీపై ఆధునిక మెలకువలు తెలుసుకొని, తక్కువ బరువుండే ఆధునిక పాత్రలకు నగిషీలద్దడంలో తర్ఫీదు పొంది, సంప్రదాయ వస్తువులతో పాటు తక్కువ బరువుండే పూలసజ్జలు, దేవస్థానం వస్తువులు, దేవతామూర్తులు, పూలకుండీలు, ఉర్లి, బంధనం వంటి వివిధ రకాల వస్తువులతో వ్యాపారం ప్రారంభించి తన జీవితాన్ని తీర్చిదిద్దుకోవడమే కాక ఎంతోమందికి ఉపాధిని అందిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయికి తన వ్యాపారాన్ని విస్తరించగలిగింది. ఈమె పట్టుదల, శ్రమ, కాలానుగుణంగా మారే తత్వంతో ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచింది.

### నందిని హరినాథ్



నందిని హరినాథ్ బెంగుళూరులోని ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్) శాటిలైట్ సెంటర్‌లో రాకెట్ శాస్త్రవేత్త. నందిని గత 20 సంవత్సరాలుగా ఇస్రోలో పనిచేస్తున్నారు. ఆమె మార్స్ ఆర్బిటర్ మిషన్ మంగళయాన్‌కి ప్రాజెక్ట్ మేనేజర్, మిషన్ డిజైనర్ మరియు డిప్యూటీ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆమె ఇస్రోలో 20 ఏళ్లుగా 14 మిషన్లలో పనిచేశారు.

### అర్చనా సోరెంగ్



అర్చనా సోరెంగ్, ఒడిశాకు చెందిన గిరిజన యువతి. ఈమె పాట్నా మహిళా కళాశాల నుంచి పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ, ముంబయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నుంచి మాస్టర్స్ డిగ్రీ చేసింది. తర్వాత ఒడిశాలోని 'వసుంధర' అనే ఎన్‌జీఓలో చేరి అడవులు, పర్యావరణ పరిరక్షణపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో గిరిజన సాంప్రదాయాలు వారు పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు, అందులోని ఇబ్బందుల గురించి ఆమె రాసిన కథనాలు జాతీయ, అంతర్జాతీయ వెబ్‌సైట్లలో ప్రచురితమయ్యాయి. ఫలితంగా ఈమె ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఎంపిక చేసిన వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి పరిష్కారాలను అందించే యువజన సలహా సంఘ సభ్యులు 'యంగో' లోని ఏడుగురు సభ్యులలో ఒకరిగా ఎంపికై తన సేవలను అంతర్జాతీయ స్థాయిలో అందిస్తున్నారు.

ఉపాధ్యాయుల కొరకు

**మహనాజ్ అఫ్ఖామి రచించిన పుస్తకం 'ఎంచుకునే దారిలో' చదవవలెను.**

Empowering women is important for social, economical and healthy families, communities and society as a whole. Let us treat all the women in our life with respect and dignity.

## Glossary

**Stereotype:** Stereotype is a generalized belief about a particular category of people. It is an expectation that people might have about every person of a particular group.

**Discrimination** : Discrimination is the act of making unjustified distinctions between people based on the groups, classes, or other categories to which they belong or perceived to belong.

**Gender Equality:** When people of all genders have equal rights, responsibilities and opportunities.

**Inspirational women:** Those who have a personality that influences others.

## Improve Your Learning

**I. Answer the following questions**

1. In this lesson you learnt about some inspiring women. Write about the accomplishments of any two women you know.
2. "The stereotypes that men can do anything and woman can only do certain things is an impediment to women's progress." Comment.
3. Support the notion that woman have the equal capabilities as men by two examples.
4. Mention the issues you think that we need to fight for women.
5. "Poor girls dropout of school because they are not interested in getting education." Can you justify this statement?
6. Write some slogans that emphasize the importance of women's equality.
7. Write about the purpose of 'Beti Bachao Beti Padhao' campaign.
8. Prepare some slogans on Women Empowerment.

మహిళా సాధికారత ద్వారా సాంఘిక ఆర్థిక మరియు ఆరోగ్యకరమైన కుటుంబాలు, కమ్యూనిటీ మరియు సమాజం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయి. కావున మనమందరం మన జీవితంలో ఎదురయ్యే ప్రతి స్త్రీని మర్యాదపూర్వకంగా గౌరవించాలి.

## పదకోశం

**మూస పద్ధతి:** ఒక నిర్దిష్ట వర్గము లేదా వ్యక్తుల గురించి సాధారణీకరించిన నమ్మకం. ఇది ఒక నిర్దిష్ట సమూహంలోని వ్యక్తి గురించి ప్రజలకు ఉండే భావన.

**వివక్ష:** వ్యక్తులు, సమూహాలు, తరగతులు లేదా ఇతర వర్గాల ఆధారంగా వ్యక్తుల మధ్య అన్యాయమైన వ్యత్యాసాలను చూపే చర్య.

**లింగ సమానత్వము:** స్త్రీలు, పురుషులు అనే భేదభావం లేకుండా సామాన్య హక్కులు, భాధ్యతలు మరియు అవకాశాలు ఉండుట.

**స్ఫూర్తిదాయక మహిళలు:** ఇతరులను ప్రభావితంచేసే వ్యక్తిత్వం ఉన్నవారు.

## మీ అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి

**I. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

1. ఈ పాఠంలో కొంతమంది స్ఫూర్తిదాయక మహిళల గురించి తెలుసుకున్నారు. మీకు తెలిసిన ఎవరైనా ఇద్దరు మహిళలు, వారు సాధించిన విజయాలగురించి వ్రాయుము.
2. "పురుషులు ఏ పనినైనా చేయగలరు, స్త్రీలు కొన్నిపనులు మాత్రమే చేయగలరు అనే మూస ఆలోచన స్త్రీల పురోగతికి ప్రతిబంధకంగా ఉన్నది". వ్యాఖ్యానించుము.
3. మహిళలు పురుషులతో సమానమైన శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నారు అను భావనను రెండు ఉదాహరణాల ద్వారా సమర్థించుము.
4. మహిళలకోసం ఏ ఏ అంశాలలో ఉద్యమించవలసిన అవసరం ఉంది అని నీవు భావిస్తున్నావు.
5. "పేద అమ్మాయిలు చదవడం ఇష్టం లేకపోవడంవలన చదువు మానేస్తారు". ఈ ప్రకటనను సమర్థిస్తారా?
6. మహిళల సమానత్వము ప్రాముఖ్యతను తెలిపే కొన్ని నినాదాలను వ్రాయుము.
7. "బేటీ బచావో బేటీ పఢావో" ప్రచారం యొక్క ఉద్దేశ్యం ఏమిటో వ్రాయుము.
8. మహిళా సాధికారతపై కొన్ని నినాదాలను తయారుచేయండి.

## II. Choose the correct answer

1. The percentage of working women are engaged in agricultural work as per NSS $61^{st}$ round (2004-05)

   a) 89.6 b) 91.7 c) 83.6 d) 65.2

2. 'Beti Bachao Beti Padhao' campaign was launched in this year.

   a) 2012 b)2013 c)2014 d)2015

3. "International women's day" was celebrated on.

   a) $15^{th}$ March b) $7^{th}$ April c) $8^{th}$ March d) $11^{th}$ July

4. The first woman scientist to receive the Padma Shri award was

   a)Janaki Ammal b)Nandini Harinadh c)Kadambari Ganguli d)Anna mani

5. The state that banned arrack as a result of the women's movement in 1993

   a)TamilNadu b)Andhra Pradesh c) Gujarat d) Kerala

## III. Match the following

| Group - A | | Group - B |
|---|---|---|
| 1. Mithali Raj | ( ) | a. Environmentalist |
| 2. Vandana Shiva | ( ) | b. Commando Trainer |
| 3. Seema Rao | ( ) | c. Cricketer |
| 4. Pranjal Patil | ( ) | d. Scientist |
| 5. Nandini Harinath | ( ) | e. I.A.S Officer |

### Project Work

Prepare a scrap book with prominent women personalities and their achievements.

W9K7R9

**II. సరైన సమాధానాన్ని ఎన్నుకోండి.**

1. ఎన్. ఎస్. ఎస్ 61 వ రౌండ్ (2004-2005) ప్రకారం భారతదేశంలో వ్యవసాయ పనిలో నిమగ్నమైన శ్రామిక మహిళల శాతం.

ఏ. 89.6 బి. 91.7 సి. 83.6 డి. 65.2

2. "బేటీ బచావో బేటీ పఢావో" కార్యక్రమం ఈ సంవత్సరంలో ప్రారంభమైంది.

ఏ. 2012 బి. 2013 సి. 2014 డి. 2015

3. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను మనం ఈ తేదీన జరుపుకుంటాం.

ఏ. మార్చి 15 బి. ఏప్రిల్ 7 సి. మార్చి 8 డి. జులై 11

4. పద్మశ్రీ అవార్డు పొందిన మొట్టమొదటి మహిళా శాస్త్రవేత్త.

ఏ. జానకీ అమ్మాళ్ బి. నందిని హరినాథ్ సి. కాదంబరి గంగూలీ డి. అన్నా మణి

5. మహిళల ఉద్యమ ఫలితంగా 1993వ సంవత్సరంలో సారాను నిషేధించిన రాష్ట్రం.

ఏ. తమిళనాడు బి. ఆంధ్రప్రదేశ్ సి. గుజరాత్ డి. కేరళ

**III. జతపరుచుము**

| గ్రూప్ ఏ | | గ్రూప్ బి |
|---|---|---|
| 1. మిథాలీ రాజ్ | ( ) | ఏ. పర్యావరణవేత్త |
| 2. వందనాశివ | ( ) | బి. కమాండో ట్రైనర్ |
| 3. సీమారావ్ | ( ) | సి. క్రికెటర్ |
| 4. ప్రాంజల్ పాటిల్ | ( ) | డి. శాస్త్రవేత్త |
| 5. నందిని హరినాథ్ | ( ) | ఈ. ఐ.ఏ.ఎస్ అధికారిణి |

**ప్రాజెక్ట్ పని**

ప్రముఖ మహిళలు మరియు వారి విజయాలతో ఒక స్క్రాప్ పుస్తకమును తయారుచేయండి.

R8K8I5

## ACADEMIC STANDARDS

Time should be spent in making sure that children comprehend the passages given in the text. In-between questions are useful in this context. These questions are of different types that would include the aspects reasoning, cause, and effect, justification, mind mapping/concept mapping, observation, analysis, thinking and imagination, reflection, interpreting, etc. The key concepts have been discussed sub-concept-wise in every chapter with examples and also given in the form of keywords.

1) **Conceptual understanding :** Promoting the learning of basic concepts through inquiry, discussion, reflection giving examples through case studies interpreting, observation, etc.

2) **Reading the text (given), understanding, and interpretation :** Occasionally there are case studies about farmers, laborers in the factory, or images that are used in the text which do not directly convey the concept. Time should be given for children to grasp the main ideas, interpret images, etc

3) **Information skills :** Textbooks alone cannot cover all different aspects of social studies methodology. For example, children living in an urban area can collect information regarding their elected representatives, or children living in a rural area can collect information about the way irrigation/tank facilities are made available in their area. This information may not exactly match with that of the textbooks and will have to be clarified. Representing the information that they have collected through projects is also an important ability. For example, if they collect information about a tank - they may decide to draw an illustration or map, etc along with written material. Or represent the information collected through images or posters. Information skill includes a collection of information tabulation/ records and analysis.

4) **Reflection on contemporary issues and questioning :** Students need to be encouraged to compare their living conditions along with that of different regions or people from different times. There may not be a single answer to these situations of comparison. Giving reasons for certain happening processes and justification of informatics and interpretation.

5) **Mapping skills :** There are different types of maps and pictures used in the textbook. Developing ability related to maps as an abstract representation of places is important. There are different stages of developing this ability, from creating a map of their classroom to understanding height, distance as represented in a map. There are illustrations, posters, and photographs used in the textbook, these images often relate to the text and are not merely for visual effect. Sometimes there are activities like 'write a caption' or 'read the images that are about architecture etc.

6) **Appreciation and Sensitivity :** Our country has a vast diversity in terms of language, culture, caste, religion, gender, etc. Social studies do take into consideration these different aspects and encourage students to be sensitive to these differences.

# విద్యా ప్రమాణాలు

పుస్తకంలో ఇచ్చిన విషయాన్ని విద్యార్థులు అవగాహన చేసుకోవడానికి తగినంత సమయం వెచ్చించాలి. మధ్య మధ్యలో ప్రశ్నలు వేయడం ఇందుకు దోహదపడతాయి. హేతువు, కారణకార్యాలు, సమర్థన, మానసిక పటం / భావన పటం, పరిశీలన, విశ్లేషణ, ఆలోచన, ఊహ, సమాలోచన, వ్యాఖ్యానం వంటి వాటికి సంబంధించి. ఈ ప్రశ్నలు ఉండాలి. ప్రతి అధ్యాయంలోను అంశాల వారీగా కీలక భావనలను చర్చించారు. కీలక పదాలను కూడా ఇచ్చారు.

1) **విషయావగాహన :** ప్రశ్నించడం, చర్చించడం, సమాలోచన, కేస్ స్టడీల ద్వారా ఉదాహరణలు, వ్యాఖ్యానించడం, పరిశీలించడం వంటి వాటి ద్వారా కీలక భావనల అభ్యాసాన్ని ప్రోత్సాహించవచ్చు.

2) **పాఠ్యాంశాన్ని (ఇచ్చిన), చదివి, అర్థం చేసుకొని, వ్యాఖ్యానించడం :** రైతులు, కర్మాగారంలోని కార్మికులకు సంబంధించి కొన్ని కేస్ స్టడీలు, పాఠ్యపుస్తకంలో ఉపయోగించిన కొన్ని చిత్రాలు వంటివి నేరుగా భావనను తెలియజేయవు. ముఖ్య భావనలను అర్థం చేసుకోవడానికి చిత్రాలను వాఖ్యానించడానికి తగినంత సమయం కేటాయించాలి.

3) **సమాచార నైపుణ్యాలు :** సాంఘికశాస్త్రంలోని వివిధ అంశాలను అధ్యయనానికీ పాఠ్యపుస్తకాలు సరిపోవు... ఉదాహరణకు, పట్టణ ప్రాంతంలో ఉంటున్న విద్యార్థులు తమ ప్రజా ప్రతినిధుల గురించి, గ్రామీణ ప్రాంతంలో ఉంటున్న విద్యార్థులు తమ ప్రాంతంలో నీటిపారుదల సౌకర్యాలు, చెరువుల గురించి సమాచారం సేకరించవచ్చు. విద్యార్థులు సేకరించిన సమాచారం పాఠ్యపుస్తకంలో ఉన్నదానితో సరిగ్గా సరిపోలకపోవచ్చు. దీనిని వివరించాలి. ప్రాజెక్టుల ద్వారా వారు సేకరించిన సమాచారాన్ని తెలియజేయడం కూడా ఒక ముఖ్యమైన నైపుణ్యం. ఉదాహరణకు, ఒక చెరువు గురించి సమాచారం సేకరించి ఉంటే – దాని లిఖిత నివేదికతో పాటు ఒక చిత్రమో, పటమో జటపరచాలనుకోవచ్చు లేదా సమాచారాన్ని పోస్టర్లు లేదా బొమ్మలరూపలంలో ప్రదర్శించవచ్చు. సమాచార సేకరణ, రికార్డుల / పట్టికలలో క్రోడీకరించడం, విశ్లేషణ నిర్ధారణ వంటివి సమాచార నైపుణ్యాల క్రిందికి వస్తాయి. ప్రాజెక్టు పనులు నిర్వహించాలి.

4) **సమకాలీన అంశాలపై (సామాజిక, సాంఘిక) ప్రతిస్పందన, ప్రశ్నించడం :** విద్యార్థులు తమ జీవన విధానాలను వివిధ కాలాలలోని వివిధ ప్రాంతాలలోని ప్రజల జీవన విధానాలతో సరిపోల్చి, భేదాలకు గల పలు కారణాలను సూచించుటను నిర్ధారించుటను మరియు దానిపై వ్యాఖ్యానించునట్లుగా ప్రోత్సహించాలి.

5) **పట నైపుణ్యాలు :** పాఠ్యపుస్తకంలో అనేక రకాల పటాలు, చిత్రాలు ఉన్నాయి. ఒక ప్రదేశానికి సంబంధించి నైరూప్య ప్రతిబింబమైన అధ్యయన నైపుణ్యాలను పెంపొందించుకోవడం ముఖ్యం. ఈ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంలో వివిధ దశలు ఉన్నాయి. తరగతి గది పటం తయారు చేయడం. పటంలో దూరం ఎత్తులను చూపించిన విధానాన్ని అర్థం చేసుకోవడం. ఈ పాఠ్య పుస్తకంలో బొమ్మలు, పోస్టర్లు, ఫోటోలు ఉపయోగించాం. పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దడం కోసం కాకండా వీటికీ పాఠ్యాంశానికీ సంబంధం ఉంది. కొన్నిసార్లు వీటికి సంబంధించి కొన్ని కృత్యాలు కూడా ఉన్నాయి. ఉదా : బొమ్మకు శీర్షికు రాయటం, భవన నిర్మాణాలను చదవటం మొదలైనవి.

6) **ప్రశంస మరియు సున్నితత్వం :** భాష, సంస్కృతి, కులం, మతం, లింగ భేదం వంటి విషయాల్లో మన దేశంలో ఎంతో వైవిధ్యత ఉంది. సాంఘికశాస్త్రం ఈ భిన్నత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలని. ఈ తేడాల పట్ల సున్నితంగా ఉండాలని విద్యార్థులను ప్రోత్సహిస్తుంది.

